# వైజయంతీ విలాసము
# కావ్యానుశీలనము

5C432

దండా
హనుమంతరావు
యం ఎ.యం ఫిల్



# వైజయంతీవిలాసము

# కావ్యానుశీలనము

దండా హనుమంతరావు,

యం. ఏ., యం. ఫిల్

తెలుగు లెక్చరర్

కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాల,

నరసరావుపేట.

1986లో నాగార్జున విశ్వవిద్యాలయముచే

యం. ఫిల్. డిగ్రీపొందిన పరిశోధనా వ్యాసము.

ప్రతులు 1000

ముద్రితము : [illegible]

ముద్రణ : శ్రీ కోటేశ్వర ప్రింటింగ్ ప్రెస్, నరసరావుపేట

ప్రతులకు : దండా కృష్ణకుమారి
W/o దండా హనుమంతరావు
11-18-28/4 రామిరెడ్డిపేట
నరసరావుపేట - 622 601.

వెల : రు. 30/-

తెలుగు విశ్వవిద్యాలయమువారి
ఆర్థికసహాయముతో ఈ గ్రంథము ముద్రింపబడినది


"This book is Published
with the Financial Assistance of
Tirumala - Tirupathi Devastanams
under their scheme Aid to Publish
Relegious books".

ప్రత్యేక కృతజ్ఞతలు

ఈ పుస్తకమును ముద్రించుటకు
ఆర్థిక సహాయము నందించిన
రుమల తిరుపతి దేవస్థానము వారికి
నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు
తెలియజేయుచున్నాను.

— గ్రంథకర్త

# అంకితము



వైజయంతీవిలాస ప్రబంధమునుండి
తర్చితీసిన చిన్నిపొత్తమిది కాన్క-
గా గ్రహించి మమ్మేలుము కరుణతోడ
శ్రీ మదారాధ్య దైవమా శ్రీనివాస



నాకూహ తెలియకముందె నా జనకుడు పమ్ముపీరి
నాకలోకంబున కేగ నన్ను నా తోబుట్టువులను
సాకి సంరక్షించినట్టి సౌజన్యశీలి మా యమ్మ
నాకునండగ నిల్చి నేడు నన్నింతజేసె లింగమ్మ

# వైజయంతి వాసనలు

**డా॥ వి. వి. యల్. నరసింహారావు.**
ప్రచురణాధికారి
తెలుగు విశ్వవిద్యాలయం

ఇంద్రియముల శక్తి సామాన్యమైంది కాదు ఎంతటి విద్వాంసుడినైనా అవి ఒరపెడిపెట్టక మానవు. "బలవా నింద్రియగ్రామో విద్వాంస మపికర్షతి" అనే సూక్తి ఊరకే పుట్టలేదు. విప్రనారాయణ వృత్తాంతమే అందుకు ప్రబల నిదర్శనం. నారాయణుని కంఠసీమనలంకరించిన వైజయంతీ వనమాలిక అంశతో జన్మించాడాయన. ద్రావిడనామం తొండరడిప్పొడియాళ్వారు. ఆయన కథ కనుక దీనికి "వైజయంతీ విలాస" మనేపేరు సార్థకం. విప్రరూపంలో వెలసిన నారాయణాంశ కనుక విప్రనారాయణ నామమూ సార్థకమే.

పరమాకర్షకమైన ఈ మహానుభావుని కథ సారంగు తమ్మయ్య తెలుగున అత్యంత మనోజ్ఞంగా రచించాడు. క్రీ.శ. 1581-1611 మధ్య కాలంలో వున్న తమ్మయ్య రాయల ప్రబంధయుగ శృంగారాన్ని తన ప్రబంధంలోకి దట్టించుకొని, రెట్టించి, రసజ్ఞ హృదయాలను రాపాడి రాపాడి, రంజింపజేశాడు.

ఇటువంటి ప్రసిద్ధ ప్రబంధాన్ని పరిశోధనాంశంగా గ్రహించి కవి పండిత లోకాన్ని మరింతరంజింపజేయటానికి ప్రయత్నించారు శ్రీ దండా హనుమంతరావు. యం. ఫిల్. కోసం చేసిన కృషి అయినా డాక్టరేట్ కోసం పడినంత కష్టం కన్పిస్తున్నది.

కవి కాలనిర్ణయంలో కాని, కథాకథన పరిశీలనలో కాని, శైలీ విన్యాస వివరణలో కాని రస నిరూపణ ప్రయత్నంలో కాని, మత సంప్రదాయ స్పష్టీకరణలో కాని పరిశోధకుడు అంతరదృష్టితో వ్యాసరచన సాగించినట్లు విశదమౌతున్నది.

విప్రనారాయణ కథకు స్థూలంగా ద్రావిడ భాషలోని గురుపరంపరా ప్రభావమే మూలం. తెలుగులో వచ్చిన తాళ్లపాక చిన్నన్న 'పరమయోగి విలాసం' చదలువాడ మల్లన "విప్రనారాయణ చరిత్రం", విజయరాఘవ నాయకుని "విప్రనారాయణచరిత్ర" యక్షగానం, పానుగంటి వారి "విప్రనారాయణ" నాటకం,

నంబూరి కేశవాచార్యుల "ఆచార్య సూక్తిముక్తావళి", కె. టి. ఎల్. నరసింహాచార్యుల "ద్వాదశసూరిచరిత్ర" మొదలైన గ్రంథాలను పరామర్శించి సారంగు తమ్మయ్య ప్రత్యేకతను వివరించటంలో శ్రీ హనుమంతరావు కృతకృత్యులైనారు.

శ్రీ వైష్ణవులు ఉపపురాణంగా సమ్మానించే "భార్గవపురాణం" అనేగ్రంథం ఉంది దీనిలో కూడా విప్రనారాయణచరిత్రఉంది. సంస్కృత భార్గవపురాణం ప్రతులు మద్రాసు ప్రాచ్య లిఖిత గ్రంథాలయంలో దాదాపు పది వున్నాయి. (నం. 14547 నుండి 14758 వరకు, సి. 1689 7, ఆర్ 6081 మొ॥). ఈ భార్గవపురాణాన్ని ముమ్మడి రాఘవసామనాయక [క్రీ. శ.1762-1778]దనే రాజకవి మనోహరంగా తెనిగించారు. ఈ గ్రంథం 1986 లో ఆంధ్రప్రదేశ్ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం పరిశోధనాలయం ప్రచురణగా వెలువడింది. హనుమంతరావుగారి పరిశోధనాటికి ఇది అందుబాటులో లేదేమో! 1922 లో శ్రీ చెలికాని రామారావు ప్రచురించిన "భార్గవ పురాణం" ఒకటుంది. ఇది కొండూరు వెంకటసామి తెనిగించిన "భార్గవపురాణం". ఇందులోనూ విప్రనారాయణ కథ ఉంది. ఇదీ ఈ పరిశోధకునకు అందుబాటులో ఉండి వుండకపోవచ్చు.

ఇంతదూరం ఈ అంశం ఎందుకు వివరించావంటే - తెలుగు సాహిత్యంలో విప్రనారాయణ కథకు కలిగిన ఖ్యాతి ఎటువంటిదో నొక్కి చెప్పేందుకే.

సంస్కృతంలో గరుడవాహనపండిత విరచితమైన "ప్రపన్నామృతమ్", పెద్దన "మనుచరిత్ర", రాయల "ఆముక్తమాల్యద", సంకుసాల 'కవికర్ణరసాయనం' మొదలైన రచనల ప్రభావం తమ్మయ్యపై ఎంతవరకు ప్రసరించిందో వివరించటమే కాక కూచిమంచి తిమ్మకవి మొదలైన వారిపై తమ్మయ్య ప్రభావం ప్రసరించిన తీరు ఈ పరిశోధకుడు గుర్తించటం జరిగింది. ఇది పరిశోధనకు మరింత పాటవం కూర్చింది.

తమ్మయ "వైజయంతీవిలాస" పీఠికలో పేర్కొన్న (1-12) జాతి వార్తోపమరీతులున్నాయి. ఈ "జాతుల, వార్తల, ఉపమల రీతుల పదబంధముల" విశేషం ఇంకాపరిశోధించి తెలుసుకోవలసిన అంశంగానే కనిపిస్తున్నది. "జాతియు వార్తయున్, చమత్కారము, అర్థగౌరవము" కల్గగా కృతులు చెప్పటం సామాన్యమైన విషయం కాదని చేమకూర వెంకట కవి ఉద్ఘాటించారు. కనుక జాతి వార్తాదులు అలంకారిక పరిభాషా పదములుగా గ్రహించి, పరిశీలించవలసిన అవశ్యకం ఎంతైనా ఉన్నది.

తమ్మయ్య కవితా శైలి విషయంలో శ్రీ హనుమంతరావు చేసిన కృషి కొంత ఈ మార్గంలో కూడా సాగినందుకు సంతోషం.

వైజయంతీ విలాసం శృంగార కావ్యమే అయినా, శేషిశేషసంబంధ నిరూపకమైన విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని హృదయంగమంగా ఆవిష్కరించే అద్భుత ప్రబంధం. మత సంప్రదాయ పరిశీలనలో పరిశోధకులు ఈ అంశం కూడా ప్రస్తావించటం ముదావహం.

కావ్యం ఉపదేశాన్ని కాంతాసమ్మితంగా అందజేస్తుంది. తమ్మయ్య ఉపదేశం ఆనందనిష్యందిగా ఉంది. పైగా ప్రసన్నామృతాన్ని భాగవత సహృదయ ప్రపంచానికి దోసిళ్లతో కుమ్మరించింది.

శ్రీ దండా హనుమంతరావు ఆ అమృతాన్నే సమగ్రంగా పట్టి, కనక కలశ నిక్షిప్తం చేసి, విమర్శక పాఠకలోకానికి అప్పనంగా అందించారు.

ఇందు కభినందిస్తున్నాను — ఈ పరిశోధక పండితుణ్ణి.

ఇతోధికంగా ఈయన పరిశోధన ఇంకా క్రొత్త విశేషాలు తవ్విపోసి, సాహిత్యలోకానికి పరమప్రయోజనం కలిగించాలని కోరుతున్నాను

— వి. వి. యల్. నరసింహారావు

**ఆచార్య వి. రామచంద్ర చౌదరి, M.A., Ph.D.**
ప్రొఫెసర్ మరియు తెలుగు శాఖాధిపతి,
మద్రాసు యూనివర్సిటీ
మెరీనా క్యాంపస్, మద్రాసు.

# ఆశీస్సులు

డా॥ దంటా హనుమంతరావు రచించిన యీ వైజయంతీ విలాస కావ్యానుశీలనంలో ఆకృతికి సంబంధించిన బహుముఖాకృతి అభివ్యక్తమయింది. తెలుగు కవుల్లో విప్రనారాయణుని కథ చాల మందిని ఆకర్షించి, పలు సాహిత్య ప్రక్రియల రూపంలో వెలిసింది. వాటిలో ప్రబంధరూపం ఒకటి. ఆ కథను మంచి ప్రబంధంగా సంతరించిన వాళ్ళలో సారంగు తమ్మయ్య ఒకరు. తమ్మయ్యకు తాను స్వీకరించిన కథ ఎలాంటిదో తెలుసు. దాన్ని యేవిధంగా తీర్చిదిద్దితే బాగుంటుందో తెలుసు. కథకు తగిన విషయపరిజ్ఞానమేకాక మంచి భావనాశక్తి ఉన్నవాడు. స్వతంత్ర దృక్పథం కలిగి తెలుగు నుడికారపు పస ఉట్టిపడే రచన చేశాడు. ఈ కారణాంచేత విప్రనారాయణ కథ వ్రాసిన కవుల్లో తమ్మయ్యకొక ప్రత్యేకస్థానం కలిగింది.

విప్రనారాయణుని కథకు అట్టి ప్రత్యేకతను సాధించిన తమ్మయ్య రచనా విధానాలన్నింటినీ సూక్ష్మంగా పరిశీలించి, వాటి మూలంగా వైజయంతీవిలాసానికి కల్గిన విశిష్టత యెటువంటిదో నిరూపించడంలో డా॥ దంటా హనుమంతరావు కృతకృత్యులైనట్లే భావిస్తున్నాను.

నేటి కాలంలో ప్రబంధాల లోనికి వెళ్ళే పరిశోధకుల సంఖ్య తగ్గిపోతున్నది. అందుచేత ఒక మంచి ప్రబంధాన్ని అనుశీలించి, తద్గతమైన వివిధాంశాలకు సంబంధించిన విశేషాలను గురించి ప్రామాణికంగా చెప్పనేర్చిన హనుమంతరావు కృషిని ప్రశంసనీయంగా భావిస్తున్నాను.

మరిన్ని విశిష్టమైన రచనలుచేసి, తెలుగులోని విమర్శ సాహిత్యానికి మరింత పెంపు చేకూర్చి హనుమంతరావు విద్వజ్జనుల మన్ననలను పొందగలరని నా విశ్వాసం. అతనికిదే నా యాశీస్సులు.

**(సం.) ఆచార్య వి. రామచంద్ర చౌదరి**

డా॥ అకురాతి పున్నారావు, ఎం. ఏ., పిహెచ్. డి.
రీడర్, తెలుగు శాఖ
నాగార్జున విశ్వవిద్యాలయము

# శుభాశంసనం

ఆంధ్ర సారస్వత చరిత్రలో దక్షిణాంధ్రయుగం కొందరు విమర్శకుల దృష్టిలో క్షీణయుగమయితే, మరి కొందరు విమర్శకుల ఆలోచనలో ఉషఃకాలమూ అయినట్లు గమనిస్తున్నాం. ఏమైనా అది వివాదగ్రస్తమైన సంధియుగం. అయినా దానిలో కూడ సారవంతులయిన కవులూ, చమత్కృతి రమ్యాలైన కావ్యాలూ లేకపోలేదు. అలాంటి కవి సారంగు తమ్మయ్య, కావ్యం వైజయంతీ విలాసం.

తెలుగులో ప్రబంధాలకు మొదట మనుచరిత్ర, వసుచరిత్ర అన్నట్లుగా సామాన్యంగానే "నామకరణం" జరిగినా రానురాను క్రమంగా విజయవిలాసం, వైజయంతీ విలాసం అని ఒకింత ఒయ్యారాలు ఒలికించినట్లు అనిపిస్తుంది. విశేషమేమరి: కాలంగడిచే కొద్దీ మార్పు, సౌందర్య అన్వేషణలో, కళావిష్కరణ విధానంలో నవ్యత మానవ నైజంలో విశిష్టమైనట్లు తోస్తుంది.

కథవల్ల కావ్యం, కావ్యం వల్ల కథ రెండూ పరస్పరాశ్రయంగా ప్రసిద్ధిపొందడమన్నది సారస్వత లోకంలో అనుభవ సిద్ధమైన అంశమే. కవికర్మ కావ్యం కాబట్టి "కావ్యం"లో "కవి" ఉంటాడు. ఇక్కడ కవి తమ్మయ్య వలన ఈ ఇతి వృత్తానికి కావ్యగౌరవం సుప్రతిష్ఠితమైంది. అనవచ్చు. అలాగే ఇతి వృత్తమహత్త్వం వలన ఈ కవికి సారస్వతరంగాన శాశ్వత స్థానం లభించింది. అనీ అనవచ్చు. సహృదయులు ఈ రెండు వాదాలను ఆమోదిస్తారు.

వైష్ణవ సాహిత్యంలో విప్రనారాయణుడు సుప్రసిద్ధుడు. అతని ప్రసిద్ధి మరీ అతిశయించడానికి హేతువు అతని వ్యక్తిత్వం; అంటే అతనిలోని భక్తి శృంగారాల సమ్మేళనం.

విప్రులాంటి భక్తుడు పాపం! దేవదేవి సౌందర్యానికి తొలుత చకితుడై, పిదప ఆకృష్టుడై, తరువాత దాసుడైన వైనం తమ్మయ్య కవితలో ఎంతో కమనీయంగా చిత్రితమై నిల్చిపోయింది. ప్రతిపన్నితమైన అవిప్రవి కలం,

క్రమంగా శ్లథమై జారి పడిన తీరు తమ్మయ వర్ణనలో "లోహమై గ్రీవంబై దృఢదారువై తరుణవృక్షంబై, వంశప్రాయమై, పూవై, తమ్మికరండమై కరఁగేడ్చోఁడ్ పేర్లకుండల్పనై" అంటూ ఆచంద్రార్కం నిలిచి ఉంటుంది.

"అవే పదవిన్యాసాలు, అవే అర్థ విభూతులూ అయినా కావ్యం నవ్యంగా భాసిస్తుంది-కవి గ్రథనకౌశలం వలన" అని ఒక సంస్కృత అలంకారికు డన్న మాటకు ప్రత్యక్షర నిదర్శన మీ కావ్యం.

ధోరణిని బట్టి పిల్లవసుచరిత్ర అనిపించినా, ఈ వైజయంతీ విలాసం అడుగడుగునా వ్యక్తీయ చమత్కృతి విశేషాలను ప్రదర్శిస్తూ ఆంధ్ర సారస్వత రంగాన ఒక అపూర్వ గౌరవాన్ని అందుకొన్నది. అలాంటి కావ్యాన్ని అనుశీలించడం, అందునా, విజ్ఞులు మెచ్చునట్లు విశ్లేషించి నిగ్గుతేల్చడం సుకరమైన పనికాదు. కాని, పరిశోధకులందరు కేవలం సుకర కార్యతత్పరులేకారు - అని నిరూపించారు దండా హనుమంతరావుగారు.

ఆయన ఈ అనుశీలనం చేయడానికి పూర్వరంగంగా వైష్ణవమతాన్ని, దానికి ఆధారమైన తమిళ ప్రబంధ సముదాయాన్ని అధ్యయనం చేసిన తీరు పండిత ప్రశంసల నందుకొన్నది.

సరి; పర్యవేక్షకులకు పరిశోధకుల గూర్చి ప్రశంసించడం అకార్యం; అతిశంసించడం అనుచితం - తమకూ బాధ్యత కలదు కాబట్టి. కాగా, మిగిలినది ఆశంసించడ మొక్కటే, "భావి శుభోదర్కమగుగాక" - అని ఆశిషమ్.

నాగార్జున విశ్వవిద్యాలయం, ఆ. పున్నారావు

నాగార్జున నగరం

శ్రీమాన్ కోగంటి సీతారామాచార్యులు
అనందతీర్థ అగ్రహారం
శివ రైమ, గుంటూరు.

# ఆలోకనము

లోకమునందు భక్తుల చరిత్రలు చిత్రవిచిత్రములుగా ప్రసిద్ధి కెక్కినవి. అందలి సత్యాసత్యములను యిదమిత్థమని నిరూపించలేము. ఆ కాలంనాటి, అప్పటి సమకాలికులు కూడ యథార్థమును తెలుసుకొనలేరు. ఏ విధమైన లోపములు లేకుండ పాత్రను తీర్చిదిద్ది దానికి ఒక దోషమును ప్రామాదికముగా కాని, బుద్ధి పూర్వకంగా కాని చేసినట్లు చెప్పి, మరల ఆదోషమును తీసివేసి, ఆ తీసివేయుటకు పూర్వజన్మ వృత్తాంతమును కారణంగ చెప్పి కవులు రసపోషణము చేయుచున్నారు. దీని వలన తమ కావ్యమునకు రసపోషణము కలుగునేమో చెప్పలేము కాని, దానిని చదివినవారు ఆపాత్రను గౌరవించుట కంటె, ఆపాత్రను ఆపాత్ర ద్వారా ఆ మతసిద్ధాంతమును అవహేళనము చేయుట పరిపాటి యయినది. సాధారణంగా భక్తుల చరిత్ర లిట్లే ఎక్కువ కల్పిస్తున్నాయి. ఈ వైజయంతీ విలాసము కూడ ఆకోవలోనిదే. ఈ విప్రనారాయణుని చరిత్రము తెలుగున చాలమంది వ్రాసినారు ఈ తెలుగునకు మొత్తమునకు సంస్కృత భాషలో ప్రపన్నామృతం, గురుపరంపరా ప్రభావం అను గ్రంథములు ఆధారములు. ప్రతి మతమునందును ఏదో ఒక విశేషం ఆ మతమునకు ప్రాణంవలె, ఆగ్రంథమునకు జీవనాడివలె ప్రత్యేకంగా గోచరించుచుండును. అట్లే ఈ వైజయంతీవిలాసము నందు కూడ ఒక విలక్షణ ధర్మము గోచరించుచుండును.

ఈ గ్రంథ పరిశోధకులు శ్రీయుతులు దండా హనుమంతరావుగారు. వీరు చాల నిబ్బరమైన వారు. కార్యదక్షత కావలసినంత ఉన్నవారు. వీరు అన్ని కోణములనుండి గ్రంథమును చక్కగా పరిశీలించి గ్రంథమునకు గౌరవం సడలిపోకుండ పరామర్శ చేసినారు. ఈ విప్రనారాయణ కథకు వైజయంతీ

విలాస మని పేరు పెట్టుటలో ఎంతేని ఔచిత్యమున్నది ఈ వైజయంతీ శబ్దమునకు శంకరభగవత్పాదాచార్యులవారు విష్ణు సహస్రనామ భాష్యమునందు పంచభూత తన్మాత్రలు, ఆ తన్మాత్రలను హృదయమునందు మాలగా ధరించినవాడు అని వనమాలీహలాయుధః అన్న ప్రదేశమునందలి వనమాలీ శబ్దమునకు వ్యాఖ్యానం వ్రాసినారు. అట్టి విప్రనారాయణుడు వనమాలికాంశ చేత గదా ఆవిర్భవించినది. కావున ఈ విప్రనారాయణుని జీవితమంతయు ఆ వైజయంతి యొక్క విలాసమేకాని, విప్రనారాయణచరిత్రం కాదు. విప్రనారాయణుడు భగవద్భాగవత పరతంత్రుడు. అంతేకాదు, అతడు ఏకాంతము అభిమానపడక తనను తానే భక్తాంఘ్రిరేణువుగా ప్రకటించుకున్నాడు. దేవదేవి కూడ కేవలం వేశ్య కాదు. భగవద్విలాసం భక్తపరతంత్రమై ఎలా ఉంటుందో అందులోను, మహాభాగవతనిష్ఠ గల విప్రనారాయణుని వంటి మహానుభావుని మీద ఏ విధంగ అధికారాన్ని ప్రకటిస్తుందో కూడ ఈ కావ్యం తెలుపుతుంది. ఇటువంటి కావ్యాలను చదివినప్పుడు వ్యక్తుల సత్త్వనిష్ఠకంటె, వికారములు మనలను ఎక్కువ ఆకర్షిస్తుంటాయి. ఇలాంటి వికారములకు లోనుకాకుండగా తత్త్వాన్ని మాత్రమే పరిశీలించేవారు నిజమయిన విమర్శకుడు. అలాంటి ఉత్తమ విమర్శకత శ్రీయుతులు దండా హనుమంతరావుగారికి పుష్కలంగ ఉంది ఏ మాత్రం లోపములు లేకుండగ పూర్వోత్తర విషయములను పరామర్శ చేసుకొనుచు సాహిత్య ధర్మాన్ని సాహిత్య ధర్మంగానే సమ్యగ్దర్శనం చేసే సత్త్వం అందరకు లభించదు. శ్రీహనుమంతరావు గారికి ఈ గుణం వారి పూర్వపుణ్య విశేషం వలన లభించినది. కాబట్టివారు యింతటితో తృప్తిచెంది, "ఏమ్. ఫిల్. పట్టము వచ్చినది గదా!" యని ఆగిపోకుండగ ఒక మహాగ్రంథము మీద నిష్పాక్షికమైన విమర్శ గ్రంథంగా వెలువరిస్తే భాషకు, సాహిత్యానికి చాల ఉపకారం చేసినవారవుతారు. వీరు చేసిన పరిశ్రమ గ్రంథం చదివినవారికి గాని అవగతం కాదు. ఎన్నో గ్రంథములు చదివి, ఆ గ్రంథములలోని తాత్పర్యమును పూర్వోత్తర విభేదం లేకుండ సమన్వయించారు. ప్రకృత గ్రంథ స్వరూపాన్ని నిర్ధారించి చెప్పారు. వారి బుద్ధి సునిశితమైనది కనుక కరిగిన మైనంవలె ఏమూసలోపోస్తే, ఆరూపం ధరించినట్లే గ్రంథగతమయిన విషయాన్ని చక్కగ రూపుకట్టించగలిగిన కృతహస్తులు.

మరొక మణివి. ఈగ్రంథాన్ని యిలా నిర్మింపచేసిన మార్గదర్శకులెవరో నాకు తెలియదు. గ్రంథము మాత్రమే నాచేతికి వచ్చినది. ఈ గ్రంథమునందు శబ్దార్థముల వలెనే కర్త, కారయిత యిరువురూ సమగ్రంగా ప్రతి బింబిస్తున్నారు. ఇంత ఓర్పు నేర్పులు గల మార్గ దర్శకుడు (గైడ్), తన్మార్గగామియూను చాల అరుదుగ కన్పిస్తున్నారు. ఇలాంటివారి అవలోకనంతో సాహిత్యకేదారం మంచి పంట పండుతుందని నా ఆశ. ఈగ్రంథాన్ని కేవలం ఎం. ఫిల్. పట్టం కోసం పుట్టినదని భావించరాదు. నిజమైన సాహిత్యసేవగా సంభావించుట మన ధర్మం.

జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః
నాస్తి తేషాం యశఃకాయే జరామరణజం భయం॥

(సం) కోగంటి సీతారామాచార్యులు

తోటకూర వేంకటేశ్వరరావు
M. A.
అధ్యక్షులు : అభ్యుదయ భారతి

# పరామర్శ

వైజయంతీవిలాస కథ, స్థూలంగా ఆలోచిస్తే దేవదేవి అనే వేశ్య పంతం పట్టి, కపటం చేసి విప్రనారాయణుడనే భక్తి పరున్ని శృంగారలోలుడుగా చేసి, పతనం చేస్తుంది. దీనిక్కారణం తన్ను అలక్ష్యం చేశాడు. ఆదరించలేదు, ఆశీర్వదించలేదు. ఇదే ఆమె కోపానికి ముఖ్యకారణం. ఈ ఆమె కోపానికి ఫలితంగా ఒక వైష్ణవ భక్తుడు పతన మయ్యాడు. మనం ఈ లౌకిక ప్రపంచంలో ద్వివిధాలుగా ప్రవర్తించే మానవుల్ని చూస్తూ ఉంటాం. అందులో ఒకరు తమ స్వలాభం కోసం

పరులకు కీడు తలపెట్టేవారు. తన వలన ఇతరుల నాశన మైనప్పటికీ తాము మాత్రం లాభిస్తారు. ఇది కొంతవరకు స్వార్థం. తనకే మాత్రం లాభం లేకపోయినా, ప్రయోజనం చేకూరకపోయినా ఇతరులను బాధిస్తారు, పీడిస్తారు. ఇదే పరమదుర్మార్గం అంటారు. ఇది సహించరానిది ఇదిగో దేవదేవి ఈ రెండవ జాతికి చెందినది

వేశ్య దేవదేవి అపరాధం చేసింది. అన్యాయానికి ఒడిగట్టి మరొకరి జీవితాన్ని నాశనంచేసింది. ఇదిఘోరమైన తప్పు. తప్పుచేసిన వాళ్లు సహజంగా శిక్ష అనుభవించాలి. కాని దేవదేవికి ఏ శిక్ష విధించబడలేదు. ఇది ప్రాచ్య సాహిత్యరీతుల్లోనే కాని, పాశ్చాత్య సాహిత్యంలో లేదు. మనక్కూడా రామాయణాది పూర్వ గ్రంథాల్లో ఈ సంప్రదాయం కన్పిస్తుంది. అంటే తప్పుచేసిన వాళ్లు శిక్ష అనుభవించుట ధర్మం, న్యాయం, అనేది.

నేను ఈ పరిశోధనా గ్రంథం ఆమూలాగ్రంగా శ్రద్ధగా చదివాను. ఈ కావ్యానుశీలనం చేయటంలో శ్రీ దండా హనుమంతరావు మూడు సంవత్సరాల పాటు అవిరళ కృషి చేశారు. నిజంగా M. Phil. పట్టం సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకొని మాత్రమే ఈ పరిశోధన జరపలేదు. అంతకు మించి కృషి అధికంగా కన్పడుతుంది. వీరికి ఈ పరిశోధన చేయడానికి పర్యవేక్షకులుగా ఉన్న శ్రీ డా॥ ఆకురాతి పున్నారావుగారి మార్గదర్శకత్వము కూడ గణనీయం. కంకణ సాన్నిహిత్యంవల్ల రత్నం రాణిస్తుంది. రత్న సాన్నిహిత్యం వల్ల కంకణమూ రాణిస్తుంది ఏది దేనికి ప్రాధాన్యమో అది తేల్చి చెప్పడం చాలా కష్టం. రెండూ కలిసి ఉన్నప్పుడే ప్రకాశం, ప్రాశస్త్యం బయల్పడుతుంది. అలాంటి సంబంధమే వీరిరువురికి పొసగూడిందని భావిస్తున్నాను.

నరసరావుపేట (సం) తోటకూర వేంకటేశ్వరరావు

డాక్టర్. వేరెడ్డి మస్తాన్ రెడ్డి
ఎం. ఏ., పిహెచ్. డి.

పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి
ఎం. ఏ., ఎం. ఫిల్.

ఆంధ్రోపన్యాసకులు

ఎస్. కె. ఆర్. బి. ఆర్. కళాశాల
నరసరావుపేట

# ప్రశంస

సుమారు ఆరు సంవత్సరాల క్రితం 1988లో మా మిత్రులు శ్రీ దండా హనుమంతరావుగారు "ఎం.ఫిల్. పట్టం కోసం వైజయంతీవిలాసాన్ని పరిశోధనాంశంగా తీసుకొన్నా" నని చెప్పినప్పుడు చాల ఆనందించాం. మా గురువర్యులు డాక్టర్. ఆకురాతి పున్నారావు గారి పర్యవేక్షణలో వారి కృషి ఫలవంతమై, ఇప్పుడా సిద్ధాంత వ్యాసం గ్రంథరూపంలో మా చేతికందటం ఆ ఆనందాన్ని ద్విగుణీకృతం చేసింది.

దక్షిణాంధ్రయుగ సాహితీ సముద్రంలో ఉవ్వెత్తుగా ఎగిసిన అనేక ప్రబంధ తరంగాలలో సారంగు తమ్మయ్య కృతమైన వైజయంతీ విలాసాని కొక విశిష్టమైన స్థానమున్నది. యుగధర్మాన్నను సరించి కవి దాన్ని అతివేల శృంగార పరిపుష్టం గావించినప్పటికీ, చివరి కది భక్తిలోనే పర్యవసించటం ఇందులోని విశేషం. దానికి కారణం ఈ ప్రబంధనాయకుడు విప్రనారాయణుడు - తొండరడిప్పొడి ఆళ్వార్ - పన్నిద్ద రాళ్వారులలో ఒకరు కావటమే. ధారాళమైన పద్యరచన, మన నిత్య జీవితంలో కలిసిపోయిన సామెతలు, నానుడులు, మనస్సును ఆకట్టుకొనే శబ్దార్థాలంకారాలు, వీటన్నింటితోను సమ్మిశ్రితమైన భక్తి తత్వం-ఇన్నింటితో పాఠకుడిని భౌతిక ప్రపంచానికి దూరంగా రసజగత్తులోకి తీసుకొని వెళ్లటం ప్రబంధ ప్రశస్తికి ప్రధాన హేతువులు.

వైజయంతి విలాసాన్ని గురించి పరిశోధన చేసేవ్యక్తికి సాహిత్యసంప్రదాయాలతో పాటుగా భక్తిసంప్రదాయం - ప్రధానంగా వైష్ణవ సంప్రదాయం - తెలిసి వుండాలి.

శ్రీ హనుమంతరావు గారు ఆ సాంప్రదాయపరులను ప్రత్యక్షంగా కలుసుకొని, స్వయంగా అనేక గ్రంథాలను చదివి, తాను సేకరించిన సమాచారాన్ని ఈసిద్ధాంత వ్యాసంలో నిక్షిప్తం చేశారు. వివిధ ప్రక్రియలలో వచ్చిన విప్రనారాయణ చరిత్రలను కూడ విహంగావలోకనం చేయటం ప్రశంసించదగిన విషయం.

పరిశోధనాంశాన్ని నిర్దిష్టమైన శీర్షికలుగా విభజించుకోవటం, వాటిని ఒక క్రమ పద్ధతిలో విన్యస్తం కావించటం, విషయాన్ని సరళగ్రాంథికంలో చక్కగా వివరించటం - హనుమంతరావు గారి రచనలోని విశేషాలు.

ఇటువంటి ఉత్తమ లక్షణ పరిశోభిత మైన సిద్ధాంతవ్యాసాన్ని రచించి, ప్రచురించిన శ్రీ దండా హనుమంతరావు గారిని అభినందిస్తూ, వారు ప్రస్తుతం పి హెచ్. డి. పట్టం కోసం చేస్తున్న కృషిలో కూడ అద్యతనభావిలో విజయాన్ని సాధించాలని కోరుకొంటున్నాం.

చేరెడ్డి మస్తాన్ రెడ్డి
పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి

# అభిలాష

బాల్యము నుండి భగవద్భక్తుల గాథలనిన చెవికోసికొనెడివాడిని. ఆ కోరికతోనే ఆంధ్రభాషలో ప్రావీణ్యము సంపాదించవలెనను ఆకాంక్షతో కళాశాలందరలో తెలుగును ప్రత్యేకముగా చదువుకొంటిని. ఆ కోరికతోనే ఎం. ఎ. తెలుగు చేసినాను. అప్పుడు విప్రనారాయణునికథ నా చెవికి సోకినది. దానిని పరిశీలించి, పరిశోధించవలెనని మనస్సులో తలపు కలిగినది. ఆ తరువాత పరిశీలింపగా ఒకరిద్దరు మాత్రమే దీనినిగూర్చి పరిశోధించినట్లు తెలిసినది. అవి నామనస్సుకు తృప్తినివ్వలేదు కనుక నేను సాహసించి ఈ ఇతివృత్తమును గ్రహించి ఎం. ఫిల్. సిద్ధాంతవ్యాసముగా రూపొందించితిని. నా శక్తివంచనలేకుండా కృషి చేసితిని. ఆమూలాగ్రముగా పరిశీలించితిని.

స్వల్పముగా దొసగులు ముద్రణలో దొర్లినవి. వీటిని పాఠకులు ఆయా సమయములందు గ్రహించి ఒప్పులుగా సరిజేసికొని చదువుకొనవలసినదిగా కోరుచున్నాను. ఇట్టి గ్రంథమును హృదయపూర్వకముగా ఆదరించి నాకు ప్రోత్సాహమిచ్చి నన్ను ముందుకు నడిపించవలసినదిగా సాహితీవేత్తలకు మనవి చేయుచున్నాను.

ఇట్లు,

గ్రంథకర్త

# కృతజ్ఞతలు

నా అభిలాషను మన్నించి పరిశోధనావకాశమును కల్పించిన ఆచార్య దోణప్పగారికి హృదయపూర్వకముగా కృతజ్ఞతలు.

నాకు పర్యవేక్షకులుగానుండి ప్రోత్సహించి పుత్రవాత్సల్యముతో ఆదరించిన డా॥ ఆకురాతి పున్నారావుగారికి మున్ముందుగా నమస్కరించుచున్నాను.

“వైజయంతీవాసవలు” శీర్షికతో నా గ్రంథమునందలి విషయమును భాసింపజేసిన డా॥ వి. వి. యల్. నరసింహారావుగారికి, “ఆశీస్సుల”ను అందించిన ఆచార్య పి. రామచంద్రచౌదరిగారికి, “అభినందనము” వెలిబుచ్చిన మద్గురువులు డా॥ ఆకురాతి పున్నారావుగారికి, ఈ గ్రంథమును “ఆలోకనము”చేసిన కోగంటి సీతారామాచార్యులుగారికి, ఈగ్రంథమును “పరామర్శ” చేసిన తోటకూర వేంకటేశ్వరరావుగారికి “ప్రశంస” చేసిన నా మిత్రులు డా॥ చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి గార్లకు నా నమోవాకములు.

ఈగ్రంథ పరిశోధనలో సహకరించిన ఆచార్య బిరుదురాజు రామరాజు, గుడిమెట్ల తాతాచార్యులు, లంకా లక్ష్మీనరసింహశర్మ, టి. శేషాద్రి, బి. టి. రామానుజాచార్యులు, కె. శివశాస్త్రి, ఇంకను పరిశోధకులైన మిత్రులెల్లరకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

ఈ గ్రంథమును ఆమూలాగ్రముగా దోషములులేకుండ ముద్రించి ఇచ్చిన శ్రీ కోటేశ్వర ప్రింటింగ్ ప్రెస్‌వారికి నా ధన్యవాదములు సమర్పించుచున్నాను.

ఈ గ్రంథముద్రణకు ఆర్థిక సహాయము నందజేసిన తెలుగు విశ్వవిద్యాలయము వారికి అంజలి ఘటించుచున్నాను.

గ్రంథకర్త
దండా హనుమంతరావు

# సంక్షిప సంకేతముల వివరణ

| | | |
|---|---|---|
| గురు. | : | గురుపరంపరా ప్రభావమ్ |
| పర. | : | పరమ యోగి విలాసము |
| విప్ర. | : | విప్రనారాయణ చరిత్రము |
| ఆము_క్త. | : | ఆము_క్త మాల్యద |
| మను. | : | మను చరిత్ర |
| కవిక. | : | కవికర్ణరసాయనము |
| వైజ | : | వైజయంతీ విలాసము |
| వి. చ. | : | విప్రనారాయణ చరిత్రము (యక్షగానము) |
| నీలా. | : | నీలాసుందరి పరిణయము |
| రాజ. | : | రాజశేఖర విలాసము |
| రసికజ | : | రసికజన మనోభిరామము |
| సుభద్రా | : | సుభద్రా పరిణయము |
| చంద్ర | : | చంద్రరేఖా విలాపము |
| ఆ. సూ. ము | : | ఆచార్య సూ_క్తి ము_క్తావళి |
| ద్వా సూ. చ | : | ద్వాదశ సూరి చరిత్ర |
| వై. వై. | : | వైజయంతీ వైభవము |

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| | అవతారిక | 1 |
| 1) | కవి పరిచయము | 5 |
| 2) | ఆంధ్ర సాహిత్యములో విప్రనారాయణ కథ | 25 |
| 3) | పాత్ర చిత్రణ | 71 |
| 4) | రచనా శిల్పము | 104 |
| 5) | రసదర్శనము | 147 |
| 6) | మత సంప్రదాయములు | 158 |
| 7) | ప్రభావముద్రలు | 169 |
| | సంక్షిప్త ఆధా. గ్రంథ సూచిక | 183 |

# అవతారిక

ఆంధ్రవాఙ్మయ సుక్షేత్రమున పండిన బంగారుపంట ప్రబంధము. ఇతర కావ్యములవలె నిది సంస్కృతానువాదము కాదు. ఇది ఆంధ్రకవుల స్వతంత్ర రచన యగుటచే నాంధ్రసాహిత్యమున కత్యంత గౌరవస్థానము లభించినది. కళాపూర్ణోదయమ్ము వంటి ఒకటి, రెండు ప్రబంధముల యితివృత్తములు మాత్రము కవి కల్పితములు. మనుచరిత్రాది మిశ్ర ప్రబంధముల ఇతివృత్తములు సంస్కృత పురాణేతిహాసాదుల నుండి గ్రహింపబడినవి అయినను అట్టి మూలకథల నాంధ్ర కవులు కథాసామాన్యముగా మాత్రకొని వ్యతిరేక కల్పనలతో విస్తరించి అష్టాదశ వర్ణనలతో నలంకరించి స్వతంత్ర కావ్యములుగా రచించిరి, కావున మన ప్రబంధములు స్వతంత్ర కావ్యములనుట నిర్వివాదము. ప్రబంధము లాంధ్రమున నాంధ్ర కవులచే ప్రత్యేకముగా సృష్టింపబడినవనియు, ఇట్టివి సంస్కృతము నందు కాని ఇతర దేశభాషలలో కాని లేవనియు చెప్పుటకందు.

ప్రబంధములను గూర్చి వివరించుటకు ముందు ప్రబంధ శబ్దమును గూర్చి తెలిసికొనవలెనేమో అవసరము. ఆంధ్రభాషలో ప్రబంధములు పదునారవ శతాబ్దిని ఉచ్ఛ పరిపూర్ణవికాసమును బొందినట్లు సాహిత్య చరిత్రలు తెలుపుచున్నవి. ఇది నిజమే అయినను ప్రబంధశబ్దము మాత్రము నన్నెచోడుని నాటి నుండియు తెలుగు నందు కన్పించుచున్నది. తరువాత తిక్కనాదులును దమతమ కృతులలో కావ్య శబ్దముతోపాటు ప్రబంధ శబ్దమును కూడ ప్రయోగించుట తరచు కనబడుచున్నది. కాని ప్రబంధశబ్ద మింతకంటెను చిర ప్రాచీనత కలదిగా గోచరించుచున్నది. దీని ప్రాచీనతను గుర్తించుటకు సంస్కృత సారస్వతమును పరిశీలింపవలసి యున్నది.

ప్రబంధశబ్దము సంస్కృతమున కడుప్రాచీనమైనది. క్రీ. పూ. 5 వ శతాబ్దికి పూర్వమే యిది వాడుకలోనుండి, పాణిని కాలమున గ్రంథస్థము చేయబడి సారస్వతమున ప్రవేశించినది.[1] తరువాత కాళిదాసు "మాళవికాగ్నిమిత్ర" నాటకము

1. "ప్రబంధవాఙ్మయ వికాసము" డా॥ పల్లా దుర్గయ్య, పుట 18 నుండి ఉద్ధృతము

నందు ప్రబంధశబ్దమును నాటకపరముగా ప్రయోగించినాడు. ఆనందవర్ధనుడు కూడ "ధ్వన్యాలోకము" నందు "కాళిదాస ప్రబంధేషు" అని కాళిదాసు కావ్యములను ప్రబంధములనినాడు.

ఆ తరువాత అనంపర్ధనుడే "ధ్వన్యాలోకము" నందు ప్రబంధలక్షణమును జెప్పుచూ "ప్రబంధేచ... యథా రామాయణ యథా మహాభారతే" అని రామాయణ, భారతములను కూడ ప్రబంధములుగా పేర్కొనినట్లు తెలియుచున్నది. ఇట్లే లాక్షణికుడైన మమ్మటుడు నయితము "ప్రబంధేఽ ప్యర్థశ క్తిభూః" అని చెప్పి అందుకుదాహరణముగా "యథాగృధ్రగోమాయు సంవాదో" అని మహాభారత మందలి శాంతి పర్వస్థమైన గృధ్రగోమాయు సంవాదమును పేర్కొనుట చూడగా మమ్మటా చార్యుడు మహాభారతమును ప్రబంధముగా పరిగణించి వ్యవహరించినట్లే కావచ్చు చున్నది.[1] వాంఛేశ్వరుడను కవి అన్యాపదేశముగా తాను రచించిన "మహిష శతకము"ను ప్రబంధమనెను. తుదకు ప్రబంధశబ్దము[2] శ్లోకమను నర్థములో కూడ "అమరుకి" కవి వాడినట్లు చెప్పబడు చున్నది. ప్రస్తుతము కావ్యమను నర్థములోనే ప్రబంధశబ్దము స్థిరపడినట్లు చెప్పవచ్చును.

ఈ రీతిగా సంస్కృతకవులే కాక మన తెలుగుకవులు నయితమీ పదమును ఎక్కువగా కావ్యమను నర్థములోనే ప్రయోగించిరి. నన్నయభట్టు మాత్రము "సత్యవాక్ప్రబంధ శతసహస్రశ్లోక, సంఖ్యమయినదాని .... ....".[3] సత్య వాక్ప్రబంధ అని కూర్పబడిన లేక రచింపబడిన అను నర్థములో ప్రబంధశబ్దమును ప్రయోగించినాడు. నన్నెచోడుడు ".... .... లోకమునం బ్రసిద్ధిగా, బెంగిగ విస్తరించెద ప్రబంధము సద్రస బంధురంబుగాన్"[4] అని ప్రబంధశబ్దమును ప్రయోగించినాడు. ఆంధ్రమహాభారతములో తిక్కన సోమయాజి "ఈ ప్రబంధ మండలికధినాథుగా నేపురుషుని పేర్కొనువాడ" నను సందర్భమునను, ఈ

---

1. పైది పుట 20
2. "అమరుక కవేరేకః శ్లోకః ప్రబంధశతాయతే" పైది పుట 21.
3. "ఆంధ్రమహాభారతము" ఆది. ప. అశ్వా. 3, పద్యము 9.
4. కుమారసంభవము ప్ర. ఆ. 48 వ పద్యము.

వ్యక్తంబులగు ప్రబంధంబులు దేవసన్నిధిని ప్రకటింపుటయు నొక్కయారాధన విశేషంబ"ని చెప్పిన దానివలన ఈ ప్రబంధశబ్దము ప్రయోగింపబడినది. ఈ వాక్యసందర్భము పురస్కరించుకొని చూడగా తిక్కనార్యుడు భారతగ్రంథమునే గాక భారతమందలి ఒక్కొక్క పర్వమును ఒక్కొక్క ప్రబంధముగా భావించి పేర్కొనినట్లు కానవచ్చుచున్నది. ఈ కవి తరువాత కవిత్రయములోని మఱియొక కవి ఎఱ్ఱాప్రగడ తన "నృసింహపురాణము"న గ్రంథములో "ఇట్లు మహాప్రబంధ కల్పనాకుతూహలాయత్తచిత్తుండనై" అనియు, హరివంశమున "జగదర్పితంబగు ప్రబంధము నిర్మింప నుపక్రమించితి" ననియు రచించుట చూడగా నెఱ్ఱన తన కృతులైన నృసింహపురాణ హరివంశములను ప్రబంధ నామములతో వ్యవహరించెననియే చెప్పవీలగుచున్నది. ఇంతేకాక ఇతనికి సాక్షాత్తు 'ప్రబంధపరమేశ్వరుడ'ను బిరుద నామమున్నది. ఇట్లు ఇన్ని తావుల ఇందరు కవులచే ప్రయోగింపబడిన 'ప్రబంధ' శబ్దమును పురస్కరించుకొని చూడగా ప్రబంధమనగా కావ్యమనియే అర్థము గ్రహింపవచ్చును.

"ఆంగ్ల నిఘంటువులను పరిశీలింపగా ఈ ప్రబంధ శబ్దమునకు **A succes-sion uninterruptedness, a Continuity or connected narrative, A work of imagination** అను నర్థములు కానవచ్చుచున్నవి".[1] ఈ నిఘంటువులన్నింటిలో రెండు విశేషములు ప్రధానములై యున్నవి. ఒకటి ప్రబంధమనగా కథాసూత్రము తెగక సాగివచ్చుచున్న కథేతివృత్తము రెండు కల్పితకావ్యము అనునవి. ఇక సామాన్యముగా మన నిఘంటువులను పురస్కరించుకొని ప్రబంధ శబ్దమునకు అర్థము నిర్ణయింపవలయునన్నచో 'ప్రకృష్టమైనబంధము లేక కూర్పు' కలది అనియు చెప్పవలసివచ్చును .అట్టిచో ప్రకృష్టమైన కూర్పు కలిగిన ఏ సాహిత్యమునైనను ప్రబంధమను పేరుతో వ్యవహరింపవచ్చును.

కాని సాహిత్య చరిత్రకారులు శ్రీకృష్ణదేవరాయల కాలమున వెలసిన రచనలకే ప్రబంధములని నామములిడి ఆ కాలమునే ప్రబంధయుగముగా పేర్కొనిరి. సాముదాయికముగా రాయలయుగమందు వెలసిన సాహిత్య

---

1. "ప్రబంధవాఙ్మయము" పి. యశోదారెడ్డి పుట. 2 (నుండి ఉద్ధృతము)

లక్షణములు కొంచెమించుమించు పురాణయుగమునందు పయితము గోచరించు చున్నవి. అయ్యును ఆ యుగమును ప్రబంధయుగముగా ఆ సాహిత్యమును ప్రబంధకావ్యయుగముగా, ఆ కవులను ప్రబంధకవులుగా పేర్కొనక కేవలము రాయలయుగమును మాత్రమే ఆ పేరుతో పేర్కొని వ్యవహరించుచున్నారు. ఇందుకు కారణమేమని ప్రశ్నించగా లోకరూఢి అని మాత్రమే సమాధానము చెప్ప వచ్చును.

కాని కృష్ణదేవరాయల కాలము నుండి బయలుదేరిన కొన్ని కావ్యవస్తువులకు ప్రబంధములను ప్రత్యేకనామము పూర్వులీయలేదు కాని విమర్శకులు అవిరమ్ముగా వాకొనుట జరిగినది. రాయలకాలము నుండి జరిగిన రచనలలో వైలక్షణ్యమే అట్టి ప్రత్యేక నామసృష్టికి దారితీసినది. ఆ వైలక్షణ్యమును పరిశీలించి విశ్లేషించి డాక్టర్ కాకర్ల వెంకటరామనరసింహం ప్రబంధశబ్దమును క్రింది విధముగా నిర్వచించిరి.

"కథైక్యమును అష్టాదశవర్ణనలును గలిగి శృంగారరస ప్రధానమై అర్థాలంకారయుక్తమగు శబ్దమును గ్రహించి యాలంకారిక సాంకేతికములకు విధేయమై ఇతివృత్తగతులయందును ఉక్తులయందును లోకాంతరీకరణము గాక స్వతంత్రరచనయే యైన తెలుగు కావ్యము ప్రబంధము".[1]

ఈ విధముగా రాయలకాలమున వెలసిన మనుచరిత్రాదులందు ప్రబంధ శబ్దము రూఢమైన తరువాత అనేక ప్రత్యేకతలతో వెలయదానికి కొన్ని లక్షణ ములు అమరినవి. అందుకే అప్పకవ్యాదులు ప్రబంధ లక్షణములను ప్రత్యేకించి చెప్పినారు. ఈ విధమైన ప్రబంధకోటికి చెందినవానిలో "వైజయంతీవిలాసము" అను ప్రబంధ మొకటి కలదు. దీని రచయిత సారంగు తమ్మయ్యగారు. ఈ ప్రబంధమును పరిశీలించుటకు పూర్వము కవి జీవితమును గూర్చి తెలియజేయు ఉచితమని భావించుచున్నాను.

1. "ఆంధ్ర ప్రబంధము - అవతరణవికాసములు" డా. కె.వి.ఆర్. నరసింహం పుట 18

# కవి పరిచయము

(జీవిత విశేషములు - గురువు - కవికాలమును గూర్చి పలువురి అభిప్రాయముల వివరణ - ఇతరకృతుల పరిచయము)

ఒకే చిత్రమును పలువురు చిత్రకారులు రచించి నప్పటికి దానివలన కీర్తి వారిలో ఎవరికో ఒకరికి మాత్రమే దక్కును. అదేవిధముగా విప్రనారాయణుని చరిత్రను ఇతివృత్తముగా గ్రహించి పలువురు పలువిధములుగా రచించినప్పటికి సారంగు తమ్మయ్య రచించిన "వైజయంతీ విలాసము"నకు వచ్చిన వ్యాప్తి కీర్తి దేనికీ రాలేదనియే చెప్పవచ్చును. ఇట్టి ఖ్యాతిగడించిన కవి యే కాలము వాడో నిర్ణయించుట కొంచెము క్లిష్టమే యగుచున్నది. దీనికి కారణము ఈతడు పూర్వకవి యగుటయే. పూర్వకవులలో ఎక్కువమంది తమ గ్రంథములందు జీవిత విషయములను వివరించలేదు. దానికి కారణము అనాడు విమర్శకుడు కాని పాఠకుడుగాని వ్యక్తిని బట్టిగాక కవిత్వమహత్త్వము గ్రహించియే గ్రంథమునకు విలువనిచ్చెడి వారగుటవలననే యని ఊహింపవచ్చును. ఈ విధమైన మెప్పునే ఏ కవియైనను కోరుకొనుట సహజము. ఈ విధమైన మెప్పునుపొంది సాహిత్య లోకమున వ్యాప్తినొందిన ప్రబంధము "వైజయంతీ విలాసము". ఆంధ్ర సరస్వతికే అలంకారము.

## 1. జీవితము - వంశక్రమము :

"వైజయంతీ విలాసము" నందు వ్రాయబడిన దానినిబట్టి సారంగు తమ్మయ్యగారి వంశక్రమము ఈవిధముగా పేర్కొనవచ్చును.

సారంగువారి వంశమునకు మూలపురుషుడు సారంగధరుడు. ఈతడు భారద్వాజసగోత్రుడు. ఈతని నామమే వీరి గృహనామముగా మారినది. ఈతని భార్య గంగమ్మ వీరిరువురకు పుట్టినవాడు గిరిమంత్రి. ఈతని వలన చంద్రమ్మకు గిరిప్రభువు, తమ్మన యను కుమారులుదయించిరి. వీరిలో తమ్మన వలన తిమ్మాయికి నరసింహమంత్రి, గిరిపమూపతి అను కుమారులుజన్మించిరి. నరసింహమంత్రి

వలన అక్కమ్మకు అనంతమంత్రి, తమ్మయ, వేంకటాద్రి యను పుత్రులు కల్గిరి. వీరిలో మధ్యముడే మన ప్రబంధ రచయితయగు సారంగు తమ్మయ్యగారు.

## వంశవృక్షము

పై వంశక్రమయునుబట్టి సారంగువారి వంశవృక్షము ఈవిధముగా గ్రహింపవచ్చును.

సారంగధరుడు
గంగమ్మ
|
గిరిమంత్రి
చంద్రమ్మ

గిరిప్రభువు

తమ్మన
తిమ్మాయి

నరసింహమంత్రి
అక్కమ్మ
|

గిరిమాధవుడు

అనంతమంత్రి తమ్మయ్య వేంకటాద్రి

తమ్మయ్య శ్రీరామభక్తుడు. ఆ శ్రీరాముడే తనకు కలయందు కన్పించి కావ్యము నంకితమిమ్మన్నట్లు కవియే పల్కినాడు.

సీ॥ రవికోటి.... .... .... ....

తే. .... .... .... .... ....
.... .... దివ్యపురుషు
డెదుటనిలుచుండి నాపేర నీవుపేయు
కావ్యమంకిత మొనరింపు భవ్యనరణి" (పీఠిక - 32)

క. అని పల్కునంతలో మే
ల్కొని నలుదిక్కులను గలయఁ గన్గొని స్వప్నం
బున గుల దైవము రఘుపతి
నను కవ్యని జేయ వచ్చినాడను తెలిపిన్"

(వై జ. పీఠిక ఈ పద్యములు 32, 33)

## 2. శాఖానిర్ణయము :

తమ్మయ్య ఏ శాఖకు చెందినవాడనుటలో కొన్ని వివాదములు తలయెత్తిన వనవచ్చు. వీరి శాఖను గూర్చి చర్చించిన వారిలో కందుకూరి వీరేశలింగం పంతులుగారు, చాగంటి శేషయ్యగారు ముఖ్యులు. వీరి వాదములలో నితడు నియోగిబ్రాహ్మణుడా ? మాధ్వుడా ? అన్నది చర్చించబడినట్లు కానవచ్చుచున్నది.

కందుకూరి వీరేశలింగంగారు సారంగుతమ్మయ్యను గూర్చి వ్రాయుచు ఇట్లు పలికిరి.

"ఈ ప్రాంతములయందు సారంగువారు సాధారణముగా మాధ్వులుగా నున్నారు. ఈ కవి తన వంశమును వర్ణించుచు

ఉ. తమ్మనయంబు ద్రోచుటకు ధారుణి బంధులు బందుపారిబా
తమ్మన రామభక్తిగం కార్మికు లెల్లను వివిబార చి
త్తమ్మన, జాపులందవిపి, ధార్మికులీతని చెంత. పంచిప్ప
త్తమ్మన, నాగిరి ప్రభుని, తమ్మన మించెను దంచితస్థితిన్

౪. తమ్మ మంత్రి, గాంచె, తిమ్మాయి యందు,
నందనుల, శౌర్య సంహు, నారసింహు,
చతురబుద్ధి చంద్రు, సత్కళాగుణచంద్రు,
గిరిచమూపచేంద్రు, గీర్తిసాంద్రు

తన తాతను రామభక్తునిగా జెప్పుటచేతను అతని భార్యను తిమ్మాయి యని చెప్పుటచేతను కూడ ఇతడు మాధ్వవంశజుడేమో యని యూహింపదగి యున్నది.

౫. సారమతి యానృసింహుడు
వారాశిగభీరుడ తుల వైభవమున గౌ
రీ రమణీశుడుంబలె
నారూఢాన్వయ వరించె నక్కమసాధ్విన్

అని తన తల్లి దండ్రులను పార్వతీపరమేశ్వరులతో బోల్చుట చేతను తన పూర్వులకు అమాత్యాది పదములను జేర్చుచు వచ్చుట చేతను కవి నియోగి బ్రాహ్మణుడని తోచుచున్నది"[1] కందుకూరివారు తన అభిప్రాయము ప్రకారము సారంగు తమ్మయ్య మాధ్వుడనియు వేరొక ఉపపత్తి ప్రకారము నియోగిబ్రాహ్మణుడనియు చెప్పినట్లు తెలియుచున్నది.

పై అభిప్రాయములో కందుకూరివారు "ఈ ప్రాంతముల యందు సారంగు వారు మాధ్వులుగా నున్నారు" అనుదానిలో ఈ ప్రాంతము అనునది రాజమహేంద్రవర ప్రాంతముగా భావించినారు నందిరాజు చలపతిరావుగారు. ఇది వాస్తవమే యయి యుండవచ్చును. కారణము పంతులుగారి నివాస ప్రాంతము రాజమహేంద్రవరమగుటయే. రాజమహేంద్రవరము ప్రాంతములందు నివసించు సారంగువారు మాధ్వులగుటచే సారంగుతమ్మయ్య కూడ మాధ్వుడనునభిప్రాయము చలపతిరావుగారు ఖండించిరి "ఈ కవి మాధ్వుడని తెలియజేయునంశము లేమియు గ్రంథమందు లేకున్నను రాజమహేంద్ర ప్రాంతములనున్న సారంగు

---

1. ఆంధ్రకవుల చరిత్ర.

వారసు మాధ్వులనెఱిగిన తరమున శ్రీ వీరేశలింగము పంతులు గారితనిని మాధ్వుడు కాదన్నారు. అది సమంజసము కాదు. నందిరాజు ఇంటిపేరు గలవారు నాలుగు కులములలో నున్నారు."[2] అని పంతులుగారి అభిప్రాయమును ఖండిస్తూ "ఇతడు వి వైష్ణవ గురుకులవాసము చేయుటచే నీ వైష్ణవచారిత్రమును రచించియుండును"[1] అని తన అభిప్రాయమును తెల్పినాడు చలపతిరావు.

3. నారాయణరావుగారు “మాధ్వుడగు సారంగు తమ్మయ్య”[2] అని సారంగు తమ్మయ్యను గూర్చి వ్రాసినారు. దీనివలన ఈ కవిగారు మాధ్వుడనియే తెలియుచున్నది.

ఈ విషయము గూర్చి చాగంటి శేషయ్యగారు తన అభిప్రాయమునిట్లు వెల్లడించినారు. “మాధ్వులు శివనిందను చేయుటయు, అమాత్య మంత్రి శబ్దములను తమ నామములకు చివర జేర్చుకొనుటయు శివపరములగు నామములను ధరించుటయు మాధ్వులలో గూడ నచ్చటచ్చట లేదు. ఈ ప్రాంతములందలి సారంగువారు భారద్వాజసగోత్రజులు. కవియు ఆ గోత్రజుడే. భారద్వాజసగోత్రజులలో సారంగు వారను ఇంటిపేరుగల నియోగి బ్రాహ్మణులున్నట్లు ఋజువయినచో తప్ప తమ్మయ్య కవి మాధ్వశాఖా బ్రాహ్మణుడనియే నిశ్చయింపవలసి యున్నది”[3]

శేషయ్యగారు వీరేశలింగంగారు సారంగు తమ్మయ్య నియోగి బ్రాహ్మణుడన్న అభిప్రాయమును పూర్తిగా ఖండించి తుదకు సారంగు తమ్మయ్యను మాధ్వుడుగానే స్థిరపరచినారు

వైష్ణవాచారములు తెలిసిన మాధ్వులు కూడ నుండుట సహజమే. కనుక సాంప్రదాయములను అవగాహనగునట్లు గ్రంథరచన చేసినంత మాత్రముచేత ఆ కవియును వైష్ణవుడని చెప్పుట సమంజసము కాదేమో. పైన వివరింపబడిన పెక్కుమంది అభిప్రాయములలో సారంగు తమ్మయ్యగారు మాధ్వుడనియే తేలు

1. “వైజయంతీ విలాసము” పరిష్కర్త నందిరాజు చలపతిరావు విజ్ఞాపనము
2. “ఆంధ్రవాఙ్మయ చరిత్రము” కె. నారాయణరావు, పుట 182.
3 “ఆంధ్రకవితరంగిణి” చాగంటి శేషయ్య, 8వ సంపుటము, పుట 92, 93

చున్నది. "శ్రీరామచంద్ర కరుణాంతరంగిత వైభవ సారంగు నృసింహమంత్రి తనూభవ విరచిత భగవద్భాగవతకైంకర్య విధాన తమ్మయాభిధాన ప్రణీతంబైన" అని ఆశ్వాసాంత గద్యలలో చెప్పుకొనుటచే తమ్మయ్య వైష్ణవుడని చెప్పుటయే సమంజసమని తోచును. భగవద్భాగవతకైంకర్యము శ్రీ వైష్ణవులకు సమ్మతమైన ఆచారము.

## 3. గురువు :

పూర్వకవు లేయే గురువులవద్ద విద్యాభ్యాసము చేసియున్నది ఎవరికి వారి వ్రాతల వలననే తెలిసికొనుట సాధ్యమగును. మన కవిగారి గురువు కందాళప్పలాచార్యులు. ఈ విషయమును వారు గ్రంథ పీఠికలోనే వ్యక్తపరిచిరి.

క. వందారు దానవనతా
మందారు స్వేదశాస్త్రమహిత వర్గా
బృందారక గురు మద్గురు
కందాళప్పల గురు న్జగద్ధితు గొలుతున్" (వై. వి. పీఠిక 11)

మన సాహిత్య చరిత్రలో ఇద్దరు కందాళప్పలాచార్యులు కన్పించుచున్నారు. చిత్రభారత కృతిపతియగు ఎనుములపల్లి పెద్దయామాత్యుని పెదతండ్రి తండ్రులగు నారయ మాదయలకు కందాళప్పలాచార్యులొకరు గురువై యుండినట్లు ఆ గ్రంథకృత్యాదిలో కలదు. ఈతని మనుమడైన కందాళప్పలాచార్యులొకరు గలరు. ఈతడు వియ్యూరి వేదాద్రికి గురువు. "మన తమ్మయ్య ఆతనికి శిష్యుడగుట కవకాశము గలదనిరి చాగంటి శేషయ్యగారు.[1] ఈ కందాళప్పలాచార్యులే చిత్రభారత కృతిపతి గురువని వీరే వ్రాసిరి.[2]

## 4. కాలము :

ఈ "వైజయంతీవిలాస" ప్రబంధకర్తయగు సారంగు తమ్మయ్య యే కాలమువాడో నిర్ణయించుటలో పలువురు పలువిధములైన అభిప్రాయములను

1. "ఆంధ్ర కవితరంగిణి" చాగంటి శేషయ్య, 8వ సంపుటము, పుట 88.
2. పైది పుట 88.

వెలియిచ్చిరి. ఈతని కాలము తెలిసికొనుటకు ఈతని గ్రంథపీఠికలో నొకపద్యము ఆధారమగుచున్నది. ఈతడు తన గురువును స్తుతిస్తూ చెప్పిన పద్యము కూడ కాలనిర్ణయమునకు తోడ్పడినది. ఈ కవి గోలకొండకు కరణముగా నుండెడివాడట. ఆ సమయమున ప్రభువు తనను "రమ్ము పొమ్ము" అని గౌరవించెడివాడట.

చ. జననుత తేజులౌనృపులనెల్ల మహమ్మదు శాహి మేలు నీ
యెనుబది నాల్గు దుర్గముల నేలిన యేలిక గోలకొండ ద
ద్దన నగరస్థలిన్ కరణికం బొనరించెడు పెద్దమంత్రి యా
జనపతి రమ్ము పొమ్మన బ్రతుక్ జయపెట్ట గృహస్థులౌనన్"

(వై. జ. పీఠిక 31)

ఈ కవిని రమ్ముపొమ్ము అనిన మహమ్మదుశాహి ఎవరన్నది వివాదములకు దారితీసినది. ఈ వివాదములలో ముఖ్యముగా ఇద్దరు రాజులను గూర్చి చర్చింపబడినది. వారిలో ఒకరు కుతుబ్‌షాహీ వంశీయుడైన మహమ్మద్‌కులీ కుతుబ్‌షాహి యని కొందరి వాదన మరికొందరు బహ్మనీసుల్తానగు రెండవ మహమ్మద్ షాహి యని వాదించిరి.

ఈ కులీకుతుబ్‌షాహీ రాజవంశము సుల్తాన్‌కుతుబ్ ఉల్ ముల్క్ (1512–1548)తో ప్రారంభమయినట్లు తెలియుచున్నది. ఈతడు పర్షియాదేశస్థుడు. హందాన్‌నగరమునకు చెందిన కారాకుయిన్‌లూ (కరిగొఱ్ఱె) తెగకు చెందిన రాజ కుటుంబమువారు ఈ తెగను వారి ప్రతిపక్షమైన అక్‌కుయిన్ (తెల్లగొఱ్ఱె) తెగవారు ఓడించి వారి రాజ్యాన్ని స్వాధీన పరచుకొనిరి. కారాకుయిన్‌లూ తెగకు చెందిన మగవారినందరిని చంపిరి. సుల్తాన్‌కులీ భారతదేశమునకు పారిపోయి వచ్చినాడు. బీదర్‌కు చేరుకున్నాడు. అప్పుడు బీదర్‌ను రాజధానిగా చేసికొని బహ్మనీరాజ్యమును మహమ్మద్‌షా పాలించుచుండెను. మహమ్మద్‌షా ఆయనకు స్వాగతమిచ్చి, ఆదరించినాడు. అతని అంగరక్షకదళములో చేర్చుకొనినాడు. ఒక వేట సందర్భములో ఆయన చూపిన పౌరుషకు మెచ్చి సుల్తాన్ వరంగల్ జాగీరునిచ్చి 150 అరబ్ అశ్వదళమును కూడా బహూకరించి సుల్తాన్‌కులీ

సత్కరించినాడు. బీదర్ కోటలో దక్కనీ సేనానాయకులు తిరుగుబాటు చేసినప్పుడు సుల్తాన్ ప్రాణాలను కాపాడినందుకు సుల్తాన్‌కులీకి క్రీ.శ. 1487లో గవాస్‌ఖాన్ బిరుదులభించినది.

బహదూర్ గిలాని కొంకణంలో లేవదీసిన తిరుగుబాటును అణచివేసినప్పుడు కుతుబ్‌ఉల్‌ముల్క్ బిరుదు లభించినది. మహమ్మద్‌షా గోల్కొండ కోటలో కుతుబ్‌కులీని తెలంగాణాకు తరఫ్‌దారు (గవర్నరు)గా చేసి అమీరుల్ ఉమ్రా బిరుదు ఇచ్చినాడు.

సుల్తాన్‌కులీ 1512లో గోల్కొండ రాజధానిగా స్వాతంత్ర్యము ప్రకటించినాడు. ఆటుతరువాత కూడా బహమన్ రాజ్యవారసులకు ఏటేటా బహుమతులూ, ధనమూ పంపుతూనే ఉండేవాడని గార్డన్ మెకంజీ వ్రాసినాడు.

కృష్ణరాయల అనంతరము రాజ్యములో అంతఃకలహాలు ప్రారంభమయినాయి. అంతలోపల సుల్తాన్ గోల్కొండను ధృఢపరచుకొనినాడు. సైన్యాన్ని పునర్నిర్మించుకొనినాడు. స్థానిక నాయకుల తిరుగుబాట్లను అణచినాడు. గజపతుల సైన్యాధిపతి సీతాపతి (షితాబ్‌ఖాన్)ని కింటంమెట్టు యుద్ధంలో ఓడించి బెల్లంకొండ మొదలైన కోటలను పట్టుకున్నాడు. అచ్యుతరాయలను ఓడించి కొండవీడు, కొండపల్లి దుర్గాలను స్వాధీన పరచుకొనినాడు. ఆటు తరువాత తన సామంతుడైన నల్లగొండ కోట అధిపతి హీరాచంద్‌ను ఓడించినాడు, బీదరు సుల్తాను నుండి మెదక్‌ను సుల్తాన్‌కులీ స్వాధీనము చేసికొనినాడు. ఈ విధముగా వరంగల్ పరిసరాలకే పరిమితమైన రాజ్యమును క్రీ.శ. 1548 నాటికి మచిలీపట్టణము వరకు విస్తరింపజేసినాడు సుల్తాన్ కులీకుతుబ్‌షా.

ఈతడు క్రీ.శ. 1543 వరకు ఆంధ్రదేశమును పాలించినాడు. అర్ధశతాబ్దము పైగా అతడు భారతదేశములో నుండి దానినే తన నివాసముగ చేసికొనినాడు. తన రాజ్యములోని ప్రజలు ముప్పాతిక మూడు వంతులు హిందువులే కాబట్టి వారి హృదయాలను చూరగొంటే తప్ప సుస్థిరముగా రాజ్యము చేయలేమని సుల్తాన్‌కులీ గుర్తించినాడు. తాను పరదేశీయుడనీ ఇతర మతమువాడనీ ప్రజలు మరచిపోవునట్లుగా అనురాగముతో పాలించినాడు. జాతి మత భేదాలను పాటింపక అర్హత

న్నవారికి గొప్ప ఉద్యోగము లిచ్చినాడు. ఉత్తరోత్తర కృష్ణదేవరాయలవారి అల్లుడైన అరవీటిరాయలు మొదట ఈ సుల్తాన్‌కులీ కొలువులో నున్నవాడే ఇటువంటి తెలుగు సర్దార్ల సహాయముతో కులీకుతుబ్‌షా ఆంధ్రదేశము నంతటినీ ఒకరాజ్యము క్రిందికి తీసికొనివచ్చి జాతీయతకు అంకురార్పణ చేసినారు. కుతుబ్‌షాహీలు తాము వ్రాయించే సనదులు పార్సీలో వ్రాయించి యిచ్చినా ఆ విషయాలనే తెలుగులోనే వ్రాయించి యిచ్చేవారు. తెలుగు మండలములో తెలుగు ద్వారానే వ్యవహారాలు జరిపించినారు.[1]

సుల్తాన్‌కులీ సుదీర్ఘకాలము పరిపాలన చేసినారు. తొంబది సంవత్సరాల వయస్సులో సైతము రాజ్యమేలినారు. ఈతనికి నలుగురు కుమారులు గలరు. పెద్దవాడు హైదర్‌కులీ తండ్రి జీవితకాలములోనే మరణించినాడు. రెండవవాడు కుతుబుద్దీన్. ఇతనిని కులీకుతుబ్‌షా తన తరువాత రాజ్యానికి వారసునిగా ప్రకటించాడు. కాని మూడవ కుమారుడు జంషీద్‌కుతుబ్‌షా దురాశాపరుడై తండ్రిని చంపించి, అన్న కళ్ళు పీకించి రాజ్యాధికారమును చేజిక్కించుకొనెను. ఈ దుర్మార్గాలు చూచి సుల్తాన్‌కులీ నాలుగవ కుమారుడు ఇబ్రహీమ్‌షా పారిపోయి విజయనగరములో తలదాచుకొనినాడు. అతనికి అళియరామరాయలు ఆశ్రయ మిచ్చినాడు.

అప్పటికి విజయనగరములోని అంతఃకలహాలు పర్దుకొనినవి. కృష్ణదేవరాయల తరువాత రాజ్యము కోసము వారి సవతితల్లి కుమారుడు అచ్యుతరాయలూ, అల్లుడు అరవీటిరాయలు పెనగులాడుకొనిరి. అచ్యుతరాయలు మొదట నిలువగలిగినా రామరాయలతో రాజీపడి కొంత అధికారమును వదలుకొనక తప్పలేదు. క్రీ.శ. 1542 లో అచ్యుతరాయలు మరణించెను. ఆ తరువాత ఒకఏడాదైనా గడవకుండగనే రామరాయలు రాజ్యమంతటినీ కైవసము చేసికొనినాడు. కృష్ణదేవరాయల సోదరులలో ఒకడైన సదాశివరాయలకు పట్టముకట్టి అతని పేరుమీదుగనే రాజ్య

---

"కుతుబ్‌షాహీల ఆంధ్రభాషాపోషణము" సురవరం ప్రతాపరెడ్డి, అయ్యంకి వెంకట రమణయ్యగారి సన్మానసంచిక ప్రదాత డా॥ పి. ఆర్. రెడ్డి 1942 పుట 398.

మేలినాడు. ఎన్నో యుద్ధాలు చేసినాడు. భారతదేశాన్ని పాలించిన మహారాజులలో అళియరామరాయలు గొప్ప ప్రభువని చెప్పవచ్చును. ఇతడు ఎంతటియోధుడో అంతటి కాంతికాముడు. మహమ్మదీయులకు కూడా భారతదేశమే స్వదేశమని గుర్తించినాడు. సుల్తాన్ కులీ ఎలాగయితే హిందూ సర్దార్లను నమ్మి పెద్దపదవులలో నెలకొల్పినాడో అలాగే రామరాయలు మహమ్మదీయ యోధులకు ఉద్యోగములు నిచ్చినాడు. సైన్యములో వేలకువేలు ముసల్మానులను చేర్చుకొనినాడు. వారిలో ప్రముఖులకు గొప్ప ఉద్యోగములనిచ్చి, సామ్రాజ్యములోని అంతరంగిక రహస్యాలను సైతము వారికి తెలియనిచ్చినాడు. వారిని బాధ్యతాయుతమైన కార్యాలలో నియోగించినాడు. ఈ తురకసర్దార్లు చాలామంది విశ్వాసపాత్రముగా కొలుచుకొనినారు. ఇటువంటి వారినే పోషించిన రామరాయలు తన మాజీ యేలిక కుమారుడగు ఇబ్రహీమ్‌కు ఆశ్రయమిచ్చుటలో ఆశ్చర్యమేమియును లేదు.

ఇబ్రహీమ్ విజయనగరములో ఏడేళ్ళపాటు తలదాచుకొనినాడు. రాజ్యాంగ తంత్రనైపుణ్యాన్ని అలవరచుకొనినాడు. తెలుగు సాహిత్యమంటే అభిరుచికల్గిన ఇబ్రహీం కుతుబ్‌షా విజయనగరములో తలదాచుకొన్న కాలములోనే భట్టుమూర్తి మొదలగు కవులతో పరిచయము పెంచుకొని ఆంధ్రము నందు పాండిత్యము సంపాదించుకొనినాడు.

క్రీ.శ. 1550 లో జంషీద్ కేన్సర్‌తో చచ్చిపోయాడు. ఆయన మరణానంతరము మంత్రి జగదేకరావు ఇతర హిందూ సర్దార్లు కలసి విజయనగరములో తలదాచుకొనిన ఇబ్రహీంను రాజ్యానికి ఆహ్వానించినారు కోవిల్‌కొండ వరకు ఎదురువెళ్ళి ఆయనను తోడితెచ్చి గోల్కొండ సింహాసనము ఎక్కించినారు. పట్టము కట్టుకొన్నాక ఇబ్రహీం ఎన్నో ప్రజోపయోగకార్యాలు చేసినాడు. దొంగల బాధలేకుండా రాకపోకలు సురక్షితముగా నుండేటట్లు చేసినాడు. వర్తకము అభివృద్ధి చేసినాడు. చెరువులు త్రవ్వించినాడు. నగరాలు నిర్మించినాడు. తోటలు వేయించినాడు. కవులను, పండితులను పోషించి తెలుగు కృతులను అంకితము

---

1. "సమగ్ర ఆంధ్ర సాహిత్యం" (నవాబులయుగం - శ్రీ ఆరుద్ర, పుట 5 పైదానినుండి ఉద్ధృతము)

డాక్టర్. వేరెడ్డి మస్తాన్ రెడ్డి
ఎం. ఏ., పిహెచ్. డి.
పోలేపెద్ది రాధాకృష్ణమూర్తి
ఎం. ఏ., ఎం. ఫిల్.
ఆంధ్రోపన్యాసకులు

ఎస్. కె. ఆర్. బి. ఆర్. కళాశాల
నరసరావుపేట

# ప్రశంస

సుమారు ఆరు సంవత్సరాల క్రితం 1988లో మా మిత్రులు శ్రీ దండా హనుమంతరావుగారు "ఎం. ఫిల్. పట్టం కోసం వైజయంతీవిలాసాన్ని పరిశోధనాంశంగా తీసుకొన్నా" నని చెప్పినప్పుడు చాల ఆనందించాం. మా గురువర్యులు డాక్టర్. ఆకురాతి పున్నారావు గారి పర్యవేక్షణలో వారి కృషి ఫలవంతమై, ఇప్పుడా సిద్ధాంత వ్యాసం గ్రంథరూపంలో మా చేతికందటం ఆ ఆనందాన్ని ద్విగుణీకృతం చేసింది.

దక్షిణాంధ్రయుగ సాహితీ సముద్రంలో ఉవ్వెత్తుగా ఎగిసిన అనేక ప్రబంధ తరంగాలలో సారంగు తమ్మయ్య కృతమైన వైజయంతీ విలాసానికి ఒక విశిష్టమైన స్థానమున్నది. యుగధర్మాన్ననుసరించి కవి దాన్ని అతివేల శృంగార పరిపుష్టం గావించినప్పటికీ, చివరి కది భక్తిలోనే పర్యవసించటం ఇందులోని విశేషం. దానికి కారణం ఈ ప్రబంధనాయకుడు విప్రనారాయణుడు - తొండరడిప్పొడి ఆళ్వార్ - ప్రసిద్ధ ఆళ్వారులలో ఒకరు కావటమే. ధారాళమైన పద్యరచన, మన నిత్య జీవితంలో కలిసిపోయిన సామెతలు, నానుడులు, మనస్సును ఆకట్టుకొనే శబ్దార్థాలంకారాలు, వీటన్నింటితోను సమ్మిళిత మైన భక్తి తత్వం-ఇన్నింటితో పాఠకుడిని భౌతిక ప్రపంచానికి దూరంగా రసజగత్తులోకి తీసుకొని వెళ్లటం ప్రబంధ ప్రశస్తికి ప్రధాన హేతువులు.

"కొలువు దీర్చిన యొద్దోర గూర్మి నతివి
భాగమతిని గారవముతో పట్టమహిషి
పదవి నిచ్చి, కల్పించె నభ్యుదయ మార్గ
గతులనెన్నొ ప్రజావళి సుఖము గోరి

తనదు కూరిమిరాణి హృదంతరముల
మరువు నూపెడు సరిక్రొత్త తెరువులందు
ప్రణయ సంకేత చిహ్నమై పరిమళింప
భాగ్యనగరమ్ము గట్టించెఁ బార్థివుండు." [1]

ఈ కథనే ఇతివృత్తముగా గ్రహించి శ్రీ పాలా వేంకటసుబ్బయ్యగారు "భాగ్యమతి" అను పద్యకావ్యమును, నార్ల చిరంజీవిగారు "భాగ్యనగరం" అను నాటకముగాను రచించినట్లు అబ్బరాజు శ్రీనివాసమూర్తిగారు [2] తమ గ్రంథమందు పేర్కొనిరి.

ఈ మహమ్మద్ ఖులీ గూర్చి వివరించుతూ కంభంపాటి సత్యనారాయణ గారు "వైజయంతీ విలాసము వ్రాసిన సారంగు తమ్మయ ఈయన కాలమువాడే. గోల్కొండ కరణము" అని పేర్కొనిరి. [3] సురవరము ప్రతాపరెడ్డిగారు కూడ ఈ యభిప్రాయమునే వెలిబుచ్చిరి. [4]

ఈ కవి కాలమును నిర్ణయించుటకు మరొక ఆధారము అతడు చేసిన గురుస్తుతి సారంగు తమ్మయ్య గురువును యీ విధముగా స్తుతించినాడు.

---

1. "భాగమతి" అబ్బరాజు శ్రీనివాసమూర్తి, పుట 41.
2. ముందుమాట (భాగమతి) అబ్బరాజు శ్రీనివాసమూర్తి.
3. "ఆంధ్రులచరిత్ర - సంస్కృతి-II" కంభంపాటి సత్యనారాయణ, పుట 315
4. "ఖుతుబ్‌షాహీల ఆంధ్రభాషాపోషణము" (అయ్యంకి వెంకటరమణయ్యగారి సన్మాన సంచిక 1942) పుట 310.

కం. "మందార దానజవరా
మందార న్వేదశాస్త్ర మహితప్రజ్ఞా
బృందారక గురు సద్గురు
కందాళప్పం గురు జగద్ధితున్ గొల్తున్"
(వై. జ. పీఠిక 11)

శ్రీ వీరేశలింగం పంతులుగారు పై "జనపమతేజాలా" అను పద్యము నందలి మహమ్మదుశాహి యనగా మహమ్మదు ఖులీకుతుబ్‌షాగా భావించి, అతడు క్రీ. శ. ౧౫౮౧ (1581) ౧౬౧౧ (1611) నడుమరాజ్యము చేసినవాడు కావున కవియు నాకాలమువాడే అని నిర్ణయించిరి.[1]

కాని ఈ నిర్ణయము పొరపాటని శ్రీ చాగంటి శేషయ్యగారు ఈ క్రింది యుపపత్తులను జూపిరి.

చిత్రభారతకృతిపతి యగు మెసుములపల్లి పెద్దయామాత్యుని తండ్రి పెద్ద తండ్రియగు మాదయనారయలకు గందాళప్పలాచార్యులు గురువై యుండినట్లు గ్రంథము కృత్యాదియందుకలదు. ధర్మన కవి చిత్రభారతమును క్రీ.శ. ౧౫౧౦ (1510) ప్రాంతమున రచించియుండెనని సహేతుకముగా అతని చరిత్రమున వ్రాసియుంచెను. అప్పలాచార్యులు క్రీ శ. 1480–1550 ప్రాంతము వాడని అందు తెలుపబడెను. సారంగు తమ్మయ్య అతనికడ శిష్యుడుగా నుండినచో మహమ్మదు శాహి కాలమునాటికి డెబ్బదేండ్ల వయసుగల వాడగును. ఆకాలమున ఈ కావ్యము రచించి నాడనుటచేత ఆ మహమ్మదు శాహి శ్రీ పంతులుగారూహించిన మహమ్మదుఖులీ కుతుబ్షా కాదనియు మహమ్మదు షాహ అను మరియొక ప్రభువని తలంపవలయునని వారి యభిప్రాయముగా తెలిపిరి.[2] ఈ మహమ్మదు షాహను రెండవమహమ్మదు షాహగా పేర్కొనిరి. ఇతడు క్రీ శ. ౧౪౮౧ (1481) లో

1. "ఆంధ్రకవులచరిత్రము" (ద్వితీయభాగము) వీరేశలింగంపంతులు పుట. 189
2. "ఆంధ్రకవితరంగిణి" చాగంటి శేషయ్య పుట. 84

సింహాసనము నెక్కి ౧౫౧౮ (1518)లో చనిపోయెను. ఇతనినే కృష్ణదేవరాయలు క్రీ.శ. 1512లో చెఱనుండి విడిపించెను. ఈతని కాలముననే ఇతని యొద్ద సేవకుడుగా నున్న కులీకుతుబ్షాయనువాడు తన ప్రభువును ధిక్కరించి స్వతంత్రుడయ్యెను. ఇతడు స్వతంత్రుడు కాకపూర్వమో, స్వతంత్రుడైనను వీ బహమని మహమ్మదుషాహ పూర్తిగా నశింపక పూర్వమో తమ్మయ్య గోలకొండకు కరణముగా నుండి ఈ గ్రంథమును రచించి యుండునని. పై పద్యములో చెప్పిన యెనుబది నాల్గుదుర్గముల పరిపాలనాధికారము బహమనీ మహమ్మదు షాహకు అన్వయించునుగాని, కులీకుతుబ్షా మనుమడైన మహమ్మద్ ఖులీకుతుబ్షా కన్వయింపదనిరి. బహమనీ మహమ్మదు షాహ బహమని రాజులలో కడపటివాడు. బహమనీరాజుల పాలనము క్రింద విశేష దేశముండెడిది. అందులో కడపటివాడైన యీ మహమ్మదుషాహ కాలములో నా రాజ్యమైదు భాగములుగా చీలిపోయెను. అందొక భాగమునకు మాత్రమే కులీకుతుబ్షా స్వతంత్రుడయ్యెను. అందుచే ఆ పద్యమునందలి వర్ణనము కులీకుతుబ్షా మనుమడైన మహమ్మదుకులీకి అన్వయింప దనిరి చాగంటిశేషయ్యగారు.

"పైన చెప్పిన కందాళప్పలాచార్యునకు పౌత్రుడైన అప్పంండితుడు మరియొకడున్నాడు. అతడు విరూపిపేదాద్రికి గురువు. మన తమ్మయ కవి యాతని శిష్యుడగుటకవకాశమున్నది. ఇంచుమించుగ మహమ్మదుఖులీ కుతుబ్షాకాలము కూడ అంతులకు సరిపోవును. అందుచే శ్రీవీరేశలింగంపంతులుగారూహించిన కాలము సత్యము కాకూడదా యని యెవరైన ప్రశ్నింపవచ్చును. మహమ్మదు ఖులీకుతుబ్షా కెనుబది నాలుగు దుర్గములంపై పరిపాలన లేదని పైన వ్రాసి యున్నాడను. "మహమ్మదుశాహి" యనగా బహమనీ మహమ్మదుషా యనియే నాయుద్దేశ్యము" [1] అని చాగంటి శేషయ్యగారు పలికిరి.

వారే అప్పలాచార్యుని వర్ణించిన సారంగువారి పద్యమునకును చిత్రభారత మున అప్పండితుని వర్ణించిన పద్యము ఒక్కపోలికగా నున్నవనిరి. "వందారు"

---

1. "ఆంధ్రకవితరంగిణి" చాగంటి శేషయ్య, పుట 85.

కబ్దమీకవికి బిరుదము వలె కన్పించుచున్నదనిరి. ఈ రెండు కారణములను బట్టి తమ్మయ్య మొదట అప్పండితుని శిష్యుడై క్రీ.శ. ౧౫౦౦ (1500) ప్రాంతమున మన్నవాడనియే యభిప్రాయమును వెలిబుచ్చిరి.

"షాహయనగా కృష్ణరాయల కాలములోని బహమనీ రెండవ మహ్మమ్మదు షాహ యని నిర్ణయించుటయే సమంజసము. దీనినిబట్టి వైజయంతీ విలాస జననము క్రీ.శ. ౧౫౧౦ (1510) ప్రాంతమని స్పష్టమగుచున్నది. అట్లు కాదనుటకు బలవత్తరములైన యుపపత్తులు లేవు" అని తన వాదమును సమర్థించిరి. చాగంటి శేషయ్యగారు.[1]

ఈ విషయమునందు ఆచార్య బిరుదు రామరాజుగారు ఇట్లు వివరించిరి. "చాగంటి శేషయ్యగారు చూపిన యుపపత్తులు అన్నియు సమంజసముగానే యున్నవి. కాని సుల్తాను సారంగు తమ్మయ్యను "రమ్ము పొమ్ము" అని యాదరించెడివాడట. రమ్ము పొమ్మనునంతటి యాదరణమును జూపుట దూరస్థుడగు బహ్మనీ సుల్తానుల కన్వయించుటకన్న సమీపస్థుడగు' కుతుబ్‌షాహీ సుల్తానున కన్వయించుట మీ_లరముగా నుండును. మీదుమిక్కిలి చాగంటివారు చెప్పెడి బహ్మనీ సుల్తాను ఆ వంశములో చివరివాడు. అతని కాలముననే బహమనీ రాజ్యము అంతరించెను. కనుక అతడు యెనుబది నాల్గు దుర్గముల నేలిన యేలిక యగుట పొసగదు. కాని కందాళప్ప లాచార్యుని గూర్చి చాగంటివారు చూపిన యుపపత్తులే సుసంజసముగా నున్నవి. చిత్రభారతమున పేర్కొనబడిన కందాళప్ప గురువే వైజయంతీ విలాసమున పేర్కొనబడిన కందాళప్ప గురువని యూహించుటకు ఓరుగల్లు, గోల్కొండ పట్టణముల సామీప్యము కూడ కొంత తోడ్పడుచున్నది".[2]

చాగంటివారి యభిప్రాయమును పల్లా దుర్గయ్యగారు ఖండించిరి.

---

1. పైది. పుట 88.
2. "సారంగు తమ్మయ్య – గీర్వాణభాషాసేవ" డా॥ బి. రామరాజు (కాంతి 1961 పుట 670)

"వైజయంతీ విలాస జననము 1510 ప్రాంతము. అట్లు కాదనుటకు బలవత్తరమైన యుపపత్తులు లేవు. అని చాగంటివారు అనిరి. తరువాత వీరి "ఆంధ్ర కవితరంగిణి" 11వ భాగము 69వ పుటలో "సారంగు తమ్మయ్య" రచించిన వైజయంతీ విలాసము నందలి కథయు నీ విప్రనారాయణ చరిత్రము నందలి కథయు నొక్కటియై యున్నది. ఇరువురును సమకాలికులే. ఒకరి కావ్యము నొకరు చూడక వ్రాసియుందురు. చదలువాడ మల్లన కాలము క్రీ.శ. 1680 ప్రాంతమని శ్రీ శేషయ్యగారు నిశ్చయించిరి. వీరిట్లు రెండు గ్రంథములందు రెండు విధములుగా వ్రాయుట చింత్యము. అయిన మొదట వ్రాసినదానికంటే పిదప వ్రాసినదే ప్రామాణ్యమగును. కావున తమ్మయ్య వీరి అభిప్రాయము ప్రకారము కూడ పదునారవ శతాబ్దివాడే కాగలడు కావున వీరేశలింగం పంతులు గారు తెలిపిన కాలమునే ప్రామాణ్యమైనదని నిస్సంశయముగా విశ్వసింపవచ్చును". [1]

"విప్రనారాయణ చరిత్ర" (మల్లన)కు పీఠిక వ్రాయును జయంతి రామయ పంతులుగారు, మల్లాది సూర్యనారాయణగారు తమ్మయ్యకవి క్రీ.శ. 1600 ప్రాంతము [2] వాడని తెలియజేసిరి.

ఆదిరాజు వీరభద్రరావుగారు "మహమ్మదుకుతుబ్‌షా 1612-1626 లో రాజ్యము చేసెను. ఈ సుల్తాన్ కాలములోనే సారంగు తమ్మయ్య యుండినట్లు నాయభిప్రాయము" [3] అని పల్కిరి.

చాగంటి శేషయ్యగారు చెప్పిన యభిప్రాయమును డా॥ దివాకర్ల వెంకటావధాని గారు యీవిధముగా పూర్వపక్షముచేసిరి,

1. "మల్లన, తమ్మయ్య కవుల విప్రనారాయణ చరిత్రములు" డా॥ పల్లా దుర్గయ్య (సా. వాఙ్మయ 1968) పుట.
2. "విప్రనారాయణచరిత్ర" పీఠిక. సాహిత్యపరిషత్ 1915.
3. "కుతుబ్‌షాహీల సాహిత్యపోషణము" ఆదిరాజు వీరభద్రరావు (సాహితీ వాఙ్మయము 1968)

"శ్రీ బొగంటి శేషయ్యగారు ఇతడు (మహమ్మదుశాహి) బహమనీలలో చివరివాడగు మహమ్మదుషా (1481-1518)యై యుండునని నిరూపించా. "ఎనుబదినాల్గు దుర్గములనేలిన యేలిక" యను విశేషణము మహమ్మదుషాయెడ అన్వర్థమగుట కవకాశమున్నను గోలకొండలోనున్న తమ్మయ యతడు రష్ముహొష్టని యాదరించుట కవకాశములేదు. అందుచే నిది కులీకుతుబ్‌షాను వర్ణించునదేయని తలంచి చెప్పవలసియున్నది. అప్పుడతని సమకాలికుడైన తమ్మయ 16వ శతాబ్ది యుత్తరార్ధమునను 17వ శతాబ్ది ఆరంభమునను నివసించెనని చెప్పవచ్చును"[1]

డా॥ యస్. వెంకటరమణయ్యగారు కూడ తన వ్యాసములో వైజయంతి విలాసకర్త మహమ్మద్‌కులీ కాలమువాడనియే వ్రాసిరి.

"His son and successor Muhammad Quliqutub Shah was no doubt well versed in Telugu he like his father was fond of the company of Telugu poets and scholars. The famous poet Sarangu Tammaya, the author of love poem Vaijayanti Vilasam proudly states that he was previliged to enjoy the friendship of the Sultan who would summon him ever now and then to the place of to converse with him"[1]

పై చర్చల సారాంశముగా సారంగు తమ్మయ్య మహమ్మదు కులీకుతుబ్‌షా కాలమునాటి వాడనియే చెప్పవచ్చును. ఈతని తండ్రియైన ఇబ్రహీమ్ కుతుబ్‌షా కాలములోనే మచిలీపట్టణము వరకు రాజ్యవ్యాప్తి జరిగినట్లు చరిత్రయందు చెప్పబడుట దీనిని ధృవీకరించుచున్నది. ఈ రాజ్యమే మహమ్మదుకులీకి సంక్రమించినది. ఈతడు యుద్ధాలుచేసి రాజ్యవ్యాప్తి చేసినట్లు కానవచ్చుచున్నది. తమ్మయ్య వ్రాసిన "యెనబది నాల్గుదుర్గముల నేలిన యేలిక" అనునది యీతనికే వర్తించుచున్నది. కనుక తమ్మయ్య ఈతని కాలమువాడనియే చెప్పుట సమంజసమని పించుచున్నది.

---

1. "The Quitb Shalhis" డా॥ యస్. వెంకటరమణయ్య ("కుతుబ్‌షాహీ సుల్తానులు - ఆంధ్రసంస్కృతి" సం॥ డా॥ వి. రామరాజు 1962)
1. "వైజయంతీ విలాసము" డా॥ దివాకర్ల వెంకటావధాని ("కుతుబ్‌షాహీ సుల్తానులు - ఆంధ్రసంస్కృతి" పుట 19, 20, సం. డా॥ వి. రామరాజు)

## ౫. ఇతర కృతులు :

తిమ్మయ్య ఆంధ్రమునందే గాక సంస్కృతము నందును పండితుడని అతనికృతులు చాటుచున్నవి. ఈ కవి విశిష్టాద్వైతమతానుయాయి యనియు "పరిచిత భగవద్భాగవత కైంకర్యవిధానుడని" యును వైజయంతీ విలాస అశ్వా సాంతగద్యలు చాటుచున్నవి. ఏవంవిధగుణ విశిష్టుడు గనుకనే సారంగుతమ్మయ నారదీయపురాణాం తర్గతమగు హరిభక్తి సుధోదయమునకు సంస్కృతవ్యాఖ్యానము రచించెను. ఈ వ్యాఖ్యానమునకు భక్తి సంజీవని యనిపేరు పెట్టినాడు. ఇది ఇరువది అధ్యాయముల గ్రంథము అధ్యాయాంతముల గద్యము యీవిధముగా మున్నది. "ఇతిసారంగుతమ్మ ప్రభుణా విరచితాయాం హరిభక్తి సుధోదయ టీకాయాం భక్తి సంజీవనాఖ్యాయాం ప్రథమోధ్యాయ". [1]

పై గద్యమున సారంగు తమ్మయ్య తనను ప్రభువుగా చెప్పికొనినాడు. మంత్రికులమున బుట్టిన పెద్దకరణము సుల్తానులు "తమ్మువొమ్మని" యొసర్చిన యాదరమున తానుకూడ స్వయముగా ప్రభువైన పిమ్మట యీ వ్యాఖ్యానమున వ్రాసి యుండును. అనగా వైజయంతీ విలాస ప్రబంధరచనమునకు తరువాతనే "భక్తి సంజీవని" రచన జరిగియుండును. పై జయంతి విలాసము శ్రీరామున కంకిత మిచ్చెను. శ్రీరామచంద్రుడు సారంగు తమ్మయ్యకు ఇలవేల్పు. ఆ శ్రీరామచంద్ర ప్రభువును తమ్మయ తన వ్యాఖ్యాన ప్రారంభమున నిట్లు స్తుతించెను.

"శ్రీరామచంద్రో స్వతనోతులక్ష్మీం
శ్రీ లక్షణాలంకృతిదివ్యమూర్తిః
యద్దర్శనా ద్దుఃఖముపాన్య నఖ్యం
పద్యః పరానందము పైతిలోకః" [2]

దీని తరువాత మరికొంత శ్లోకములున్నట్లును వానిలో తమ్మయ తనను గూర్చియు తన రచనను గూర్చియు తెలిపినట్లు తెలియుచున్నది.

---

1. "సారంగుతమ్మయ్య-గీర్వాణ భాషాసేవ" ఆచార్య బి. రామరాజు (కాం! 1081 నం॥ భార్గవవిద్యాదేవకులపతి పుట 870)
2. పైది. పుట 871.

"యస్యౌదార్యమివా కలస్య సతతం
కుర్వన్తి వానందివి
స్వర్థేను ముఖావదాన్య
మణయోప్యద్యోపినేహాగతా [1]

శ్లాఘ్యస్సాధు గుణాన్వితో
బుధజనైర్భాగీరథీ పట్టణే
సో యం మంత్రి దురంధరో
విజయతే సారంగుతమ్మ ప్రభుః" [2]

"తేనేయం క్రియతే టీకా
హరిభక్తి సుధోదయే
భక్తి సంజీవనీనామ్నా
విద్వత్సంతోషకారిణీ" [3]

పై శ్లోకములవలన సారంగు తమ్మయ్య మంత్రి దురంధరుడనియు 'ప్రభు' వనియు తెలియుటేగాక గోల్కొండ పట్టణమునకు 'భాగీరథీపట్టణ' మనియు మరొక పేరున్నట్లు తెలియుచున్నది.

హైదరాబాదు నగరమునకు 'భాగ్యనగరమ'ని పేరున్నట్లును అది సుల్తాన్ మహమ్మద్ ఖులీకుతుబ్‌షా ప్రియురాలి వలన నేర్పడినదనియు నొక ఐతిహ్యము కలదు. కొందరిది సత్యమనియు మరికొందరిది అసత్యమనియు వాకొనుచున్నారు. సుల్తాన్ మహమ్మద్ ఖులీకుతుబ్‌షా భాగీరథీ యను హైందవస్త్రీ వలన జన్మించి నట్లొక ఐతిహ్యమున్నది. [4]

---

1. అదే పుట 671 (మండి ఉద్భృతము)
2. పైది. 671
3. పైది. పుట 671
4. "History of Golkonda" by Andul Majeed Siddiqui page 68 "సారంగు తమ్మయ్యః గీర్వాణభాషాసేవ" నుండి ఉద్భృతము.

హరిభక్తి సుధోదయ వ్యాఖ్యానకారుడగు తమ్మయ్య తన తండ్రితాతలను గూర్చి యేమియు చెప్పుకొనలేదు. వైజయంతీ విలాస ప్రబంధకర్త తాత మరియొక సారంగు తమ్మయ్య కలడు. ఈ తమ్మయ్య యీ వ్యాఖ్యాన రచయిత కాగూడదా యన్నచో భాగీరథీపట్టణ వృత్తాంతము మరికొంత ప్రాచీనమగును. తాతగారు ఇట్టి గొప్ప పురాణమునకు అందులో తమ మతమునకు సంబంధించిన దానికి వ్యాఖ్య వ్రాసి యుండగా వైజయంతీవిలాస కర్త దానిని స్మరింపకుండునా? తప్పక స్మరించును. కనుక ఈ యిరువురు తమ్మయలభిన్నులనియే భావింపవలయును. మీదు మిక్కిలి వైజయంతీ విలాస కర్త తాను పరిచిత భగవద్భాగవత కైంకర్య విధానుడనని కంఠోక్తిగా చెప్పుకొనుటచే హరిభక్తి సుధోదయమునకు (ప్రహ్లాదాది భాగవతుల చరిత్రమునకు) భక్తిసంజీవని టీకను గూర్చినవాడతడే యని మనము కొనవలెను. ఇది అముద్రితము.

అమూల్యమైన ప్రబంధమును ఆంధ్రులకిచ్చి అమరుడయినారు సారంగు తమ్మయ్యగారు.

# 2. ఆంధ్రసాహిత్యములో విప్రనారాయణకథ

స్వర్గమునందు పుట్టి, శంభుశిరముపై నెక్కి, హిమాద్రిపై ప్రవహించి భూమికి జాలువారిన గంగ భూలోకమునందనేక ప్రాంతములలో ప్రవహించి పెక్కు మలుపులు తిరిగి సముద్రునిలో లీనమయినది. అట్లే తమిళప్రాంతమున పుట్టిన వైష్ణవము వీరవైష్ణవముగను, తుదకు శ్రీవైష్ణవముగను రూపుదిద్దుకొని వ్యాప్తినొందినది. అట్టి వైష్ణవమత వ్యాప్తికి తోడ్పడినవారే ఆళ్వార్లు. ఈ ఆళ్వారులలో నొకరు విప్రనారాయణుడు. ఈ ఆళ్వారుల జీవితచరిత్రలను తెలియజేయు తమిళ గ్రంథము "గురుపరంపరా ప్రభావమ్". ఇది మణిప్రవాళ శైలిలో రచింపబడినది.

ఈ యాళ్వారుల జీవితచరిత్రలను తెల్పు గ్రంథములలో ప్రాచీనమైనది సంస్కృత భాషలోని "దివ్యసూరి చరితమ్". అయినప్పటికిని తరువాత వచ్చిన తమిళ ప్రబంధమే బహుముఖముగా వ్యాప్తినొందినట్లు కానవచ్చుచున్నది. ఈ యాళ్వారులలో నొకడగు విప్రనారాయణుని జీవితచరిత్రను మాత్రమే ఇతివృత్తముగా గ్రహించి రచింపబడిన గ్రంథము లనేకము లాంధ్రమున వెలసినవి. అవి ప్రబంధములుగాను, నాటకములుగను, హరికథలుగను, గేయరూపములలోను వెలసినవి. "లోకోభిన్నరుచిః" అనునట్లుగా పెక్కుమంది కవులు పెక్కు విధములుగా మార్చి ఈ కథను తమ అభిరుచి కనుగుణముగా తీర్చిదిద్దినారు. అటువంటి వానిలో ప్రముఖమైన రచనలుగా రూపుదిద్దుకొన్న విప్రనారాయణ కథలోని మార్పులను మనమిచ్చట చర్చింపబోవు చున్నాము.

"పన్నిద్దరాళ్వారులను భగవద్భక్తులలో చేరిన తొండరడిప్పొడి యాళ్వారు (భక్తాంఘ్రిరేణువు) చరిత్ర మీ గ్రంథమున వర్ణింపబడినది. దీని మూలకథ ద్రవిడ

భాషలోనిది"[1] అని తెల్పిన వారితో నేను కూడ ఏకీభవించుచున్నాను. కనుక ముందు ఈ కథకు మూలమగు ద్రవిడ భాషలోని "గురుపరంపరా ప్రభావమ్" నందలి కథను తెలియజేసి తదుపరి ఆంధ్రములోనికి చెందిన మార్పులను వివరించుట సమంజసమని భావించుచున్నాను.

## 1. మూలకథ :

తిరుమండగుడి అను గ్రామము నందు మార్గశిర మాసములో జ్యేష్ఠా నక్షత్రమున వైజయంతీ వనమాలికాంశముతో బ్రాహ్మణ వర్ణమునందు తొండరడిప్పొడి ఆళ్వారు అవతరించెను. శుద్ధసత్వనిష్ఠుడగు నతనికి తల్లిదండ్రులు "విప్రనారాయణు" డని నామకరణము చేసి, సరియగు కాలమునకే చౌలోపనయనాది కర్మలను నిర్వహించిరి. చతుర్వేదములను, షట్ఛాస్త్రములాదిగా గల విద్యలను అభ్యసింప జేసిరి. సకలవిద్యాపారంగతుడైన ఈ యాళ్వారు విరక్తుడై వివాహమాడక శ్రీరంగ క్షేత్రములో పరవాసుదేవుడగు భగవంతుని సేవింపగా ఆ భగవంతుడు కరుణించి తన కృపాకటాక్షములచే తన నందనవన కైంకర్యమునందు నియమించెను. ఆ విధముగా శ్రీరంగనికి పూలమాలలు సమర్పించుచు విప్రనారాయణుడు కాలము గడుపుచుండెను.

తిరుక్కరంబనూరు గ్రామమునందు దివ్యాంగనాంశమున అతిసుందరాంగిగా జన్మించిన దేవదేవి యను వేశ్య తన అక్కతోపాటు సపరివారముగా చోళాధీశుని సేవించి తిరిగివచ్చుచూ, మధ్యేగమార్గములో ఈ విప్రనారాయణుని వనమునందు మార్గఖేదవ్యపనోదనార్థము ఒక చెట్టుక్రింద విశ్రమించి, ఆ వనము యొక్క సౌందర్యమునుగాంచి ముగ్ధురాలై అది చైత్రరథము, నందన వనములను పోలి యున్నదని మెచ్చుకొనెను.

ఆ ఉద్యానవనము నందు పెరిగిన జుట్టు, ప్రవృద్ధరోమములతోను పరిశుద్ధ వస్త్రములను ధరించియు, ద్వాదశోర్ధ్వపుండ్రములను ధరించి, తులసీపద్మాక్ష

1. "విప్రనారాయణ చరిత్రము" చదలువాడ మల్లన 'పీఠిక' జయంతి రామయ పంతులు, మల్లాది సూర్యనారాయణ. పుట 8.

మాలంతో ఉద్యానవనమున చెట్లకు పాదులు చేయుచు నీళ్ళు పోయుచున్న విప్రనారాయణుని దేవదేవి, ఆమె సోదరియు చూచిరి, కాని తనను కన్నెత్తి చూడని విప్రనారాయణుని ఉన్మత్తుడా? క్లీబుడా? యని ప్రశ్నించినది దేవదేవి. అతడు ఉన్మత్తుడును కాడు, క్లీబుడును కాడని ఆమె యక్క సమాధాన మిచ్చినది. అంతేగాక అతడు రంగేశకైంకర్యాసక్తచిత్తుడనియు, మహావిరక్తుడనియు, ఆమె రూపసంపత్తునుచూచి చలింపలేదనియు, విభ్రమవిలాస హాసేక్షణాదులచే మోహింప జేసిన యెడల ఆమెయే వారస్త్రీజన ముఖ్యురాలగు ననియు పలికినది దేవదేవి యక్క. తాను ఆమె కాఱునెలలు దాస్యవృత్తి చేయుదుననియు పలికినది. అంతట దేవదేవి తానాతనిని వశపరచుకొననిచో నామెకు ఆఱునెలలు దాస్యము చేయుదునని ప్రతిజ్ఞ చేసినది.

తరువాత దేవదేవి అలంకారములన్నింటిని తన అక్కకిచ్చి ఆమెతో పాటు సఖులను ఇంటికి పంపినది. సాత్త్వికవేషధారిణియై విప్రనారాయణుని సమీపించి పాదకమలములకు నమస్కరించినది. అతడడుగగా తాను పాపవశాత్తు వారస్త్రీ వంశమున జన్మించినట్లును, తల్లి వేశ్యావృత్తియందు నియమింపగా పూర్వము చేసిన పాపమువలన ఈ వంశమున జన్మించియుండి, మరల పాపార్జనముచేసినచో అధఃపాతాళమునకు వెళ్ళవలసి వచ్చునని భయపడి, తుదకామెను పరిత్యజించి, భగవంతునికి అంతరంగకైంకర్యము చేయుచున్న విప్రనారాయణుని పాదారవింద ములను చేరితిననియు, కృపకలిగి ఉద్యానవన రక్షణములో నియోగించినచో ధన్యురాలయినట్లుగా భావించుకొందునని పలికినది. విప్రనారాయణుడు కూడ ఆమెయందు దయతలచి అట్లే నియమించి, భగవన్నివేదిత పదార్థములను నిజభుక్తశేషమును అనుగ్రహించెను.

ఆమెయును నందన వనములో తులసి మొదలగు చెట్లకు పాదులుచేసి నీళ్ళుపోయుచు ఆరునెలలు గడపినది. వర్షాకాలమం దొకరోజు పెద్ద వర్షమురాగా, విప్రనారాయణుడు పర్ణశాలలో నున్నప్పుడు దేవదేవి వాకిటి దగ్గఱ నిలుచుండుటను అతడు చూచెను. ఆమెను లోనికిరమ్మని పిలిచి ఉత్తరీయము నిచ్చినాడు. ఆమె దానిని ధరించి పాదములను వత్తెదనని కోరి అంగీకారమును పొంది పాదము లొత్తుచుండగా నిప్పును చేరిన వెన్నవలె అతని మనస్సు కరిగిపోయెను. అదిచూచి దేవదేవి విప్రనారాయణునితో హితమగుమాట చెప్పెదనని పలికి మందస్మితము

చేసి అపాంగవీక్షణము చేయగా విప్రనారాయణుడు వికారమునొంది ఆమెచేతిని పట్టుకొనెను. ఆమె "ధన్యురాలైతి" నని అతనిని గాఢాలింగనము చేసికొని, రమించి ఎప్పుడును కాంతావిషయానభిజ్ఞుడైన వానిని మనోభవాయోధనవైభవము చే తన విషయమునందు నిమగ్నునిగా చేసినది.

మరునాడు దేవదేవి ఇంటినుండి ఆభరణములను తెప్పించికొని సర్వాభరణ భూషితయై అతనిని సుందరరూపముచే మోహింపచేసి తదేకచిత్తునిచేసి మల్లికా లతాగృహములో మన్మథోత్సాహానందము ననుభవింపజేసి దృఢానురాగబద్ధుని చేసెను. తనను విడి క్షణమైనను గడపలేని విప్రనారాయణుని తన యక్కయును, సఖులును చూచుచుండగా తీర్థ ప్రతిజ్ఞయై స్వగృహమునకు తనతోపాటు తీసికొని పోయెను. అతనిని వర్ణాశ్రమ భ్రష్టుని చేసి చిరకాలము రమింపజేయుచుండెను. అతడును సర్వధర్మానుష్ఠానము లెల్లను మాని స్త్రీభోగమే పరమావధిగా గడుపుచుండెను. అతనిని సర్వస్వాపహరణము చేయగా శూన్యధనుడగుటచే ఆమెయు అనురాగ శూన్యయై గృహము నుండి వెడలగొట్టినది. అతడు ఆమెగృహము వద్ద ఖిన్నుడై యుండగా, శ్రీరంగనాథుడు సతీసమేతుడై ఆ వీధిలో సంచారముచేయుచు వచ్చెను. అప్పుడు లక్ష్మీదేవి వేశ్యాగృహద్వారము వద్ద తచ్చాడుచున్నవానిని చూచి చిరునవ్వునవ్వి, నాథునితో చెప్పినది. తమకు పూలమాలలు సమర్పించు విప్రనారాయణుడు వేశ్యాసక్తుడై అర్థలోభమువలన వేశ్యచే నిరాకృతుడై దుఃఖించుచూ ఆమె గృహద్వారమున తచ్చాడుచున్నాడని భగవంతుడు వివరించినాడు. తమకు అంతరంగికుడైన వానిని ఇట్లు విషయాసక్తుడైనప్పటికిని, విశ్వమోహనహేతువైన తన మాయకు విషయము చేయుట, తగదనియు, అతనిని విషయాసక్తిచే వచ్చిన పాపము నుండి నిశ్శేషముగా నివర్తింపచేసి తన పాదారవిందములకు దగ్గఱగా వచ్చునట్లు కటాక్షించ వలయుననియు ప్రార్థించినది.

శ్రీరంగనాథుడును సతిమాటకు సమ్మతించి మారువేషధారియై తన పంచపాత్రలలో నొక బంగారపు శుద్ధోదక పాత్రను తీసికొనివెళ్ళి వేశ్యాగృహ ద్వారము వద్ద నిలువబడి, దేవదేవిని కవాటోద్ఘాటనము చేయుమని ఉద్ఘాటించెను. ఆమె నీవెవరవని ప్రశ్నించగా తాను అళగియమణవాళుడనియు, విప్రనారాయణుడంపగా వచ్చిన దూతయనియు ప్రత్యుత్తరమిచ్చినాడు. వచ్చిన కారణమును గూర్చి దేవదేవి ప్రశ్నించగా

విప్రనారాయణు, డామెకు స్వర్ణపాత్ర నిమ్మనినాడని దానిని ఆమె కిచ్చినాడు భగవంతుడు. ఆమె సంతోషముతో స్వీకరించి, విప్రుని రమ్మనమని చెప్పవలసినదిగా కోరెను. భగవంతు డావిషయమును విప్రనారాయణునికి తెల్పినాడు. ఆ కరుణామృత వార్తను విని అతడు లోపలికి వెళ్ళి ఆమెతో రమించుచుండెను. శ్రీరంగనాథుడు గుడికి వెళ్ళి సర్పాసనముపై శయనించెను.

తెల్లవారి గుడి తలుపు తీయగా సన్నిధియందు తపనీయశుద్ధోదక పాత్రము కనపడకపోవుట వలన గుడి పరిచారకులు భయపడి రాజునకు తెల్పగా, రాజు నంబియార్ పరిచారకులు మొదలగు వారిని పట్టి దండించెను. ఆ సమయములో ఆలాహరణార్థము వచ్చిన దేవదేవి ఇంటి పనిచేటి తనతో సంబంధమున్న ఒకనిని భటులు బాధించుచుండగా చూచి వారిని కారణమడిగినది. వారు తపనీయ పాత్రము కనపడకపోవుటగా చెప్పిరి. ఆమె శ్రీ విప్రనారాయణుడు దేవదేవికి ఒక స్వర్ణ పాత్రము తెచ్చిఇచ్చినట్లును, దానినామె పరుపు దిండుక్రింద దాచినట్లును చెప్పినది. ఆ కర్ణామృతమైన మాటలను విని, వారు రాజోద్యోగికి తెల్పిరి. అతడు వీరిని తీసికొనివెళ్ళి దేవదేవి విప్రనారాయణులను బంధించి రాజున కెదురుగా నిలిపెను రాజు వేశ్యను చూచి "ఈ విధముగా భగవంతుని పాత్రమును తీసికొనవచ్చునా?" అని అడుగగా "అయ్యా, నేను భగవంతునిదని ఎఱుగను. ఈయన తన పాత్రమని తన దూతయగు అళగియమణవాళన్ అను వానికిచ్చి పంపెను. తెలియక తీసికొంటిని" అని చెప్పెను. విప్రనారాయణుడు "నాకు దూత ఎవరును లేడు. నేను పాత్రమును ఎఱుగను" అని చెప్పగా ఆమె "ఉన్నాడు" అనినది. అతడు "లేడు" అనినాడు. ఈ విధముగా ఇద్దరి వివాదమును విని రాజు వేశ్యనుండి అపరాధరుసుము చెల్లించుకొని పాత్రమును భగవంతునికి సమర్పించి "ఈయనను స్వర్ణస్తేయయుక్త దండమును పరీక్షించి దండించవలెను" అని ఆదేశించి, విప్రనారాయణుని కారాగారమున బంధితుని చేసి తన మందిరమున కేగెను. (గురు. పుటలు 102, 108)

ఆ సమయమున లక్ష్మీదేవి శ్రీ విప్రనారాయణుని ఇకనైనను తన లీలకు పాత్రము చేయక కరుణకు పాత్రము చేయవలయునని భగవంతుని కోరినది. భగవంతుడు రాజునకు నాటిరేయి స్వప్నమందు కన్పించి, శ్రీ విప్రనారాయణునకు ప్రారబ్ధకర్మము ఇక్కడ పోగొట్టుటకై నానే తపనీయపాత్రమును వేశ్యకిచ్చి

దండింపజేసినట్లును వివరించెను. మరియు విప్రనారాయణుని నిర్దోషిగా భావించి విడిచి పెట్టి యథావిధిగా పుష్పమాలా కైంకర్యమునందు వినియోగించవలయు ననియు, సేవ్యాధనమును వేశ్య కివ్వవలయుననియు రాజు నాజ్ఞాపించినాడు. చోళభూపతియు తెల్లవారుయామున లేచి భగవంతుడు తనకు స్వప్నములో నిచ్చిన ఆజ్ఞను వినిపించి పరివారులను ఆశ్చర్యపరచెను. విప్రనారాయణుని రప్పించి అనేక ప్రకారములుగా సత్కరించి నమస్కారము చేసి వదలిపెట్టెను. అతడు తన హీనకృత్యమును తలచి పరితపించి విషయాసక్తతను నిందించి ఆగమ ప్రాయశ్చిత్తముగా సర్వ పాపప్రాయశ్చిత్తమగు భగవద్భక్త పాదోదక నిషేవనము చేసి పూతుడయ్యెను.

అతనికి గ్రామాధిపతులంచే వచ్చు అనర్థమును పోగొట్టుటకు శ్రీ వైష్ణవుల పాదధూళియే తనకు జీవకరమైనదను నర్థముతో తొండరడిప్పొడి అను నామమును భగవంతు నాజ్ఞగా ధరించినాడు. శ్రీ విప్రనారాయణుడు "తిరుమాలై" "తిరుప్పళ్ళి యెళుచ్చి" మొదలగు పాశురములను రచించి భగవత్సేవ చేయుచుండగా భగవంతుడు ఈయనకు పరతత్త్వాది పంచప్రకార గుణములను నిస్సందేహముగా వివరింప చేయగా భగవత్కైంకర్యము యథావిధిగా చేయుచుండెను.

దేవదేవియు ఇతని నిరవధిక భక్తి చూచి ఈతనివలె తాను కూడ జీవింప వలెనని తలచి, సర్వస్వమును భగవంతున కర్పించి పరమసాత్త్వికురాలై శ్రీరంగనాథుని గుడియందు సమ్మార్జనాది కైంకర్యములు చేయుచుండెను.

## 2. ఆంధ్రమునందు "విప్రనారాయణ కథ"

ఆంధ్రసాహిత్యమునందు విప్రనారాయణకథను ఇతివృత్తముగా గ్రహించిన గ్రంథములను పరిశీలింపగా, ఎక్కువమంది కవులు ద్రావిడభాషయందలి "గురుపరంపరా ప్రభావమ్" లోని కథనే మాతృకగా గ్రహించినట్లు కనబడుచున్నది

### 1. "పరమయోగి విలాసము" :

దీని కర్త తాళ్ళపాక తిరువేంగళనాథుడు. ఈతనిని చిన్నన్నయని కూడ అందురు. ఆళ్వారుల చరిత్రలను ఆంధ్రులకందించిన మొదటి ద్విపద గ్రంథ

మిదియే. దీని కాలము క్రీ.శ. 1545. దీనియందు నాల్గవ అశ్వాసమునందు విప్రనారాయణు కథ కలదు. చిన్నన్న ద్రావిడ ప్రబంధమును చూచియే వ్రాసినట్లు చెప్పుకొనినాడు.

“సమసత ద్రావిడ ప్రబంధంబు చూచి
తెనుగున రచియింతు ద్విపద రూపమున” (పర. 1-69, 70)

అని శ్రీవేంకటేశ్వరుడు కలలో కన్పించి చెప్పినట్లు చిన్నన్న చెప్పికొనెను. దీనిని బట్టి దీనికి మూలము “గురు పరంపరాప్రభావమే” యని గ్రహింపవచ్చును.

మూలకథతో పోల్చి చూచినచో దీనియందు కొలది మార్పులు కన్పించును.

విప్రనారాయణుని జననమునందు మూలకథతో చిన్నన్న ఏకీభవించినను విద్యాభ్యాసము చేసినవిధములో కొంత మార్పు చేసినాడు చిన్నన్న. మూలమునందు గురుముఖముగా విద్యనేర్పించగా, చిన్నన్న “జనని గర్భంబులోనే సకలంబు నెఱిగి” (4-6197) అని వ్రాసినాడు. మూలమునందు వలెగాక యితను విప్రనారాయణుని జన్మతోనే మానవాతీతునిగా వర్ణింపదలచి అట్లు వ్రాసి యుండవచ్చును.

నాయిక దివ్యాంగనాంశ సంజనిత యనుదానిలో మూలమునే అనుసరించినాడు కవి. నాయికయగు దేవదేవిగా జన్మింపవలసినదని శ్రీరంగనాథుడే ఒక దివ్యాంగనను ఆదేశించినాడని చెప్పుటచే మూలకథతో ఈషద్భేదమేర్పడినది.

“తనదు లీలా వినోదము చూపదలచి
యనుపమ లావణ్య యచ్చరనొర్తు
దలప నేతెంచి పాదములకు నెఱిగి
పలుమఱు వినుతించి పలుక వీక్షించి
సరసిజనేత్రిదచ్చర తోడ పలికె
ధరణి కావేరి కుత్తర భాగసీమ
విలసిల్లు వర్ణ్యా విఖ్యాత దేవ
నిలయమొక్కటి యొప్పు నిఖిల సమ్మతమున

ఆతురవ్రతక వంశజాతపై జగతి
పతిలోక సుందరపై యుండు నింత
కౌతుకంబొకటి యే గావింతునవిన
నా తలోదరియు తదాజ్ఞ పాటించి (పర. 4-5829 నుండి 5842)
దేవదేవిగా జన్మించినది.

దీని వలన శ్రీరంగనాథుడే స్వయముగా విప్రనారాయణుని తన విలాసమునకు గురిచేయదలచి దేవదేవిని సృష్టించినట్లుగా కానవచ్చుచున్నది.

మూలమునందు దేవదేవి విప్రనారాయణునితో ఒకే కుటీరము నందు నివసించినట్లు భావన కలుగును. కాని చిన్నన్న మాత్రము ఇద్దఱి నివాసములు వేర్వేఱుగానున్నట్లు వ్రాసినాడు.

"ఈరీతి యోగీంద్రు డింతితో గూడ
నారామ కృత్యంబు లాచరించుచును
వెలయియై పగలెల్ల నిట్లుండి రేయి
యెలనాగ యొక పొదరింటిలో నుండ
అనుదెంచి తన "పర్ణశాలలో నుండి" (పర. 4-5705 నుండి 5709)

తమిళ ప్రబంధంబు నందలి విప్రనారాయణుడు దేవదేవికి ఆరునెలలకే వశమయినాడు. కాని చిన్నన్న కావ్యమందలి విప్రనారాయణుడు మాత్రము సంవత్సరము వరకు వశుడు కాలేదు. ద్రావిడమునందలి నాయకుని కంటె ఈతడు ధీరుడు. సంవత్సరము తరువాత దేవదేవి ప్రార్థనను అనుసరించి రంగనాథుడు ప్రేరేపించగా విప్రనారాయణుడు దేవదేవికి వశుడయినాడు. (పర. 1-5719 నుండి 5728)

"ఈశ్వర ప్రేరితాత్ముడై మఱియు
నన బోడి గని విప్రనారాయణుండు
తడయనేటికి రమ్ము తరళాయతాక్షి" (పర. 4-5799 నుండి 5801)

అని వర్షముచే తడియుచు వాకిట ముందర నిలిచియున్న దేవదేవిని లోనికి పిల్చినాడు విప్రనారాయణుడు. అనంతర మామె శృంగార చేష్టలను ప్రదర్శించి అతనిని

పతునిగా చేసికొనినది. అనంతరమామె సకల భూషణాన్వితయై కొంతకాలమాతనితో గడిపినది. తదుపరి యొకనాడు అతనిని తన స్వగృహమునకు కొనిపోయి తన యక్క మొదలగు వారికి చూపినది.

చిన్నన్న కావ్యమునందు కూడ మూలమునందు వలెనే శ్రీరంగనాథుడే తపనీయపాత్రను వేశ్యకిచ్చుటకై తీసికొని వెళ్ళును. తమిళమునం దాతని మారు పేరు అళగియమణవాళన్. ఇచ్చట మాత్రము కాంతోపయంతుడు అని పేర్కొన బడినాడు. (4-8123). అచ్చట దేవదేవియే స్వయముగా తపనీయకుద్వోదక పాత్రను అళగియమణవాళుని వద్ద నుండి సంతోషాంతరంగితయై గ్రహించును. కాని ఇచ్చట వేశ్యమాత (విటకంటకి) తలుపుతెరచి కాంతోపయంతుని చేతిలోని పాత్రను తీసి కొనుటకు మొదట కొంచెము సందేహించినట్లు కన్పించును. ఈ సందేహము మోమాటము వహించుటకే గాని వేఱుకానేరదు.

"వినవయ్య యోదేవ విప్రపుంగవుడ
బనివడి నీచేత బంగారుగిన్నె
యివ్వడంపక యున్న నింతలో నేమి
దప్పె మాకిది గుఱుతా కానెకాక
(పర. 4-8137 నుండి 8140)

వేశ్యలలో నిట్టి మోమాటముండుట చాల అరుదు. అందునూ వేశ్యమాతలలోనిది శూన్యము. కాని చిన్నన్న ఈ పాత్రకు కొంత ఔన్నత్యము చేకూర్చుటకై యిట్లు వ్రాసినాడు.

చోళభూపాలుని ఆస్థానములో విప్రనారాయణుని నిర్దోషిత్వమును నిరూపించుటకై శ్రీరంగనాథుని ప్రస్తావన రెండింటిలోను సామాన్యమే. కాని మూలమునందు చోళరాజుకు స్వప్నములో కన్పించినాడు. దీనియందు మాత్రము స్వయముగా సభలోనే ప్రత్యక్షమయినాడు. ఇది మూలమునకు మెఱుగు దిద్దినట్లుగా నున్నది. రాజే విప్రనారాయణుని పల్లకిలో కూర్చుండబెట్టి స్వయముగా "ఆ పల్లకి కొమ్ము భుజము నిడుకొని పురవీధులందు" (పర. 4-8809-8810) మోపినాడు. ఇచ్చట మూలముకంటె సుందరముగా ఈ సన్నివేశము తీర్చిదిద్దబడినది.

ఈ మార్పులు తప్ప మిగిలిన కథ యంతయు మూలమునకు యథావిధిగా చేయబడిన అనువాదమే యగును. ఈ మార్పుల ద్వారా విప్రనారాయణుని మానవాతీతునిగను, ధీరునిగను తీర్చిదిద్దినాడు కవి. అంతేగాక మానవజీవితమునందు జరుగు ప్రతి సన్నివేశమునకును భగవత్ప్రేరణము మూలమగునను విషయము స్పష్టమగును. భగవంతుడు కూడ భక్తుని పరీక్షించుటకో యనునట్లు తన లీలను ప్రసరింపజేయునను విషయమును స్పష్టము చేసినాడు.

విప్రనారాయణుని వేశ్యాలోలుని చేయుటలో భగవంతుని ప్రోత్సాహము కలదు. విప్రనారాయణునిపై దొంగతనము మోపబడుటకు కారకుడు భగవంతుడే. కనుకనే విప్రనారాయణుడు ప్రార్థింపక పోయినను శ్రీరంగనాథుడు సభలో ప్రత్యక్షమయినాడు. ఆ విధముగా ప్రత్యక్షమగుట భగవంతుని విధిగా కానవచ్చుచున్నది. అనగా పూర్తిగా దోషారోపణకు కారకుడు భగవంతుడే అని వ్యక్తమగుచున్నది. దీనివలన భగవంతునిపై భక్తి కుదురుటకు బదులుగా ప్రజలలో భగవంతునిపై విశ్వాసము కోల్పోవుట కవకాశము కలదని హేతువాదులు ప్రతిపాదింపవచ్చును. ధనవంతులు నేటి సమాజములో పేదలకు దబ్బును ఎరగా చూపి తమ ప్రయోజనమును నెరవేర్చుకొనుట కన్పించుచున్న విషయమేకదా! పై విషయము దీనికి ప్రోత్సాహకరముగా నున్నది. అందువలననే తమ్మయ ఇటువంటి దానిని మార్చి వ్రాసి లోకమునకు మహత్తరమైన సందేశము నిచ్చినాడు. ఈ విషయమును మున్ముందు వైజయంతీ విలాసమును గూర్చి చర్చించునపుడు వివరించెదను.

మొత్తముమీద వైష్ణవమత ప్రోత్సాహము నుద్దేశించియే ఈ కావ్యము రచింపబడినది. ఈ ప్రయోజనము చాల వరకు నెరవేర్చినాడు చిన్నన్న.

2. "విప్రనారాయణ చరిత్రము" :

దీని కర్త చదలువాడ మల్లన. "తొండరడిప్పొడి యాళ్వారు పవిత్రము పరమయోగి విలాసము మూడవ అశ్వాసమున నున్నది. ఆ కథను మాత్రమే గ్రహించి చదలువాడ మల్లనకవి విప్రనారాయణ చరిత్ర మనియు, సారంగు తమ్మయ్య వైజయంతీ విలాసమనియు ప్రబంధములుగా రచించిరి".[1] అని ఈ

1. అదే పుట 8.

గ్రంథ పీఠికా కారులు పల్కిరి. పీఠికాకారుల యభిప్రాయము ప్రకారము మల్లన చూచిన పరమయోగి విలాసము సిద్ధిరాజు తిమ్మభూపాలుని రచనయైనట్లు కానవచ్చుచున్నది. చిన్నన్న రచించిన పరమయోగి విలాసమునందు తొండరడిప్పొడి యాళ్వారు కథ చతుర్థాశ్వాసములో గలదని యింతకు పూర్వమే చెప్పితిని. తిమ్మభూపాలుని "పరమయోగి విలాసము"లోని తృతీయాశ్వాసమునందు తొండరడిప్పొడి యాళ్వారు కథ యుండుట వాస్తవమే. కాని మల్లన, చిన్నన్న పరమయోగి విలాసమును చూచియే వ్రాసినాడనుట కెక్కువ అవకాశము కలదు. పదముల పొందికలోను, కథాగమనములోను, విషయాది వర్ణనలోను మల్లన కావ్యము చిన్నన్న కావ్యమునే పోలియున్నది. నిడదవోలు వెంకటరావుగారు "మల్లన కవి చిన్నన్న కృతమగు పరమయోగి విలాసము ననుసరించెనని స్పష్టమగుచున్నది. మల్లన తిమ్మరాజు కృతమగు పద్యకావ్యమును చూచి నట్లీ రెండు గ్రంథములను చదువగా గోచరించుటలేదు" [2] అని పల్కిరి.

## గురు పరంపరా ప్రభావమ్ - విప్రనారాయణ చరిత్ర :

ఆంధ్రవాఙ్మయములో విప్రనారాయణ చరిత్ర బాగుగా వ్యాప్తినొందినది. దానిలో వివిధములైన మార్పులు కూడ కల్పింపబడినవి. ఆ విధమైన మార్పులతో వ్యాప్తినొందిన ఈ కథకు మూలము ద్రావిడ ప్రబంధమని ఇదివరకే చెప్పబడినది. కనుకనే మల్లన కావ్యమును ఆ దృష్టితోనే పరిశీలించు చున్నాను.

## మార్పులు :

నాయకుడగు విప్రనారాయణుడు వైజయంతీ వనమాలికాంశ సంజనితుడనునది రెండింటను సమానమే. కాని మల్లన ఈ విషయమును కొంచెము మార్చి వివరించినాడు.

---

2. "విప్రనారాయణ చరిత్ర" (చదలువాడ మల్లన) ద్వితీయ ముద్రణ పీఠిక పుట 24.

క. "హరివనమాలిక యంశము
ధరలోపల నవతరింప దలచినదై య
ప్పురి నొక విప్రకాంత యు
దరము బ్రవేశింప నతికి దగ నెం మనలెన్" (1-17)

వనమాలికాంశము తనంతట తానే ఒక విప్రకాంత నెన్నుకొని ఆమె ఉదరమునందు ప్రవేశించినదట. దీనివలన విప్రకాంత పవిత్రత స్పష్టమగుచున్నది. తల్లి దండ్రులు పవిత్రమైన వారగుచో బిడ్డలు కూడ పవిత్ర మనస్కులుగా జనించెదరు గదా ! ఈ మార్పు మిక్కిలి ప్రయోజనకారిగా నున్నది.

మల్లన కూడ చిన్నన్న వలెనే నాయకుడగు విప్రనారాయణుడు "జననీ దుర్భర గర్భగోళమునవే సర్వజ్ఞుడై" (1-78) నట్లు వివరించినాడు.

నాయికయగు దేవదేవి జననము కూడ శ్రీరంగనాథుని లీలా వినోదార్థముగా స్వామి సృష్టియనియే వ్రాసినారు. (2-38)

మల్లన మూలమునందు, చిన్నన్న కావ్యములోను లేని విషయము నొకదానిని తన కావ్యమందు పొందుపరచినాడు. అది దేవదేవిని శైశవదశలో ఊయలలూపించునపుడు జోలపాట. దానిని చక్కగా ఉత్పలమాలలో నిమిడ్చినాడు కవి. (2-38)

దేవదేవి తన యక్కతో సఖీజనులతో కూడ చోళభూపాలుని సేవించి వచ్చుచు మార్గమధ్యములో వేసవి వేడి తీవ్రతకు తాళలేక ఏదైనా వనము కల్పింప జేయుమని శ్రీరంగని ప్రార్థించినది.

క. "జలదాకృతి ధృత తులసీ
దళధాముడు రంగశాయి తద్దయుమనపై
గల దాయెనేని యుండ
వ్వలదా యీయెండనొక్క వనమీయంగన్" (2-64)

చిన్న కష్టమునకైనను ఓర్చుకొనజాలని సుకుమారి మల్లనగారి దేవదేవి. అంతే గాక శ్రీరంగనాథుడు కరుణామయుడని పై పద్యము వలన వ్యక్తమగుచున్నది.

ఆరామకృత్యములలో లీనమైన విప్రనారాయణుడు తనను తూలనాడగా కోపమునొందినది దేవదేవి. అంగనల సౌందర్యమునకు విప్రనారాయణుడు లొంగడనిన ఆమె అక్కమాటలకు దేవదేవి కోపము ద్విగుణీకృతమయినది.

క. "నామములఁ దీర్చి తులసి
దామంబులు పైచి మేలతనమునఁ దగు నీ
పాములె కారా మగువల
పాములఁ బడువారు వేషభాషల గుఱుతే" [3-73]

వేషధారణలో భక్తులయిన వారు మానసికమైన భక్తుల కారనునది దేవదేవి విశ్వాసము.

దాసరిసాని వేషధారిణియై విప్రనారాయణుని సమీపించిన దేవదేవి అతనితో తన వృత్తాంతమును చెప్పి ఏడ్చినది [3-7]. అప్పుడు అతడామెను కొన్ని ప్రశ్నలడిగినాడు. అవి "ఎక్కడ నుండి ఇక్కడకు వచ్చితివి? హరి భక్తురాలా! నీ పేరేయ్యది? యార్తి బొంద గతి యెయ్యది? నీకును మేమొనర్పగా నయ్యెడు కార్యమెయ్యది? " అని అనుట తోడనే ఆమె "చిక్కెడమ్మతని" [3-8] భావించినది. ఇచ్చట నాయిక కొంచె మల్ప సంతోషిగాను, అధీరురాలుగాను కన్పించుచున్నది.

ఈ దేవదేవి ఆ విప్రునితో వర్షము కురిసిన రాత్రి కలసి మాట్లాడుటకు కూడా "రంగప్పా! యెక్కడమున్నవాడవు పరాకా నన్నుపేక్షింతువా?" [3-84] అని శ్రీరంగని ప్రార్థించినది.

అప్పటికిని విప్రుడు వర్షమునకు తన తోట ఏమాయెనో, ఇంకనూ మేఘము లున్నవో లేవో అని బయటకు తొంగిచూచినాడు. అత్తరి నొక మెరుపు కాంతిలో దేవదేవిని చూచినాడు.

పై విషయములు మూలముతో భేదించినవి. కొన్ని చిన్నన్న కావ్యముతో నేకీభవించినవి. మిగిలిన విషయము సంతయు చిన్నన్న వలె యథాతథముగా మూలము ననుసరించియే వ్రాసినాడు మల్లన. ఇతడు చిన్నన్న కన్నను, మూలము

కన్నను ఎక్కువగా విష్ణువుయొక్క భక్తవాత్సల్యమును, మాహాత్మ్యమును చాటినాడు. ప్రతివిషయమునూ విష్ణుసహాయము వలననే జరుగును వేరొక విధముగా జరుగజాలం దను విషయమును ప్రతిపాదించినాడు మల్లన. అనగా సర్వము విష్ణుమయ మన్నదే మల్లన అభిప్రాయము. విప్రనారాయణుని యందు మానవాతీత లక్షణములనే అధికముగా వర్ణించినాడు కవి. ఇక్కడ నాయికయగు దేవదేవి దివ్యాంగనాంశచే భగవదాజ్ఞచే జనించినది. ఈమె యందు అభిజాత్యము మెండుగా వర్ణించబడినది.

## 3. "విప్రనారాయణ చరిత్ర" [యక్షగానము] :

ఈ కృతికర్త విజయరాఘవనాయకుడు. ఇందు వర్ణించబడిన విప్రనారాయణ చరిత్రలో మూలముతో చాలా విషయములు భేదించినవి. ఇందలి విప్రనారాయణుడు మొదట నారాయణుడుగా పేర్కొనబడినాడు. ఇతడు గృహస్థుగా కొంతకాలము సాంసారిక జీవితము గడిపినాడు.

"పరమ పావనుఁ డేకపత్నీవ్రతుండు
గురుభక్తి పరుడు సద్గుణముల ప్రోవు
పాడియుఁ బంటయు బలగంబు గలిగి
వేదకఁ దనచేత విడిముడి గలిగి
నారాయణుండన నవవిధ భక్తి
పారాయణుండగుచు .... .... .... " (పుట 8)

ఇంతటి గృహస్థుడగువానికి బాల్యమునుండియు హరిభక్తి తవిలి యుండెను. దానికి "పరవైష్ణవ గోష్ఠి" (పుట 8) ఎంతో సహకరించినది. "ఇల్లెల్లలోసి" నాడు అనంతరము

"తల్లియుఁ దండ్రియు త్తరువుఁ బాలింప
నిల్లాలిఁ బుట్టిన యింటికంపించి
యాచార్యుచేతఁ జక్రాంకితుడౌచు
శ్రీచూర్ణరేఖల చెలువు రాణింప

ఘనవుమీరగ ద్వాదశోర్ధ్వపుండ్రముల
ధరియించి దాసరి తావడాల్ పైడి
తిరుమంత్ర ద్వయమును తెలియనూహించి
చరమ శ్లోక జపము సేయుచును
ధరణిపై తీర్థయాత్రా పరుండగుచు" (పుట 3)

ఇందు విప్రనారాయణుడు కొంత సాంసారిక జీవితము ననుభవించి, వీరవైష్ణవ గోష్ఠివలన విరక్తి నొంది పోయినాడు. ఈతడు సామాన్య మానవుడు. మొదట భోగి. తరువాత విరక్తి నొంది సంస్కరించబడినాడు. ఇంతకుపూర్వము చెప్పబడిన కావ్యముల వలె నిందు విప్రనారాయణుని జన్మవృత్తాంతము చెప్పలేదు. అంతేగాక ఈ యక్షగానము విజయరాఘవనాయకుని ప్రస్తావన తో ప్రారంభమగు టొక విశేషము. ఇతర గ్రంథములలో విప్రనారాయణుడు సేవించినది శ్రీరంగనాథుని. ఆ స్వామి నివాసము శ్రీరంగము. కాని ఇందలి విప్రనారాయణుడు సేవించినది రాజగోపాలస్వామిని. నివాసము దక్షిణద్వారక. ఇందలి దక్షిణ ద్వారక వర్ణన బహుసామాన్యముగానున్నది. ఈ వర్ణన రమణీయతను కోల్పోయినది.

"/.... ..../" ద్విజపురందరుండు భూలోకంబున గల దివ్యదేశంబులెల్ల సేవించి, గోపాలదేవునకు గాపురంబగు దక్షిణ ద్వారకాపురంబు దర్శింప గోరి యన్నగరి వైభవంబు వర్ణింపుచు వచ్చెనట .... ... " (పుట 4)

ఆ రాజగోపాలస్వామి "ద్విజనందనునకు విజనందన రసావేశంబు గల్పించి యతనిపట్లఁ గొంత వినోదంబు నడిపింపంగోరి శౌరిగుడిసేవ చేయు సాని కూతుల వంగడంబునందిద్దఱి దివ్యాంగనలఁ బుట్టించె"ను. (పుట 12) ఇందలి నాయికయగు దేవదేవి భగవంతునిచే సృజింపబడినది. సర్వాతీతావిధి.

ఈ దేవదేవి నాట్యప్రదర్శన విజయరాఘవనాయకుని ఆస్థానములోనే జరిగినది. ఈ గ్రంథమునందు వర్ణించబడిన చోళరాజు విజయరాఘవ నాయకుడే.

ఈమె విప్రనారాయణుని చెరచుటకు ప్రతిజ్ఞ చేయుటకు కారణము చిన్నదే. అతడు "దివ్యప్రబంధానుసంధాన దురంధరుండై కతిపయ శిష్యపరివేష్టితుండై తమ్ము గణింపక విష్ణుకథాగోష్ఠిమన్న" వాడు (పుట 18). ఇందువలన ఆమె అంతటి ప్రతిజ్ఞ చేసినది. దీని వలన నాయిక అహంకారిగా స్పష్టమగుచున్నది. ఆమె

యందమును చూచి యాతడు మోహమును చెందలేదని మరింత కుపితయైనది దేవదేవి. అగ్రజు డెంత చెప్పినను వినక "అయోగ్యవరుని భోగవతునిగాఁ జేసెద" (పుట 20) నని ప్రతిన పూనినది.

"నేడు రేపట నీ విప్రుతకపసిని నోరుగూడి.... .... .... .... .... .... .... యలయించి తెచ్చెదనని పలికి" నది (పుట 21)

తన ప్రయత్నము నెరవేర్చుకొనుటకు విప్రనారాయణుని కడకు దాసరిసాని రూపమును ధరించి వెళ్ళినది. అతనిని వశపరచుకొనుటకు పలుకష్టములకు గురి యయినది. చలువలు విసర్జించినది, షడ్రసాన్నములు వర్జించినది. అనిశము నిద్ర వేగించినది. తుదకు కోరిక తీరక "కంటికొలంకుల నీరుజాలు నా సారంగ లోచన రాజగోపాలస్వామిని" దూరినది (పుట 26). అంతట ఆమె తోటవనమం బడలి యొక్కచోట నిద్రించినది. స్వామి కలలోనికి వచ్చి "ఈ రేయి నీ కోరిక చేరికలయ్యెడు" నని (పుట 26) పలికినాడు.

ఆ రాత్రి మహావర్షము కురిసినది. ఆ వర్షమునందు దేవదేవి తడిసినది. ఆమె వేరుగా నివసించుచుండెను. కనుక విప్రనారాయణు యింటి చాయకు వెళ్ళినది. ఇట్లు పలికినది.

"ఏమయ్య చోటియ్యరాదా, ఓ స్వామి
నా మీద నీకు దయలేదా వానచే
నా మేను ముద్దాయె నడిరేయి హొద్దాయె" (పుట 27)

ఆ విధముగా ప్రార్థింపగా తన శిష్యునిచే తలుపు తెరిపించి జంబుగూడ[1] విప్పించినాడు.

"వరకులు వద్దు మన్న శక్తి యించుకఁ దఱుగు
నరవడి దవ్వుమ నారీమణివల్ల" (పుట 28)

1. దీనిని తిరిపెగూడ అని కూడ అందురు. దేవతార్చకపు పెట్టె, మడిబట్టలు, బొట్టుపెట్టె మొదలగునవి ఉండెడి బుట్ట ఇది.

అని పలికినాడు. లోపలికి ప్రవేశము నివ్వక తిరస్కరించినాడు విప్రనారాయణుడు. ఆమె నిష్ఠురోక్తులాడినది. శిష్యునితో చర్చించినాడు. తుదకు

"మను చూచుచున్నది మన నందుకు రమ్మని
రమణిని నిలవర రామానుజులు" (పుట 29)

అని చెప్పగా శిష్యుడామెను పిలిచినాడు. అప్పుడామె పర్ణశాల ముంగల కుడుంగంబులో దాచిన చలువచీర ధరించి, వివిధాభరణములు ధరించి పర్ణశాలం లోనికి ప్రవేశించినది. హావభావాది శృంగార చేష్టలు ప్రదర్శించినది.

"సేద దీర కొంతసేవ చేయించుకొని
ఏ దాసురాలి గూడి నిదురబోవయ్యా" (పుట 30)

అని వేడికొనినది. తుదకు "గాన పరిచయంబున మేనుమఱచిన యమ్మహా భాగవతుని మనసు లాగించి భోగించి రేయెల్ల వేగించి"నది (పుట 30)

అతడు తన వలపులలో చిక్కినట్లుగా భావించినది దేవదేవి. అత్తరి "ఓ పరమయోగీంద్రా! మాయక్క తను జూచ నిలువ నంపినది ఊరిదాక పోయి వచ్చేనయ్యా" (పుట 30) అని పలికినది. తనను ఎడబాసి యుండలేనని విప్రుని వెంటనిడికొని వెళ్ళి అక్కడకు చూపినది పంచెమును వెగ్గినది.

విటకంటకిచే ఇల్లు వెడలగొట్టబడినాడు విధురుడగు విప్రనారాయణుడు. ఆ రాత్రి విప్రనారాయణుడు దేవదేవి పడకటింటి వాకిట వద్దకు వెళ్ళి తలుపుతీసి ఆదరించుమని బ్రతిమాలుట మిగిలిన గ్రంథములలో లేని విశేషమైయున్నది. దీని వలన నాయకునిలోని ధీరత్వము మరింత సన్నగిల్లినట్లు కన్పించును. ఈ సన్నివేశములో దేవదేవికి విప్రనారాయణునకు మధ్య జరిగిన, సంభాషణ తమ్మయ్య దేవదేవి, విప్రనారాయణుల మధ్య జరిగిన సంభాషణను పోలియుండును.

వైజయంతీ విలాసమునందు వలె ఇందలి విప్రనారాయణుడు దేవదేవితో పునస్సమాగమమునకై దైవ ప్రార్థన సల్పినాడు. ఆ విప్రనారాయణుడు శ్రీరంగనాథుని ప్రార్థించినాడు. ఈతడు రాజగోపాలస్వామిని ప్రార్థించినాడు.

సువర్ణపాత్రము పోవుట మిగిలిన గ్రంథమునవలె యిందునూ కలదు. కాని నేరపు విచారణ విజయరాఘవ నాయకుని ఆస్థానములోనే జరిగినది. ఇందలి రాజా విజయరాఘవనాయకుడే.

భగవంతుడు సాక్షాత్కరించుటయందు కూడ కొద్ది మార్పు కలదు. మూలము నందు చోళరాజునకు కలలో కన్పించినాడు శ్రీరంగనాథుడు. ఇచ్చట మాత్రము రాజగోపాలస్వామి రాజసభలోనే సాక్షాత్కరించినాడు.

ఈ విధముగా ఇందలి కథ పూర్తిగా మన్నారుగుడి యందే జరిగినట్లు వర్ణించబడినది.

అందలి శ్రీరంగనాథ దేవాలయ మిచట మన్నారుగుడియయినది. కనుకనే యస్. గోపాలన్ గారు యిట్లు వ్యాఖ్యానించిరి.

In this yakshagana, however, the scene of action is changed to Mannargudi and the King before whom he appears is Vijayaraghava himself" [1].

ఈ గ్రంథ పరిష్కర్తలు కూడ నట్లే వివరించిరి.
"ప్రస్తుత పరిష్కరణములో విప్రనారాయణుడు తంజావూరు మండలములోని శ్రీరాజమన్నారుగుడియను శ్రీరాజగోపాల క్షేత్రమందు, భక్త పరిశోధన లీలా వినోదుడగు రాజగోపాలస్వామిచే ప్రేరితుడై వేశ్యాలోలుడై తుదకు భగవత్కృపను పొందినట్లు వర్ణింపబడియున్నది." [2]

## 4. "విప్రనారాయణ" (నాటకము) :

దీని రచయిత పానుగంటి లక్ష్మీనరసింహంగారు. దీని యందలి కథ చోళాధీశుని కొలిచి బహుమానములను పొంది, తిరిగి వచ్చుచు మధ్య మార్గములో

1. 'Preface' "విప్రనారాయణ చరిత్ర" విజయరాఘవ నాయకుడు పుట III
2. ఉపోద్ఘాతము. అదే పుట XI

దేవదేవి, ఆమె యక్కయగు మధురవాణియు సపరివారముగా విప్రనారాయణుని ఉద్యానవనములో ప్రవేశించుటతో ప్రారంభమగును.

దేవదేవి మధురవాణులు భాగవతోత్తముని గూర్చి చర్చించుకొందురు. వారావనమునందు విహరించుచు విప్రనారాయణుని కని నమస్కరించిరి. "దేవా! దేవదేవి మ్రొక్కుచున్నది" (పుట 10) అని దేవదేవి మ్రొక్కినది. కాని అతడు కన్నెత్తియైనను చూడక పాశురములు పాడుకొనుచు వెళ్ళెను. అదియే దేవదేవి ప్రతిజ్ఞ చేయుటకు కారణమయ్యెను. ప్రతిజ్ఞ పూనిన దేవదేవి తన అక్కతోపాటు పరివారము, నంతటిని పంపివేసి తాను వనమందే యుండి మరునటి ఉదయమున వేషము మార్చుకొని విప్రనారాయణుని దర్శించినది. అందుకామె పలుకులే సాక్ష్యము.

"దేవదేవి :- ఏమిచేయుటకు నేమియుఁ దోచకున్నది. అయిన నుచితవేషమున రేపటి యుదయమున విప్రనారాయణుని సేవింపఁ బోయెదను" (పుట 22).

పానుగంటివారు విప్రనారాయణుని కొక శిష్యుని కూడ సృష్టించిరి. అతడి పేరు శ్రీనివాసుడు. ఇతడు విదూషకపాత్ర వంటివాడు.

వేశ్యమాత దేవదేవిని విటునితో సుఖియింపకుండుటకై నిర్బంధించినది. ఆమె వ్యతిరేకించినది. వారిరువురికి కొంత ఘర్షణ జరిగినది. ఇక ఆ రాత్రి దేవదేవి ఒంటరిగా నుండి భగవంతుని ప్రార్థించినది. అప్పుడామెకొక ఆచార్య పురుషుడు కలలో కన్పించినాడు. అతడే భక్తిసారుడు. "శ్రీరంగ క్షేత్రమున బుష్పవనమున నర్థపంచకజ్ఞాన సంపన్నుడగు మహాత్ముడొకడు విప్రనారాయణు డను పేరున వెలుగుచున్నాడు. నీవు పోయి యాతని సేవించిన నిస్సంశయముగా కృతార్థురాల వగుదువు" (పుట 42) అని భక్తిసారుడు కలలో ఆదేశించినట్లు దేవదేవి విప్రనారాయణునితో పలికినది. ఇది కల్పితవిషయమే. శ్రీవైష్ణవులకు ఆచార్య సేవయే చాలా ప్రధానమైనది. దాని ద్వారానే ముక్తిని పొందవచ్చుననెడి భావము వారికి కలదు. ఆచార్యసేవ వారికి సర్వతీర్థాభి గమనముకన్నను అధికము. ఆచార్యులను

1. ఉపోద్ఘాతము. ఆదే పుట XI

మిక్కిలిగా గౌరవింతురు. కనుకనే విప్రనారాయణునకు తనపై విశ్వాసము కలుగుటకును, తనకాతనివద్ద దాస్యము లభించుటకును మంటమార్గము నేర్పరచు కొనుటకు ఈ ఆచార్య వృత్తాంతము కల్పించినది దేవదేవి

విప్రనారాయణుని చూచుటకై దేవదేవి వచ్చినది. కాని సాష్టాంగ పడినను ఆతడామెను ఆశీర్వదించలేదు. అప్పుడామె తనను చూడని భక్తుడు సేవకంగీకరించ డని భావించి నాటిరాత్రి రెండు యామములు గడచిన తరువాత కావేరిలో దిగి ప్రాణత్యాగమును జేయుటకై తత్తీరమును చేరినది. అప్పుడింకను జనసమ్మర్థ ముండుటచే కొంతసేపు ఆ శయ్యుంతవలయునని తత్తీరమున కూర్చొనినది. అంతటామె మబ్బుకగిలి సొమ్మసిల్లినది. ఎవరోవచ్చి ఆమెను శ్రీరంగాలయమునకు చేర్చినారు. అంతనామె "రంగ రంగా! విప్రనారాయణమూర్తిని సేవింప వచ్చి యాతనిచే తిరస్కరింపబడి నీ పాదములే గతియని నమ్మివచ్చితి" నని పల్కినది (పుట 45). దీనివలన దేవదేవిపై విప్రనారాయణునకు విశ్వాసము కల్గుటయే ప్రయో జనము ఈ ప్రయోజనమును సాధించుటకై ఇంకా కొంత విషయమును కల్పించి నారు పాముగంటివారు. "తెల్లవారిన పిమ్మట మాలాకైంకర్యమునకై వచ్చు విప్ర నారాయణుని మేము మందలింతుము. నీవు పోయి యాతనినే సేవింపుము"(పుట 45) అని శ్రీరంగనాథుడు ఆమెతో చెప్పినాడట. ఇంతకు పూర్వము ఆచార్యునాజ్ఞకన్నను భగవదాజ్ఞ బలవత్తరము, ఒకవేళ దానిని తిరస్కరించినను, దీనిని తిరస్కరించు టసాధ్యము, కనుకనే దేవదేవి నోట ఆ పలుకుల పలికించినారు లక్ష్మీనరసింహం. ఆ విధముగా ఆతనివద్ద దాస్యమును సంపాదించినది దేవదేవి.

ఆమె చిత్రవిచిత్ర నృత్యముల సేసితో నాతనిని కౌగిలించుకొనినది. మోమున మోము చేర్చినది. పాదము లొత్తినది. ఇట్లెన్నియో విధముల శృంగార చేష్టలను ప్రదర్శించి నప్పటికి విప్రనారాయణుడు ఆమెకు వశుడు కాలేదు. తృతీ యాంకములో శిష్యుడగు శ్రీనివాసునితో విప్రనారాయణుడు జరిపిన సంభాషణ ద్వారా అతని మనస్సు చలించినట్లు అనుమానము కలుగును.

చతుర్థాంకమునందు వర్షములో తడిసి వచ్చిన దేవదేవి "చలి చలి" అని వణకుచు పలుకగా "సందేహింపకు, సందేహింపకు. దగ్గరకు రమ్ము మనుష్యుని నేదిమి మంచిది" (పుట 104) అని విప్రనారాయణుడు పలికెను. దీనివలన ఆతడామెకు

పతితయినాదేమోనను సందేహము కలుగును. అతనిని ఆమె కౌగలించుకొని "పదమా ప్రక్కనుండు గదిలోనికి పోవుదము. శ్రీనివాసుడు వచ్చునేమో!" (పుట 104) అను మాటలు పైదానికి బలము చేకూర్చినవి. ఇది గర్భసంధి యగును. ప్రాప్త్యాశ అను కార్యావస్థ వలన సందేహము ఏర్పడుట కవకాశమున్నది.

పంచమాంకము నందు గురుశిష్యుల సంభాషణము పరిశీలించినచో విప్రనారాయణునకు దేవదేవికి శారీరక సంబంధమేర్పడలేదని నిశ్చితాభిప్రాయమేర్పడును, పై సందేహము తొలగును.

శ్రీనివాసుడు : (అపవారించి) "మీరు దేవతార్చనపు గదిలోనికిఁ బోయితిరని చెప్పితిరిగదా!"

విప్రనారాయణుడు : (అపవారించి) "ఔను శిరోబాధానివారణకై యది రప్పించెను."

శ్రీనివాసుడు : (అపవారించి) "అదియుఁగాని మీరుగాని యచ్చటఁ దొందర యేమియుఁ బడలేదు కదా!"

విప్రనారాయణ : (అపవారించి) "ఏమియుఁ దొందరలేదు. తన యింటికి నన్ను దీసికొని పోవుదునన్నది. సరే యంటిని" (పుట 111)

ఈ యంకమునందే దేవదేవి మధురవాణితో చేసిన సంభాషణములో "ఆయన బ్రహ్మచర్యవ్రతమునకు భంగము కలుగచేయవలయునను దురుద్దేశముతో కౌగలించు కొనుసరికి నా యొడలాపాదమస్తకము భగ్గుభగ్గున నిప్పులతో గాల్చినట్లు మండిపోయెను. నిలువున నట్లు కాలిపోవుచుంటినను మహాభయముచే నేనుండఁ జేతులు తమంతతామే పట్టువదలిపోయెను. వెంటనే యొడలి మంట చల్లారెను" (పుటలు 181, 182) అని దేవదేవి పల్కినది. దీనిద్వారా విప్రనారాయణుని పవిత్రత చెడలేదన్న అభిప్రాయమునకు బలము కలిగినది.

ఈ నాటకము నందు మాధవుడు కల్పితపాత్ర. ఇతడు వేశ్యలకు విటులను కూర్చుట, వేశ్యమాత ఆదేశము పాలించుట వంటి కార్యములను నిర్వహించును. ఇతడు శ్రీనివాసుని మోసముచేసి విప్రునొద్ద నుండి దూరముచేసి, వారి దర్శనపు

సంచిని దొంగిలించి పారిపోయినాడు. వారు తిరిగి వచ్చునసరికి దేవదేవి ఇంటివాకిలి మూసియుండును. అప్పుడు విప్రనారాయణుడు "రేపు సాయంకాలము తిరిగివత్తము" (పుట 129) అని శిష్యునితో వెడలిపోయినాడు.

దేవదేవి మనస్సునందు విరక్తి పొందినది. తాను బ్రాహ్మణ భక్తుని భ్రష్టుని చేయలేదను యథార్థమును తన అక్కతో చెప్పినది. ఆమె వెంటనే అక్కడనుండి పారనారాయణము అను దివ్యక్షేత్రమునకు వెళ్ళినది.

తరువాత విప్రనారాయణుడు శిష్యునితో కూడ దేవదేవి యింటికి వచ్చినాడు. అతని సంచిని మాధవుడు తీసికొని వచ్చినట్లు వేశ్యమాతకు తెలియజేసినాడు. ఆమె సంచి లేదనినది. అంతట విప్రుడు "మాధవా! ఇదివఱకు నీ తలక్రిందపెట్టుకొనినది మా సంచి కాదా?" (పుట 137) అని పలికినాడు. ఆమె వెంటనే మాధవుని చెప్పుతో విప్రనారాయణుని నెత్తిపై కొట్టినది. దానితో నాతనికి భక్తి కుదిరినది. అక్కడి కక్కడనే రంగని భక్తిలో లీనమయి, భౌతిక ప్రపంచములో ప్రతివస్తువు నందును శ్రీరంగని దర్శించి పరవశుడై పలవరించుచు మూర్ఛిల్లెను. ఇది పాముగంటి వారి రాధభక్తిని పోలియున్నది.

చోళరాజు అచ్చటకు వచ్చినాడు. దేవదేవి తనకు వ్రాసిన లేఖను శ్రీనివాసునికి విన్పించినాడు. దానియందు విప్రనారాయణుడు దేవదేవి గృహములో నున్నట్లును, అతనిని రక్షింపుమనియు, విప్రనారాయణు డచ్చటకు వచ్చుటకు పూర్వము జరిగిన వృత్తాంతము నంతయును సవివరముగా వ్రాయబడి యున్నది. ఆ రాత్రి రంగేశుడు రాజునకు కలలోనికి వచ్చి "మదీయ భక్తాగ్రగణ్యుడగు విప్రనారాయణుడు తిరుక్కరంబనూరు వేశ్యావీధిలో నున్నాడు. నీ విప్పుడే పోయి యాతనిని మా పల్లకిలో నుంచి సమస్త వైభవములతోఁ, దెల్లవాఱకుండ మా సన్నిధికిఁ దీసికొని రావలయును" (పుటలు 148, 149) అని ఆజ్ఞాపించినట్లుగా రాజు పలికినాడు.

వారు మూర్ఛనొందిన విప్రనారాయణుని శ్రీరంగనాథాలయమునకు చేర్చిరి

నాటకము నందలి నాయకుడు ధీరోదాత్తుడు కావలయును "అవికత్థనుడు క్షమావంతుడు, అతిగంభీరుడు మహాసత్త్వుడు, స్థేయుడు, నిగూఢాభిమానుడు, దృఢ

ప్రతుఁడును ధీరోదాత్తుడు"[1] అని ఆంధ్రసాహిత్య దర్పణమునందు చెప్పబడినది.

ఈ లక్షణములను విప్రునియందు పోషించుటకై పానుగంటివారు పై మార్పు లన్నిం టిని చేసిరి. నాయకుడు భక్తుడని నాయిక చేతనే లేఖ ద్వారా పలికించి నాయిక పాత్రకు వన్నె తెచ్చినాడు నాటక కర్త.

ఇంకనూ నాటకమునందు మాధవుని నోట పలుకబడిన వేశ్యామతవము, పాఠకులకు కొంచెము విసుగునిచ్చును.

ఇది నాటకము కనుక నాటక లక్షణముల కనుగుణముగా తగిన మార్పులు చేసి కథను లక్షణలక్షితముగా చేసినారు పానుగంటివారు. ఈ విధముగా పలు విషయములతో మూలముతో భేదించినది ఈ నాటకము.

5. "ఆచార్యసూక్తిముక్తావళి" :

ఈ గ్రంథకర్త వంబూరి కేశవాచార్యులు. "ఇది గురుపరంపరా ప్రభావము దివ్యసూరిచరితము, ప్రపన్నామృతము, యతీంద్రప్రవణ ప్రభావము మొదలైన గ్రంథములను ఇక్కడగా పరిశీలించి వ్రాయబడిన దని తెలియుచున్నది"[2] అని టి. దే. చెప్పినాడు.

ఈ గ్రంథమునందు విప్రనారాయణుని చరిత్ర పూర్వభాగములోని ద్వితీయోల్లా సమునందు 26వ పద్యమునుండి 98వ వచనము వరకు గల పద్యములలో వివరించబడినది. దీనియందలి కథ వాదిభీకరుండను, గురువు రచయితకు చెప్పు చుండగా వ్రాసినట్లు కలదు.

---

1. "ఆంధ్రసాహిత్య దర్పణము" (వ్యాఖ్యానము) వేదం వేంకటరాయశాస్త్రి పుట 88.

2. "ఆచార్య సూక్తిముక్తావళి" ఉపోద్ఘాతము పుట i

దీనియందలి కథకును గురుపరంపరా ప్రభావము నందలి కథకును ఎక్కువ పోలికలు కలవు. అంతేకాదు ద్రావిడ ప్రబంధమునే ఈ కవి మూలముగా గైకొని వాడెనో యనిపించును. అయినను అక్కడక్కడ కొన్ని మార్పులు కూడ లేకపోలేదు.

మూలమునందు వలెనే విప్రనారాయణుని జననము చెప్పి "విష్ణుకృపాప్రాప్త వివిధ సాంగోపాంగ సకలవక్క వేదవిజ్ఞాన ఘనుడు" (1-2-25) అని వర్ణించినాడు కవి. ఇతనికి హరికృపచే సహజ సిద్ధముగనే సకల శాస్త్ర వేద విజ్ఞాన విషయములు కరతలామలకము లయినవని భావము.

పై గ్రంథములలో లేని మార్పొకటి ఈ కావ్యమునందు కల్పించును. శ్రీరంగనాథుడు ముందుగనే లక్ష్మీదేవితో తానొక లీలా వినోదమును కల్పింపబోవుచున్నట్లును దానికి విప్రనారాయణుని పావుగా చేయబోవుచున్నట్లును తన్మూలమున ఆతని యొక్క ప్రారబ్ధ కర్మము నశింపజేసి భక్తాగ్రగణ్యునిగా చేయుటే దాని ప్రయోజనమనియు పలుకుట విశేషము (1-2-38). దీని వలన పాఠకులకు ముందుగనే జరుగబోవు విషయము బోధపడును, ఇది పూర్తిగా భగవద్భక్తిని పెంపొందించుటకై చెప్పబడినదని గ్రహింపవచ్చును. ఒక విధముగా భక్తుని పరీక్షించుటయే యగును.

ఈ కావ్యకర్తయును పూర్వప్రోక్త రచయితల వలెనే అరు మాసములు గడిచినను తీరని ప్రతిజ్ఞ గల దేవదేవి శ్రీరంగని ప్రార్థించినట్లు వివరించినాడు. "రంగనాయక! యితని ననంగశర విధేయునిగఁ జేయు కృపననీ"(1-2-51) దేవదేవి ప్రార్థించినది. ఆ ప్రార్థనను మన్నించిన హరి తన కృపచే వర్షము కురిపించినాడు.

విప్రనారాయణుడు తన పర్ణశాలలోనేయున్నాడు. దేవదేవి "తొంటి పగిది వృక్షగుల్మాది మూలస్థలంబుల యందుండజాలక వడవడ వడంకుచు నమ్మహా మహుని పర్ణశాలా ద్వారవేదిక యందు నిచ్చలంబగు క్రొక్కాఱు మెఱుంగు తెఱంగున దోచెను (1-2-53). దీని వలన వీరిరువురి వివాహములు పేఱువియు, ఆమెయే ముమ్మందుగా విప్రనారాయణుని సమీపించెననియు తెలియుచున్నది, ఇచ్చట నామెలో ధీరత్వము తక్కువగను విప్రునిలోనది ఎక్కువగను కల్పించును.

ఆచార్యులు విప్రనారాయణుని ధనవంతునిగా చెప్పుట మరొక విశేషము. ఇది పూర్వప్రోక్త కావ్యములం దెచ్చటనూ లేదనియె చెప్పవచ్చును. "దైవవశ ప్రాప్తధనమనేక విధంబు, లిచ్చిచ్చు నంతకు దేవదేవి తల్లి మన్నించు" నని పలికినారు (1-2-74)

విత్తహీనుడుగా గ్రహించి, అతనిని ఇల్లు వెడలగొట్టినది వేశ్యమాత. అతడామె వాకిలి వద్దనే పడుండి "శ్రీరంగనాథుని కలవరించుచుండెను. (1-2-78).

ఈ కొలది మార్పులు తప్పక కథ యంతయును యథావిధముగా ద్రవిడ ప్రబంధమునందు వలెనే యున్నది. పై మార్పులవలన నాయకునకు విరుద్ధమగు దోషమంటక రంగనాథుని మాహాత్మ్యము వలననే అతడు కాముకుడయినట్లు ప్రతిపాదించబడినది. అంతేగాక రంగనాథుడు తన భక్తుని పూర్వ ప్రారబ్ధకర్మము నశింప జేసి మోక్షమిచ్చుట ప్రధానముగా గల భక్తవత్సలుడని చాటిచెప్పుట జరిగినది.

నాయికానాయకుల వివాదములు వేరుచేయుటలో కూడ నాయకుని ధీరత్వము పోషించబడినది. మిగిలిన రచనలకన్నను ఆచార్యుల రచనలో శ్రీరంగని మాహాత్మ్యము, విశిష్టత అధికముగా చాటబడినవి. నాయకుని కంటె నాయిక అధీరగా తీర్చిదిద్దబడినది. ఆమె వేశ్యయగుటచే నిట్లు వ్రాయుట సమంజసమే యనిపించును.

## 6. ద్వాదశహరి చరిత్ర :

ఈ గ్రంథకర్త కె.టి.యల్. నరసింహాచార్యులు. పన్నిద్దరాళ్వారుల జీవిత చరిత్రలను తెలుగునందు వచనరూపమున రచించిన గ్రంథములలో ఇది ప్రసిద్ధమైనది. ఇందు తొండరడిప్పొడి యాళ్వారును పదునొకండవవానిగా పేర్కొనబడినది.

ద్రావిడ ప్రబంధమునందు వలె నిందలి విప్రనారాయణుడును వనమాలికాంశ సంభూతుడే. కాని ఈ విప్రనారాయణుడు గురుముఖముగా గాక "సర్వవేదశాస్త్రములను నాతని కప్రయత్నముగనే కరతలామలక మయ్యెను". (పుట 218) అందలి దేవదేవి నగరియగు తిరుక్కరంబనూరు ఇందు కదంబనగరముగా మారినది.

ఈమె ప్రతిజ్ఞ కాలమాఱుమాసములు. ఆమె అప్పటివరకు విప్రనారాయణుని సేవించుచునే యున్నది. కాని అతడు మాత్రము కన్నెత్తియైనను చూడలేదు. ఆమె ఒకనాడు "హే భగవాన్! పందెమే నెఱవేరనిచో ఇక నాకు కావేరీ తోయమే గతి. కాన పాలముంచినను నీటముంచినను నీదే భారము. అశరణ్యశరణ్యా! శరణు శరణు" (పుట 221 - 222) అని శ్రీరంగని ప్రార్థించినది కాని ఫలితము శూన్యమయినది. మరల ఆమె "తల్లీ మహాలక్ష్మీ రంగనాయకీ! నీవైన నీ భర్తతో నా మొఱ వినిపించి నన్ను తీర్ణప్రతిజ్ఞను చేయుమ"ని శ్రీరంగేశ్వరిని ప్రార్థించినది (పుట 222). శ్రీరంగేశ్వరి వేశ్యాంగనను బ్రోవుమని శ్రీరంగనాథుని కోరినది. ఆమె ప్రార్థనను అంగీకరించినాడు. ఈ గ్రంథమునందు ఈ సన్నివేశమును ఇట్లు మార్చుటకు కారణము వైష్ణవ సంప్రదాయమే. వారు శ్రీ లక్ష్మికి కూడ పురుషకారమును కల్పింతురు. శ్రీవైష్ణవులు ముందు లక్ష్మీదేవి కంతటి ప్రాధాన్యత నిచ్చుటచేత అట్లు వివరించినారు.

శ్రీరంగనాథుని ప్రభావముచే నొకనాటి రాత్రి జడివాన కురిసెను. దేవదేవి ఆ యోగివరుని వాకిట నొక మూల నొదిగి కూర్చొని చలితో వడ వడ వణక జొచ్చెను. "ఉరుములతో మెరుపులతో కాటియాకుల చప్పుళ్ళ నొకప్పుడును మరియొకప్పుడు గజఘీంకారముల ననుకరించుచు కురియుచున్న ఆ వర్షము విప్రనారాయణ యోగివరుని కిలతనిద్ర నుండి తటాలున మేల్కొల్పెను" (పుట 223). ఇంతకు ముందు రచింపబడిన గ్రంథములలో లేని విషయమిది. బయట అంతటి వర్షము కురియుచుండగా నెవనికిని నిద్రరాదు. విప్రనారాయణుడు కేవలము విష్ణుమాయా ప్రభావితుడై ఆమెను కుటీర ప్రవేశము చేయించినాడని చెప్పుటకే ఇది వివరించబడినది. వర్షము పగటిపూటకూడ కురిసినట్లు చెప్పబడినది. అర్ధసమయములలో దేవదేవి విషయము నిద్ర లేచినప్పుడే గుర్తుకు వచ్చినదని పలుకుట సమంజసము కాదు. ఆవిడ తనతోపాటు నిర్విరామముగా కలసి ఆరామకృత్యము లొనర్చును. కనుక ఆమెను గూర్చి పగటిపూటనే ఆలోచించి యుండవలయును.

ఇందలి విప్రనారాయణుడు ధనవంతుడైనట్లుగా కూడ వర్ణించబడినది. దేవదేవికి వశుడయిన విప్రుడు ఆమె వెంట వేశ్యాగృహమున కేగెను. "ఆ వేశ్య తల్లి విటకంటకి యను సార్థకనామురాలాయన వద్ద నున్న ధనమంతయు సమూల

ముగ పిండివేయఁ జొచ్చెను. తద్బాంతయు మూర్ఛవేసి యా [illegible] యింటినుండి వెడల నరచెను." (పుట 225) ప్రియామోహపాశబద్ధుడై ఆమెను వీడవిష్టము లేక ఆ యింటి యరుగులపై నా రాత్రి శయనించెను.

దేవాలయమునందు పోయిన స్వర్ణపాత్ర దేవదేవి ఇంటిలోనున్నట్లు రాజునకు తెలిపిన విధము వివరింపబడలేదు. "చౌర్యమెట్లు జరిగినదో ప్రశ్నించియు తెలిసికొనజాలక యారాజర్చకులనందఱను ఖైదులో పెట్టెను. నిదానముగా రాజు కా పాత్ర దేవదేవి యింటనున్నట్లు తెలిసెను" (పుట 227) దండింపకుండగ ప్రశ్నించినచో అర్చకుల నుండి సమాధానము రాదు, ఇది రాజు యొక్క గొప్పదనము ఔదార్యము చాటుటకు యిట్లు మార్చబడినది. దీని వలన కథకు చేకూరవలసిన ఔచిత్యము లోపించినది.

పైన చెప్పబడిన కొలది మార్పులు తప్ప మిగిలిన విషయము నంతయు వర్ణిత ప్రబంధములోనున్నట్లే యథాతథముగా నున్నది. ఈ మార్పులు కూడ నామమాత్రములే. విప్రనారాయణుని విష్కల్మషునిగాతీర్చి దిద్దుటకును, దైవ ప్రేరితముగనే అతడు వేశ్యాసక్తుడయినాడని తెలియ జేయుటకును పై మార్పులు చేయబడినవి.

ఈ రచయిత వైజయంతీ విలాసమును (తమ్మయ్య)ను చదివి వ్రాసినాడని చెప్పవచ్చును. అందుకు సాక్ష్యము ఈతడు దానినుండి "అ విప్రోత్తము వజ్రపంజర నిభంబై ........" (వై జ 12-139) అను పద్యమును ఉటంకించుటయే. ఈ గ్రంథమందు ప్రబంధములలో నుండెడి శృంగార వర్ణన పూర్తిగా తొలగింపబడినది.

## 3. వైజయంతీ విలాసము – దాని విశిష్టత :

ఆంధ్ర సారస్వతములో విప్రనారాయణ చరిత్రము తెలియజేయు గ్రంథములలో నాలుగవది "వైజయంతీ విలాసము". అయినప్పటికిని చదలువాడ మల్లన కృతమగు విప్రనారాయణ చరిత్ర దీనియంతటి ప్రాచుర్యము నొందకపోవుటచే నిది

తృతీయస్థానము నొందినది. ఈ గ్రంథమునందలి కొన్ని ముఖ్య ఘట్టములను పరిశీలించినచో పై గ్రంథములకన్నను తమ్మయ్య గ్రంథములో చేయబడిన మార్పు లుచితములని పించును.

1. నాయక జననము :

ఇందలి నాయకుడు విప్రనారాయణుడు. ఈతడు భగవంతుని (విష్ణువు) గళమునందలి వైజయంతీ వనమాలికాంశముతో జన్మించినాడను విషయమున రచయిత లందఱు నేకీభవించిరి. కాని ఆ జననము ఏ విధముగా జరిగినదన్న విషయమునందు కొద్ది మార్పులను చేసి వివరించిరి. మూలకథ యందు విప్రనారాయణుని జననము గూర్చి ఇట్లు కలదు.

శ్రీతొండరడిప్పొడి యాళ్వార్ తిరుమణ్డఙ్గుడి యెన్గిఱ గ్రామత్తిలే మాసానాం మార్గశీర్షోఽహమ్, ఎన్ఱు ఎమ్పెరుమాన్ తానొకచ్చొల్లప్పట్ట మార్కళి మాదత్తిల్ కేట్టై నక్షత్రత్తిల్ శ్రీ వైజయన్తి వనమాలికాంశరాయ్ బ్రాహ్మణ వర్ణత్తిలే యవత రిత్తరుళినార్" (గురు పుటలు 93, 94).

మూలకథ యందు విప్రనారాయణుడు వనమాలికాంశముచే మార్గశీర్ష మాసములో జ్యేష్ఠా నక్షత్రమున బ్రాహ్మణ కుటుంబమునందు జన్మించినట్లు కలదు. విప్రనారాయణు కథ కలిగిన ప్రథమాంధ్ర గ్రంథము చిన్నన్న కృతమగు పరమ యోగి విలాసము నందు మాత్రము కొంచెము భేదము కలదు.

> "వనమాలికాంశంబు వచ్చి జన్మించి
> ధరణియైన సాధారణ విప్ర
> నారాయణుండను నామంబుదాల్చి" (పర. 4-5184-5186)

అని తాళ్ళపాక చిన్నన్న వనమాలికాంశమే స్వయముగా భూమిపై నవతరించి సాధారణమగు విప్రనారాయణుడను నామము దాల్చినట్లుగా పలికినాడు. దీనిని మల్లన కొంచెము మార్చినాడు. ఆ హరి వనమాలికాంశమే స్వయముగా భూమిపై నవతరిం

చదలేదని తలంచినది. అందుకు తగిన విప్రకాంతనెన్నుకొని ఆమె గర్భమునందు ప్రవేశించి తదుపరి విప్రనారాయణుడుగా జన్మించినదని వివరించినాడు (వి. ప్ర. 1-71)

విజయ రామస్వామి "విప్రనారాయణ చరిత్ర"లోని యంశములెక్కువభాగము మిగిలిన గ్రంథములకంటె విపరీతము. దీనిని గూర్చి ఈ యధ్యాయమునందే వివరించితిని. కనుక దీనిని ప్రస్తుతము ప్రస్తావించనవసరము లేదని [illegible] చున్నాను.

కంబూరి కేశవాచార్యులు తమిళ గ్రంథమునందు వలెనే విప్రనారాయణుని జననము వర్ణించినారు (అ.సూ. 1-2-25) కాని "జనని గర్భములోనె శకలంబు నెఱిగె" (వర. 4-5187) అని చిన్నన్నవలెనే "విష్ణుకృపాప్రాప్త వివిధ యోగాంగోపాంగ తత్త్వవేద విజ్ఞాన ఘనుడు" (అసూ 1-2-25) అని విప్రనారాయణుని మానవాతీతునిగా వివరించినారు కేశవాచార్యులు. నరసింహాచార్యులు కూడ పెవారితో నేకీభవించి నట్లు ఇంతకు ముందు వివరించితిని.

విప్రనారాయణుని జననము రెండు పద్యములలో వివరించినాడు తమ్మయ్య. ఇది మూలములో భేదము కలిగియున్నది. విష్ణువే స్వయముగా విప్ర పతికి స్వప్నము నందు కన్పించి పూలసిబ్బినాడట. తమ్మాలమున గర్భ మేర్పడి పుత్రుని కనినది. అతడే విప్రనారాయణుడు.

"ఉ. వల్లని పేరు విఖ్యాతిగనామము వచ్చిన పట్టునాళికై
దెల్లని తమ్మియుంగలుగు దేవుడు కుంతమువచ్చి పుల్గ రా
బొల్లని నెక్కి నల్ల దెలుపుం గల పువ్వుల దండఁ దెచ్చి యు
త్ఫుల్ల వితాంజలిం దగురు బోడికొసంగె ఘనం గృపామతిన్.

"మ. కరుణావారిధి కోరి దివ్య సుమనో గంధోల్లసన్మాల్య మా
దరముం బొప్ప నొసంగ నప్పుడె యహో తద్వైజయంత్యంశ వి
స్ఫురణన్ గర్భము దాల్చి కొల్పె గడు నప్పూబోడి భావ్యద్యుతిన్
హరిణాంక ప్రతిపక్షకావహిత శోకాంచత్ప్రతిపీఠుడిన్"

(1-69, 70)

భగవంతుడు సృష్టించినదీ జగత్తు. కావున సృష్టిలోని జీవరాశులన్నియును భగవదధీనములు. భగవంతుడు ఈశ్వరుడు. ఈశ్వరాజ్ఞ లేనిదే తృణము కూడ కదలదు. ఆ యీశ్వరుడు జీవేశ్వరులలోని ఈశ్వరుడు. అతడే విష్ణువు. ఆ విష్ణువు మెడలో నుండునదే వైజయంతీ మాల. కనుక నదియు ఈశ్వరాధీనమే. అది చేయవలసిన కార్యమును నిర్ణయించువాడు విష్ణువు. అతడు తన మెడలో ధరించుటచే పవిత్రతనొందిన వనమాలిక జన్మించుటకు తగిన పవిత్రులైన దంపతులకే ప్రసాదించుట యుక్తము. కనుకనే తిమ్మయ్య దాని జన్మమును విష్ణువు చేతనే నిర్ణయింపజేసినాడు.

విష్ణువు స్వయముగా బ్రాహ్మణ సతికి కలలో కన్పించి వనమాల నిచ్చుటచే నామె యొక్క ఔన్నత్యము, పవిత్రత స్పష్టమయినది. తల్లి పవిత్రురాలైనచో ఆమె సంతానము కూడ పవిత్రమైనదే యగును. కనుకనే తిమ్మయ కథనిట్లు మార్చి పూర్వులకన్న విశిష్టముగా కన్పించినాడు.

పై వారివలె మానవాతీత శక్తి నాపాదింపక సామాన్య మానవునిగా విప్రనారాయణుని చిత్రించినాడు తిమ్మయ్య. అందువలననే

తే. "వేద వేదాంగ శాస్త్రాది విద్యలెల్ల
గురు ముఖంబున జదివి తత్పరతనవుడు" (1-74)

అని గురుముఖముననే విప్రనుతుడు విద్య నేర్చినట్లు చెప్పినాడు కవి. "నాల్ వేదమ్ అఙ్గఙ్గళ్ ముతలాన అఖిల విద్యైయైయుమ్ అధికరిప్పార్క్క" (గురు పుట 95) అని మూలమునందు కలదు. తిమ్మయ్య కూడ మూలముతో ఏకీభవించినాడు.

## 2. నాయిక :

ఇందు నాయిక దేవదేవి యను వేశ్య. తమిళ గ్రంథమునందు "దివ్యాఙ్గనాంగైయామ్ అతి సుందరైయాయ్ వర్త్తిక్కుమ్" "దేవదేవి ఎన్గిఱ వేశ్యై" (గురు పుట 98) అని దేవదేవి జననము గూర్చి చెప్పబడినది. దీనినే చిన్నన్న, మల్లనలు కొంచెము మార్పుతో మూలమునే అనుసరించిరి. శ్రీరంగనాథుడే తన లీలా వినోదార్థము దివ్యాంగనను రావించి వేశ్య వంశమున జన్మింపజేసినట్లు వివరించిరి.

విజయరాఘవనాయకుడు కూడ చిన్నన్న, మల్లన త్రోవలోనే నడిచినాడు. కేశవాచార్యులు మూలమునే అనుసరించినాడు.

తమ్మయ్య పైవారికన్నను సహజ లక్షణ సంపన్నగా దేవదేవిని పరిచయము చేసినాడు. వేశ్యకు చిత్తముకన్నను విత్తము ప్రధానము. ఆ విత్తమును సంపాదించవలెనన్నచో విటుల నాకర్షించగల సౌందర్య మవసరము. కనుకనే ఆమె నొక అందాలరాశిగా చేసి మన కన్నులకు కట్టినట్లుగా వర్ణించినాడు. ఆమె కందర్పుని మాయలమందు, మదను సామ్రాజ్య సంపదల దీవి, రాగరసంపు నడబావి, శంబరారాతి యార్జనపు శీవి అని వాడిన విశేషణములన్నియును సౌందర్యమును వ్యక్తపరచనవే అన్నింటిని మించి "భూవసతినున్న రతిదేవి దేవదేవి" (1-102) యను విశేషణమామె సౌందర్యమును ఇనుమడింప జేసినది.

## 3. దేవదేవి ప్రతిజ్ఞ చేయుట :

విప్రనారాయణుని విటుని కావించుటకు దేవదేవి ప్రతిజ్ఞ చేయును ఇది కథ యందలి ప్రధానమైన సన్నివేశము. అయువుపట్టు. ఈమె ప్రతిజ్ఞకు కారణము మూలమునందిట్లుకలదు. "దివ్యోద్యానస్థ తరుగుల్మ లతాదికళుక్కు ఆలవాలకరణ జలసేచనాది కైంకర్య నిరతరాయి రానిక్కు అత్తై అవర్ కళిరువరుమ్ విస్మయత్తుడన్ అలోకిత్తుక్కొణ్డిరుక్క ; ఇవరుమ్ తమ్ కైంకర్యాసక్తచిత్తరాయ్ అవర్కళై క్కణ్డెడుత్తు స్పారామల్ తిరస్కరిత్తిరుక్క" (గురు పుట 99). ఇందు విప్రనారాయణుడు తోటపనిలో లీనమై యుండుటచే ఆ వేశ్యలను కన్నెత్తి చూడలేదన్నదే ఆమె ప్రతిజ్ఞకు కారణమయినది. దీనినే చిన్నన్న, మల్లనలు యథావిధిగా అనువదించిరి.

"ఆరామకృత్యంబు లాచరింపుచును
జీరికిం దము లెక్కసేయని వాని

ఇటవచ్చి మనము నెంతసేపాయె
కటకటా యొక్కమాట కన్నుల జూచి
యెందుండి వచ్చితి రేమని యడుగు"

(పర. 4-5555, 5556, 5558, 5559)

చ. "కనుగొని తమ్మికంటి కరకంటను జూడక యొక్క చీరికిం
గొనక వచోవిలాసములకుం జెవిచేర్చఁగనీక యా
ననమరవాంచి తోటపని నాటిన కోర్కుల నిర్వికారుడై"
(వి. ప్ర. 2-70)

ఇదే అభిప్రాయమును కేశవాచార్యులు కూడ కొంచెము మార్పుతో చెప్పినారు.

"అలపేచనావాం కంఠ కీల విప్రనారాయణుని జూచి క్షీర రత్న
దివ్యభూషణ యద్దేవదాసి విలసితంబొప్పఁ గమ్రమోల నిలిచె"

ననియు (అ.మా. 1-2-36) "కన్నెత్తి చూడ దక్కొంత వరదంత" (అ.మా. 1-2-37) అని విపులీకరించినారు ఆచార్యులు.

ఒక కార్యమును నిర్వహించుటలో లీనమైన వాడు సమీపస్థులను గమనింపక పోవుట సహజమే. అందును ఎచ్చటనుండియో వచ్చి ఉలుకూ పలుకూ లేకుండగ సమీపములో నిలుచున్న వారిని చూడక పోవుటలో విశేషము లేదు. అంతేగాక పూలచెట్లకు పాదులు చేసి, నీరుపెట్టుట మనస్సు లగ్నము చేసి చేయవలసిన పని. కనుకనే అతడు దేవదేవిని కన్నెత్తి చూడలేదు. ఆమె స్త్రీ. అతడు విష్ణుకైంకర్యాసక్తుడు, అందువలననే ఆమెను చూడక పోయి యుండవచ్చునని భావింప వచ్చును.

ఈ సన్నివేశమునందు కారణము బలవత్తరముగానుండవలయును కనుకనే తమ్మయ్య మార్చి వ్రాసినాడు.

"ఉ. మ్రొక్కిన నెవ్వరేమనరు మోమటు పెట్టక చక్కఁ బోయె నీ
దిక్కును జూడడాయె నొక దీవన మాటయు నాడడాయె నీ
టెక్కరి వైష్ణవుండు మనకేటికి మ్రొక్కితి మమ్మ యక్కటా
వెక్కసి వెఱ్ఱిబుద్ధిమెయి నిద్దుర వోయిన వాని కాళ్ళకున్" (2-11)

మ్రొక్కినప్పటికి దీవించక పోవుటయే దేవదేవి కోపమునకు కారణమయినది. అదియే ఆమెచేత ప్రతిజ్ఞ గావించినది. ఎదురుగా వెళ్ళి మ్రొక్కినప్పుడు సంబోధించియే మ్రొక్కుదురు కదా! అటువంటి సమయమున ఎంత పరధ్యానాసక్తుడైయున్నను తప్పక కన్నెత్తి చూచును. చూచినప్పుడు దీవించక పోవుట

ఎదుటివారి ఆత్మాభిమానమును దెబ్బతీసి నట్లే యగును అత్తరి ఎవ్వరికైనను కోపము కలుగక మానదు. కనుకనే దేవదేవి విప్రనారాయణుని విటుని గావించుటకు ప్రతిజ్ఞ పూనినది. ఈ మార్పు మూలమును సంస్కరించినట్లుగా మున్నది.

విజయ రాఘవ నాయకుడు విష్ణుకథాగోష్ఠిలోనుండుటచే విప్రనారాయణుడు దేవదేవిని గమనించలేదనినాడు. సాముగంటి వారును, నరసింహాచార్యులును తమ్మయ్యనే అనుసరించిరి.

**4. నాయికా నాయకుల కలయిక :**

ఈ సన్నివేశమే కథకు తారాస్థాయి ప్రధానమైన మలుపు. అభిమానముతో విప్రుని విటుని గావింతునని ప్రతిజ్ఞపూని, తన అలంకారముల నన్నింటిని సఖులను అగ్రజతోపంపినది దేవదేవి సాత్త్వికవేషముతో విప్రుని సమీపించినది (గుడ. పుట 88). దీనినే కొద్ది మార్పుతో చిన్నన్న అనుసరించినాడు. చిన్నన్నగారి దేవదేవి అక్కతో చెలులను మాత్రమే పంపినది. ఆ తరుణములు ఒక చెట్టు తొఱ్ఱలోనుంచి, అప్పటనే వైష్ణవమూర్తివలెనట్లు వైష్ణవ దాసరిసాని వేషధారణ గావించుకొని విప్రనారాయణుని సమీపించినది. మూలమునందు వలె వేశ్యావృత్తి యందు విరక్తినొంది విప్రుని పాదములాశ్రయించినట్లు వివరించలేదు.

మల్లన దేవదేవిచే విప్రనారాయణునకు జీవిత వృత్తాంతము చెప్పించినాడు. అందుచే నాతని మనస్సు కరిగి కొన్ని ప్రశ్నలడిగినాడు. సమాధానములు విని దాస్యము నొసగినాడు.

తమ్మన ఈ సన్నివేశమునందు విషయ వివరణ చక్కగా చేసినాడు "తరుణీమణు లిరువురు నీ కరణిం బన్నిదము మదిని క్రమ్మల లీలా సరణిం బురికిం జేసిరి" (2-81 అని ఇరువురిని యింటికంపినాడు తమ్మయ్య. వీరిరువురును దేవదేవి. ఆమె యక్కయగు మధురవాణి. ఇరువురును రాజసభలో నాట్యప్రదర్శననిచ్చి వచ్చుచు. మార్గమధ్యములో విప్రుని వనములో ప్రవేశించిరి. కనుక వారివద్దనున్న వస్తుసామాగ్రి వైష్ణవదాసరిసాని వేషధారణకు సరిపడదు. తగినదైయుండక పోవచ్చును. అందువలననే ఇంటికి వెళ్ళి తగుసామాగ్రినంతయు సేకరించి మరునాడు ఉదయముననే విప్రనారాయణుని వనమునందే సందర్శించినది దేవదేవి.

ఒకనాటి ఏకాదశి నాటిరాత్రి సింగళాఖ్యానము వినుటచే తాను విరక్తురాలయి నట్లు చెప్పినది. అంతకు ముందే వేశ్యావృత్తిని నిరసించినది. ఇంటికి వెళ్ళ వలువాడుదయమువనే వచ్చుటచే కొంత కాలక్షేపది కలదు. ఈ వ్యవధి ఆ వేష మును మార్చుకొనుట కవకాశము నిచ్చినది. చిన్నన్న, మల్లన్న వెంకయారాధ్యులు దిగా గల రచయితలు అక్కడక్కడే దేవదేవి వేషమును మార్చుకొనినట్లు వ్రాసినారు. వారందరు మూలమునే అనుసరించిరి. కాని తమ్మయ్య మూలమును సంస్కరింప తలచియే పై విధముగా వివరించినాడు.

ఈ విధముగా వేషము మార్చివచ్చిన దేవదేవితో కొంత కాలము చర్చించిన తదుపరి దాస్యమంగీకరించినాడు విప్రనారాయణుడు.

విప్రనారాయణునితో కలసి దేవదేవి తోటపని చేయుచును, అతని సేవలు చేయుచును అనుమానములు గడిపినది. అనంతరమొకనాటి వర్షాకాలమునందు పగలు, రాత్రి ఎడతెరిపి లేకుండగ వర్షము కురియసాగెను. అనాటి రాత్రి విప్ర నారాయణుని అనుమతితో పర్ణశాలలో ప్రవేశించి తన హావభావాది శృంగార చేష్టల ద్వారా అతని మనస్సు మార్చి రతికేళి కూడినది. ఇది మూలమునందలి విషయము.

"ఇప్పడియే అనుమానమ్ అనువర్త్తిత్తిరున్దాల్ / .... ... / ఒరు వర్షా కాలత్తిలే పెరువర్షమ్ వర్షిక్క; శ్రీ విప్రనారాయణరుమ్ పర్ణశాలైయిల్ ప్రవేశిత్తిరుక్క ; అవళుమ్ అప్పొలే యిరున్దవన్నైయానిక్కిక్కొణ్డు "ఉళ్ళేవా" ఎన్నక్క; అవళుమ్ ఉళ్ళే ప్రకుద్దవళవిలే ఈరప్పుడైవైయుడనే యిరుక్కుఱ త్తైక్కణ్డు తమ్ముడైయ ఉత్తరీయత్తై ప్రసాదిక్క; అవళుమ్ ధరిత్తుక్కొణ్డు అవరై ప్పార్త్తు "తిరువడికళై ప్పిడిక్కత్తేన్" ఎన్న ఇవరుమ్ అనుకూలిక్క; అవళుమ్ తిరువడికళై ప్పిడి యానిక్కచ్చెయ్ తే", అజ్ఞానదృశినారీ ఘృతకుమ్భసమః పుమాన్" ఎన్గిఱపడి పడియే నెరుప్పెచ్చెర్న్దనెయ్యేపోలే ఇవర్ మనమ్ ఉరుకచ్చెయ్ తే, అవళుమ్ "స్వామీః అడియేనుక్కు హితమాయిరున్న తొరువార్త్తై యరుళిచ్చెయ వేణుమ్" ఎన్న మన్దస్మితమ్ శెయ్తు అపాఙ్గవీక్షణమ్ పణ్ణ; ఇవరుమ్ వికరిత్తు అవళై క్కైయైప్పిడిక్క; అవళుమ్ "ధన్యైయానేన్" ఎన్న ఇవరై గాఢాలిఙ్గనమ్ పణ్ణిక్కొణ్డు రమిత్తు ఒరుకాలమ్ కొన్నా విషయానభిజ్ఞరాన ఇవరై మనోభవాయోధన వైభవజ్ఞరే న్యవిషయే మగ్నమనావాక్కినాళ్" (గురు. పుట 100)

చిన్నన్న మల్లన కావ్యములలో వీరిరువురి నివాసములు వేర్వేరుగా నున్నట్లు స్పష్టపరిచిరి. చిన్నన్న ఆరు మాసముల తరువాత దేవదేవి శ్రీరంగనాథుని ప్రార్థింపగా, ఆతని కరుణచే వర్షము కురిపించినదనియు, భగవత్ప్రేరణ చేతనే దేవదేవి విప్రుని వశపరచుకొని రమించినదనియు ఉద్ఘాటించినాడు. మల్లన సంవత్సర కాలము వరకు చిన్నన్న రచనలోవలె దేవదేవికి విప్రుడు వశుడయినట్లు పేర్కొనినాడు. మూలమునందు మాత్రమిరువురును కలసి ఒకే పర్ణశాలలో నున్నట్లే చెప్పబడినది. తమ్మయ్య కూడ వీరువురును ఒకే పర్ణశాలలోనున్నట్లు రచించినాడు.

వేర్వేరు నివాసములలో నుండుటచే వీరిరువురి కలయికకు ఎక్కువకాలము పట్టుట సహజమే. దేవదేవి గృహ కార్యక్రమమును నిర్వహించుచు విప్రుని కనుసన్నలలో మెలగుచున్నట్లు తమ్మయ్య వర్ణించినాడు (2-120). దీనివలన ఆమెపై నాతనికి కరుణ కలిగి మనస్సు కరగినది. ఆమె శృంగార చేష్టలచే నాతనిలో మోహపు బీజమునాటినది. అది మొలకెత్తినది. మొగ్గతొడిగినది. తత్ప్రభావము వలననే ఆమె కౌగిలి కొరకు అఱ్ఱులు చాచినాడు. దానికి ఒకనాటి రాత్రి వర్షము సహకరించినది. వాన నెపముతో కుటీరములోనికి పిలిచి బలాత్కారముగా నైనను కోరికను తీర్చుకొననెంచినాడు (3-3). స్త్రీసామీప్యముచే పురుషునిలో క్రమక్రమముగా జరుగు మార్పులతో ఈ సన్నివేశము చక్కగా తీర్చిదిద్దబడినది. ఇరువురి మధ్య కొంత సంభాషణ జరిగినది. ఇందు విప్రనారాయణుడు వరూధిని గాను, దేవదేవి ప్రవరుడుగాను కనిపింతురు. పొలతిదావ, పురుషుడాజ్యఘటము. పురుషుడు పొలతిపలుకులకు వలపులకు వశమగుట మానవ సహజము. దానికి దైవప్రేరణ యున్నట్లు వర్ణించుట సమంజసము కాదని భావించియే తమ్మయ్య సహజ మానవ స్వభావానుకూలముగా ఈ సన్నివేశమును తీర్చిదిద్ది మూలకథ కంటె ముందడుగు వేసినాడు.

చిన్నన్న, మల్లనాదులు నాయకనాయికయందు ధీరత్వమును పోషించుటకై వీరిద్దరి కలయిక దైవప్రేరణచేనని ఉద్ఘాటించిరి. కాని మానవుని జీవితచరిత్రలను మానవత్వమున్నట్లుగనే వర్ణించుట యుక్తము. మానవులను దైవత్వము కలిగిన వారుగా చిత్రించుట సమంజసము కాదు. తమ్మయ్య తన పాత్రలందు మానవత్వమును సంపూర్ణముగా పోషించినాడనుటలో సందేహము లేదనవచ్చును.

దేవదేవి విప్రనారాయణుని వశపరుచుకొని రతికేళిలో తేలించినదను విషయమును వీరందరును ఏకీభవించిరి. విప్రుని వశపరుచుకొనిన తరువాత సర్వాలంకరణ భూషితయై అతనితో భోగించినట్లుగా విజయ రాఘవుడు వివరించినాడు (వి.నా.పుట 28). కాని తమ్మయ్య మూలకథలో నేకీభవించి విరక్తభూషగానే యీ సన్నివేశమునందు దేవదేవిని చిత్రించినాడు.

సంభోగానంతరము విప్రుడు తనను వదలి యుండలేడని గ్రహించిన దేవదేవి వెంటనే తన గృహమునకు తీసికొని వెళ్ళినది. స్త్రీ భోగమే కాలక్షేపముగా అనుభవించుచు సర్వమును మరచినాడు విప్రుడు. ఈతనిని సర్వశూన్యునిగా చేసినది దేవదేవి. అనంతరము వేశ్యమాత ఇతనిని గృహమునుండి బయటకు వెడలగొట్టినది. అతడక్కడే వేశ్యాగృహద్వారము యొక్క ముఖద్వార సమీపమందు అరుగుపై కూర్చున్నట్లు మూలకథలో కలదు.

"స్వధర్మానుష్ఠాన సన్ధ్యావిశాన్త్రీదికళైయుమ్ మఱన్దు స్త్రీభోగమే కాలక్షేపమాక వర్త్తిక్క ఇవరై సర్వస్వాపహరణమ్ పణ్ణి శూన్య ధనరానవాణే తాయుమ్ అసలాగ కూన్ఱై యాయ్ త్తళ్ళితః ఇవరుమ్ అవళ్ గృహద్వారత్తిలే తిన్నైరాయ్ మేత్తు క్కొణ్డుకిడక్క" (గురు. పుట 101)
దీనినే చిన్నన్న యున్నది యున్నట్లుగా ననువదించినాడు.

"తిన్నెపై వారి వాకిటనున్న పంచ
తిన్నెపై నొదిగిలి దేవుడా యనుచు
తలక్రింద చేయిడి తనలోతానె
తలపోయుచుండె .... .... ...." (పర. 4-5987-5990)

తరువాత కవులందరు మూలమునే అనుసరించిరి. తమ్మయ మాత్రము యీ సన్నివేశమును మార్చినాడు. విప్రుని నిర్ధనునిగా గుర్తించిన వేశ్యామాత ఇల్లు వదలి వెళ్ళుమనినది. అప్పుడది ఆమె పలికిన పలుకులు అతనికి బోధ పుట్టించినవి. "పోకుండుట నీతిగాదు బుద్ధి దలంపన్" (వై.వి. 3-107) అని భావించినాడు. వెంటనే తొంటి తోటకు బయలుదేరినాడు.

వ. తరువాత మాల్యవిహంతికయుఁ గంటకమంచమువందుఁ జింకపైఁ
దిరిపపుగూడయు న్గావి తదీయ వివాహము నిగ్గమించి యె
వ్వరు తమఁజాతురో యనుచు వంక మునుంగిడి న్యమవత్తురై
యరిగె నతండు పంచశరు నగ్గలమూఁటకుఁ దొంటితోఁటకున్" (శి-108)

ఎంతటి వేశ్యాలోలుడైనను వేశ్యాగృహమునుండి బయటకు గెంటబడిన తరువాత వచ్చట యుండుట దుర్లభము. పౌరుషవంతుల లక్షణము తిరిగి వ్యగ్రమునకు చేరుకొనుటయె. కనుకనే తమ్మయ్య విప్రనారాయణుని తోంటతోటకు చేర్చినారు. తిరిగివెళ్ళు సమయములో నెవ్వరికైనను చేసిన పని సమంజసము కాదని గుర్తుకు వచ్చును. అప్పుడే వారికి లజ్జాభయములు గుర్తుకు వచ్చును. అందువలననే విప్రనారాయణుడు "వంకమునుంగిడి"నాడు. ఈ సన్నివేశము వందు కూడ కవి విప్రునిలో సంపూర్ణమైన సహజమానవత్వమును నింపినాడు. అందువలననే ఆరుద్ర ఈ విధముగా పలికినాడు "ఇతరకవుల విప్రనారాయణ చరిత్రలలో నాయకుడు మనిషిలాగా ఇంత స్పష్టంగా కనబడడు. తమ్మయ్య మానవస్వభావాన్ని అర్థము చేసికొన్నదిట్ట". [1]

## 6. వ్యర్థపాత్ర వృత్తాంతము :

ఆ విధముగా వేశ్యాగృహ ముఖద్వారమువందు పడియుండిన విప్రనారాయణుడు కొంతకాలము తరువాత లేచి అచ్చటనే అటునిటు తద్వాదుచుండెను. శ్రీరంగనాథుడు సతీసమేతుడై సంచారము చేయుచు ఆ వీధికి వచ్చెను. అక్కడ తద్వాదు విప్రుని చూచి లక్ష్మీదేవి మందహాసముచేసి, అతనిని గూర్చి స్వామిని ప్రశ్నించినది. స్వామివారు తమకు పూమాలలు సమర్పించు విప్రనారాయణను భక్తుడు వేశ్యాసక్తుడై వేశ్యాగృహమునకు వచ్చెననియు, అమె అర్థలోభియై ధనహీనుడగు వానిని గృహము వెడలగొట్టగా బయటనున్నట్లు తెలిపినారు. దీనిని ఆయన లీలకు పావుగా చేయవలదనియు, కరుణించి మన్నించుమనియు దేవి పలికినది. అంతట

---

1. "సమగ్ర ఆంధ్రసాహిత్యం" (నవాబుల యుగం) పుట 188.

స్వామి తన వంతపాత్రంలో నొక దానిని అపహరించుకొని వెళ్ళి వేశ్యకు ఇచ్చెను. ఆమె సంతుష్టయైనది. శ్రీరంగనాథుడు విప్రనారాయణుని లేపి దేవదేవి పిలిచి నట్లు చెప్పివెళ్ళెను.

"అవ్వేళయిలే పెరుమాళుమ్ పిరాట్టియుమ్ అప్పీఠియిలే సవిలాస సల్లాపమ్ పణ్ణిక్కొణ్డు ఎళున్దరుళావిఱ్క; అవ్వేళయిలే పిరాట్టి, ఇఙ్గైక్కస్ట సందహానమ్ పణ్ణి "వేశ్యాగృహద్వారత్తిలే మూళిత్తుక్కొణ్డు కిడక్కిఱారార్" "ఎన్రుకేట్క; పెరుమాళుమ్ "నమక్కు పుష్పమాలై తరుమ్ విప్రనారాయణన్ వేశ్యాసక్తినాయ్ అవళాలే అర్థలోభత్తాలే నిరాకృతనాయ్ దుఃఖితనాయ్ తద్వారి మూళిత్తుక్కొణ్డు కిడక్కిఱాన్" "ఎన్దరుళిచ్చెయ్య; పిరాట్టియుమ్, పెరుమాళదనే "నమక్కు అన్తరఙ్గరానవర్ ఇఙ్ఙనే విషయాసక్తరానాలుమ్ విశ్వమోహన హేతువాన దేవరీర్ మాయైక్కు విషయ మాక్కలామో? ఇవరై విషయాసక్తి యిరుక్కాన పాపత్తై విశ్లేషమాక నిష్ప్రత్తు దేవరీర్ తిరువడి కళుక్కు అన్తరఙ్గరాక్కడి కొటాక్షిత్తరుళ వేణుమ్" ఎన్న; పెరుమాళుమ్ పిరాట్టివార్తైక్కు ఇశైన్దు, తమ్ పఞ్చపాత్రత్తిలే ఒరుతపనీయమాన కుద్ధోదక పాత్రత్తై యెడుత్తుక్కొణ్డు వన్దు, వేశ్యాగృహద్వారవిన్దు "దేవదేవి! కవాటోద్ఘాటనమ్ పణ్ణు" ఎన్న; అవళుమ్ "నీర్ ఆర్" ఎన్రుకేట్క "నాన్ అళగియమణవాళనెన్పవన్ విప్రనారాయణనుడైయ మాణవన్ అవరనుప్పవన్దేన్" ఎన్న అవళుమ్ తిఱక్క నక్కతవెత్తిఅన్దు "ఎన్" నవ్దు వినవ; పెరుమాళుమ్ "శ్రీవిప్రనారాయణన్ ఉనక్కు ఇన్ద స్వర్ణపాత్రత్తైత్త ద్దాన్" ఎన్న; అవళుమ్ ప్రహృష్టై యామ్ తపనీయ పాత్రత్తై వాఙ్గిక్కొణ్డు "అవరై ఉళ్ళేవరచ్చొల్లుమ్" ఎన్న అళగియమణవాళనుమ్ విప్రనారాయణ రణ్డై యిలే శెన్రు "దేవదేవి ఉమ్మై ఉళ్ళే వరచ్చొన్నాళ్" ఎన్న ఇవరుమ్, కర్ణామృత వార్తైయైక్కేట్టు సన్తుష్టరాయ్ ఉళ్ళే పుకున్దు అవళుడనే క్రీడాపరరాక, అవ్వేళయిలే పెరుమాళుమ్ కోయిలిలేపోన్దు" (గురు పుటలు 101, 102)

పై విషయమును చిన్నన్న మార్చి తెనిగించినాడు. శ్రీదేవి శ్రీరంగనికి ఏకాంతమున సేవచేయుచుండగా స్వామి అకారణముగా మందస్మిత మొనర్చెను. శ్రీదేవి దానికి కారణమడిగెను. అతడు విప్రనారాయణుని స్థితిని వివరించెను. తరువాత వంతయును, మూలకథయే. అయితే మూలకథలోని అళకియమణవాళన్

ఇచ్చట కొంత స్వతంత్రుడయినాడు. మూలమునందు దేవదేవియే స్వయముగా స్వామి వద్దనుండి స్వర్ణపాత్ర గ్రహించినది. ఇందు వేశ్యమాత గ్రహించినది. వేశ్యావీధికి వెళ్ళుచుండగనే విషయమును గ్రహించినట్లుగా విష్ణు పాత్ర తీర్చి దిద్దినాడు చిన్నన్న. విష్ణువు సర్వాంతర్యామి, సర్వజ్ఞుడనియును దానిబట్టియే ఈమార్పు ప్రయోజనమని బోధపడుచున్నది.

మల్లన యు చిన్నన్ననే అనుసరించెను. విజయరాఘవ నాయకుని విప్రనారాయణుడు మాత్రము వేశ్యయింటి బయటనే యుండి రాజగోపాలస్వామిని ప్రార్థించినాడు.

"అపవర్గమిచ్చే విష్ణు రాజమన్నా
ఈ నీరజ ముఖి పొందు
నిమ్మని వేడు కొందు రాజమన్నా" (వి చ. పుట 41)

కేశవాచార్యులు ఈ విషయమునందు మూలమునే అనుసరించినట్లు కానవచ్చును. కాని విప్రనారాయణుని లోనికిరమ్మని పిలుచుటకు దేవదేవి "చెలికత్తెనంపినది. నెచ్చెలి పలికెనిట్లు "స్వామి ప్రేమమెలర్పఁ జయ్యన నిను దోడితెమ్మని పంపెనద్దేవదేవి" (అ.సూ. 1-2-84) అని మూలమును కొంచెము మార్చినాడు ఇది తమ్మయ్య ప్రభావమై యుండవచ్చును.

ఈ ఘట్టమును తమ్మయ్య మార్చి రమణీయముగా మలచినాడు. వేశ్యమాతచే నిల్లు వెడలగొట్టబడిన విప్రనారాయణుడు తన తోంటతోటకు చేరుకొనెను. అందునాతడు దేవదేవితో పొందు కల్పించుమని శ్రీరంగనాథుని ప్రార్థించినాడు.

మ. నిలదీయంగము రంగనాథ ! వరమేనివ్వేడెదన్నన్మహీ
సలిలాగ్నిశ్వసనాభ్రతత్త్వముల నాచంద్రాస్య నిమ్మేనఁ దొ
య్యలి ఘర్మాంబుల నింతినేత్రములఁ గీరాలాప ప్రాణంబులన్
జలజాతేక్షణ మేనిలోని బయలన్ సాయుజ్యమొందింపవే" (4-180)

శ్రీరంగనాథుడు భక్తుని మొరనాలించినాడు. వామన వేషము ధరించి రంగదాసు నామముతో స్వయమర్థచోరుడై వేశ్యాగృహమునకు వెళ్ళినాడు. వేశ్య

పాతకు బంగారు గిన్నె నిచ్చినాడు. “చాల రమ్మనవయా యయగారి”ని (౪.౩౧) అన్న వేశ్య మాటలో” నేరమ్మని నవ్వుచున్నదే మీరలె పిలువఁ దగు గాక” (౪.౧౪) అని బదులు పలికినాడు రంగనాథుడు. ఈ సన్నివేశమునందు వెలం గొట్టిన వారే తిరిగి పిలిచినచో నాతనికి గౌరవము కలుగును. అందుచేతనే తమ్మయ్య కావేరియను వేశ్యచే విప్రనారాయణుని పిలిపించి, ఈ ఘట్టమునందు మూలమునకు మెఱుగు పెట్టినాడు.

మరునాడు గుడిలోని బంగారు పాత్ర పోవుటను చూచి పూజారి జియ్యరునకు తెలియజేసెను. ఆ జియ్యరు తలవరికి, తలవరి, రాజునకు తెలియజేసిరి. రాజాజ్ఞగా గుడి సిబ్బందిని హింసించుచుండగా, వారిలో నొకని యందు ప్రేమగొనియున్న ఘటచేటియగు వేశ్య జలాహరణార్థమువచ్చి వానినిచూచి, కారణమడిగి, స్వర్ణపాత్రి వృత్తాంతమును వివరించినట్లు మూలమునందు కలదు.

“విదుళాపురీన్ద్రినాన రాజావుమ్ కేట్టు, నమ్బియార్, పరిచారకర్కళ్ ముతలా నారై ప్పిడిత్తుదణ్డిక్క: అవ్వళవిలే జలాహరణార్థమాకవన్ద దేవదేవియాళత్తు ఘటచేటి, తన్నోడు సమ్బన్ధముడైయానొరువనై వాధిక్కక్కణ్డు “ఇతువెన్?”, ఎన్ఱుకేట్క తపనీయపాత్రమ్ కాణామఱ్పోనతై అవళుక్కుచ్చొల్ల: అవళుమ్ కేట్టు “శ్రీ విప్రనారాయణన్ ఎఙ్గళ్ దేవదేవిక్కు ఒరుస్వర్ణపాత్రమ్ కొడుత్తిరుక్కిఱాన్, అవళ్ మెత్తైత్తలై యణైయిన్ కీళ్వైత్తిరుక్కిఱతు”, ఎన్న అవర్కళుమ్ కర్ణామృతమాన ఇవావార్తైయైక్కేట్టు రాజకర్తుక్కుచ్చొల్ల” (గురు. పుట 102)

పై మూలకథలోని ఘటచేటికి చంచలవాణి అనిపేరుపెట్టినాడు చిన్నన్న. మిగిలిన విషయములో మూలమునే అనుసరించినాడు. మల్లనయువల్లే చేసినాడు. విజయరాఘవనాయకుడును, కేశవాచార్యులును మూలమునే అనుసరించిరి. “ద్వాదశసూరి చరిత్ర” యందు మాత్రము “నిదానముగా రాజునకాపాత్రదేవదేవి యింటనున్నట్లు తెలిసెను” (ద్వా.సూ.చ.పుట 227) అని వ్రాయబడెను. బహుశః గూఢచారుల వలన రాజు తెలిసికొని యుండవచ్చును.

తమ్మయ్య దీనిని సంపూర్ణముగా మార్చి వ్రాసినాడు. దొంగలు దొంగిలించిన సొమ్మును అగసాలివారింట్లకు తీసికొని వెళ్ళి అమ్ముకొందురు. కనుక

దొంగిలింపబడిన వస్తువులు వారింట్లకు చేరును. వారిని రప్పించి యడిగినచో విషయము తెలియును. కనుకనే ఊరిలో నున్న కంసాలివారి నందఱిని ఒక్కొక్క-రిని రహస్యముగా రప్పించి సొమ్ము విషయము తెలిపినచో బహుమతి యిచ్చుచున్నట్లును, "ఎట్టిదొతం బ్రచురమతని నెన్నదుఁజేయన్" (4-74) అని తలవరి వివరించినాడు. దానికాశ పడిన యగసాలిబత్తుడు హేమపాత్ర దేవదేవి యింట మన్నట్లు తెలియజేసెను (4-76)

వేశ్యయింటిలో పనిచేయువారు యింటిరహస్యము చెప్పినట్లు చెప్పుటకన్న కంసాలివారి ద్వారా స్వర్ణపాత్ర వృత్తాంతము చెప్పించుట సమంజసముగా నున్నది. సాధారణముగా నితరులు తెచ్చియిచ్చిన సొమ్మును ఒరుపు పెట్టించి స్వచ్ఛమైనదో కాదో తెలిసికొనుటకు స్వర్ణకారుల వద్దకు తప్పక తీసికొని పోదురు జనులు. వారికి తప్పక విషయవివరములు తెలియును. కనుక ఈ విషయ వివరణ యందు పైవారి కన్నను తమ్మయ్యయే శ్రేష్ఠుడనవచ్చును ఇది మూలమును కూడ సంస్కరించినట్లే యయినది.

### 6. నేరపు విచారణ :

ఆవిధముగా ఘటచేటి యగు వేశ్యవలన స్వర్ణపాత్ర ఉనికిని తెలిసికొని వెంటనే రాజు భటులను పంపి పాత్రతోపాటు దేవదేవిని, విప్రనారాయణుని బంధితులుగా తెప్పించెను. రాజు వారిని విచారింపగా విప్రనారాయణుని శిష్యుడే తనకాపాత్ర నిచ్చినాడనియు విప్రుడే దానిని వాని ద్వారా పంపినాడనియు దేవదేవి వివరించెను. తనకసలు శిష్యుడే లేడనియు, ఆ పాత్ర విషయమే తెలియదనియు విప్రనారాయణుడు విపులీకరించినాడు. దేవదేవి అతనికి శిష్యుడున్నాడనియు, అతడు లేడనియు సభలో నిరువురు వాదించుకొనిరి తుదకు వేశ్యవద్ద అపరాధ రుసుమును వసూలు చేసి, పంపించి, విప్రనారాయణుని స్వర్ణచోరునిగా నిర్ణయించి, కారాగారమున బంధించి గృహమునకేగినారు రాజు.

ఆ రాత్రి శ్రీపతి కోరికపై శ్రీరంగనాథుడు రాజునకు కలలో కన్పించి తానే ఆ పాత్రను గైకొని వెళ్ళి వేశ్యకిచ్చినట్లు పలికి, విప్రనారాయణుడు

నిర్దోషి కావున అతనిని యథావిధిగా తిరువారాధన కంగీకరించవలయుననియు పేశ్యాధనము పేశ్యకివ్వవలయుననియు ఆదేశించెను.

“అవర్ కళుమ్ వన్దు ఇవర్కళై ప్పిడిత్తుక్కొణ్డు అవళ్ గృహత్తై క్కోదిత్తు అన్దవట్టిలై యుమెడుత్తుక్కొణ్డు దేవదేవియుమ్ విప్రనారాయణరై యుమ్ పిడిత్తు క్కొణ్డు వన్దు రాజావిన్ మున్నేవిడ, అశరసుమ్ వేశ్యై యెక్కుఱిత్తు “ఇప్పడి పెరుమాళుడైయ పాత్రత్తై నీవాఙ్గలామో “ఎన్న” నాయన్ఱే పెరుమాళ్ తన్దరుళినేన్, ఇవన్ తన్ పట్టిపెన్దు తన్ మూలవ్ అళక్కియమణవాళనెన్ఱు నొరువన్ కైయిలే పరవిట్టాన్, అఱియామల్ వాఙ్గినేన్ “ఎన్న, ఇవరుమ్” నమక్కొరు దూతన్ ఒట్లై, నావట్టిలై యుమ్ మఱియేన్ “ఎన్న; అవళుమ్ “ఉణ్డు” ఎన్న; ఇవరుమ్ “ఇల్లై” ఎన్న; ఇప్పడి ఉభయరుడైయ వివాదమ్ కేట్టు అరశనుమ్ అన్ద వేశ్యైయై అపరాధదణ్డమ్ వాఙ్గి వట్టిలై యుమ్ పెరుమాళుక్కు సమర్పిత్తు “ఇవరై యుమ్ స్వర్ధయస్తేయయుక్త దణ్డమ్ పరీక్షిత్తుప్పణ్ణక్కడవోమ్” ఎన్ఱు కావలిలే వైత్తు స్వగృహమే పోన్దాన్.

అవ్వళవిలే పిరాట్టియుమ్, పెరుమాళుడనే “శ్రీ విప్రనారాయణరై ఇవి రిలైక్కు విషయామాక్కాతే ఇరక్కత్తుక్కు విషయావాక్కిక్కొళ్ళ వేణుమ్” ఎన్న పెరుమాళుమ్ రాజావిన్ స్వప్నత్తిలే యెళున్దరుళి “శ్రీ విప్రనారాయణర్కు ప్రారబ్ధకర్మత్తై ఇఙ్గే కళిక్కైక్కాక నామే తపనీయపాత్రత్తై క్కొడుత్తు దణ్డిప్పిత్తో మిత్తనైయల్లతు అవర్ దర్థ్యారన్దు, నిర్దోషర్ అన్ద వేశ్యాధనముమ్ నమక్కు వేణ్డా, అవరై విట్టు పూర్వమ్పోలే తిరుమాలై కైఙ్కర్యత్తిలే నియుక్త వేణుమ్ “వన్దు నియమిత్తరుళి” (గురు. పుటలు 102, 103).

ఈ మూలమునందలి విషయమును కొంచెము మార్పు చేసి చిన్నన్న మల్లనలు అనుసరించిరి రాజుగారి స్వప్నములో గాక రాజసభలోనే విష్ణువు ప్రత్యక్షమగుట వీరిమార్పు. ఇందు శ్రీవతి ప్రమేయము లేదు. విప్రనారాయణుని రక్షించుమని ఆమె కోరుటయును లేదు.

“ఈ చోరునకు నాజ్ఞయేది శాస్త్రంబు చూచిచేయింపుడచ్చుగ మీరటంచు (వర 4-6747. 6748) అని రాజు ధర్మాధికారుల నాజ్ఞాపించెను. వెంటనే శ్రీరంగ నాథుడు విహంగపుంగవునెక్కి వేల్పులు గొల్వగా రాజసభలో ప్రత్యక్షమయ్యెను. అతడు చోళరాజుతో నిట్లు పలికెను.

"యోరీ! నీకిటువేయ-నుచితమె! తలంప
నీగతి నిల వెలయించిన వాడ
నీ గిన్నె నీరలం కిచ్చినవాడ
నేను నీవెవ్వండ వకటు నాబిడ్డ
రేను గూర్చిన ధనం బితరిది గాదె!
చేకొని లంజకిచ్చిన యట్టి సొమ్ము
కైకొందునే నేను గడు నీతిదక్కి
వారికిచ్చిన సొమ్ము వారికే యొసగి
నా రీతి నయ్యోగినాథు నా తనయుఁ
దలపోయు మనుచు .... ...." (వర. 4-6780-6788)

ఇందలి శ్రీరంగనాథుడు నక్కిరోపాఖ్యానమునందు నక్కిరునిపై కోపించిన శివునివలె వర్తించుచున్నాడు. రాజా విష్ణుసమానుడు. అటువంటి రాజాపై విష్ణువు కోపించుటనగా ధర్మము నపమార్గము పట్టించుటయే యగును. భగవంతుడు భక్తవత్సలుడే కావచ్చుగాని, భక్తుల నధర్మమునకు ప్రోత్సహించ కూడదు. భగవంతుని ధనమును భక్తుడు స్వప్రయోజనములకు వాడుకొనవచ్చునను నభిప్రాయమిందు స్పష్టపడుచున్నది. ఇది కావ్యధర్మమునకు విరుద్ధమగును. కావ్యము వలన హితోపదేశ మెక్కుడుగా నుండవలయును. సాహిత్యమనగా హితమును కూర్చునది. కావ్యము కూడ సాహిత్యములో నొక శాఖయే గదా కనుక దానియందిట్టి దురుపదేశముండుట సమంజసము కాదు.

ఈ సన్నివేశమును మల్లనయు నట్లే తీర్చిదిద్దినాడు. విజయ రాఘవుని యక్షగానములో విప్రనారాయణుని విచారించిన రాజు విజయరాఘవనాయకుడే. అందు "భూపాలుడాందోళిత హృదయుండై యున్న సమయంబున .... .... భక్త వాత్సల్యనిధియైన రాజగోపాలస్వామి విహంగపుంగ తురంగారూఢుండై" (వి.నా: పుట 69) ప్రత్యక్షమయినాడు. ఆ స్వామి "రావోయీ! సత్య మదీయాంతరంగ భక్తుండైన యీ విప్రనారాయణుండు సనకాదులకన్న మాకుఁ జనవరి గనుక నితనికిఁ ద్రైలోక్య సామ్రాజ్యమే యొసంగి యున్నారము. ఈ బంగారుగిన్నె యనగా నెంత. ఈ యుపచార యోగ్యుని పట్ల నపచార పడక సైరణఁబూనితివి

గనుక నీవు మాదయకు పాత్రుండవైతివి. మా కుమారుడిచ్చిన బంగారుగిన్నె వానికి మరలనిచ్చి నీవు సుఖమున నుండుము" (వి.నా.పుట. 80)ని ఆజ్ఞాపించినాడు రాజగోపాలస్వామి.

ఇందలి రాజగోపాలస్వామి విజయరాఘవ నాయకుని యందే ఎక్కువ అనురాగము కలిగినవారుగా కన్పించుచున్నారు. విజయరాఘవనాయకుడు కూడ కొద్ది మార్పుతో పరమయోగి విలాసము (చిన్నన్న)నే అనుసరించినట్లు భావింప వచ్చును.

ఆచార్యసూక్తిముక్తావళి యందు కూడ మూలమునందలి వ్యపన్నవృత్తాంతమే గ్రహింపబడినది. (1-2-86).

"ద్వాదశసూరిచరిత్ర" యందు కొద్ది మార్పుతో మూలమునే అనుసరించినాడు కవి. ఇందు చోళరాజు దేవదేవిని నిర్దోషిగా తలచి వదలిపైచెను (ద్వా.చ.పుట 227). మిగిలిన విషయమునంతయు మూలము వలె తీర్చిదిద్దినాడు కవి.

ఈ సన్నివేశమును సంపూర్ణముగా మార్చి వివరించినాడు తమ్మయ్య. విప్రనారాయణుని నేరపువిచారణను ధర్మసభ కప్పగించినాడు జియ్యరు. వారు దేవదేవిని, విప్రనారాయణుని విచారించి, విప్రనారాయణుని దోషిగా నిర్ణయించినారు. చేయనినేరమునకు దోషిగా నిర్ణయింపబడుటకు విప్రనారాయణుడు సహింపలేక వ్యాకులచిత్తుడయినాడు. వారు విధించిన దేశబహిష్కరణ శిక్ష అతనికి మరింత హృదయతాపము కలిగించినది. సీమ వదలిపోవుట అతడు ఇష్టపడలేదు. కనుకనే "దేహము విసర్జింతు న్హరి ప్రీతిగన్" (4-114) అని నిర్ణయించుకొనినాడు. అనగా "నీవే తప్ప నితః పరంబెఱుంగ రావే యీశ్వరా! కావవే వరద" అన్న పోతనగారి గజేంద్రుని తలపించుచున్నాడు విప్రనారాయణుడు. భగవంతుడే ఏకశరణ్యుడుగా కవిచే చిత్రితుడయినాడు. ఈ ఏకశరణ్యత్వమే భక్తుని భగవంతునిలో లీనమొనర్చుటకు మార్గమగును. కనుకనే తమ్మయ్య విప్రనారాయణునిచే ఆ పలుకులు పలికించినాడు. తుదకు భగవంతుని కొరకు తనుత్యాగమునకు కృతనిశ్చయుడయినాడు భక్తుడు. ఆ సమయములో శ్రీరంగనాథుడు ప్రత్యక్షమయినాడు. ఆ స్వామి జియ్యరుతో పల్కినాడు.

"క. లీలా వినోదమునకై
యీలాగున నేను నీకిరువురి రతి దా
ర్కాలిం గూర్చితి మన్నన
మాలిక యితడ స్వర్గప్రమద యీ సతియున్" (4-125)

"క. రోవెలది నేనె యిచ్చితి
నీ వెలది గిన్నె వేశ్యకిచ్చిన యది గై
కోవచ్చునె మరలంగ నా
యాలికిఁదిరుగెందు గలదె యింతది మరలన్" (4-128)

స్వప్నవృత్తాంతము ఒక్కనికే పరిమితము. ఆ వ్యక్తిపై విశ్వాసమున్నచో, దానిని ఇతరులు నమ్ముదురు లేనిచో నమ్మరు. కాని భగవంతుడే స్వయముగా సభలో కన్పించి చెప్పిన దానినెవ్వరును కాదనలేరు. ప్రత్యక్ష ప్రమాణము నెవ్వరును తిరస్కరింపజాలరు. ఇక్కడ శ్రీరంగనాథుడు జియ్యరుతో సాత్త్విక ముగానే విషయమును వివరించి విప్రనారాయణుని నిర్దోషిగా గుర్తింపునటుల చేసినాడు.

విప్రనారాయణచరిత్రను తమ్మయ్య తీర్చిదిద్దినంత సహజసౌందర్యముగా మిగిలిన వారెవ్వరును తీర్చిదిద్దలేదనియే చెప్పుట సమంజసమగును. కథాకథనములో సన్నివేశ నిర్వహణలో విప్రనారాయణకథను ఇతి వృత్తముగా గ్రహించి కావ్య రచన చేసినవారిలో తమ్మయ్యయే ఉత్తముడుగాను, అగ్రగణ్యుడుగాను కన్పిం చును.పల్లాదుర్గయ్య"మహాకవులను గొందఱను నిశితి చూచిన నింత చాతుర్యములోఁ గథాకథన చాతుర్యమును పాత్రపోషణ నైపుణ్యమును ప్రకటించిన కవులరును"[1] అని తమ్మయ్యను గూర్చి వివరించినాడు

పాఠకుల మనస్సులలో సూటిగ నాటుకొని పోగల సహజత్వమును తమ్మయ్య పోషించినాడు. మొదటి నుండియు కథను సహజసౌందర్యముగను

---

1. "మల్లన తమ్మయ్యకవుల విప్రనారాయణ చరిత్రలు (సాహితీవాఙ్మయము 1981) పుట. 645

విశ్వసనీయముగను, తీర్చిదిద్దినాడు వైజయంతీవిలాసకర్త. అందువల్లననే వల్లా దుర్గయ్య "తమ్మకవి మొదటి నుండియు తుదివఱకును వనగా శ్రీరంగనాథుడు వలలో ప్రత్యక్షమగు వఱకును విప్రనారాయణుని పాత్రమును గుణాధికుడగు సామాన్య మానవునిగా పోషించుచు, కథను సహజముగను అధిక విశ్వసనీయము గను నడిపించెను" [1] నారని వచించిరి.

నేటిసాహిత్యములో విప్రనారాయణ కథను ఇతివృత్తముగా కలిగిన రచనలు తామరతంపరగా వెలసినవి. వానిలో చిన్నన్నగారి గ్రంథమునుగాని, సిద్ధిరాజు తిమ్మభూపాలుని "పరమయోగివిలాసము"నుగాని ప్రమాణముగా గ్రహించినవి ఎక్కువగా కన్పించుచున్నవి.

కొందఱికి తమ్మయ్య రచనయే మూలమయినది. ఈ ప్రబంధము నాధారముగా చేసికొనియె భరణి పిక్చర్స్‌వారు చలనచిత్రముగా విప్రనారాయణకథను తెరకెక్కించినారు. కొందరు దీని నాధారముగా గొని కొద్ది మార్పులతో హరికథలుగా రచించిరి [2]

ఈ విధముగా నాంధ్రసాహిత్యములో మహోన్నతమైన స్థానమునొందిన రసవత్తరకావ్యము "వైజయంతీవిలాసము"ని భావించుట సమంజసమే యగును.

---

1. అదే. పుట 544
2. "వైజయంతీవిలాసము" (హరికథ) బాలకవి వల్లూరి వెంకటకనకయ్య "విప్రనారాయణ" (హరికథ) ములుకుట్ల పున్నయ్యశాస్త్రి.

# ౩. పాత్రచిత్రణ

జగత్తును సృష్టి చేయువాడు బ్రహ్మ. కావ్యజగత్తును సృష్టించువాడు కవి. అందువలననే కవి బ్రహ్మ అను నామడి ప్రసిద్ధి కెక్కినది. జగత్తులో వివిధములైన మనఃప్రవృత్తులు గల జీవులుందురు. అదే విధముగా కావ్యమునందుకూడ విభిన్న మనస్తత్వములు గల పాత్రలుందును. వానిపై సర్వాధికారి బ్రహ్మ. వీనిపై సర్వాధికారి కవి. అందువలననే "అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః" అన్న ఆర్యోక్తి అవిర్భవించినది. బ్రహ్మ జీవి ప్రారబ్ధము నాలోచించి సృష్టించును. కవి యీ విషయములో స్వతంత్రుడు. తన మనోభావముల కను గుణమగు పాత్రలను సృష్టించుకొనవచ్చును. తాను కనిన వినిన విషయములను దృష్టిలో నిముడ్చుకొని వాటి ననుగుణముగా కవి కావ్య సృష్టి చేయును. తాను సృష్టించిన పాత్రను క్రమపద్ధతిలో పోషించినపుడే కవి పాఠకులకు స్వీకార్యుడగును. తద్ద్వారా పాఠకుల మనస్సులలో చిరకాలము జీవించగలడు.

పాత్రచిత్రీకరణము సముద్రమంత విద్య. మానవ స్వరూప స్వభావముల నెల్ల అనుసంధించి కవి తన పాత్రలముఖమున సృష్టికి ప్రతిసృష్టి చేయును. కవికి బ్రహ్మత్వమును ప్రతిపాదించు శక్తి కలది పాత్రచిత్రీకరణమే. పాత్ర నిర్మాణ కౌశలము మహాకవి ప్రతిభకు గీటురాయి.

స్వరూప వర్ణన, స్వభావ వర్ణన అని పాత్ర పోషణ పద్ధతులు రెండు. స్వరూప వర్ణనము శారీరక వర్ణన. స్వభావ వర్ణన మానసిక వర్ణన. ఒకటి తను ప్రధానమైనది. మరొకటి గుణ ప్రధానమైనది. ఒకటి పాంచభౌతిక పరిణామ వర్ణనాత్మకమైనది. మరియొకటి ప్రాణుల అంతర పరివర్తన నిరూపణాత్మకమైనది.

కొందరు విమర్శకులు పాత్రపోషణను మరొక విధముగ రెండు రకములని చెప్పినారు. ఒకటి పరోక్షపద్ధతి. రెండు ప్రత్యక్షపద్ధతి. పరోక్షపద్ధతిలో పాత్రల స్వరూప స్వభావములు వేరొక పాత్ర సంభాషణ వలన వ్యక్తమగును. ప్రత్యక్ష

పద్ధతి యందు పాత్ర స్వరూప స్వభావములను కవి స్వయముగా వర్ణించును. ప్రత్యక్షపద్ధతి యందు చైతన్యముండదని పింగళి లక్ష్మీకాంతంగారి అభిప్రాయము[1] ఆచార్య కె.వి.ఆర్. నరసింహంగారు పాత్రలను సజీవములని, నిర్జీవములని రెండు రకములుగా తెల్పియున్నారు. సజీవపాత్ర నిర్మాణమనగా "పాత్రలు కొరడు పాటి కొయ్యబొమ్మవలె మందక చైతన్య సహితములై యుండుట"[2] నిర్జీవపాత్ర నిర్మాణ మనగా అలంకార శాస్త్రము అచ్చున పాత్రలను విగ్రహము వలె పోతపోయుట. సజీవపాత్రలు అలంకారశాస్త్ర పరిధిని దాటియుండును. మానసిక చైతన్యము కలవి సజీవపాత్రలు. విధిప్రేరణవలన గాని, తన సంకల్పమువలన గాని ఒక వ్యక్తిలో ఒకానొక ఆశయమునకు బీజము పడును. అప్పుడా వ్యక్తి ఇతర విషయ పరాఙ్ముఖుడై తదేకదీక్షతో తత్కార్య సాధనకై కృషిచేసి సఫలీకృతుడైనచో సజీవ పాత్ర వాచ్యుడగును. సంభాషణా చాతుర్యము సజీవపాత్రకు ముఖ్యము. రెండు సమానప్రతిపత్తిగల పాత్రలను రంగమున నిలిపి సన్నివేశములను కల్పించి సంభాషణ మూలమున పాత్రల స్వభావ గుణ శీలాదుల వ్యక్తము చేసినచో ఆ పాత్రలు చైతన్యములై యుండును.

"కావ్యమున వారి ఉచిత పద్ధతియే స్వీకరింపబడవలెను. దేవతను గ్రహించి వాని యందు మానవత్వము నారోపించినచో జాత్యనౌచిత్యము. వారి స్వభావాదులు వేఱు. కావున కాక మనుష్య దృష్టితో దేవతలను ప్రవర్తించిరనుట పురాణదృష్టి కాని కావ్యదృష్టి కాదు"[3] అని పలికినారు కోటేశ్వరరావుగారు.

కథాదృష్టిలో పరిశీలించిన ప్రధాన పాత్రలని అప్రధాన పాత్రలని పాత్రలలో హెచ్చు తగ్గులు కనిపించవచ్చును. కాని మహాకవి అల్పపాత్ర చిత్రీకరణము నందును ప్రత్యేక శ్రద్ధను కనబరచి కావ్యమున కొక ప్రయోజనము సాధించును.

---

1. "ఆంధ్ర సాహిత్య చరిత్ర" పుట 224.
2. "ఆంధ్ర ప్రబంధము - అవతరణ వికాసములు" కె. వి. ఆర్. నరసింహం, పుట 34.
3. "ఆముక్తమాల్యదా సౌందర్యము" పుట 207.

తమ్మయ్య తన కావ్యమునందు స్వరూపము ముఖ్యమగు పాత్రలను స్వరూప ప్రధానములుగను గుణప్రధానములగు (స్వభావము) పాత్రలను గుణప్రధానములుగను చిత్రించినాడు. సముచిత రీతిలో సహజ సుందరముగా పాత్రలను కనులకు కట్టినట్లుగా చిత్రీకరణ చేసినాడు తమ్మయ్య.

## 1. నారాయణుడు :

కావ్యమునందు ప్రప్రథమముగా కన్పించు పాత్ర నారాయణుడు. నాయకుని తండ్రి. తండ్రి గుణములు తనయునకు సాధారణముగా సంక్రమించును. కనుక తండ్రి ఉన్నతగుణ సంపన్నుడగుచో తనయుడు కూడ సద్గుణ సంపన్నుడగును. తండ్రికి ప్రతిరూపమే తనయుడు గదా! అందువలననే యీ పాత్ర పరిచయమునందు ముందుగా పాత్ర గుణములను వర్ణించినాడు కవి. ఈ నారాయణునిది బ్రాహ్మణ వంశము. ఆ బ్రాహ్మణులు ఆమ్నాయ చూడామూల శేముషీకులు. అరిషడ్వర్గోద్ధతి శాతంత ధిక్కార స్వాంతులు. నిత్యభాగవత కైంకర్యానురక్తులు శ్రీవైష్ణవాగ్రేసరులు. అట్టి వంశోద్భవుడు నారాయణుడు. కనుక అంతకు మించిన గుణ సంపన్నుడుగా తీర్చిదిద్దబడినాడు. ఒక్క సీసములో చక్కగా వివరించబడినాడు.

సీ. "వేదవేదాంగాది విద్యాతత్పరుండు
పరతత్త్వ విజ్ఞాన పారగుండు
నిత్యభాగవతార్చనాత్యుత్సుక స్వాంతు
డఖిల జీవదయా పరైక బుద్ధి
యతులితైకాదశీవ్రత నిత్యశీలుండు
ద్వాదశీ పారణోత్సవ విధాయి
యగణిత శమ దమాది గుణసంపన్నుండు
త్రిభువన స్తుత్య నిర్నిద్ర యశుఁడు

తే. వంశ పారంపరీలబ్ధ వైష్ణవాంక
పంచసంస్కార వితత విభ్రాజమాను
డాత్మ సన్నిహితాది నారాయణాంఘ్రి
యుండు నారాయణాహ్వయుండొక గృహస్థు" (1-56)

ఈతడు సంప్రదాయజ్ఞుడే కాదు. కర్మ సిద్ధాంతమునందు నమ్మకము కలవాడు. విధిపై విశ్వాసము కలవాడు. వైష్ణవ యతి వృత్తాంతమును తన భార్య తనకు తెలిపినపు డాతడాడిన మాటలలో పై యభిప్రాయము స్పష్టపడును.

కం. "కారణము లేక చెందవు
ధారుణి నాపదలు సంపదలు విందులకై
యారట పడి సర్వేశ్వరు
దూఱుట కోరుట యువలదు తోయజనయనా" (1-67)

"అభిజ్ఞాన శాకుంతలము" నందు కాళిదాసు పలికిన "భావస్థిరాణి జననాంతర సౌహృదాని" అను విషయమును తలపింప జేయుచున్నవి ఈతని మాటలు. ప్రతి కావ్యమునకు వెనుక కారణముండునను విశ్వాసము గలవాడుగా నీతడు చిత్రీకరించబడినాడు.

## 2. లక్ష్మి :

ఈమె నారాయణుని భార్య। విప్రనారాయణుని తల్లి. భర్తకు అనుకూలవతి యైన భార్య. వీరిరువురిది కుల శీల జన స్తుత్య విశ్వాసనుకూల దాంపత్యము (1-58). ఈమెకు కూడ గుణమే ప్రధానముగా వివరించినాడు తమ్మయ్య.

శా. "ఆ నారాయణు ధర్మపత్నిఁ బతిసేవాలోల సంశీలతా
సూన ప్రోద్యదగణ్యపుణ్య వనమానోదార శృంగారలీ
లా నిస్సారిత విశ్వలోక మహిళా లావణ్య విప్రాన్వయ
శ్రీ సీరాకరలక్ష్మి నెన్నదగు లక్ష్మీ నామ ధేయంబునన్" (1-57)

ఈమె అగణ్య పుణ్యవతి కనుకనే శ్రీమహావిష్ణువు కలలో కన్పించినాడు. దీనికి మరొక కారణము అమెకు గల తీవ్రమైన సంతాన కాంక్ష. మాతృత్వముపై మమకారము. కనుకనే "అనపత్యభిక్షనేనందనను" (1-61) వైష్ణవయతి మాట వినగనే మిక్కిలి మనోవ్యధ నొందినది. ఎన్ని దానము లొనర్చినను, ఎంతటి ఆచారనిష్ఠను పాటించిను కలుగని సుగతి ఒక పుత్రుని వలనకలుగునని పలికినది.

తే. "దానధర్మములెన్ని చందముల నైన
దగనొనర్చిన గల్గనే సుగతి జగతి
పార లౌకిక వైదికాచార నియమ
కలన గల పుత్రతిలకంబు వలన గాక" (1-84)

ఈ విధముగా ఆమెలోని మాతృత్వము వెల్లడికినది. ఇది స్త్రీ నైజము. సంతానము లేని యెడల దానధర్మములు చేసినను సుగతి కలుగదనినది. సంతానానందమునకై భగవంతునకు (ఇందిరాపతికి) "అపచారమేమి చేసితిమొ కాని" (1-85) అని వ్యథనొందినది.

నాయకుని తల్లిదండ్రులను సద్గుణ సంపన్నులుగా చిత్రించుటచే కావ్యమున కెంతో శోభ చేకూరినది

## 3. విప్రనారాయణుడు :

ఇతడే కావ్యకథానాయకుడు. లక్ష్మీనారాయణుని వైజయంత్యంశమున పుట్టినవాడు. నాయకుడు గుణప్రధానుడై యున్నచో సాహిత్యలోకమునందు కావ్యము త్తమస్థానము నొందును.

"సీ. సాత్త్వికత్వము పురుషత వహించినరీతి
వినయంబు మూర్తిభవించినట్లు
కరుణ మనుష్య విగ్రహము దాల్చిన పోల్కి
జ్ఞానంబు సాకారమైన పగిది
సత్యంబు పురుషవేషము ధరించిన లీల
ధార్మికశీలవంతమగు దారి
శాంతంబు మానవ జన్మమెత్తిన జాడ
హరిభక్తి తను వొందినట్టి సరణి

"తే. సకల కళ్యాణ గుణరత్నజలధి యగుచు
వెలయు శ్రీవైష్ణవాచార విమలబుద్ధి
భగవదష్టాక్షరీమంత్ర పరమ జప ప
రాయణుండైన విప్రనారాయణుండు" (1-76)

పైన చెప్పబడిన అష్టవిధ గుణములను విప్రనారాయణుడు తండ్రి నుండి పుటికి పుచ్చుకొనినవే. ముందు గుణములను వర్ణించి తరువాత స్వరూపమును వర్ణించుట తమ్మయ్యకు గల మనస్తత్వశాస్త్ర జ్ఞానమును వెల్లడించుచున్నది. ఈ గుణములనే ప్రత్యక్షముగాను, పరోక్షముగాను కావ్యాంతము వరకు నాయకుని యందు పోషించినారు.

ఈ విప్రుని శ్రీవైష్ణవాచారమునకు తగినట్లే ప్రవర్తనమును అలరారినది. భగవద్భక్తుల సేవయు యీతనికి తండ్రి నుండి సంక్రమించిన గుణమే. వానితో పాటు వినయము కూడ మిళితమయినది.

“విష్ణుపదభక్తుల గని సేవించి పురము
నెరగు మీ పాదరేణువు నేనటంచు” (1-74)

ఈ విధమగు వినయాది గుణములను తండ్రి నుండియు, వేదవేదాంగములను శాస్త్రాది విద్యలను గురుముఖము నుండియు నేర్చుకొనినాడు. (1-74)

గుణమునకు అనుకూలమైన ప్రవర్తన గలవాడు విప్రనారాయణుడు. వైజయంతీ వనమాలాంశ సంభూతుడగుటచే తద్వాసన వలన నిత్యము శ్రీరంగనికి పూలమాల సమర్పించవలెనని తలంపు కలిగినది. అందుకు తానే స్వయముగా పూలతోట నేర్పరచుకొనినాడు. ఇట్టి ప్రవర్తనమునంతయు ఒక పద్యములో వివరించినారు. తమ్మయ్య.

“శా. స్వాధ్యాయంబు పఠించు సాంగకముగా సంధ్యార్ఘ్యమస్థానముల్
విధ్యుక్త క్రియ నాచరించుఁ దటితోఁ బ్రొద్దుల్ ప్రపూతాత్ముడై
మధ్యే రంగశయానమూర్తికిడు సమ్యగ్భక్తితో మాలికల్
మధ్యాహ్నంబునఁ గుక్షి నిండఁ దనుపున్ స్వాధ్యూతర ప్రక్రియన్” (1-80)

గుణమునకు తగిన వర్తనము, ప్రవర్తనమునకు తగిన వేషము కలిగిన వానినిగ విప్రనారాయణుని చిత్రించినారు తమ్మయ్య. ఆతని వేషమును సహజమైన వైష్ణవునిగా చిత్రించినారు.

"సీ. ప్రతిమాన వసన ముండితశిరస్కుండై విశద
పెరవలం దూలాడి పిల్లపిగయుఁ
దులసి వెత్తమ్మి పూసల గొప్పపేరులు
విపుల రంధ్రములైన వ్రేలుఁ జెవులు
వడుపీఠిఁ గల విల్వనామంబు వద్దిలు
శోభితంబగు తిరుమూర్ధరేఖ
పెన్నూలి త్రాటఁ గీల్కొన్న కౌపీనంబు
వితతంపు సిర్కావి పేష్టువలును

"తే. గలిగి వద్మాననస్థుడై కన్నుమోడ్చి
భగవదారాధనైక తత్పరతమన్న
శ్రీమదష్టాక్షరీమంత్ర చింతనా ప
రాయణుండైన విప్రనారాయణుండు" (2–6)

ఇట్టి విప్రనారాయణుని దేవదేవి అక్కతో కలసి ఉద్యానవనమునందు ప్రవేశించి, తిరుగాడుచు కాంచినది. ఇంతవరకు విప్రనారాయణుడు పరమ భక్తుడు. విష్ణునామ ధ్యానము తప్ప అన్యమెరుగనివాడు. ఈ విధమైన పాత్రచిత్రణ పెద్దన చేసిన ప్రవరుని పాత్రచిత్రణను పోలియున్నది. ఉత్తరోత్తర పాత్ర పరిణతి చక్కగా నొందింపబడినది. మొదట కన్పించిన విప్రనారాయణుని కంటే ఈ పద్యమునందలి విప్రనారాయణునిలో కొంత పరిణతి కన్పించుచున్నది. వేషధారణలో కూడ పూర్తి మార్పు కలిగి ముమ్మరముగ శరీర మంతయు పట్టెనామములు ధరించినాడు (1–58)

సాత్త్వికత్వము కలిగినవాడు గనుకనే అనుష్ఠానము ముగించి వెళ్ళునపుడు "కించిద్దూరమునఁ జేమొగిచి మ్రొక్కిన" (2–7) దేవదేవి మధురవాణులను కూడ గమనింపలేదు. కరుణ గలవాడు గనుకనే దేవదేవి వృత్తాంతమును విని జాలిపడి తదీయ దాస్యమంగీకరించినాడు. ఆమె దాస్యమును చూచి అతని హృదయము ద్రవించినది. ఆమెను తప్పక ఆదరించవలెనను దృఢ సంకల్ప మేర్పడినది.

"సీ. ఏ పనిపాటి తోట కేతెంచు వరకఁ
బని సేయుఁ దాఁ బనిపడమ బోదు
నేఁ జేతఁ బనివట్టితే జాచి ముందుగా
దానందుకొను నొడల్ దాచుకొనదు
నే మేల్కొనక మున్న తామేలుకొని దేహ
శుద్ధియై తిరుమాళ్ల శుద్ధి చేయు
నే నిద్రఁ బోవఁ దాకా నిద్ర బోవదే
పని చెప్పనో యని పాయకుండు

"తే. విరతిమై వింట సేవల విడిచివచ్చి
తోఁట పనిపాటు కొదిఁగి నాతోఁ బ్రయాస
పడుచు నున్నది పరదేశి పడుదు దీని
సాఁకి కున్న మపేక్షదారమొదవు" (2_128)

ప్రతి విషయమునందును ఆమెను పరిశీలించుటచే అతని హృదయములో నామెపై కరుణ అధిక మయినది. కరుణ అధికమయినపుడు ప్రేమ ఆవిర్భవించును. ఆదే సన్నిహితత్వము. యువతీ యువకులలో సామీప్యము అధికమయినపుడు వారిలో వాంఛలు చెలరేగుట సహజము. దేవదేవి విప్రుని ఉదారస్వభావము నాసరాగా తీసికొని తన హావభావాదుల ద్వారా అతని మనస్సును చెదర గొట్టినది. అతని మనస్సు చలించినది. అతనిలో మోహపు బీజము పడినది. దానికి మన్మథ సహకారము లభించినది. వృద్ధి పొందినది.

సీ "ఆకాంక్ష తెప్పవేయక చూచు నవిశంబుఁ
దలఁపు చేతనె తృప్తిఁ గొలుపు మదికి
వనజాక్షి కొంగు సోకిన మేను గరుదాల్చు
మొగము విప్పఁగఁ జేయు మగువ నగవ
నర్థి నొయ్యనఁ గోర్కె నడుగ నుద్యోగించు
నడుగఁ జాలమి నేటికము మానుఁ
చెలి పల్కు మెచ్చి కోయిల పల్కు దూషించు
నధరంబు మధువున కానఁ జెందు

తే. శిరమ్ముపైఁ బేమఁ బొదగవ్వఁ జేరఁబోయి
హింస సేయకుమని చేతికిచ్చుఁ దిగిచి
తన్మయత నొంది కలికి చేఁతలనె హరిప
రాయణుండైన విప్రనారాయణుండు" (2-188)

అతనిలో మొలకెత్తిన మోహపు బీజము వర్షర్తువుతో మొగ్గతొడిగి చిగురించినది. వజ్ర పంజర సదృశమైన సద్భావము క్రమక్రమముగా క్షీణించి తుదకు నీటి కంటె పల్చ నగునట్లుగా కరగినది. వాంఛ బలీయమైనది.

వాన చిత్తడిగా నున్నది. కనుక వాన నెపమున ఇంటిలోనికి పిలిచి తన కోరిక తెలియజేయవలయునని నిశ్చయించుకొనినాడు. అంగీకరించక పోయినచో బలాత్కారము చేయుటకే నిశ్చయించుకొనినాడు (3-3). "నిన్ను నొరసి చూడ నున్నదే పదియాఱు వన్నె పసిఁడి కొదువ లెన్నఁ గలదే మా యభీష్టమైన మాట" (3-7) అని మనోవాంఛను తెలిపినాడు. ఆమె కొంత సంభాషణము పెంచినది. ఆమె తోడి సంభాషణ అతనిలోని శృంగారరసమున కుద్దీపన మైనది.

ఆమె చేత పంచాయుధ కైంకర్యమున కాహ్వానింప బడినాడు విప్రనారాయణుడు. ఆమె శృంగారపరముగా సంస్కరించినది. అమ్మాణవకుని నిజ శిష్యుని గావించుకొనినది. ఇంతకు పూర్వము "దినమొక్క కల్పమై యార్తిఁబొరలు విప్రనారాయణునకు వచ్చెలది సురతకేళి నా రాత్రి నిమిషంబుబోలి గడచె" (3-49) ను. నాటి నుండి నారీ సేవలో మునిగినాడు విప్రుడు. దేవదేవుని పూజమాని దేవదేవి సేవలో లీనమయినాడు. నైష్ఠిక వర్తనములన్నియు మటుమాయమయినవి. వెంటనే పంతము పూర్తి చేసికొనుటకై బ్రాహ్మణుని తన గృహమునకు తరలించినది దేవదేవి.

"కామాతురాణాం న భయం న లజ్జా" అను నార్యోక్తి కలదు. కదా! ఇతడు కామాంధుడైన వాడు కనుకనే శ్రీవైష్ణవులు చూచెదరన్న భయము కూడ అతనికి లేదు. ఇతరులెవ్వరయిన చూచినచో తప్పుగా భావింతురను లజ్జ కూడ లేకుండ వేశ్యగృహమునకు వెళ్ళినాడు విప్రుడు. అతని లజ్జా రహిత ప్రవర్తనము చక్కగా వివరించినాడు తమ్మయ్య.

"వైష్ణవముఁ బట్టె శివమణి వశముఁ జేసి
బ్రహ్మచర్యంబు జందెము పాలుచేసి
విటజనోచ్ఛిష్టమైన యక్కుటిలవేశ్య
యంటున వతండు బ్రాహ్మణ్యమంటు పఱచె" (3-85)

వేశ్య యింటిలో కొంతకాలము గడిపినాడు విప్రనారాయణుడు. తరువాత అతనిని నిర్ధనుడుగా గ్రహించి వేశ్యమాత యిల్లు వెడలఁగొట్టినది. తిరిగి తన తోటకు చేరినాడు విప్రనారాయణుడు. అప్పుడు తనకు జరిగిన అవమానమును ఎవ్వరయిన "చూతురో యనుచు పంకమునుంగిడి నమ్రవక్త్రుడై" (3-109) తోటలోనికి ప్రవేశించినాడు. అక్కడ ధనహీనునకు వేశ్యాసంగమము కలుగదని చింతించినాడు. విరహవేదన అనుభవించినాడు. ఆ విరహములో వేశ్యమాతలను సృష్టించినందుకు బ్రహ్మను దూషించినాడు. తుదకు తన కర్మ క్షయించుటయే మేలని తలపించినాడు. తనను దేవదేవితో కలుపుమని రంగనాథుని ప్రార్థించినాడు.

శ్రీరంగనాథుడు భక్తుని ఆర్తిని దీర్ప స్వయమర్ధచోరుడై స్వర్ణపాత్రము గైకొని వెళ్ళి వేశ్యమాత కిచ్చినాడు. ఆమె తిరిగి కావేరి వంపి విప్రనారాయణుని రావించినది. దేవాలయములోని గిన్నెలేమిని జియ్యరుకు తెలియ జేసినాడు అర్చకుడు. అతడు పరివారమును బంధించి శిక్షించినాడు. తదుపరి అగసాలివాని వలన దేవదేవి ఇంటిలో స్వర్ణపాత్ర యున్నట్లు కనుకొనబడినది. తలవరికి జియ్యరు ఆ విషయము తెలిపినాడు. అతడు దేవదేవిని, వేశ్యమాతను బంధించినాడు. వారితో విప్రనారాయణుని కూడ బంధించి ధర్మసభలో నేరపు విచారణ జరిపించినారు.

విప్రనారాయణుడు దోషిగా నిర్ణయించబడినాడు. తనపై చేయని నేరము మోపబడి శిక్ష విధించబోవు సమయములో శ్రీరంగని ప్రార్థించినాడు. శ్రీరంగనాథుడు ప్రత్యక్షమయి విప్రుని నిర్దోషియని చాటినాడు. అతడు మరల రంగని స్తుతించగా స్వామి ప్రసన్నుండై అనుగ్రహము చేసినాడు. శ్రీరంగడు విప్రుని శరీరములో ప్రవేశించినాడు. బ్రాహ్మణులందరు విప్రునికి బ్రహ్మరథము పట్టినారు.

విప్రనారాయణుని మొదట భక్తునిగా చిత్రించినాడు తిమ్మయ్య. అప్పుడా తనిలో భక్తునకుండదగిన గుణములను, ప్రవర్తనమును, వేషము యొక్క

పరిణతిని క్రమముగా వర్ణించినాడు. దేవదేవి సమీపించిన తరువాత ఆతనిలో కలిగిన శృంగారపరమైన మార్పులను క్రమక్రమముగా వర్ణించినాడు. పాత్రచిత్రణలో నొక క్రమమైన పరిణామమును చూపుట సహజత్వమును కలిగించినాడు తమ్మయ్య. శ్రీరంగనాథుడు ధర్మసభలో "మద్యసమాశిక యితడు" అని (4-126) పలుకునంతవరకు విప్రనారాయణుడొక భక్తుడు మాత్రమే. సామాన్య మానవుడు. అందమైన స్త్రీ సాహచర్యములో నెంతటి ధీరులకైన మతి చలించును. ఆ సహజత్వమునే విప్రనారాయణుని యందు కల్పింపజేసినాడు కవి. ఈ సహజత్వముకొరకు ధీరోదాత్తుడగు నాయకుడు కావ్యము నందుండవలెనను నియమము ఉల్లంఘించినాడు తమ్మయ్య.

## 4. దేవదేవి :

ఈమెయే కావ్యమునందలి కథానాయిక. వేశ్యకుల సంజాత. వేశ్యకు ప్రధానము శారీరక సౌందర్యము. వెలయాలు శరీర సౌందర్యమున్నంతవరకే ప్రజల నాలుకలపై నాడుచుండును. కనుకనే తమ్మయ్య ముందుగా దేవదేవి సౌందర్యమును గూర్చియే వివరించినాడు.

సీ. "వలరాజు శృంగార వనములోఁ గ్రొమ్మావి
కందర్పమాయల మందుఁ గ్రోవి
చిత్తజన్ముఁడు విటజనశ్రేణి కిచ్చినయీవి
మదను సామ్రాజ్య సంపదల దీవి
కమలాతనూజ రాగరసంపు నడబావి
జలజాస్త్రు టెక్కెంపు పస్నకావి
పుష్పకేతను వలపుల యేటి నడుదీవి
శంబరారాతి యార్జవపు తీవి

తే. "దాని సౌందర్యమున కీ విధాతృ సృష్టి
సరి సమంబీడు జోడెన్న సతులు కలరె
పచ్చవిల్కానితో నల్గివచ్చి రంగ
కూ సవతి మన్నరతిదేవి దేవదేవి" (1.102)

అని "హిమశైల పేటి మధ్యమునఁ గల్గు ధాత్రి జనులెల్ల" ను విమతింతురట (1-104). అంతేగాక మరొక్క చక్కని విశేషణము నుపయోగించి ఆమె సౌందర్యమును వర్ణించినాడు తమ్మయ్య

"విట మృగాఖేట పర్యటద్విషమబాణ
ముక్త మాయాకురంగి యమ్మోహనాంగి" (1-108)

ఇన్ని విశేషణములను ప్రయోగించుట వలన ఆమె సౌందర్యమెంతటి విశిష్టమైనదో నొక్కి పక్కాణించినట్లయినది. విటుల నాకర్షించుటకు తగినట్లు గనే వేశ్యల వేషధారణ యుండును అనగా వారి వేషధారణ ఏలకరగా నుండదు. సమయమును బట్టి వేషమును మార్చుకొనుచుందురు. కనుకనే తమ్మయ్య దేవదేవి వర్ణనను ఆయా సమయములందు అవసరమగు విధముగనే కావించినాడు.

ఈమె "కందర్ప మాయలమందుగొ్రవి" అను దానివలన తనమాయచే విప్రుని విటునిగా మార్చగలదను విశ్వాసమును కల్గించినాడు కవి. ఈ విషయము నకు బలము కూర్చుటకై "ముక్తమాయాకురంగి" అను విశేషణమును ప్రయోగించినాడు తమ్మయ. ఆనాడు "కపట సారంగము"ను చూచి సీత సమ్మోహితురాలైన ఫలితముగా కొంతకాలము భర్తృవియోగమునకు గురియయినది. ఈ "మాయాకురంగి" మోహితుడై విప్రనారాయణుడు కొలదికాలము భ్రష్టుడై రంగని భక్తికి దూరమయినాడు.

"రాగరసంపు నడబావి" అనుటచే నీమె సంగీత విద్యాంసురాలనియు, నాట్యగత్తె అనియు ధ్వనితమగుచున్నది. ఏలననగా రాగమనగా అనురాగమనియు సంగీతములో నాలపించు రాగమనియును అర్థము ద్యోతకమగును. ఈమె చోళ దేశాధీశుని ఆస్థానములో చేసిన నాట్యప్రదర్శన హృదయాహ్లాదకరముగా నున్నది.

నాట్యప్రదర్శన యందు ఆమె చూపిన భంగిమలు నాట్యమందామెకు గల వైపుణ్యమును తెలియజేయుచున్నవి ఈ నాట్యము దేవదాసీలకుండుట సంప్రదాయసిద్ధమే.

సీ. "నాగస్వరంబు గానము ఝణంగియుఁ బోలె
గీతమంగళము నంగీకరించి
హస్తవిన్యాస ప్రశస్త విభ్రమముం
బయమొప్ప వర్తిలినయముఁ జూపి
వివిధ వీక్షణ విలాస విచిత్ర నటనఁ
బాటించి భావంబు తేటపఱచి
చరణనూపుర ఝణంఝణ వినాదంబులఁ
దాళమానము దీపితంబు చేసి

తే. "లాస్యమొనరించె నక్కమలాక్షి యపుడు
కోపుకోపున దొరలెల్ల దోఁపులొనఁగ
నాయకుఁడు బాపురేః బాపురేః యటంచుఁ
గట్నములు పైఁడి కోరబాగాలు నంప" (1–129)

అట్లు రాజును, రాజాస్థానములోని దొరలను మెప్పించి బహుమతులను పొంది తిరిగి వచ్చుచు, మార్గమధ్యములో మార్గాయాసఖేదమును పోగొట్టుకొనుటకై విప్రనారాయణుని ఉద్యానవనములో ప్రవేశించినది దేవదేవి. ఆమెతోపాటు అక్కయగు మధురవాణి కూడయున్నది.

అందలి పుష్పసౌరభముచే మార్గాయాసమును మరచి పోయినారు అక్కచెల్లెండ్రు. అనంతరము వనమునందు విహరించుచు ఒకచోట ధ్యాననిష్ఠులై కూర్చుని యున్న విప్రనారాయణుని గాంచిరి. అతడనుష్ఠానాదులు ముగించి అచ్చటి నుండి అరుగునపుడు వారతనికి నమస్కరించిరి. కాని అతడు వారిని కన్నెత్తియైనను చూడలేదు. ఒకదీవెన మాటయు నాడలేదు. కనుకనే దేవదేవికి కోపముప్పొంగినది. అది ఆమె అభిజాత్యమనవచ్చును. (2–107)

అంతటి సుందరాంగికి ఇంతటి అభిజాత్యముండుట సహజమే. పాత్రకు నిండుదనము కూడ. కారణము జగమంతయు వారి యందము ముందు దాసోహమనక తప్పదను భావన వారిలో కలుగుటయే పరోక్షముగా విప్రునిపై కోపమునొందుట కిదియే కారణమయినది.

ఎంతటి శక్తుడైనను స్త్రీ సౌందర్యమునకు వశుడగుననునది ఆమె ప్రగాఢవిశ్వాసము. వరాశరాది మునీంద్రుల వృత్తాంతములను తన విశ్వాసమున కుదాహరణముగా చెప్పి బలపరచుకొనినది. అటులనే విప్రనారాయణుని ఉద్దేశించి "ఈ విష్ణభక్తి తారసమైనంత దమకెనె" (2-17) అని పలికినది. ఇంకను ఇట్లు పలికినది.

క. "ఇటువంటయ్యలె కారా
చిటుకు మనక యుండ నండెచీకటి వేళన్
ఘటచేటి విటులై యి
క్కటకంబునఁదిరుగు వారు కంజదళాక్షీ!" (2-18)

ఇటువంటి మనస్తత్త్వము వేశ్యకుండుట సహజము. అందునా అందాల రాశియైన వేశ్యకుండుటలో వాశ్చర్యమేమియును లేదు. ఈమెకు తన శరీర సౌందర్యముపైఁ గల ప్రగాఢమైన విశ్వాసముచే 'లంజెతనపు గడన' విడుటకంగీకరించినది.

విప్రనారాయణుని వద్దకు వెళ్ళుటకు వైష్ణవ దాసరిసాని వేషము ధరించినది. విప్రనారాయణుని సమీపించుటకు ఈమెకిది మొదటి అర్హత. కనుక ఈ వేషమును చాల జాగ్రత్తగా ధరించినది; దీనిని కవి కూడ చక్కగా వర్ణించినాడు. దేవదేవి పాత్రకు ప్రత్యేకముగా ఇచ్చటనే వేషవర్ణన చేసినాడు. కారణము ఇక్కడ వేషధారణకు ప్రాధాన్యము కలదు.

"నడిముక్కు మీద సన్నపు నాబినామంబు
నడుమ ముంజేతి కావి విడుదరేక
యలఁతి పీసుం విచ్చుటాకుం దుద్దులు
సిగవేసి ముడిచిన చిన్ని తుఱుముఁ
జనదోయి నిఱియఁగట్టిన చట్టుపయ్యెద
క్రొత్తదోమిన దంతకోరకములు
త్రికముపై నెగఁగట్టు దిగఁగట్టు దువ్వల్వ
నేలపైఁ జీరాడు వ్రేలుఁగచ్చ

తే. కంఠపార్శ్వంబున నగంబు గానిపించు
తులసి తామర పూసల వలద సరులు
పూసి దిక్కంపు దాపరిపావి లోకె
విప్రనారాయణారామవీథిఁ జొచ్చె (2-64)

వైష్ణవుల వేషధారణమిందు స్పష్టమయినది. ఈమెను చూడగనే వైష్ణవ భక్తురాలను నమ్మకము ప్రతిఒక్కరికి తప్పక కలుగును. ఈవిధముగా స్వరూప వర్ణనమును కూడ సమయానుకూలముగా చేసి పాత్రకెంతో నిండుదనమును కూర్చినాడు తమ్మయ్య.

వైష్ణవులు ఆచార్యసేవకు ప్రాముఖ్యము నెక్కువగా నిత్తురు. గౌరవించుదురు. అటువంటి ఆచార్యసేవా మహత్తును విప్రనారాయణుని యెదుట చక్కగ వివరించినది దేవదేవి. విప్రనారాయణుని వద్ద దాస్యమును సంపాదించవలెనన్నచో ఈ వైష్ణవాచార్య మహత్తును ప్రకటించుట ఆమె కుపయోగకరము. కనుకనే ఆచార్య సేవకు తీర్థసంసేవలు సాటిరావని నొక్కి పలికినది.

"తే. అనిశమాచార్యసేవ గలిగిన జనులకు
దేవ భూదేవ తీర్థ సంసేవలేల
అనిశమాచార్యసేవ గల్గని జనులకు
దేవ భూదేవ తీర్థ సంసేవలేల" (2-118)

వేశ్యలకు వాక్కులలో నేర్పరితనమే గాక చమత్కారము కూడ వెల్లివిరియును. అంతేగాక ఎదుటివారిని తమ మాటలతో బంధించివేయుట వారికి సహజ లక్షణము. విప్రనారాయణుడు ప్రశ్నింపగా తన వృత్తాంతము సుధ్వనిగర్భితముగా నిట్లుచెప్పినది.

"చ. అతులితమైన తావక వనాశ్రమ భూమికి శంకలేక హీ
న కులులకెట్లు రాఁదగు మనంబున సంచకు దట్టి దేమ భూ
గ్రకులము దాన వందును నితాంతము గా నొకరింట దాసిఁగా
నొక మగనాలి గాను దగులొందెద లేదు తవంత మానినీ" (2-58)

చివర ప్రయోగించిన "తపంతమానిపిన్" అనునొక్క మాటలోనే ఆమె మనోగతాభిప్రాయమంతయు స్పష్టపడినది. ఈ పదమునకు నీవలెనే విరాగిని యనియు, నీతో సమానమైన వయస్సుగల దానిని అనువర్థము గోచరించు చున్నది. ఈ సన్నివేశమునందు మొదట పలికిన పలుకులు వరూధిని పలుకులను స్ఫురణకు తెచ్చుచున్నవి. ఊరికి దారి అడిగిన ప్రవరునితో వరూధిని "ఇంతలు కన్నులుండ తెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర! ఏకాంతమునందున్న అవ రాంగ్ర నెవ్వరిని పల్కరించు లాగింతియ గాక"[1] అని పలుకును. ఈ పలుకులలో నామె ఏకాంతమునున్న అవరాలనని తెలియజేసినది. ఆమెకు అతని యందు మనస్సు కలదను విషయము పర్యగర్భితముగా పల్కినది. అట్లే దేవదేవియు "ఏకాంతమగాను" "ఒకరింట దాసిగాను" మగనాలిగాను తపంతమానిపిన్ అనుటలో ఆమె యొక్క మనస్సును పరోక్షముగా విప్రునకు తెలియజేసినట్లే అయినది. "నాథ యెవ్వరు లేని యనాథన"ని పలుకుటలో కూడ భవిష్యత్తులో నీవే నాకు భర్త కావలయు (2-80) నను నభిప్రాయమే వ్యక్తమగును.

కానొక వేశ్యయనియు, పింగళాఖ్యము వినుటచే విరక్తి అయింది నాటినుండి ఇల్లు తిరుగుచు విప్రుని వనాశ్రమ భూమికి వచ్చినట్లును తెలియజేసినది దేవదేవి. అప్పుడు విప్రనారాయణుడు "వేశ్యలుం గాకులవంటివార లటుగాన ప్రమాదము చేరనిచ్చినన్" (2-88) అని పలికినాడు. అప్పుడామె ఎంతో చమత్కారముగా సమాధానమునిచ్చినది.

౪. "వినవే సామెత మును తన
మనసు పదిలమైన లంజెమందిరమున నై
నను గాపురముండగ నగు
ననఁగను విప్రాద నీకు నగునె మహాత్మా! (2-108)

ఈ పలుకులతో నామె అతని పలుకులను నిలిపివేసినది. ఆలోచనకు బంధము వేసినది. ఇప్పుడామె కాశ్రయమిచ్చినచో ప్రమాదము వాటిల్లును.

---

1. "మను చరిత్ర" అల్లసాని పెద్దన 2-43

ఆశ్రయమివ్వనిచో అతని మనమునకు ఏకాగ్రత లేదని తెలిసిపోవును. ఈ విధముగ సంఘర్షణను సృష్టించినది దేవదేవి వలపులు. తనకు ఏకాగ్ర చిత్తము గలదని నిరూపించుకొనుటయే సమంజసము. కనుకనే విప్రుడామె కాశ్రయమిచ్చి దాస్యము చేయుటకంగీకరించినాడు. వాక్చాతుర్యముచేత ఎదుటివారిని త్రుటిలో బోల్తా కొట్టించగల సమర్థురాలు దేవదేవి. ఆమెను దాసిగా స్వీకరించక తప్పలేదు. విప్రనారాయణునకు.

ఆమె "పూవులుకోసి ప్రయోగభూతమై" (2-183) అతనిని ప్రతిక్షణము అనుసరించినది. వివిధములైన హావభావహేలాదులగు శృంగారచేష్టలను ప్రదర్శింప సాగినది.

సీ. "మూపుపైఁ గురులు క్రొమ్ముడి వేయునొకవేళ
నొకవేళఁ జెంపకొప్పొరగ దిద్దు
వెలిపాలి దోఁప పైఁటి సడల్చునొకవేళ
నొకవేళఁ గంచుకంబూడ్చి తొడుగుఁ
దొకతొక నాడు ముద్దుల మాటలొకవేళ
నొకవేళఁ బ్రౌఢోక్తులొనర వెరపు
వలిపెంబుఁ గట్టుఁ బావడ లేక యొకవేళ
నొకవేళఁ బయ్యెద నోరచేయుఁ

తే. గదిసి పిమల నొక్కుఁ జొక్కముగఁ బల్కు
నొయ్యనొయ్యన సంగీతమొక్కవేళ
సకియ యస్ఖలిత బ్రహ్మచారియైన
వైష్ణవోత్తము ప్రోలం లావణ్యలీల" (2-184)

అట్టి ఆమె శృంగారప్రదర్శన ముందు వజ్రపంజరనిభంబైన అతని సద్భావము కునారునకలైనది. అతడామెను బలాత్కారము చేయుటకైనను వెనుకాడడని తెలిసికొనినది. ఇంకా అతనికి మనసేయక వలరాచ వెట్టని ఎక్కువ కావింపఁదలచినది. అతనితో సంభాషణ గావించి కొంత జాప్యమొనరించినది. దానితో అతనిలోని మన్మథ తాపమధికమయినది. దీపమునకు తనచీరను తెరగా నడ్డుపెట్టి వెనుకతో నగ్నశరీరయై అతనికి శృంగార క్షేత్రదర్శనమిచ్చినది.

అతనిలోనున్న మన్మథతాప తీవ్రతను గ్రహించి పంచాయుధకైంకర్యమున కాహ్వానించినది. శృంగారపరముగా పంచసంస్కారముల గావించి విటశిష్యుని గావించుకొనినది దేవదేవి.

అతడు "కొంటె నైష్ఠికపు వస్త్రములన్నియు కట్టిపెట్టి" ఆమె పరిచర్యలో లీనమయినాడు. దేవదేవుని సేవకు బదులు దేవదేవి సేవయే పరమార్థముగా భావించినాడు. ఇప్పుడామెను విడచి విప్రనారాయణుడొక క్షణము కూడ విడువలేక పోవుచుండెను. ఈ అదను గ్రహించిన దేవదేవి "తాన్పనగు నింటికి పేవి (దటాల్న మత్ప్రతిజ్ఞా పరిపూర్తియయ్యె నిఁక కావ్యము సేయఁ బనేమి యిచ్చటన్" (౪-౫౪) అని తన గృహమునకు తీసికొని పోవలయునని నిశ్చయించుకొనినది. తన అమ్మ కంచి నుండి చూచుటకు వచ్చి ఇంటికి రమ్మని బలవంతము చేయుచున్నదనియు, కనుక తాను వెళ్ళి వచ్చెదననియు తెలియజేసినది. విప్రనారాయణునికి ఆ మాటలు ములుకులై నాటినవి. మనస్సు వికలమైనది. శరీరము స్వేదమయమయినది. ఆమెను ఒప్పించి ఆమెతోపాటు ఇంటికి వెళ్ళినాడు. ఈ విధముగా తన ప్రతిజ్ఞను పూర్తిచేసికొనినది.

వేశ్యలు తమ పని పూర్తి అయిన తరువాత విటులయెడ ఇసుమంతయైనను అనురాగము చూపరు. అందునూ నిర్ధనులని గ్రహించిన తరువాత వారిని మరింతగా నిర్లక్ష్యముగా చూచెదరు. దేవదేవియు నట్లే చూచినది. విప్రనారాయణుడు నిర్ధనుడని గ్రహించిన వేశ్యమాత దేవదేవిని విప్రనారాయణుని గూర్చి ప్రశ్నించినపుడు పలికినపలుకులలో ఈ సత్యమే గోచరమగును.

క. "పోది నప్పయు నేమున బ
న్నిదమాదిన కోనమితనిఁ దెచ్చితి నిఁక నా
కొదవ పనిదీతె నిఁక నీ
కొదవయె యని .... ..." (౪-౯౮)

అనిపల్కినది. ఏరు దాటి తెప్ప తగులబేయుటనగా నిదియే. అవసరము తీరినది. అతని వ్రతభ్రష్టుని చేసినది. నైష్ఠికత్వమును రూపుమాపి పిదత్వములోనికి దింపినది. అవసరమున్నంతవరకు అంటిపెట్టుకొనియుందురు. అప్తులుగా

నటింతురు. ఆ తరువాత ముఖము వంక కన్నెత్తియైన చూడకుండ కష్టపడదు కొంత మంది మనుష్యులు. అటువంటి వారి కోవలోనిదే మన దేవదేవి. వేశ్యావృత్తికి పై లక్షణములన్నియు సహజమే గదా! కనుకనే తీర్థప్రతిజ్ఞయైన దేవదేవి అతనిని ఇల్లువెడలగొట్టుమని తల్లితో పలికినది.

విప్రనారాయణుడు ధనహీనుడని తెలియగనే ఇల్లువెడలగొట్టినది వేశ్యమాత. శ్రీరంగనాథుడు మారువేషములో రంగదాసు నామముతో స్వర్ణపాత్రను తెచ్చి యిచ్చినపుడు మిక్కిలి సంతోషించినది. తిరిగి విప్రనారాయణుని కావేరిని వంపి పిలిపించినది. అప్పుడు దేవదేవి కూడ చాల ప్రేమగా పలుకరించినది.

ఉ. "ఆమె మతేమి మంచిగురువౌ నయగారపె యట్లు పోదురా
మాయం వానికి వ్వలపు మాయపటన్నది నిక్కమయ్యె ము
వ్వా యను యేమటన్న నగవై పిమచుందురు గావి పాటిగా
జేయదు శాంతిఁదాల్చి గుణశీలుడు మీరలుగంగఁ జెల్లునే" (4-51)

ఇందు దేవదేవి విప్రుని ప్రేమించలేదు. విప్రుని ధనమును ప్రేమించినది. ఇంతకు ముందాతని సమీపించినపుడు తన ప్రతిజ్ఞ నెరవేరుటకై తన శరీర సౌందర్యమును ఎరగా చూపినది. ఇప్పుడు వృత్తిరీత్యా ధనము కొరకై శరీరము నమ్ముచున్నది. విప్రనారాయణుడు ఇల్లు వెడలగొట్టబడు నప్పుడు వల్లెత్తి మాటయైనను మాటాడని దేవదేవి ఇప్పుడాతనినే దోషిగా నిర్ధారించుచున్నది. అతనికే అనురాగము లేదట. మాయలవాడట. అంతేకాదు వేశ్యమాత మాటలను పరిగణనలోనికి తీసికొనకూడదట. తిట్టినప్పుడు నవ్వుచుండవలెనట. ఇది ఆమె పాలక పోసిన ప్రేమ. అందునూ శాంతగుణ సంపన్నులు వేశ్యమాత పలుకులు దోషములుగా గ్రహించుట విచిత్రమట. ఇది ఆమె వరస.

ఇట్టి దేవదేవి శ్రీరంగనాథుని సందర్శనము చేత మనోవికారము లన్నియు నశించిపోయి పశ్చాత్తప్త హృదయయైనది. కనుకనే ఆమె బంగారు గిన్నెను దానితోపాటుగా "యిరుమడుగుల పసిడి కావ్య" (4-137)గా నిచ్చినది. శాంతచిత్తయై భక్తురాలయినది.

ఆదిలో అభిజాత్యము గలదిగాను, తదుపరి వృత్తియందాసక్తి గలదిగాను, తుదకు భక్తి తత్పరత గలదిగాను దేవదేవి పాత్రను చిత్రించినాడు తమ్మయ్య. ఈమె ఎంతటి అందకత్తెయో అంతటి వట్టురం గలది. ఏవంవిధ సర్వగుణ సంపన్నురాలుగా దేవదేవి పాత్రను చిత్రించినాడు తమ్మయ్య. తమ్మయ్య అమోఘ లేఖిని నుండి జారిన అమృత బిందువు దేవదేవి.

## 5. మధురవాణి :

ఈమె దేవదేవి అక్క. అయినప్పటికి దేవదేవి వలె గర్విష్ఠి కాదు. సద్గుణసంపన్నురాలు. ఈమెకు ఉత్తమ గుణములతోపాటు బంగారమునకు పరిమళము అబ్బినట్లుగా నృత్య, గీత, వాద్యములందు నైపుణ్యము కలదు. ఆమె గుణములను సౌందర్యమును గూర్చి ఒక తేటగీతిలో తెలవరచినాడు తమ్మయ్య.

తే. "ఆ తరుణి యక్క బహు నృత్య గీత వాద్య
కళల పెన్నిక్క వలరాజు కంచు ఢక్క
ధర సహప్రతి దాని సౌందర్యమునకు
మహిత శృంగార రసవేణి మధురవాణి" (1-104)

ఈమె సద్గుణవతి కనుకనే గుణములను ముందు చెప్పినాడు. వృత్తి వేశ్యావృత్తి కనుక సౌందర్యవతిగా నుండుట అవసరము కనుక సౌందర్యమును వర్ణించినాడు కవి.

రాజసభలో వీణను వాయించుటలో ఈమెకు గల నేర్పును బట్టి ఈమె ఎంత వీణావాదన నిపుణురాలో తెలియగలదు.

తే. "పొసఁగ నిజహస్తములను వింపొలయఁ జిత్ర
భంగి వినుపించు గీత ప్రబంధ తతుల
చేతనాచేతనములు సంప్రీతిఁ గరఁగ
జంచరేశుల వీణె వాయించు నపుడు" (1-118)

తనతోపాటు చెల్లెలు కూడ రాజసత్కారాదులు పొందవలెనను సోదరి ప్రేమ కలది మధురవాణి. కనుకనే విషయాధిపతిని "జాలిక రంగశాయి గుడిపాత్ర నృపాల వరేణ్య నీవు మాపాలికి రంగశాయివి కృపామతి నావతి యిమ్ము మాపునం గేలికి" (1-121) అని ప్రార్థించినది.

వేశ్యలంత భక్తులైనను, బాటసారులైనను, భాగవతులైనను ఒకే విధముగా కప్పింతురు. వారి దృష్టిలో నెల్లవారును కాంతాలోలురుగనే భావించబడుదురు. కాని మధురవాణి వాటికతీతురాలు. భక్తులందు భక్తి, గౌరవము గల సద్భావ సంపన్న. తాను నమస్కరించినను కన్నెత్తియైనను చూడలేదని కుపితయైన చెల్లెలిని "చూచిన నేమి నీవలన చూడక యుండిన నేమి పూజ్యులం జూచిన భక్తి మ్రొక్కుటయె శోభన" మని మృదువుగా మందలించినది మధురవాణి. బ్రాహ్మణుల యందు దైవత్వము నారోపించి మ్రొక్కినది. అంతేగాదు ఎదుటివారి గుణములను చక్కగా చదువగల నిపుణురాలు మధురవాణి. ఎదుటివారి లోనున్న సద్భావమును వెంటనే గ్రహించగలదు. విప్రనారాయణుని తానొకసారి చూచినంతనే అతనిలోని విశిష్టతను వివరించినది. అతని గుణగణములను చక్కగా వర్ణించి చెప్పినది చెల్లెలికి.

ఆ. "బ్రహ్మచర్యమును జపంబు నధ్యయనంబు
హరి దినోపవాస మచ్యుతాంఘ్రి
చింతనముఁ దదీయ సేవానురక్తియు
నుదతి జగతి నితని సొమ్ము సుమ్ము" (2-13)

విప్రనారాయణునిలో సర్వగుణములను రూపమును చూచుటతోనే పసిగట్టినది. ఇతని గుణములను గ్రహింపలేక పోయిన దేవదేవి "కూలికెవ్వరిటు సేయం బంచిరో యీ యపస్మార భ్రాంతిమదాత్మకుల మనుజన్ సమ్యగ్వ్యచో వైభరిన్" (2-22) అని విప్రుని నిందించినది. ఈ పదములనే గ్రహించి చమత్కారముగా విప్రనారాయణుని భక్తి పారవశ్యము కల్గినవానిగా పలికినది మధురవాణి.

"స్మారభ్రాంతిమదంబు లే దితని కెంచన్ ధాత్రిఁ గాఁగా నప
స్మార భ్రాంతిమదాత్ముఁడంచుఁ బలికె న్సమ్యగ్వ్యచో వైభరిన్" (2-24)

జితేంద్రియులు భక్తులు వారు అచంచలులు మనోవికారదూరులు అను విశ్వాసము కలది మధురవాణి. ఇట్టి భక్తులు శారీరక సౌందర్యమునకు లోను కారను ప్రగాఢ విశ్వాసము కలది మధురవాణి. కనుకనే దేవదేవితో పందెము వేసినది. ఆ పందెములో విప్రనారాయణుడు శరీర సౌందర్యమునకు లోను కాడను విశ్వాసమును వెల్లడించింది.

క. "ఏనే కాదిప్పురిలో
నే వేశ్యాపుత్రి యైన నీతని విటునిం
గావింపఁ జాలనేనియు
నా వేశ్యకు నీళ్ళఁ గట్టియలు నే మోతున్" (2-27)

దేవదేవి కోరికను అనుసరించి పందెమును మార్చుట కంగీకరించినది. ఎటులైనను తనదే విజయము అను విశ్వాసము కలది మధురవాణి. కనుకనే పందెము మార్చుచు నిట్లు పలికినది.

"నీవీ వైష్ణవు విటునిం
గావించిన లంజెతనపుగడన విడిచెదన్" (2-30)

తుదకు విప్రుని విటుని జేసి తెచ్చిన దేవదేవిని చూచి తటుకున లంజెతనమును వదలినది (3-73).

మధురవాణి పాత్ర కావ్యమునందు చాల చిన్నది. దాదాపుగా ప్రాసంగిక లక్షణము గల పాత్ర మధురవాణి. చిన్న పాత్ర యైనను చాల ప్రాముఖ్యముగల పాత్రగా చిత్రించినాడు తమ్మయ్య. ఈమెయే లేకున్నచో దేవదేవి విప్రుని విటుని చేయుటకు ప్రేరేపితురాలు కాదు గదా! అట్లు ప్రేరేపణ లేనిచో తరువాత కథ శూన్యము. కనుక ఈ పాత్ర కథకెంతో ఉపయోగపడినది. వేశ్యలలో కూడ సద్గుణాలు కలరని ఈ పాత్ర ద్వారా నిరూపించబడినది.

## 6. వేశ్యమాత :

ఈమె దేవదేవి తల్లి. ఈ వేశ్యమాత వర్ణనలో తిమ్మయ్య నూతన విధాన మును అవలంబించినాడు. ఇతర కవులు సాధారణముగా వేశ్యమాత వికృతరూపవర్ణనతో ప్రారంభింతురు. కాని తిమ్మయ్య ప్రథమముగా గుణములను పేర్కొనినాడు. ఇదియే సమంజసము. కారణమేమన వేశ్యమాతలు వృద్ధులు. వారి రూపమును గాంచిన వారికి అసహ్యమే కలుగును గాని మోహము కలుగదు. కావున ముందు గుణమును తెలిసికొని జాగ్రత్తపడుదురు. కనుకనే కవి వేశ్యమాత గుణములనే ప్రథమముగా పరిచయము చేసినాడు. ఆమెను "యల్లుంగ్ర పెదటూరి ధనపిశాచి" (2-83) అనినారు కవి.

సీ. మునుపు జంగాలఁ జేసిన ధుణంగులఁ గన్న
గర్జించు ఘనకమై కఱువ వచ్చుఁ
బెట్టోకించుక తీసికట్టైనఁ బట్టి చేఁ
దట్టించు విటునిఁ గందర్పునైనఁ
బాదదక్షిణచేతఁ బడిన దక్షమాతఁ
బ్రణుతించు విటశిఖామణి యటంచు
ధనవంతుడైన మెత్తనివాఁడు చేరెనా
పుత్రిక కొప్పించుఁ బోటి విటులఁ

తే. బయిసిమాలించుఁ దన పిన్నవయసు నాటి
పడపుముద్దులు దలపెట్టి పాఁతజోలి
వోరు విడివడ్డఁ బచ్చిబూతే రచించు
వివిధ మాయా మయోపేత వేశ్యమాత (2-84)

ఇందు వేశ్యమాత గుణములనే కాక చేష్టలను కూడ చక్కగా వర్ణించినాడు కవి. ధనము లేని వానిని ఇంటి చూరుకైనను చేరనివ్వదు వేశ్యమాత. ధనవంతుడైన విటుడు వారి పాలిటి మన్మథుడు. కూతురును బ్రతిమాలి అయినను వానికొప్పిం

చును. వేశ్యావృత్తిలో గడించిన అమితధనమును కథలుగా తన కూతులకు మారి పోసి వారిని వేశ్యావృత్తికి ప్రోత్సహించును. ధనహీనుడగు వానికి సులాభిపువ్వు అడుగుభాగమున నుండెడి కంటకము వంటిది వేశ్యమాత.

ఈ వేశ్యమాతల రూపము బహు వికృతముగా నుండును. శ్లథశరీరలు వీరు.

సీ. ఎండి స్తనములు మూల స్థానముల వంగ
గడితంపు బవికలఁ గట్టి త్రోచి
పుత్రికా నిర్మాల్య పుష్పదామంబులఁ
దొడ్డకొప్పులోన దోపి తురిమి
పుక్కిళ్ళ పీడెంపుఁ దొక్కు మెండుగఁ జేసి
కంఠగర్తంబులఁ గావుఁ గట్టి
బొరుసు మోముల నిబ్బపోఁ బట్టివవపుత
మేదించి మానెడే మెఱుగుపెట్టి

తే. కునకములు దేలి తమ దిక్కుచూడఁబోయు
పయసుతో నుండు రవ్వేశవాటియందు
సూన శరభుక్త నిర్ముక్త శుష్కపత్రి
భాజనము లైన వృద్ధవేశ్యా జనములు (౪-70)

పై పద్యములోని సారాంశమంతయు ఎత్తుగీతిలోని చివరి రెండు పాదములఁ లోనే వ్యక్తమగును. వేశ్యమాతలు సారహీనలు. నిస్సత్తువలు. వీరికి వస్త్రములు అమ్మవారి పుట్టములట. కంఠభూషణములు కలిదేవి పాదాలట. ఆరాధ్యదైవ మంబికా శక్తి యట. కుదుకు వారు వందనం పంచ "కాదు జాగింముల్వోలెఁ గాడి యుండ్రు" (౪-71) అనినారు కవి.

వేశ్యమాత దేవదేవికి పడుపు వృత్తి నెట్లు నేరపవలయునో బోధించినది.

క. తమ్ము వలపంట కుండఁగఁ
గ్రమ్మి విటులఁ గలయు నేర్పు గఱపెడు మనకున్
గొమ్మా తామరపాకున
గుమ్మరిపురువులను బరముగుడుపులు మమ్మీ (౩.88)

ఇందు ఉపమానము ద్వారా పడుపువృత్తిలో మెలగవలసిన పద్ధతి వివరింప బడినది. విటులెంత చక్కనివారైనను రొక్కము లేనిచో వారి దృష్టిలో ఎందుకూ కొఱగారు. అతని దరిచేరనివ్వరు వేశ్యమాతలు. నిర్ధనుడైన విటుని వెంటనే ఇల్లు వెడలగొట్టుదురు వేశ్యమాతలు. ఈ పలుకులను వేశ్యమాత నోటి నుండియే తగు పదప్రయోగముతో చక్కగ పలికించి ఆమె మనస్సెంతటి ధనాభిలాషయో తెలియజేసినాడు తమ్మయ్య.

క. పెద్దావను లేదనఁగా
ఇచ్చటి కేతెంచి యాతఁడిచ్చిన పేలె
వచ్చినది లాగుకొని మఱి
చోచ్చోయనిపింతు నిదియ సూ మత మమునన్ (3-99)

ధనహీనుడగు విటుని "చొచ్చో"అని పశువులతోలినట్లు తోలుట వేశ్యమాతల లక్షణము. ఒకసారి ధనహీనుడని ఇల్లు వెడలగొట్టబడినవాడు తిరిగి కలిమినంపినచో మిక్కిలి గౌరవించి వానిని రావించి అతిథి మర్యాదలతో ముంచెత్తును వేశ్యమాత. శ్రీరంగనాథుడు మారువేషములో "రంగడు" నామముతో వెళ్ళి స్వర్ణపాత్రను చూపి నపుడు వేశ్యమాత చేసిన మర్యాదలే ఇందుకు తార్కాణము.

తే. తాంవల్లిక తోర బాగాలుఁ దెల్ల
నాకులును గైరవళ్ళు గంధాక్షతములుఁ
గప్పురముఁ బైడిచెలగుల దుప్పటియును
.... .... .... .... .... (4-7)

ఎదుట బెట్టినది వేశ్యమాత. విప్రనారాయణుని ఇంటికి రప్పించినది. అతనిని అతిథి మర్యాదలతో గృహములోనికి తీసికొని వచ్చినది. అప్పుడామె పలికిన పలుకులెంతో సమయోచితముగా నున్నవి.

ఆ. నవ్వు చేసికొంద్రు నా మాట కలుగరు
వృద్ధటంచుఁ బెద్ద పెద్ద దొరలు
దేవరట్ల మీరు శ్రీవైష్ణవుల మా య
వ్వమాట లెగ్గుపట్టఁ దగునె (4-66)

ఇట వేశ్యమాత కడు వృద్ధురాలుగా చిత్రించబడినది. ఆమె పలుకుల నెవ్వరును లెక్కచేయ కూడదు. పెద్ద పెద్ద దొరలు కూడ ఆమె పలుకులకు నవ్వుదురే గాని కోపపడరట. ఇది అలౌకిక వాగ్భంగిమ.

విటులు ఒక వస్తువును పంపినచో దానిని బట్టి వారివద్దగల ధనమును అంచనా వేయగల శక్తి గలది వేశ్యమాత. కనుకనే విప్రనారాయణు డంపి నారని స్వర్ణపాత్ర నొకదానిని రంగడు ఇవ్వగనే స్వర్ణపాత్ర నిచ్చిన వాని వద్ద ఇంక ఎంత ధనమున్నదో యను భావన చక్కగా వ్యక్తముచేసిన వేశ్యమాత లోని ధనకాంక్ష పెల్లుబికినదని చెప్పవచ్చును. విటుడు ధనవంతుడని తెలియగనే వానికి శిరసంటు లాదిగాగల సకల మర్యాదలు చేయుదురు వేశ్యలు.

వేశ్య మాతకు ధనము లభించుటయే ప్రధానము. విటుడెచ్చట నుండి దానిని గ్రహించినాడో తెలిసికొనదు. తెలిసినా దానిని గూర్చి చింతించదు. విటుడు దొంగతనముగా కొనితెచ్చిన సొమ్ముకూడ సంతోషముతో స్వీకరించును. కాని అసలు రహస్యము బయల్పడినచో దానిని విటుడు ఇచ్చినాడనియే చెప్పును కాని నేరమును తనపై మోపుకొనదు. ఈ విషయము తలవరితో నామె పలికిన మాటలలో ద్యోతకమగును.

క. "ఇటులేము నెఱుఁగ మేమియు
విటుఁ డొక్కఁడు గిన్నె మాకు వేడుకతోఁ దా
విట, దెచ్చియిచ్చి యుంటను
విటుఁడై యున్నాఁడు తగ వివేకించవయా!" (4-84)

విటుడు దొంగతనము చేయవలసిన అవసరమును కల్పించినది ఆమెయే అయినను తాను మాత్రము ధనమును గ్రహించునే గాని దోషిగా గుర్తింపబడుటకు నంగీకరించదు. ఆ దోషమును విటున కంట గట్టి దోషిగా పట్టించి తాను ప్రక్కకు తప్పుకొనుటకు ప్రయత్నించును.

ఈ వేశ్యమాతను పావన పటిమ గల దానిగా రూపొందించినాడు కవి. విప్రనారాయణుడు స్వర్ణపాత్రను ఎఱుగనని చెప్పినప్పుడు నేరము తనపై బడునేమో

యని తలపోసి తనకు స్వర్ణపాత్ర లభించిన వృత్తాంతమును పూసగ్రుచ్చినట్లు చక్కగా వివరించినది. అంతేగాక తానొక అమాయకురాలనియు, అతడే తనను నమ్మింపజేయ దలచినాడని ధర్మసభలో వివరించినది. అవకాశవాదినిగా నుండుట వేశ్యమాత లక్షణమే యగును ఆ విషయమును కవి ఆమె నోట యిట్లు వ్యక్తము చేయించినాడు.

చ. తెలియమి నేమెఱుంగుదుమె తెల్లని పెల్లను జోలటందు మి
ట్లరయక వేశ్యకాండ్రగుడు నక్కట యీ కొఱగామిచే మముం
జెలువ నుపాయమెంచి యిలు చేర్చెను దేవరసొమ్ముఁ దెచ్చి యీ
యలవరువానిఁ యింత యెఱిఁగియౌనని కావక మోసపోయితిన్ (4.95)

వేశ్యమాత తన దోషమును తొలగించుటకై నిష్కల్మష హృదయగా నటించుచున్నది. సభలోని వారిని మెప్పించుటకు నానావిధముల యత్నము చేసినది. సఫలీకృతురాలైనది.

కథకు సంబంధించినంత వరకు వేశ్యమాత చిన్నపాత్రయే. కాని యీమె నాయకుడగు విప్రనారాయణుడు విష్ణువును సాక్షాత్కరింప జేసికొనుటకు ప్రధాన కారకురాలు. ఈమె వలననే అతడు విష్ణు దర్శనమును గాంచి తన తప్పిదమును తెలిసికొన గలిగెను. అతని జీవితోద్ధరణకు తోడ్పడినది. చిన్నపాత్రలను కూడ ప్రధానపాత్ర లంతటి ప్రయోజనవంతమైనవేమో అనునట్లుగా చిత్రించుటలోనే కవి ప్రతిభ వెల్లడియగును. ఇటువంటి పాత్రల చిత్రణలోనే కవి రచనావైదుష్యము స్పష్టమగును. పాఠకుల హృదయములకు హత్తుకొనునట్లుగా పాత్రలను చిత్రించుట ద్వారా కవి చిరస్మరణీయుడగును.

## 7. శ్రీరంగనాథుడు :

సాక్షాత్తు శ్రీమహావిష్ణువే ఈ నామముతో కావేరీ తీరమునందలి శ్రీరంగము నందు వెలసినాడు. భక్తుల నుద్ధరించుటకై వెలసిన భక్తవత్సలుడు. ఇట్టి స్వామినే విప్రనారాయణుడు నిత్యము పూలమాలల నొసగి పూజించుచుండెను. ఆత్మైకారాధన గావించుచుండెను.

వేశ్యమాతచే యిల్లు వెడలఁగొట్టబడిన విప్రనారాయణుడు తిరిగి తన కోటకు వచ్చి శ్రీరంగని ప్రార్థించినాడు "విందీ యంగము రంగనాథః .... .... .... .... జలజాతేక్షణ మేనిలోని బయలన్ సాయుజ్య మొందింపవే" (4-5) అని వేడుట కోరనే గజేంద్ర ప్రాణదాత మారువేషము ధరించి ఆలయమువందలి స్వర్ణపాత్రము గ్రహించి దేవదేవి గృహమున కేగినాడు. తలుపు తెరచినది వేశ్యమాత. ఆమె శ్రీరంగని చేతిలోని గిన్నె నందుకొనినది. మిక్కిలి సంతోషము వహించినది. వెంటనే వేశ్యమాత "అలుకలు చాలు రమ్మనవయా యయగారివ్" (4-18) అని పలికినది. అత్తరి శ్రీరంగనాథుడు చాల చమత్కారముగా మాట్లాడినాడు.

క. నే రమ్మనిన న్వచ్చునే
మీరలె పిలువఁదగుఁ గాక మీ యల్లునిఁ దో
తేరఁ దగువారిఁ బంపుడు
మీరెఱుఁగని తగవు గలదె మేదిని యందున్

ఇట్లు పలుకుటచే శ్రీరంగనాథుని పాత్ర కెంతో నిండుదనము చేకూరినది. వ్యక్తిత్వమునకు సంపూర్ణత్వము లభించినది. భగవంతుడు భక్తుల కొరకు నీచ కార్యములయినను సగౌరవముగా భావించి నిర్వహించును. కాని వేశ్యల దాస్యము చేయవొల్లడు గదా! కనుకనే తిమ్మయ్య శ్రీరంగనిచే అట్లు పలికించినాడు.

తిమ్మడు గావించిన ధర్మసభలోనే తిరిగి శ్రీరంగనాథుడు మనకు కన్పించును. విప్రనారాయణుడు దోషిగా నిర్ణయించబడినాడు. అందుకు శాస్త్రోక్తమగు శిక్ష సీమనుండి వెడలగొట్టుట. శ్రీరంగని నిలయము వీడి వెళ్ళుట కిష్టపడని విప్రనారాయణుడు శ్రీరంగనాథుని ప్రార్థించినాడు. తుదకు "దేహము వివర్జింతు న్హరిప్రీతిగన్" (4-114) అని పలికినాడు విప్రనారాయణుడు. పిలిచిన పలికే దేవుడు రంగనాథుడు. కనుకనే విప్రనారాయణుడు పిలవగనే సభలో ప్రత్యక్షమయినాడు. యథార్థమును వివరించినాడు (4-126). విప్రనారాయణుని నిర్దోషిత్వమును ఖండితముగా నిట్లు పలికినాడు.

క. "కోవెలకు నేనె యిచ్చితి
నీ వెంటదికి గిన్నె వేశ్యకిచ్చిన యది గై
కోవచ్చునె మఱలఁగ నా
యీవికిఁ దిరుగెందుఁ గలదె యింతది మఱలన్" (4-128)

ఇందు దాతృత్వము మూర్తీభవించినట్లుగా శ్రీరంగనిపాత్ర చిత్రించబడినది. వరదుడను నామమిచట శ్రీరంగనికి సార్థకత్వము నొందినది. భగవంతుడు భక్తుల నుద్ధరించుటకై నీచకార్యములైనను చేయును. అట్టి నైచ్యానుసంధానము తప్పుగా భావించడు. భక్తులకు సాయుజ్యమిచ్చి పాటుట చేతనే భగవంతునకు భక్తవత్సలుడన్న నామము సార్థకమయినది.

ఈశ్వరుని (పరమాత్మ) యందు జీవులు లీనమగుటయే అద్వైతము. పరమాత్మకు జీవునకు శేషి శేష సంబంధము గలదని చెప్పునదే విశిష్టాద్వైతము. అనగా పరమాత్మయే ప్రధానము కాని జీవుడు ప్రధానముకాదు. జీవుడు పరమాత్మ యొక్క నీడ వంటివాడే. ఒకానొక సమయములో పరమాత్మ, నీడ ఏకమగుటయు జరుగవచ్చును. ఈ యభిప్రాయముతోనే తమ్మయ్య ధర్మనటలో "సకల జనులు కనుంగొన నయ్యాది నారాయణుండు విప్రనారాయణు శరీరంబునఁ బ్రవేశించె" (4-127) నని వర్ణించినాడు. భక్తుని శరీరములో భగవంతుడు లీనమయినట్లు చెప్పుట నూతన మార్గమే యగును.

భగవంతుని యొక్క భక్త రక్షణ తత్పరతను, భక్తుల నుద్ధరించుటలో భగవంతున కుండవలసిన శరణాగత తత్వమును శ్రీరంగని యందు దర్శించి దర్శింపఁజేసినాడు తమ్మయ్య. పరిపూర్ణత్వము గల భగవంతునిగా శ్రీరంగని పాత్రను చిత్రించినాడు. మొదట మానవత్వమును తదుపరి భగవత్తత్వమును శ్రీరంగనాథుని పాత్రయందు పోషించినాడు కవి.

## 8. జియ్యరు :

ఇతడు శ్రీరంగనాథ దేవాలయపు టధికారి. విగ్రహాలంకరణాది వస్తువు లన్నియు యీతని యాజమాన్యములోనే యుండును. అనగా ఈతడే సంరక్షకుడు.

ఎదుటి వారు అపహరించినవే ప్రేపులు లెక్కించగల మేధావంతున్నాడు. అంతటి మేధావంతుడు కనుకనే అర్చకులు గిన్నె పోయినదని చెప్పగనే యిట్లు పలికినాడు.

క. "గిన్నె యిటు మున్న దేవర
సన్నిధి నేఁ గంటి వింతజను లీలోనే
కన్నపుదొంగలు వచ్చిరె
మున్నిక యీలోని వారె మ్రింగిరటంచున్" (4-64)

ఇది అతని బుద్ధికుశలతను చతురతవమును తెలియజేయుచున్నది.

క. "బడిపసుల వారి గొల్లల
గుడి సంబుల బంగవరుసఁ గొని చేకొలఁదిన్
ఒడిమాడఁ ద్రిదండంబున
నెరమ గుడి న్నారసింహమై త్రినరీతిన్" (4-65)

దేవుని సొమ్ము నపహరించినారను కోపమాతనిలో పెల్లుబికినది. తన కర్తవ్యము గుర్తునకు వచ్చినది. కనుక అట్లు వారిని శిక్షించినాడు. అతని కార్యతానిర్వహణ కిది విశేషణము.

నేరపువిచారణను విద్యాజ్ఞానముల కలిగిన ధర్మసభకు అప్పగించుట (4-88)లో నితనికి గల నిష్పక్షపాత బుద్ధిని కొనియాడవచ్చును.

జియ్యరుపాత్ర కార్యకగల పాత్ర కనుక కార్యతానిర్వహణలో యేమరని పాత్రగానే చిత్రించినాడు తమ్మయ్య.

ధర్మసభలో శ్రీరంగనాథుడు ప్రత్యక్షమయినాడు. విప్రనారాయణుని నిర్దోషిత్వమును చాటిచెప్పినాడు. బ్రాహ్మణులందరును అతనికి బ్రహ్మరథము పట్టినారు అప్పుడు జియ్యరు "ముందటి కొమ్మునఁ జేరి మోసినాడు" (4-127). భగవంతుని ఆజ్ఞను శిరసావహించి బంగారు గిన్నెను వేశ్య కొసఁగినాడు జియ్యరు.

మొదట కర్తవ్యనిష్ఠునిగను, తరువాత భక్త శ్రేష్ఠునిగాను జియ్యరు పాత్రను చిత్రీకరించినాడు తమ్మయ్య.

## 9. తలవరి :

ఇతడు నగరసంరక్షకుడు. దండనాయకుడు. ఈతని వేషములో గాంభీర్యము తొణికిసలాడును. హుందాతనము కొట్టవచ్చినట్లుండును. వైష్ణవము కూడ ఉట్టిపడు చుండును. ఈతడున్న స్థితిని చూచినచో నెవ్వరికైనను గుండెలు జల్లుమనక మానవు (4-67). నగర సంరక్షకుడు కనుక భయంకరాకారుడుగ నుండుట సహజమే యగును. ఇట్టి రూపమును దొంగలు దర్శించిన మాత్రముననే భయకంపితులగుదురు.

బంగారమునకు పరిమళమబ్బినట్లుగా నీతనిలో గంభీరత్వముతోపాటు బుద్ధికుశలత కూడ కలదు. సమయస్ఫూర్తి కూడ కొదయినది. జియ్యరు దేవాలయమందలి బంగారు గిన్నె పోయినదని చెప్పినంతనె అతని మెదడులో చక్కని ఆలోచన మెరసినది.

క. "కంచును రాగియు వెండియుఁ
గాంచనమును మౌక్తికాదికములగు మణులుం
బంచాణము వారిండ్లకుఁ
గొంచక కానిత్తురమ్ముకొనుటకుఁ జోరుల్" (4-73)

ఇది లోకమునందు సాధారణమైనది. కనుకనే అగసాలి వారినందఱిని పిలువనంపి స్వర్ణపాత్ర పోయిన విధము చెప్పినాఁడు. ఆ విషయము తెల్పిన వారికి తాను గట్టిన దుప్పటి బహుమతిగా నిత్తుననినాడు. "ఎట్టి యొరం బ్రదురమతని నెన్నఁడుఁ జేయన్" (4-74) అని వారికి హామీ యిచ్చినాడు కనుకనే అగసాలివాని వలన దేవదేవి ఇంటిలో స్వర్ణపాత్రయున్నట్లు తెలిసికొనుట సులభమయినది. ఆ విషయమును తెల్పిన అగసాలి బత్తునికి వాగ్దానము ప్రకారము బహుమతినొసగిన సత్యగుణసంపన్నుడు తలవరి. ఈతడు దొంగను పట్టి తెచ్చుటకు వెళ్ళునప్పటి రూపమతిభయంకరము. అతని రూపము గాంచిన దొంగలకు నోటమాటరాదు.

సీ. "చలదయఃపత్త్రికోజ్జ్వల దండకాండముల్
ఘల్లు ఘల్లు మనుచు ముంగలఁ జెలంగ
మసపారఁ జికిలిచేసిన విచ్చుకత్తులు
తన దీప్తులఁ దళత్తళ యనంగ

హనుమదాకృతులు వ్రాసిన కంచుటరిగలు
జాళించు రవళిచే జాలుమించ
వదరుఁ గ్రోవుల మ్రోఁత కదరి వర్ధిక్కుం
నార్తరావముం బాయకనము లరుగ

తే. "ముందటను గంచుకొమ్ము మిన్నంది మొరయ
జారచోరుల గుండియల్ ఝల్లనంగ
పెదరి కోలాహలంబుగా వేశ్యవాటిఁ
జేసి యప్పట్టణము తలవారి గాంచె" (4-78)

ఈ రూపమును గాంచి జారచోరుల గుండియలు ఝల్లనుటయే కాదు బ్రద్దలగుననుటలో సందేహము లేదు. ఈతడు నేరస్థులగు దేవదేవివి, వేశ్యమాతను విప్రనారాయణుని తెచ్చి జియ్యరునకు అప్పగించి తన బాధ్యతను తీర్చికొనినాడు.

ఈ పాత్రకు రూపము ప్రధానము. కనుకనే రూపమునే రెండుమారులు వర్ణించినాడు తమ్మయ్య. రూపవర్ణనతో పాటు కర్తవ్యతా నిష్ఠను కూడ ప్రతిబింబింప జేసినాడు.

ఈ పాత్రలతో పాటు గుర్తించుకొన దగని అప్రధాన పాత్ర కావేరి. ఈమె వేశ్య. ఈమె వేశ్యమాత పంపగా తోటకు వెళ్ళి విప్రనారాయణుని బ్రతిమాలి తీసికొని వచ్చును. ఇంతకంటె ఈ పాత్ర ప్రయోజనములేదు. కనుకనే ఈమెను గూర్చి ప్రత్యేకముగా వ్రాయలేదు

"గుణము మేల్మిఁ బట్టి కోటిసేయు"[1] అని వేమన చెప్పినాడు. అట్లే మన తమ్మయ్య కూడ పాత్ర చిత్రణలో స్వరూపము కన్నను స్వభావమునకే ప్రాధాన్యము నెక్కువగా నిచ్చినాడు. ముందు గుణమును దర్శించి తరువాత రూపమును తిలకించినాడు కవి. సుగుణవంతు లెవ్వరైనను గౌరవింతురు. ఎచ్చటనైనను సన్మానింతురు. దుర్గుణులెల్లరకును వర్జితులే యగుదురు. తన పాత్రల నందరు గౌరవించి ఆదరించవలెననియే తమ్మయ్య గుణవంతులుగా తీర్చిదిద్దినాడు. ఒకటి రెండు చోట్ల స్వరూప వర్ణనమునే చేసినాడు.

---

1. వేమననీతి పద్యరత్నావళి" సి.వి. కృష్ణ బుక్‌డిపో మద్రాసు-1. వ. 955

ఏ యే పాత్రలకు ఏ యే గుణము లుండవలయునో ఆ యా గుణములను సంపూర్ణముగా నింపినాడు తిమ్మయ్య. పాత్రలన్నింటిలో నైజమగు మానవత్వము నెక్కువగా వర్ణించినాడు. ఈ విధముగా సహజ సుందరముగాను, సమయస్ఫూర్తి గలిగిన వానిగను పాత్రలను నిర్మించినాడు కవి.

నాయికా నాయకులందు కూడ మొదటి నుండి తుదివరకు మానవత్వమునే ప్రదర్శింపజేసినాడు కవి. అయితే ధర్మసభలో శ్రీరంగనాథుడు ప్రత్యక్షమయి విప్రనారాయణుడు వనమాలికాంశజాతవి, దేవదేవి అప్సరసాంశజాతాలనియు చెప్పునంత వరకు వీరిరువురు సహజ సామాన్య మానవులుగనే పాఠకులు తలంచెదరు. ఇచ్చట శ్రీరంగనాథుని ప్రవేశము లేకుండగ కావ్యరచన చేసి యుండినచో విప్రనారాయణుని పాత్రయందు సహజ మానవత్వ లక్షణములను సంపూర్ణముగా నింపిన ఘనత తిమ్మయ్యకు దక్కి యుండెడిది.

ఇది వైష్ణవ ప్రబంధము నుండి గ్రహించిన కథ. కనుకనే ఆ మత ప్రభావము కావ్యముపై పడియుండును. అంతేగాక విప్రనారాయణుడు శ్రీరంగనాథుని భక్తుడు. బిడ్డ ఏదేని దోషము చేసినప్పుడు తండ్రి మందలించి మంచి మార్గములో నుండునట్లు చేయును. అట్లే భగవంతుడు తన భక్తుడు పూర్వ ప్రారబ్ధముచేగాని, మరే కారణముచేతనైనను ఆపదలో చిక్కుకొనినప్పుడు వాని ఆ యాపదను తప్పించి ఉద్ధరింపచుట ధర్మము. అట్లు కానినాడు ఆపద్బాంధవుడను నామము ఆ భగవంతుని కుండుట వ్యర్థమే యగును. అంతేగాక భగవద్భక్తిపై నమ్మకము సన్నగిల్లును. నాస్తికత్వము ప్రబలును. కావ్యము వలన ప్రపంచమునకు మేలుజరుగవలయునే కాని కీడు వాటిల్లకూడదు. కనుకనే తిమ్మయ్య శ్రీరంగనాథ పాత్రను ప్రవేశింపఁ జేసి కావ్యమును సుఖాంతము చేసినాడు.

# 4. రచనాశిల్పము

శిల్పి శిల్పమును చెక్కును. భావనకుడు తన మనస్సునందు కలిగిన భావాల కనుగుణముగా నగిషీ చేయును. అదేవిధముగా కవి తన మనస్సునందలి భావముల కనుగుణముగా కావ్యమును నిర్మించును. తన భావముల కనుగుణముగనే పాత్రలను తీర్చిదిద్దును. ఇచ్చట నిర్మాణము కావ్యము. కావుననే దీనిని కావ్య నిర్మాణశిల్పము లేక రచనాశిల్పము అనవచ్చును.

## 1. గ్రంథనామౌచిత్యము :

కావ్యములోని నాయకుని నామమును బట్టి గాని, నాయిక నామమును బట్టి గాని, కథయందలి సన్నివేశమును బట్టిగాని కావ్య నామమిడుట జరుగును. ఈ పేరును బట్టియే సాధారణముగా కావ్యమునందలి కథయుండును. అనగా ఈ నామమును చుట్టియే కథ తిరుగుచుండును.

తమ్మయ్య తన కావ్యమునకు "వైజయంతీ విలాసము"ని పేరు పెట్టినాడు. దీనికి వైజయంతి యొక్క విలాసమని విగ్రహవాక్యముగా చెప్పవచ్చును. వైజయంతి యనగా విష్ణువుమెడలో ధరించుపుష్పమాలిక అని అర్థము. ఈ వైజయంతిమాల సహజ సుగంధభరితము. దీనిని విష్ణుమూర్తికి నరకాసురుని సంహరించిన అనంతరము భూదేవి ఇచ్చినట్లు శ్రీమదాంధ్ర మహాభాగవతము చెప్పుచున్నది.[1]

సంతానరహితురాలైన విప్రసతికి శ్రీమహావిష్ణువు స్వప్నములో కన్పించి తన వైజయంతి మాల నొసగినాడు. దానిని కవి "నల్పుఁ దెలుపుంగల పువ్వుల

---

1. "శ్రీమదాంధ్ర మహాభాగవతము" బమ్మెర పోతన, దశమస్కంధము, (అకాడమీ ప్రతి) ఉత్తరభాగము – 201.

దండ" (1-69) అపినాడు. తరువాత "తద్వైజయంత్యంశ విస్ఫురజ్జవ గర్వము దాల్చి" నదాపె (1-70). మార్గశీర్ష మాసమునందు జ్యేష్ఠా నక్షత్రమున కుమారుని కనినది. అతడే కథానాయకుడు విప్రనారాయణుడు.

ఈ విప్రనారాయణుడు విష్ణుభక్తుండు "మీ పాదరేణువు సేవలందు" (1-74) సేవించుటచే ద్రవిడభాష జనులు వీనిని "తొండరడిప్పొడి" యని పిలిచెడివారు. ఇతడు "వనమాలికాంశమున వంజననమగుట వాసనల వశమున" (1-77) ఇతనికి పూలమాలలతో విష్ణువును సేవించవలెనని కోరిక జనించినది.

అతడు మాలలను గూర్చుటకై పూలకొరకు వ్యయముగా ఉద్యానవనము నేర్పరచు కొనినాడు. ఆ ఉద్యానవనమునందే ముఖ్యాతికభాగము కథ జరిగినది. ఈ ఉద్యానవనముండుట చేతనే దేవదేవి విప్రుని దర్శించుట కవకాశమేర్పడినది. ఈ యుద్యానవనమునందే విప్రునిసద్ద దాసిగా చేరి, విప్రుని మనస్సు చెఱచి, విటశిష్యునిగా చేసికొనినది దేవదేవి. వేశ్యమాతచే వెడలగొట్టబడిన విప్రనారాయణుడు తిరిగి ఈ తోటకే చేరినాడు.

ఇందలి కథ యంతయు విప్రనారాయణునికి సంబంధించినదే. అనగా వైజయంతిమాలకు సంబంధి యన్న మాట. కనుక ఈ కావ్యమునకు "వైజయంతీ విలాసము" అను నామమెంతో తగియున్నది తుదిలో శ్రీరంగనాథుడే "మద్వనమాలిక యితడ"ని చెప్పుటచే విప్రనారాయణుడే వనమాలిక యను విషయము స్పష్టమగుచున్నది (4-126). పై వివరణకిది బలము నిచ్చినది. నామము ననుసరించియే కథయంతయు జరిగినది.

"భారతీయులు శబ్దబ్రహ్మోపాసకులు. ప్రతి శబ్దము వారి నోటివెంట వచ్చినది చారుతరము"[1] ఈ శబ్దముయొక్క సౌందర్యమును గుర్తించియే తమ్మయ్య కావ్యమునకు "వైజయంతీవిలాసము" అని విలాసశబ్దము కలిపి నామముడినాడు.

---

1. "ఆముక్తమాల్యదా సౌందర్యము" టి. కోటేశ్వరరావు, పుట 202

## 2. శైలీ విన్యాసము :

శైలి అను పదము పూర్వమునందు వాడుకలో లేదు. స్వల్పకాలము నుండియే ఈ పదము వాడబడుచున్నది. శైలిని గూర్చి పింగళి లక్ష్మీకాంతంగారు "శైలి అను పదము భాషాపరముగ నేనెఱిగిన ఏ అలంకారశాస్త్రములోను లేదు. ఇతరత్ర ఎచ్చటనైన ప్రయుక్తమై యున్నదేమో నేనెఱుగను. దానికి శబ్దనిష్పత్తిని బట్టి 'శీలవంతుని భావకర్మ' అని ఒక నిఘంటువులోనున్నది" [1] అని వివరించిరి. ఇందు భావకర్మ అను పదమును బట్టి చూడగా శైలి అనునది మానసికమైనది. కవి అంతరంగిక స్వభావము. వ్యక్తియొక్క మానసికస్వభావము అక్షరరూపము దాల్చినప్పుడే ఇతరులకు స్పష్టముగా తెలియును. అనగా మానసికభావమే శబ్దముగా మారును. కనుక శాబ్దికమైన మనోభావమే శైలిగా రూపుదాల్చినది. ఇది నేడు ఆంగ్లమున వాడబడుచున్న 'Style' అను పదమునకు సమానార్థకమైనది. ఆధునిక విమర్శకులు దీనిని శయ్య, రీతి, తీరు, సరణి అనునర్థములలో వాడుచున్నారు. "కావున కల్పితమైనను శైలి అను పదము శాస్త్ర సమ్మతమే యగునని నా తలంపు" [2] అని పలికినాడు లక్ష్మీకాంతం.

శైలి యనునది శీల ధాతు నిష్పన్నమని చెప్పినాడు పాటిబండ మాధవశర్మ. "శీలధాతు నిష్పన్నములయిన శీలము, శైలి, శిల్పము తరతమ భావమున నేకార్థములే. అనంత జన్మాభ్యాస సంస్కారము శీలము. శీలమే స్వార్థమున శైలి యగును. ఇహ జన్మాభ్యాస సంస్కారము శిల్పము. మహర్షుల యందు శీలమైనది. మహాకవుల యందు శిల్పమగుచున్నది. అప్రయత్నఫలసిద్ధి శీలమూలకము. సప్రయత్నఫలసిద్ధి శిల్పమూలకము" [3] అని వివరించినాడు మాధవశర్మ.

పై నిర్వచనములను పరిశీలింపగా శీలమే శైలిగా మారినట్లు బోధపడుచున్నది. శీలమే స్వార్థమున శైలియగుటచే కవి వ్యక్తిత్వము లేక చిత్తసంస్కారము శైలి యగును. అది కవి యొక్క వాగ్వృత్తియందు సముద్దీపించును గాన

---

1. ఆంధ్ర సాహిత్య చరిత్ర, పుట. 63
2. అదే
3. "ఆంధ్రమహాభారతము-ఛందఃశిల్పము" పుట. 3

దాని ప్రకటనము కావ్యశిల్పమగుచున్నది. కవి కావ్యమును నిర్మించును. అందు కవియొక్క వాగర్థము, ఛందోలంకారములు సన్నిగ్ధబంధములై అమరియుండును. అన్ని సన్నివేశములందును కవి అంతర బహిరింద్రియములు ఏకాగ్రతను పొందును. ఈ ఏకాగ్రతయే కావ్యమునందు అ కవి శైలి యని భావించవచ్చును. అనగా కవియొక్క మనోధర్మప్రతిపాదకమైనది శైలియని చెప్పవచ్చును.

సాహిత్యపరముగా శైలిని రెండు విధములుగా విభజించవచ్చును.[1] ఒకటి : కావ్యసరణి. ఇది వస్తువునకు సంబంధించినది. ఇది మూడు విధములు అవి : 1) అఖ్యానము (Narrative), 2) నాటకీయము (Dramatic), 3) వర్ణనము (Discriptive). అఖ్యానమనగా కేవలము కథను మాత్రమే ప్రధానముగా చెప్పుట. నాటకీయమనగా సంభాషణాత్మకమైన రచన. వర్ణనాత్మకమైనది వర్ణనము. అఖ్యానమునందు ప్రధాన కథకుడు కవి. నాటకమునందు కవికి ప్రవేశ ముండదు వర్ణనములో కవి మనస్సునందు కలిగిన భావావేశము ప్రధానముగా నుండును.

రెండవది పదగుంఫన సరణి. ఇది శాబ్దికమైనది. దీనియందు కవి పాండిత్యము బయల్పడును కావ్యమును చదువునపుడు పాఠకునిలో కలుగు అనందమునకు మూలమిదియే. ఇదియే పాఠకునికి గిలిగింత పెట్టును. దీనిని బుద్ధిగమ్యము (Intelectual) భావస్ఫోరకము (Emotional), కర్ణపేయము (Aestetic) అని మూడు విధములుగా చెప్పిరి. ఈ లక్షణములలో నేదో ఒకటే ప్రధానముగా నుండి మిగిలినవి అంగములుగాను లేక నామమాత్రముగా నైనను యుండవచ్చును.

తమ్మయ్య కావ్యమునందు అఖ్యానశైలియే ప్రధానముగా నున్నది. అరంభమునుండియు కథను నడిపించుటయే కవికి ప్రధానలక్షణముగా కానవచ్చును. ఇందు ప్రధాన కథకుడు కవియే. దేవదేవి ప్రతిజ్ఞ చేయు సన్నివేశమునందు అక్కాచెల్లెండ్ర మధ్య సంభాషణను తగ్గించినాడు కవి.

---

1. "అంధ్రసాహిత్యచరిత్ర" పింగళి లక్ష్మీకాంతం, పుటలు, 54,55

"తరుణీమణు లిరువురు నీ
కరణిం బన్నిదము నడిపి క్రమ్మఱ లీలా
సరణిం జరిశిం జేరిరి" (2.81)

అని కవి కథోన్ముఖుడయినాడు

ద్వితీయాశ్వాసమునందు దేవదేవీమధురవాణుల మధ్య జరిగిన సంభాషణ నాటకీయ శైలికి ఉదాహరించవచ్చును. ఇందు మధ్య మధ్య వచ్చెడి వచనములను తొలగించినచో నది పూర్తి నాటకీయమును పొందును. అట్లే తృతీయాశ్వాసములోని దేవదేవీ విప్రనారాయణుల మధ్య జరిగిన సంభాషణ కూడ నాటకీయమును సంతరించుకొన్నదనియే చెప్పవచ్చును.

వర్ణనాత్మక శైలిని వర్ణనలను గూర్చి వివరించునప్పుడు వివరించెదను.

## 3. వస్త్వైక్యము :

ఆంధ్రప్రబంధములలో కొన్నింటిలో వస్త్వైక్యము వివాదాస్పదమై యుండుటచే నదియొక చర్చనీయాంశమైనది. కాని తమ్మయ్య కావ్యమునకట్టి దుస్థితిలేదు.

కనుక మరల పునముగా వస్త్వైక్యమును పరిశీలించుచున్నాను. ఒక మహా ప్రయోజనము నాశించి కవి కావ్యమును వ్రాయును. స్థూలదృష్టికి ఈ కావ్యము ఒక వైష్ణవాచార్యుని కథ; శృంగారరసాత్మకముగా, వర్ణనాబాహుళ్యముగా నిబంధింపబడినట్లు కనిపించినను సూక్ష్మముగా ఆలోచించిన ఇందొక దివ్యమైన సందేశము కనిపించును. మహాకవులందరు ఇట్టి ప్రయోజనమునాశించియే రచనలు చేసిరి. రామాయణమున వేదప్రతిపాదితమైన ఆదర్శగుణములను శ్రీరాముని యందు నిక్షేపించి ప్రపంచమున కొక గొప్ప సందేశమిచ్చుటయే పరమ ప్రయోజనము. మహాభారతము కూడ వైదిక ధర్మోద్ధరణము చేయుటకే వ్రాయబడినది. ఆధ్యాత్మిక ప్రవృత్తియొక్క వైకృతస్వరూపమే లోకము. ఈ లౌకిక జగత్తులో జ్ఞానము సంపాదించవలెనన్న జనులు ప్రబోధితులు కావలెను. "లోక

ప్రవృత్తి యందు మగ్నమైన చిత్తము ఆత్మజ్ఞానము పొందునటులజేయుట నిజమైన ప్రబోధము. ఇట్టి ప్రబోధము కావ్యమున కలిగింపవలెను" [1]

ఈ దృష్టితో చూచినప్పుడు వైజయంతీవిలాసమొక ప్రబోధ కావ్యముగా భాసించును. మానవుడు లౌకిక జ్ఞానము లేనిచో ఇతరులచే మోసగింపబడి దుర్వర్తనమునకు లోనగుట కవకాశము కలదు. పతితుడగు వ్యక్తి భక్తుడైనచో భగవంతుడాతనిని తప్పక ఉద్ధరించును. ఇది ఇందలి ప్రబోధము. ఈ ప్రబోధమొక కథామూలమున జరిగినది.

ఈ కావ్యమునందలి కథ శ్రీరంగపురవర్ణనతో ప్రారంభమగును. దీనితో పాటు కావేరీనదిని వర్ణించుట జరిగినది.

"నిలిచె నే రాజధానిఁ బయోరుహానను
    నబ్జపూల ననంతశయనమూర్తి
చెందె నే కటకంబు నందు సంతత సర్వ
    పరిపూర్తిఁ దత్త్రిపాద్విభూతి
పుట్టె రే పట్టణంబునఁ దృణద్రుమలతా
    మూర్తులై తన్నిత్యముక్తవరులు
ప్రవహించె నే వీట బరిఖావిభూతి న
    వ్విరజా స్రవంతి కావేరి పేర.

తే. వేద శృంగంబు నోంకార విగ్రహంబు
నైన శ్రీరంగ దివ్యవిమాన రాజ
మెచట విలసించె నిల దానినెన్నఁ దరమె
పుణ్య నికరంబు శ్రీరంగపుర వరంబు" (1-41)

శ్రీరంగపురము భగవన్నిలయము. ఆ భగవన్నిలయమైన శ్రీరంగమును త్రిపాద్విభూతిగాను, ఆ పట్టణమున తృణద్రుమ లతామూర్తులై నిత్యులు, ముక్తులు పుట్టిరనియు, తత్సమీపమునందున్న కావేరిని విరజగాను వర్ణించుటచే నిది నిత్య

1. "ప్రసన్న కథాకలితార్థయుక్తి" విశ్వనాథ సత్యనారాయణ, పుట. 69

విభూతి యనబడి. నిత్యవిభూతి యనగా వైకుంఠము. దీనినే త్రిపాద్విభూతి అని కూడ అందురు. ఇది పరమపురుషుని పరమపదము. ఇక్కడ కాలము భగవదధీనము. నిత్యసూరులగు అనంతాదులు భగవంతునితోపాటు ఆనందించుచుందురు. ఇక్కడికి వచ్చిన ముక్తులు లక్ష్మీపతిత్వము, సృష్టికర్తృత్వము తప్ప మిగిలిన లక్షణములలో ఈశ్వర సమానులే. ఇందుకనే "కైవల్య ఫలదాయక క్షితీధ్ర భూమిరుహవల్లియైన యప్సరపతల్లి" (1-48) అని వైకుంఠతుల్యముగా రంగధామమును వర్ణించినాడు కవి.

నిత్యవిభూతి నుండియే లీలావిభూతి పుట్టును. లీలావిభూతి తుదిలో నిత్యవిభూతిలో కలియును. దీనినే మోక్షమని వైష్ణవులందురు. సృష్టి భగవంతుని లీల. కావ్యము కవి లీల. అది దైవ ప్రకృతి. ఇది మానవ ప్రకృతి. అందు సర్వము సర్వేశ్వరుని ఇచ్ఛాధీనము. ఇందు సర్వము కవి స్వేచ్ఛావిరచితము. ఈ కారణము చేతనే కవి కావ్యకథ యందు మార్పులు చేయుచుండును లీలావిభూతిలో సృష్టి జరుగును. భగవంతుడు జీవుల పూర్వజన్మ సంస్కారముల ననుసరించియే సృష్టి చేయును. కవికి దానితో పనిలేదు. కవి స్వతంత్రుడు.

ఈ కావ్యమునందు విప్రనారాయణుడు జన్మించుట సృష్టి. అతడు దేవదేవిచే వంచింపబడుట, వేశ్యాగృహమునకేగుట, వేశ్యమాతచే వెడలగొట్టబడుట, అతనిపై స్వర్ణపాత్రాపహరణ నేరము మోపబడుట అతని స్థితి. ఇది లీలావిభూతి. ఈ విషయమును కవి స్వయముగా రంగనాథుని నోటినుండియే సభలో పలికించినాడు (4-125)

లీలావిభూతిలో సర్వము గుణత్రయాహంకార సంభిన్నము. కర్మవాసనావాసితము. త్రిగుణాతీతులై ఫలాభిసంధిరహిత కర్మచేత నిత్యవిభూతిని చేరుటకు జీవులు అర్హులగుదురు. కర్మపశులైన జీవుల కిట్టి అవకాశము కలిగించుటయే లీలావిభూతికి ప్రయోజనము. దీనికి భగవంతుని అపార దయావిశేషము కారణము. "అపారకారుణ్య సౌశీల్య వాత్సల్యౌదార్య సౌందర్య మహోదధే"[1] అని రామానుజుడు భగవంతుని కీర్తించెను. ఇందలి నాయకుడైన విప్రనారాయణుడు భగవంతుని

---

1. శరణాగతి గద్య.

లింటే సామాన్యుని వలెనే వేశ్యవలలో చిక్కినాడు. ఇది పూర్వప్రారబ్ధ మనవచ్చును. దీనినుండి విముక్తుని చేయుటకే శ్రీరంగనాథుడు స్వర్ణపాత్రాపహరణ నేర మాతనిపై వచ్చునటుల చేసినాడు. తుదకు శిష్టరక్షణ చేయుట కర్తవ్యముగా గల భగవంతుడు విప్రుని ఆత్మహత్యా ప్రయత్నమును తప్పించుటకై ప్రత్యక్షమై సభలోని వారి నందరిని ఆశ్చర్యపరచునట్లు యథార్థమెరిగించినాడు. అది స్వలీల యనినాడు.

ఎల్లరు చూచుచుండగ "అయ్యాది నారాయణుండు విప్రనారాయణు శరీరంబున ప్రవేశించె"ను(4-127). ఈ విధముగా విప్రనారాయణునకు నిత్యవిభూతి నొసగినాడు శ్రీరంగనాథుడు. బ్రహ్మసభయెల్ల అతనికి బ్రహ్మరథము పట్టినది. శ్రీరంగనాథుని విప్రుడు మరల స్తుతించినాడు. ఆ లక్ష్మీపతి పునఃప్రసన్నుండై భక్తునకు సామీప్య పదవినిచ్చినాడు.

అట్లు విప్రనారాయణునికి శాశ్వతమైన నిత్యవిభూతి నొసగినాడు. నిత్య విభూతి నుండి లీలావిభూతి పుట్టి తిరిగి నిత్యభూతిలో లీనమగును. అట్లే యిక్కడ శ్రీరంగపుర వర్ణనతో నిత్యవిభూతి కావ్యమునం దారంభమయినది. నారాయణుని వర్ణనలో లీలావిభూతి ఆరంభమగును. అనగా అంతటితో నిత్యవిభూతి అంతమై దానినుండి లీలావిభూతి పుట్టినది. చివరలో శ్రీరంగనాథుని సాక్షాత్కారముతో లీలా విభూతి నిత్యవిభూతిలో లీనమయినది. కనుక నిత్యవిభూతి లీలావిభూతి కలసి కావ్యమయినది.

పై విధముగా మత దృష్టితో వస్త్వైక్యమును సాధించినాడు తమ్మయ్య. అని చెప్పుట సమంజసమగును.

## 4. కథాదృష్టి :

ఇందలి కథ ప్రబోధాత్మకమైనది. స్థూలముగా చూచినచో శృంగార వర్ణన అధికముగా కన్పించును. కాని ఆ శృంగారము ద్వారా జ్ఞానబోధ జరిగినది. వేశ్యలు సమీపమున ఉన్నను ప్రమాదము కలుగునని నాడు కవి.

"కాకులు రావిపండ్లు దిని క్రక్క శిలామయ దేవమందిరా
పీఠములందు రావులు జనించును వర్ధిల జిత్రవృత్తి యై
వ్యాపులం జీల్చు కూలుగుడి వంటిది లోకములోన వేశ్యలం
గాకుల వంటి జారులటుగాన ప్రమాదము చేరనిచ్చెదన్" (2-88)

పై పద్యమునకు వివరణమే దేవదేవి ప్రవర్తన. అతనిచే దాస్యమంగీకరింప జేసికొని తన సౌందర్యముచే విప్రుని ఆకర్షించి, తుదకు దున్మత్తవరముగా సంస్కరించి విజితమ్యునిగా చేసికొని రమించినది.

వేశ్యలు చతురతచే వరభక్తులను తేలికగా పెడగొట్టుదురు. ఇది భక్తులకు తాత్కాలికమైన ప్రమాదము. భగవంతుడు వీరిని వెంటనే ఉద్ధరించి సన్మార్గవర్తను లుగా చేయును. కనుకనే వేశ్యాలోలుడైన విప్రనారాయణుని ఉద్ధరించినాడు శ్రీరంగ నాథుడు. ఈతనిని ఉద్ధరించుటకే శ్రీరంగనాథుడు స్వర్ణపాత్రాపహరణాది కార్య క్రమమును నిర్వహించినాడు.

ఆ విధముగా శ్రీరంగని భక్తవాత్సల్యత్వమును చాటినాడు తమ్మయ్య.

## ౯. వర్ణనా సౌందర్యము :

అష్టాదశవర్ణన లుండుట కావ్య సంప్రదాయము. కావ్యమున చేయవలసిన వర్ణనలకు సంబంధించి ఆలంకారికులలో భిన్నాభిప్రాయములు కలవు. కావ్యము లోని వర్ణనలకు ప్రత్యేకముగా ప్రయోజనము నాశించలేము. కథోపస్కారకములైన వర్ణనలే ఆకర్షకములు. అట్టి వర్ణనలచే కావ్యత్వము సిద్ధించును. పనిగట్టుకొని చొప్పించిన వర్ణనలకు విలువగాని ప్రయోజనము గాని యుండదు. వర్ణనలు కావ్యమునకు మూలమైన కథావస్తువు విస్తరించు విధానమును సూచించును. కథా నాయకుని మూలమున కావ్య ప్రయోజనమును నిరూపించునపుడే నాయకుని వ్యక్తి గత జీవితమున గల వివిధ భావ సంఘర్షణలను కవి ప్రకృత్యాది వర్ణనలచే ఉద్దీ పింపఁ జేసి రసోదంచిత మొనర్చును. "సర్వకావ్య ప్రపంచము రసమునందు జన్మించి రసమందే జీవించి అందే లయించు"[1] టచేత కథ రసోన్ముఖముగా సాగ

1. "ఆముక్తమాల్యదా సౌందర్యము" టి. కోటేశ్వరరావు.

వలసి యున్నది. ప్రధాన రసపోషణకు వివాదాదు లనవసరము. ఈ కారణముల చేత ప్రబంధము వర్ణనా ప్రధానముగా కన్పించును.

కావ్యము కవి కర్మ. వర్ణించువాడు కవి. ఈ యర్థమున కావ్యమంతయు వర్ణనయే యగును. కావ్యమున ప్రధానముగా కథ యొకటి యున్నను అది కవి కూర్పు బహ్వంశములపై ఆధారపడి యుండును. "లోకోత్తర వర్ణనానిపుణః కవిః" అని మమ్మటుని అభిప్రాయము ప్రకారము కూడ కథాంశమును విస్తరించుటకు కవి లోకోత్తరమైన వర్ణనలను నిపుణముగా చేయునను నదియే బోధపడుచున్నది. కవి వర్ణించునది ప్రకృతి. ప్రకృతిని పరమాత్మగా భావించి ఉపాసించిన గాని కవి ఉత్తేజితుడు కాలేడు. ఇది అనుభూతిపై ఆధారపడి యుండును. కవి ప్రకృతి నెంత అనుభవించిన కావ్యమంత రమణీయమగును. కావున కావ్యము మొత్తము వర్ణనమే యని కథావస్తువు వర్ణనల వలననే ప్రాణవంతమగుచున్నదని తెలియుచున్నది.

కావ్యమున వర్ణనలు ప్రధానములని తెలిసిన కవులు తమ పాండిత్య ప్రకర్షను చాటుకొనుటకు మాత్రమే వర్ణించరాదు. వర్ణనలే ప్రధానములై కథ నప్రధానమొనర్చిన పాత్రపోషణ కుంఠితమై అస్వాభావికమగును. దృశ్యసాక్షాత్కారమునకు, కథకు మానవ చైతన్యము కలిగించుటకు మాత్రమే వీలైనంత వరకు వర్ణనలను గ్రహింపవలసియుండును. ప్రకృతిని మానవస్వభావమున కనుగుణముగా చూపుటకు ప్రయత్నించవలెను. "వర్ణింపదగు ప్రకృతి సమస్తమును, ప్రధానకథా పురుషుల యొక్క సుఖదుఃఖముల మీద ప్రతిఫలించి ప్రకరణము ననుసరించి తదుద్దీప్తి హేతువు కావలయును. అప్పుడే అది శిల్పము. సొగసంతయు ప్రయోజనములో నున్నది. ప్రకృతి యందముగా వర్ణింపబడిన దనగా నప్రయోజనముగా వర్ణింపబడినదని యర్థము"[1] వర్ణనలు కావ్య కథాగతికి ప్రతిబంధకములు కాకుండగ లీనమగునట్లు వర్ణించినచో పాఠకునకు విసుగు జనించదు. అది నాగరక లక్షణమే అగును. అది యొకవిధముగా కవి యొక్క ప్రజ్ఞను చాటును. ఇట్టి ప్రజ్ఞ సర్వజనామోదము పొందును.

---

1. "తిక్కన కావ్యశిల్పము" కేతవరపు రామకోటిశాస్త్రి పుట. 887

ఈ కావ్యమునందలి వర్ణనలన్నియు కథాగతిలో లీనమయినవే కాని ప్రతిబంధకములు కాలేదు. ప్రబంధమనగానే వర్ణనల కాలవాల మైనదని విమర్శకుల అభిప్రాయమై యున్నది. కాని ఈ ప్రబంధమట్టి అపోహకు తావీయలేదనియే చెప్పవచ్చును.

## 1. పురవర్ణన :

ఈ కావ్యమునందు ప్రధాన స్థలము శ్రీరంగపురము. ఇది శ్రీరంగనాథుని నిలయము. ఈ కావ్యమునందలి కథ యందలి ఎక్కువభాగము ఇక్కడనే జరిగినది. ఇది శ్రీరంగనిలయమగుటచే వైష్ణవపుణ్యక్షేత్రమయినది. ఇట్టి పురము యొక్క విశిష్టతను రెండుపద్యములలోనే వర్ణించినాడు కవి. వానిలో రెండవ పద్యము ప్రధానమైనది. ఆ పుర మాహాత్మ్యమును కమ్మని కల్పనల్లు వర్ణించినాడు కవి.

సీ. "ఆశించునెప్పుడు సత్యాసక్తి నమ్మహా
నటుడు నే నగరిఁ గోలంగి యగుట
వాంఛించు వాగ్వధూవరుఁ డతి ప్రేమ నే
పట్టణంబున మూగవాఁడుదనము
కాంక్షించు నింద్రుఁడు తక్కంటితో నే రాజ
ధాని లోపల నుపాదానపరత
కామించు దేవర్షి గణము లే పెనుప్రోల
శ్వపచ పక్షి మృగాది జంతువృత్తి

గీ. "విరజ కావేరియై పుణ్య పరిఖ కాగ
పరమపదవల్లభుఁడు రంగభర్త పేర
నాయకుఁడు కాఁగ వైకుంఠనగరి తాన
యైన శ్రీరంగపురము శక్యంబె పొగడ" (1-42)

ఇచ్చట శ్రీరంగపురమునకును వైకుంఠమునకును అభేదముగా వర్ణించినాడు కవి. ఇది సమంజసమే. జీవులకు మోక్షమిచ్చు శ్రీమహావిష్ణువే యందు శ్రీరంగనాథుడయినాడు కదా! వైకుంఠమునకు పరమపదమనియు వైష్ణవులు వాడు

చున్నారు. కనుకనే కవి శ్రీరంగనాథుని "పరమపదవల్లభుడని" పేర్కొనినాడు. ఇందు కావేరి విరళగా వర్ణింపబడినది. ఇట్టి పరమపదవల్లభుని కొక చంపక మాలను సమర్పించి ముందుకు సాగినాడు కవి.

## 2. ఋతువర్ణనలు :

ఋతువులు కాలమును తెలియజేయును కనుక వీనిని కావ్యమునందు తప్పక వర్ణించవలయును. అయినప్పటికి వీనిని కథలో లీనము చేసియే వర్ణించి నాడు కవి. ఈ ఋతువర్ణనలో తమ్మయ్య సమయస్ఫూర్తిని ప్రదర్శించినాడు. తెలుగువారికి వసంతఋతువుతో సంవత్సరము ప్రారంభమగును. కనుకనే కవి కూడ మొదట వసంతఋతువును వర్ణించినాడు. ఇది కవికి తెనుగుదనముపై గల మమకారమునకు తార్కాణమనవచ్చును.

విప్రనారాయణుడు వనమాలికాంశమున పుట్టుటచే అంబుజోదరునికి వన మాలికలర్పించి పూజించవలెనను బుద్ధి జనించినది. కొంతకాలమట్లు చేసిన తరు వాత పరుల తోటలోని పూలు తెచ్చి మాలలను గూర్చి శ్రీరంగనికి సమర్పించుట "కూలిమాత్రంబె కాని పూర్ణఫలము రాదని" (1-81) భావించినాడు విప్రనారాయ ణుడు. అతడు శ్రీరంగమునందు కొంతభూమిని కొని స్వయముగా ఏతామెత్తి కావేరి నీటితో తడిపి, సేద్యము చేసి పూలతోట వేసినాడు. అందలి పూలమొక్కలు చిగిర్చి పుష్పించినవి. అది వసంతఋతువులోనే జరుగును. కనుకనే వసంతఋతు వర్ణనము గావించినాడు కవి. ఈ ఋతువర్ణనమిచ్చట రెండు సీసములతోపాటు ఒకవచనముతో ముగిసినది.

సీ. "మదనప్రతాపాగ్ని మంటలవోలె లే
మావులఁ జిగురుజొంపములు పొలిచె
నవమాయుధుని కీర్తియెసఁగు కైవడి మల్లి
కా కుంజములను మొగ్గలఁ దనర్చె
స్మర గజ కర్ణచామరములై పున్నాగ
ములఁ బ్రసూన గుచ్ఛములు ఘటిల్లె
జలజాస్త్ర దళరేఖావృతుల నాఁగ సంపెంగ
గమి సముద్గతపరాగములు వెరసెఁ

తే. "గుసుమ బాణాసన ముహురాయుష్యమాణ
కాహళీ కంబు పటహ ఢక్కాల చెలుఁగుఁ
దాల్చె నాసని యన మహాధ్వని మదార
కీర కలకంఠ సమద భృంగీకులంబు" (1-92)

ఈ పద్యము ద్వారా వసంతఋతుశోభను కన్నులం ముందు ప్రత్యక్షమొనర్చినాఁడు తిమ్మయ్య. ఈ పద్యము చదువగనే వసంతశోభ పాఠకుని హృదయఫలకముపై చిత్రముగా ముద్రితమగును. సహజసుందరమై హృదయాహ్లాదముగా నున్నదని చెప్పినను అతిశయోక్తికాదు.

వసంతఋతువు తరువాత గ్రీష్మఋతువు వచ్చుట ఋతువుల క్రమము. వేసవిలో ఎండతీవ్రత అధికము. దీనివలన భూమిపై నున్న తటాకాదులలోని నీరంతయు నింకిపోవుట సహజము ఈ ప్రకృతి గతమగు విషయమును గ్రీష్మ ఋతువరముగా రమ్యముగా వర్ణించినారు కవి. ఇదియే గాక ఇంకా యెన్నో విషయములు వేసవి యెండుంచెరిని సహజ సుందరముగా చమత్కారయుక్తముగా నిందు వర్ణించబడినవి.

సీ. "చండభానుఁడు కక్కసముఁ జేసి మున్ను తా
మహికిడ్డ వప్పులు మరలఁ గొనియె
వారి పూర్ణములైన వసుధార కలశముల్
శివలింగమూర్తుల శిరములెక్క
నృపమందిరములఁ బానీయ కుంభంబులు
వెసమట్టిగట్టిక ప్రేలఁ దొణఁగె
భువి నెల్ల జనుల దప్పులు మాన్ప తక్రంబుఁ
దా దప్పి గొని నీళ్ళ దాగవఁజొచ్చె

తే. "హరుఁడు కైలాస కుధరనాథాగ్ర వసతి
విడిచి వటమూలతలమున విశ్రమించె
సతత నిజ దీర్ఘతా తనూకృతివిశ్రా
హరములగు నట్టి గ్రీష్మవాసరములందు" (1-97)

గ్రీష్మ ఋతువు ఇంకను తీవ్రమైనది. ఈ తీవ్రత ఎంతో చమత్కారముగా ఉత్ప్రేక్షింప బడినది.

1. "వేసఁగివెట్టఁ గ్రాఁగి పృథివీ తలమంతయు వేఁడి మంగలం
బై వెకలివఁ బ్రాణి నివహంబులు లాలలువోలెఁ బేలఁగా
నా సమయంబునన్ శరణమై యొక కొండఁ జొచ్చె నా త్రిసా
మానవ పావ కిందిరవశాద్ధముఖీ కుచకుంభశైత్యమున్"  (1-88)

ఈ వేసవి వర్ణన ముందు జరుగబోవు కథకు దోహదముగా నున్నది. చోళదేశాధీశునిచే సన్మానింపబడి తిరిగి వచ్చునపుడు దేవదేవి విప్రనారాయణుని వనములో ప్రవేశించుటకు తోడ్పడినది వేసవియే. కనుకనే ఇచ్చట గ్రీష్మఋతు వర్ణన తరువాత కథారీతికి సహాయకారి కాక అను సంధానమున వచ్చును.

ద్వితీయాశ్వాసమునందు వర్షర్తు వర్ణన సాగినది. అయిదు పద్యములకిది పరిమితమైనది. అది తొలకరివర్షము. ఆ వర్షము పడినపుడు గ్రీష్మఋతువులో భూమిలో లీనమయిన వేడి యంతయు పైకెగయును. భూమి చల్లబడును. దీనిని ఋణదాత ఋణగ్రహీతను తన అప్పు చెల్లించి పొమ్మనుచు నడి వీథిని గిరిగీసి నిలదీసినట్లు ధరణి చండకరుని "అప్పు లీయఁ" మని ఆకాశవీథిని నిలదీసినదనుచు వర్ణించినాడు కవి.

"అవ మాయప్పు లీక పోఁ దేవి యనుచు
ధరణి సంపునఁ దొలుకారు తరుపుగాఁడు
నింగి గుడి వ్రాసి యాగిన తంగి నపుడు
చండకిరణుఁ డుండెఁ బరివేషమండలమున"  (2-148)

దేవదేవి తన పంతెమును నెరవేర్చుకొనుటకై దాసరిసాని వేషము దాల్చి విప్రనారాయణుని సమీపించినది. తన మాటల నేర్పుతో విప్రుని వద్ద దాసిగా చేరినది. తన శృంగార చేష్టలతో అతని మనస్సులో మోహపుబీజము నాటినది. ఆ బీజ ప్రభావముచే అతని మనస్సు క్రమక్రమముగా కరగిపోజొచ్చినది. తిరువంజర విరంతైన సద్భావము నీటికంటె పల్చనైనది. అట్టి మోహపు

దీనము మొలకెత్తవలెనన్న వర్షమవసరము. అంతేగాక శృంగారమునకు మలయమారుతములు ఉద్దీపనములు. అట్లే వర్షర్తు వర్ణన కూడ రసోద్దీపనమే యగును. వారిరువురి కలయికకు వర్షర్తు ఎంతో దోహదమైనది. దీనివలన శృంగార రసపోషణమునకు సంపూర్ణత్వము లభించినది.

శరదృతువు వర్ణన కూడ కథా సూచకముగనే చేయబడినది. వర్షర్తువులో కురిసెడి వర్షములవలన నదీ ప్రవాహములలోని నీరు మాలిన్యమును పొంది కలుషితమగును. శరదృతువునందు వర్షములు పడవు. కనుక ప్రవాహవేగములు ప్రశాంతతను పొందును. నీటిలోని మాలిన్యమంతయు అడుగునకు జారి పైన స్వచ్ఛత యేర్పడును. శరచ్చంద్రికలు హృదయాహ్లాదముగా నుండును. ఈ విషయము నంతయు నొక్క సీసములో చక్కగ వర్ణించినాడు కవి.

సీ. కార్తికచంద్ర విస్ఫూర్తి వక్త్రము తోడఁ
    జంద్రికా మందహాసంబు తోడ
హరిదంతరాచ్ఛవి స్ఫురదంబరము తోడ
    విమల కహ్లారనేత్రముల తోడఁ
దారావళీ స్వచ్ఛహారావళుల తోడ
    నతుల రాజమరాళ గతుల తోడ
నభ్ర విభ్రమ శారదాభ్ర మధ్యము తోడఁ
    గమల కోమల పదాబ్జముల తోడ

తే. వితత నక్కాశ చామర ప్రతతి తోడ
సకల కవిరాజ సంస్తుత్య వికలుపైక
జీవన స్థితి నెసఁగె నానావనీ త
లముల శారద సమయ విలాసలక్ష్మి" (8-78)

దేవదేవి విప్రనారాయణుని విటుని చేసికొని వెంటఁదీకొని స్వగృహమునకు వెడలినది. ఇప్పుడాతడు దేవదేవినే సర్వముగా భావించినాడు. పరమ భక్తుడగు వానికి వేశ్యాలంపటత్వమను మాలిన్యమంటుకొనినది. ఇక నీతనిని భగవంతుడే సన్మార్గమునకు మరల్పవలెను. కనుక ఇచ్చట శరదృతువర్ణన

చేయుటలో కవి అభిప్రాయము సువిదితమైనది. ఏలయనగా శరదృతువు లక్షణము నదీ నదములందలి నీటిలో నుండెడి మాలిన్యమును పోగొట్టి శుద్ధి చేయుటయే. అట్లే విప్రుని ఆవరించిన ఈ వేశ్యాసాంగత్యమను మచ్చను పోగొట్టి, భగవంతుడు అతనిని సన్మార్గ వర్తుని చేసి, సాయుజ్యమిచ్చునను కథా సూచనమిందు లభించుచున్నది.

## 3. సూర్యోదయము :

చండకరుడను నామము సార్థకమగునట్లుగనే సూర్యుని వర్ణన చేయబడినది. దీర్ఘ సమాసములును, సంస్కృత పదభూయిష్ఠతను కలిగిన గంభీరత్వము వెల్లివిరియుచున్నది సూర్యోదయ వర్ణన. ఉదయభానుడు ఎఱ్ఱగా పెద్దగా నుండును దాని నుండి వెలువడు ఉషఃకిరణములు జీవకోటికి ఉత్తేజము నిచ్చును. ఇట్టి సూర్యబింబము జనులెల్లరకును ఆహ్లాదము కలిగించును.

మహాస్రగ్ధర

ఉదయ క్షోణీ ధరాధ్యాధ్యుషిత పిశిత భుగ్యూధ యూథాగ్రిహోద్య
త్కదన ప్రాదేవ ద త్తార్త్య జల కులిశ సంఘాతపాత క్షతద్రా
ఙ్మదవన్మందేహ దేహ క్షరదురు తర ర క్తప్రభామండలీకుం
డు దయించెన్ భాస్కరుం డత్యుపరి దృఢతముద్ద్యోత శోభాకరుండై "(2-61)

ఇందు ఓజోగుణమొప్పినది. సూర్యుని గంభీరత్వమును చాటినది.

## 4. సూర్యాస్తమయము :

తనను చూచి పారిపోయిన చీకటిని వెంబడించుటకై ఇనుడు క్రుంకెనని సొగసుగా సూర్యాస్తమయమును వర్ణించినాడు కవి. సూర్యుడు రాగానే చీకటి పీడిపోవుట ప్రకృతి సిద్ధము. సాయంత్రమువందు సూర్యుడు తన వేడిమి తగ్గించి పశ్చిమాంబుధి చేరును. దీనిని పై విధముగా మాహించి చెప్పుటలో నెంతో రమ్యముగానున్నది.

క. "పెరిఁగిన చీఁకటి తమిఁ గని
సురిగి యరిగి వరుణనగరుఁ జొచ్చిన దానిన్
బొరిఁ గొన వెంటఁ దాను
మరిగిన క్రియ నినుఁడు క్రుంకె నపరాంబుధిలోన్" (2-82)

దీనివలన మరో భావము పాఠకుల హృదయమునందు స్ఫురించుటకవకాశము కలదు. ప్రియుని చూచిన ప్రియురాలు దాగియుండి తరువాత గ్రామమునకు చేరినట్లు ఆ ప్రియునికి తెలిపినది. కనుక అతడామెను వెంబడించుటకై ఆ గ్రామమునకు త్వరగా వెళ్ళినాడు. ఈ సూర్యాస్తమయ వర్ణనలో ఆ విధమైన శృంగార భావన వ్యక్తమగుచున్నది.

## 8. చంద్రోదయము :

సూర్యాస్తమయమునందు సూర్యబింబము పెద్దదయి అస్తమించును. అనంతరము అబింబముచే ప్రసరింపబడెడి ఎఱ్ఱని కాంతులు భూమిపైకి వ్యాపించును. ఆ ఎఱ్ఱని కాంతి కలిగిన దిక్కు నేత్రానందముగా నుండును. రాజుగారి ఆగమనమును తెలియజేయుటకు ముందు భటులు వచ్చెడి విధముగా చంద్రికారాజు ఆగమనమును తెలియజేయుటకు తారకలు వచ్చినవి. చంద్రుడు ఉదయించినాడు. చంద్రికలానందము నిచ్చినవి. చకోరకములకు క్షుద్బాధ తొలగినది. చంద్రునితో కలసి కుముద్వతులు జాగరణంబొనర్చినవి. చక్కని చిక్కని పదములతో చంద్రోదయము వలన కలిగెడి ఆనందమును రమణీయముగా వర్ణించినాడు కవి. ఈ విధమైన భావము వలననే కవి పాఠకుల హృదయపీఠముల నలంకరించి చిరస్మరణీయుడగును. కనుకనే ఈకవిని గూర్చి వ్రాయుచు దివాకర్ల వేంకటావధాని "మృదుమధురభావములను సుస్పష్టముగాఁ బఠితల చిత్తములకు హత్తుకొనునట్లు చేయుటలోఁ గవి మిక్కిలి నేర్పరి"[1] అని పలికినాడు. పై భావముల నన్నింటిని క్రమముగా వర్ణించినాడు కవి.

1. "వైజయంతీవిలాసము" దివాకర్ల వేంకటావధాని. పుట 81 ("కుతుబ్షాహీసుల్తానులు-ఆంధ్రుల సంస్కృతి" సం॥ బిరుదురాజు రామరాజు)

ఉ. "రాగము మించె నంతఁ దిమిరంబులు నుగ్గయి ననంతరంబు తా
రాగణ మల్లవిల్లె నట రాకొదవెం దరువాతఁ జంద్రికా
భోగము పొంగెఁ దిమ్మట బుభుక్షలు దీరెఁ జకోరపంక్తికిన్
రాగరసంబొనర్చెఁ బటుసాంద్ర మధూళికలై కుముద్వతుల్" (1-103)

రాత్రివేళ వచ్చెడి వెన్నెల హృదయాహ్లాదముగా నుండును. ప్రసాద గుణములో చంద్రోదయ వర్ణన చేయుటచే ఆ హాయి మరింత యినుమడించినట్లుగా నున్నది.

ఈ చంద్రోదయ వర్ణనను భాగవతాంతర్గత గాథ స్ఫురించునట్లుగా వర్ణించినాడు గ్రంథకర్త.

క. "ఆ తఱిఁ బ్రహ్లాద నమ
స్యీతంబై కువలయంబు విలసిల్లె నన
ద్యోత నటాపటలంబై
శీతాంశుడు పొడిచె నారసింహుడు పోలెన్" (2-42)

ఇందు "ప్రహ్లాద, కువలయంబు" శబ్దములు శ్లేషించి చంద్రోదయమును, ప్రహ్లాదుని చరిత్రను తెలియజేయుచున్నవి. ఒక అర్థములో కలువల సమూహము నానందపరచుటకై చంద్రోదయమయినదను ప్రస్తుతాంశము స్పష్టమగుచున్నది. మరొక అర్థములో ప్రహ్లాదుని రక్షించుటకై సాక్షాత్కరించిన నారసింహుని చూచి భూవలయము ఆనందమును పొందినట్లు బోధపడుచున్నవి.

చంద్రోదయారంభమునందు చంద్రబింబము ఎఱ్ఱగాను, పెద్దదిగాను ఉండును. ప్రహ్లాదుని రక్షించుటకై హిరణ్యకశిపుని సంహరించుటచే రక్తసిక్తమైన శరీరుడైన నరహరిని ఉదయించుచున్న చంద్రునితో పోల్చి వర్ణించినాడు రచయిత. ఒకదాని వలన రాక్షస పీడ విరగడయినదని ప్రజలానందింతురు. మరొక దాని వలన చీకటి విడిపోయి వెన్నెల వచ్చినదని జనులానందింతురు.

తే. "దితిజ రక్తారుణ నృసింహదివ్యమూర్తిఁ
బోలి యొప్పారెఁ బొడుపుఁ గెంపున విధుండు
తద్విశాలాంకతలఁ దైత్యతమము వోలె
లాంఛనం బొప్పె నమ్మండలంబునందు" (2-43)

ఉదయించిన కొంతకాలమునకు వెన్నెలను వెదజల్లుచు చంద్రుడు తెల్లగా మారును. హిరణ్యకశిపుని వధించుటచే రక్తారుణ శరీరుడైన నరహరి దేవతలు ఆకాశము నుండి కురిపించెడి సలిలాభిషేకముచే విమలాంగు డయినాడు (2-44). ఈ విధముగా ప్రకృతిని నృసింహుని కృత్యముతో ముడిపెట్టి హృదయదృగ్గోచరముగా వర్ణించినాడు కవి.

## 6. చంద్రాస్తమయము :

రాత్రి యంతయు నాటక ప్రదర్శన గావించి ప్రదర్శనము ముగియగనే పాత్రధారులు వేషములను మార్చి తమ నిజవేషములను ధరించు విధముగా చంద్రాస్తమయము కల్పించుచున్నది. రాత్రియంతయు చంద్రునితోపాటు జాగరణ గావించిన కుముదములు నిద్రను పొందినవి. తార లంతకుపూర్వమే జాఱినవి. చంద్రుడు పశ్చిమాంబుధి చేరుటతో చీకటి విడిపోయి తూర్పుదిక్కు సంజకెంపులతో ఎఱ్ఱ నయినది. హృదయమును గిలిగింతపెట్టెడి యూహ యిది. చక్కని క్రమపద్ధతిలో వర్ణన సాగినది.

ఉ. "తూరుపు తెల్లవాఱె శశి తోయధి పాలకుఁజేరె వెన్నెలం
ల్తారలతోన జాఱెఁగుముదంబులు నిద్రలఁగూరె జక్కవల్
గేరెఁబ్రసూన సాయకుఁజికి న్పని కీరె దిగంతరంబులం
దారెఁజకోర సంఘములు దారత మీఱెను సాంధ్యరాగముల్" (2-49)

ఇట్టి వేర్వేఱు వర్ణనలేగాక రెండు లేక మూడు విషయముల నొకే పద్యమునందు వర్ణించుటయు జరిగెను. చంద్రాస్తమయమును, ప్రాతఃకాలమును, సూర్యోదయమును ఒకే పద్యమునందు వర్ణించుట విశేషము. కొన్ని ప్రాంతములందు ప్రజలు నీటిలోనున్న మురికిని తొలగించుటకై చిల్లగింజలను వాడుదురు. వీనిని నీటిలో వేయగానే నీటిపైనున్న మురికి తొలగి స్వచ్ఛతను పొందును. మురికితో పాటు చిల్లగింజలు కూడ నీటి అడుగుభాగమునకు చేరును. ఈ విషయమును నక్షత్రములతో జోడించి స్ఫురింపజేసినాడు కవి. నక్షత్రములు తెల్లవారగనే కనుమఱుగగు చుండును. ఇవి చిల్లగింజలవలె జాఱినవని వర్ణించుట విశేషము.

ఉ. "అయెరఁదూర్పు తెల్లవగువంతనె కుక్కుఁడు కోఁచెఁ దారకల్
డాయలఁ జిల్లగింజలయి జాతె పదాయుధకోటి కొక్కరో
కోయని మ్రోసె వద్దమునకు న్నృతియై శశి తాతె పంజకెం
పాయితమయ్యెఁ బ్రాచి మదయాచల మెక్కెఁ బయోజబంధుడున్" (1-111)

చుక్క పొడిచినది కోడి కూసినది అని పల్లెప్రాంతీయులు నేటికి తలంచు చుందురు. అవి వారు మేల్కొను సమయములు. ఈ విషయమిందు వర్ణించుటచే కవికి పల్లెప్రాంతమునందలి పద్ధతులపై గల అభిజ్ఞము స్పష్టమయినది.

7. భావవర్ణన :

వ్యక్తియొక్క మానసికభావములను వర్ణించుట మహాకవులకే సాధ్యము. అట్టి వర్ణన కవుల ప్రజ్ఞను వెల్లడించును. ఎంతో ప్రతిభ కలిగిననే తప్ప పాత్ర మానసికభావములను వర్ణింపజాలరు. అట్టి మానసికభావవర్ణనను తమ్మయ్య చక్కగా చేసినాడు. దేవదేవి తన గృహమునకు వెళ్ళుచున్నట్లు విప్రనారాయణునికి తెలియజేసినది. అప్పుడాతనిలో కలిగిన మానసికభావములను ఒక చిన్న పద్యములో కన్నులకు కట్టినట్లు వర్ణించినాడు కవి. ఇందుమానసిక భావానుకూలమగు శారీరక పరిణామములు స్పష్టపరచబడినవి.

తే. "జల్లనియె గుండె ధాతువుల్పల్లటిల్లె
మొగము వెల వెలె దేహంబు బిగువు వదలె
స్వాంతము కలంగెఁ జేకాళ్ళ శైత్యమొదవె
నోరలు చెమరించె మఱిమాట వెడలదయ్యె" (3-67)

అంతవరకు తనతో కలసిమెలసి సుఖజీవన మొనగుచున్న దేవదేవి తనను విడిపోవుచున్న విప్రనారాయణునకు పిడుగుపాటయినది. మనసు కలత చెందినది. శరీరము పట్టుదప్పినది. చేతులు, కాళ్ళు చెమర్చినవి. శరీరమంతయు శీతలమైనది. గొంతు తడియారి, మాట వచ్చుటలేదు. ఇవన్నియు సాత్త్వికభావములే. ఈ విధముగా మానవునిలో భావావేశమును సాత్త్వికమైన దానిని యథాతథముగా మాటలతో చిత్రించుట మహాకవికి మాత్రము సాధ్యమైన పని. ఒక చిన్న పద్యములో నంతటి ప్రజ్ఞను తేటపరచినాడు తమ్మయ్య.

## ౪. ఇతర వర్ణనలు :

ద్వితీయాశ్వాసము నందు విటీవిటులు కలిసికొను రహస్యస్థలములు యథార్థమునకు దగ్గరగా వర్ణింపబడినవి (౨-౪౪). మరొక పద్యములో ప్రియురాండ్రను ఆకర్షించుకొనుటకై విటులు ఏ విధముగా నలంకరించుకొని వేశ్యావాటికలో నుండిరో హృద్యముగా వర్ణించినాడు కవి.

సీ. "వెలువ గట్టిన చీర మొలఁ గొంతగట్టి యా
వగము పై వల్లెవాటుగ నమర్చి
పనిఁబూని రేకదిద్దిన కన్బొమల నందిఁ
గమ్మ తావుల కదంబమ్ము వలఁది
లీలగా నూరుదోర్మూల భాగమ్ములు
వాసించు గోవ జవ్వాదిఁ దుడిచి
తము దాక ప్రియులకెంతయు రొంల విసరఁ వి
సారించు కిలుపాగాలు

తే. చుట్టుపువ్వుల సిగలు కస్తూరిబొట్లు
పందిళాయెతులును తెంపగందములును
గలిగి నవయవ్వనలగు కోడెకాండ్రఁ గూడి
విటులు విహరింతు రచ్చటి వేశ్యవాటి" (౨-౪౬)

తృతీయాశ్వాసమునందు వేశ్యవాటిక యందలి విటపీటి జనులు ప్రవర్తించు తీరుతెన్నులు, వేశ్యమాతల వేషవర్ణన, వారి ప్రవర్తన, వేశ్యమాతలు విటులపట్ల ప్రవర్తించెడి విధము వంటి విషయములు కొంచెమధికముగనే వర్ణింపబడినవి. ఈ విషయవివరణ సహజ సుందరముగా నుండుటచే అధికమయినను ఆనందమునే కలిగించుచున్నవి. వర్ణింప వలయును గనుక వర్ణించినట్లు కన్పించును. దాని వేరొండు కాదు. వీని ద్వారా లోకమునందున్న వేశ్యావర్తనముల పతితం .కవగతము తెగలవు

## 6. అలంకారికశైలి :

"అలంక్రియా వితానము సొమ్ముల్"[1] అని రామరాజభూషణుడు పలికెను. కావ్యేందిరకు అలంకారములే సొమ్ములని అతని యభిప్రాయము. స్త్రీకి ఆభరణము లే విధముగా శోభను చేకూర్చునో అదే విధముగా కావ్యమనే స్త్రీకి శబ్దార్థాలంకారములు సొగసు నిచ్చునని రామరాజభూషణుని అభిప్రాయము. "కావ్యమునకు అలంకారములు కలిగించు ప్రయోజనములు ఎన్ని యున్నను వర్ణ్యవస్తు స్వరూప స్వభావములను సముద్దీపింప జేయుట, రసభావములను పోషించుట అనునవి ప్రధానములు".[2]

ప్రతిభావంతులగు కవులు అలంకారములను ప్రయత్నపూర్వకముగా సాధింప నవసరములేదు. వారికవి అప్రయత్నముగనే సిద్ధించుచుండును. "కావ్యముల యందలంకారములు కవియొక్క ప్రౌఢోక్తిచేత సిద్ధించును. మరియు కవి నిబద్ధపాత్ర వాచికము వలన సిద్ధించును. ఎట్లు సిద్ధించినను వర్ణ్యవస్తువు యొక్క తత్కాలము నందలి స్వరూప స్వభావములను సహృదయుని బుద్ధియందు సముద్దీపింప జేయునదిగను, మరియు ప్రధాన కథా సంబంధి అనగా అంగి విషయ సంబంధి పరమార్థమును స్ఫురింపజేయునదిగను, అలంకార ముండవలయును".[3] కావ్యమున కవి ఎన్నో అలంకారములను ప్రయోగించి అలంకార వైచిత్రిని ప్రదర్శించుచుండును. ఏ కవి యైనను అలంకారముల నెక్కువగా స్వీకరించరాదు, అలంకారము లధికముగా ధరించుటచే స్త్రీ శారీరక సౌందర్యము చెడినట్లే, అలంకారముల నధికముగా స్వీకరించుటచే కావ్యసౌందర్యము తరుగును. అలంకారములు సమయానుకూలముగా రసపోషణార్థము గ్రహింపబడి అప్రయత్న సిద్ధములుగా నమరినపుడే శోభాయమానములగును.

శబ్దాలంకారములు, అర్థాలంకారములని అలంకారములు ప్రధానముగా రెండువిధములు. శబ్దముల నాశ్రయించుకొనియుండు అలంకారములు శబ్దాలంకార

1. "కావ్యాలంకారసంగ్రహము" రామరాజ భూషణుడు. 2-53
2. "కవికర్ణరసాయనము-విశిష్టాద్వైత సమన్వయము" గల్లా చలపతి పుట 126
3. "తిక్కనకావ్యశిల్పము" కేతవరపు వేంకట రామకోటిశాస్త్రి పుట 487

ములు. ఇవి శబ్దపరివృత్తిని సహింపవు. అనగా ఒక శబ్దమును తీసివేసి దాని స్థానమున నదే యర్థముగల మరొక పదమును వాడినచో ఆ యలంకారము భగ్నమగును.

అర్థము నాశ్రయించుకొని యుండు అలంకారములు అర్థాలంకారములు. ఇవికూడ శబ్దపరివృత్తిని సహింపవు.

1. అర్థాలంకారములు :

“ఈ యలంకారముం బెల్ల నేఁ బ్రధానమైన యుపమయె ముందుగా ననువుగాలిపి”[1] అని రామరాజభూషణుడని నట్లుగా అలంకారములలో నెల్ల ప్రధానమైన ఉపమాలంకారమును గూర్చియే ముందు తెలిసికొనుట సమంజసమగును.

ఉపమాలంకారము :

తిమ్మయ్యకు ఉపమాలంకారమంటే ఎక్కువ మక్కువగా నున్నట్లు కన్పించును. అతడే పీఠికలో స్వయముగా “ఉపమల కలిగి కృతులొనరించెద (పీఠిక-11)” కవులను పొగడినాడు.

1. ప్రకృతి పరిణామమును పురాణగాథతో ముడిపెట్టి వర్ణించుటకు ఉపమాలంకారమునే వాడినాడు కవి.

ఉ. అనిమిషమండలీ విరచితాబ్ధి ధుపీ పరిలాళిషేచనం
బున విపులాంగుడౌ నృహరి పోల్కి సుధాకిరణుండ నంతరం
బునఁ దెలుపొందె ... .... .... .... ....” (2-44)

ఉదయించునపుడు చంద్రుడు ఎఱ్ఱగా నుండును. అనంతరము వెన్నెలను వెదజల్లుచు తెల్లగామారును. అట్టి చంద్రబింబము దుష్టుడైన హిరణ్యకశిపుని సంహ-

1. “కావ్యాలంకార సంగ్రహము” 6-6

రించగా, శరీరమున కంటుకొనిన రక్తము దేవతలు కురిపించిన సలిలాభిషేకముచే శుభ్రపడి తెల్లగానున్న నరహరితో పోల్చబడినది. ఇది యెంతయో రమణీయమైన పోలిక.

2. ఉపమాలంకారము నుపయోగించియే మానవ స్వరూపమును వర్ణించినాడు తిమ్మయ్య.

క. "అమ్మగువ కనుంగొనియెన్
ముమ్మరముగఁ బట్టెనామములు మైనెల్లం
గ్రమ్మికొన మట్టిఁ బెట్టిన
గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతనిన్" (2-68)

దేవదేవి వైష్ణవ దాసరిసాని వేషములో వెళ్ళినపుడు చూచిన విప్రనారాయణుని రూపమిందు వర్ణించబడినది. ధ్యానవిష్టుడైన వైష్ణవభక్తుని రూపమిది. ఇందు పమ చేత స్పష్టరూపము గల వ్యక్తిని సాక్షాత్కరింప జేసినాడు కవి.

3. సన్నివేశము వర్ణించుటలో కూడ ఉపమనే వాడినాడు రచయిత.

క. "వలిపెంపుఁ జీరతెర లో
పలి దీపచ్ఛాయ వారిపై నవ్వేశం
బలపలనై రాఁదెరలను
వెలువం బ్రసరించె శరత్పెన్నెలం బోలెన్" (3-32)

తెల్లచీర మాటున గల దేవదేవి విప్రనారాయణుల ఆకారములు అక్కడనే నిల్చి వెలిగెడి దీపపుకాంతిలో శరత్పెన్నెలలో వలె బయటికి ప్రసరించినవి.

అనంతర పద్యమున కవి ప్రయుక్తమైన మనోజ్ఞ యుపమ కూడ శృంగార రసోద్దీప్తికి ఉపకరించుట గమనించగలము. (3-33).

కొన్ని ప్రకృతి దృశ్యములను (2-148) ఉపమాలంకారము ద్వారా రమ్యముగా వర్ణించినాడు కవి. పూర్వము "ఉపమా కాళిదాసస్య" అని కాళిదాసుని ఉపమ

లంకార రచనలో సిద్ధహస్తులుగా విమర్శకులు వివరించిరి. తమ్మయ్య కూడ చిన్న చిన్న పద్యములలో ఉపమాలంకారములను చక్కని చిక్కని భావములతో హృదయంగమముగా పోషించినాడు.

ఉపమాలంకారముతో పాటు ఇతర అలంకారములను కూడ సమర్థవంతముగా నిర్వహించినాడు తమ్మయ్య.

రూపకము :

రూపకాలంకారము ద్వారా దేవదేవి రూపమును చక్కగ చిత్రించినాడు కవి. ఇది ఆమె సౌందర్యరాశి యని పాఠకుల హృదయములలో ముద్రించబడును. రూపసౌందర్యమును వర్ణించుటలో రూపకాలంకారము నెన్నుకొనుటలో కవికి గల రచనాపాటవము వెల్లడి యగుచున్నది.

"పచ్చవిల్కానితో వగ్గి వచ్చి రంగ
భూవసతి నున్న రతిదేవి దేవదేవి" (1-102)

ఇచ్చట దేవదేవికి రతిదేవికి అభేదము చెప్పబడినది. వేశ్యలకు సౌందర్యమే ప్రధానము. కనుకనే కవి అట్లు వర్ణించినాడు.

మధురవాణియందు సంగీత, నాట్య కళలు కలవనియు, సౌందర్యవంతురాలనియు చెప్పునపుడు (1-101) ను రూపకమునే గ్రహించుటలో కూడ కవియొక్క అలంకారిక రచనా సామర్థ్యము వెల్లడి యగుచున్నది.

ఉత్ప్రేక్ష :

ప్రాకృతికమైన విషయము కథాంశముతో ముడివడునట్లు ఉత్ప్రేక్షించుట తమ్మయ్య విశిష్టత.

తే. "అంబరారణ్యమునఁ బ్రవృద్ధంబులైన
ఘోర తిమిర తమాల భూమీరుహముల
దట్టముగ నల్లుకొని పూచినట్టి మొల్ల
విరుల నాఁ బొల్చెఁ దార లయ్యెడల యందు" (2-84)

చీకటి పడినపుడు ఆకాశమునందు నక్షత్రము ఉదయించి ప్రకాశించుట విధి క్రమము. తమాల వృక్షములు దట్టముగా నుండును. అందుచే వానిమధ్య చీకటియే గాని వెలుగు ఉండదు. కాని పూవులు మాత్రము పైకి కన్పించునట్లు వికసించును. ఇది ప్రకృతి సిద్ధమైన విషయము. ఈ రెంటిని కలిపి ఒక మధురమైన భావన కలిగించుచున్నాడు కవి. ఎప్పటికైనను అజ్ఞానమనే చీకటిని అణగద్రొక్కి జ్ఞానమనే వెలుగు బయల్పడునను భావము స్ఫురించుచున్నది. దేవదేవి మోహపు మాటలకు విప్రు డామెకు వశుడయినను, శ్రీరంగనాథు దీవనిలోని అజ్ఞానాంధకారమును తొలగించి ఉద్ధరించునను భవిష్యత్కథ కూడ స్ఫురింప జేయబడుచున్నది.

స్వభావోక్తి :

స్వభావోక్తిని ఎక్కువగా సీసపద్యములలో వర్ణించుట తిమ్మయ్య విశిష్టతగా కానవచ్చుచున్నది. మధురవాణి సంగీత, నాట్యప్రదర్శనను (1-118) సీసమునందే వర్ణించినాడు. వేశ్యమాత రూపవర్ణనను సీసమునందే (4-80) వర్ణించినాడు కవి.

కాని అక్కడక్కడ యితర వృత్తములలో కూడ స్వభావోక్త్యలంకారమును పోషించినాడు తిమ్మయ్య. రాజాస్థానములో సంగీత ప్రదర్శనకు సంసిద్ధురాలైన మధురవాణి రూపవర్ణన స్వభావోక్తిలో హృద్యముగా వర్ణించినాడు కవి.

చ. "నవరవి పీఠిఁ గైకొని భుజంబున నొందొక కాయయు న్నిజాం
క వసతినొక్క కాయయుఁ దగం బొనగించిన రెంటి సందునం
గువలయి వక్రనేత్ర కుచకుంభము పొల్పు ధృతోత్తరీయమై
గనిపెన తోడి కాయగమకంబునఁ దత్ప్రదృశోజ్జ్వలాకృతిన్" (1-117)

ఇందు వీణవాయించుటకు సంసిద్ధురాలయిన మధురవాణి మధురాకృతిని తమల ముందు సాక్షాత్కరించునట్లు చిత్రించినాడు కవి. ఒక వీణావిద్వాంసురాలి రూపము మన హృదయములందు ముద్రించబడునట్లు యున్నది ఈ వర్ణన. వీణ నేవిధముగా ధరించి కూర్చొనవలయునో విదితమగునట్లు వర్ణించినాడు కవి.

అర్థాంతరన్యాసాలంకారము :

అర్థాంతరన్యాసమును అర్థవంతముగాపే పోషించినారు తమ్మయ్య. విషయ వివరణకు తగు వృత్తమును కూడ గ్రహించినారు కవి.

మ. "తతి నూర్లేబదు లెవ్వరు స్తవము చేతంగల్గి వర్తించు పు
ణ్య తపశ్శాలికిఁ గాక విర్ధనునకు న్నాకేల సిద్ధించు వా
సతి సంపర్కమ వక్రవిక్రమ విరాజద్రాజ దోర్దండ మం
డిత సామ్రాజ్య వధూటి చేరఁ జనునే విర్భాగ్య దామోదరున్" (3-118)

ఇందు వేశ్యా స్వభావము స్పష్టపరచబడినది. ఇందు వేశ్య ధనమునే వరించును గాని దారిద్ర్యమును దరి చేరనివ్వదను భావము బోధపడుచున్నది.

2. శబ్దాలంకారములు :

ఒక్కసారి కావ్యమును చదువగనే హృదయమున కాహ్లాదము నిచ్చునవి శబ్దాలంకారములే. అలంకారికుల విభజన ప్రకారము అనుప్రాసాదులు శబ్ద లంకారములు.

ఛేకానుప్రాసము :

సీ. "రమణీయ తేజోవిరాజులు రాజులు
పటు పరాక్రమ సముద్భటులు భటులు
నిజ బలాధరిత దిగ్గజములు గజములు
హరిణ వేగ తిరస్కృ హరులు హరులు
వివిధ క్రతుప్రీత విబుధులు విబుధులు
కవితాభిమత మరుత్కవులు కవులు
రతిరాజ కంఠహార మణులు మణులు
వర ధర్మవర్తకుల్ వర్తకులును" (1-48

ఇందు 'రాజులు - రాజులు', 'ఉద్భటులు - భటులు', దిగ్గజములు - గజములు', 'హరులు - హరులు', 'విబుధులు - విబుధులు', 'కవులు - కవులు'

'వర్తకుల - వర్తకుల', అను పదములలో రెండేసి హల్లులు వ్యవధాన రహితముగా వచ్చినవి. ఇందువలన పద్యమునకు మిక్కిలి సొగసు కలిగినది. వాని వాని ధర్మములను చక్కగా వ్యక్తము చేసినాడు కవి. అనగా రాజుల తేజస్సు, భటుల పరాక్రమము, గజముల బలాధిక్యత, హరుల వేగము, కవుల కవితాశక్తి, విబుధుల క్రతుప్రీతి, వర్తకుల ధర్మవర్తనము స్పష్టమయినది.

యమకము !

సమానమైన వర్ణముల యొక్క జంటనుగాని, సమూహమునుగాని ఆవృత్తి చేయుట యమకము.

ఉ. "తమ్మనయందుఁ బ్రోచుటకు ధారుణి బంధులు బంధు పారిజా
తమ్మన రామశక్తిఁ గని తార్కికులెల్లను వీనిదారిఁ జి
త్తమ్మనఁ జూపులం దనిసి ధార్మికులీతని దెంత మంచి వృ
త్తమ్మన నా గిరిప్రభుని తమ్మన మించె మదంచితస్థితిన్" (పీఠిక 22)

'తమ్మన' అను శబ్దములో నున్న హల్లులు పలుమార్లావృత్తి యయినవి. అర్థ భేదమును కలిగియున్నవి. ఈ విధముగా తమ్మనను వర్ణించుచు 'తమ్మన' శబ్దమును పలుమార్లు ప్రయోగించుటతో నాతని విశిష్టత ద్విగుణీకృత మయినది.

పాదయమకము :

ఇది యమకములోని భేదము ఇది పలువిధములుగా నుండును. కాని మన కావ్యమునందు సందష్టయమకమను భేదము మాత్రమే ప్రయోగించబడినది.

రెండు, నాలుగు పాదములు తుల్యములయిన సందష్టయమక మగును.

తే. "అనిశ మాచార్యసేవ గల్గిన జనులకు
దేవ భూదేవ తీర్థ సంసేవలేల
అనిశ మాచార్యసేవ గల్గని జనులకు
దేవ భూదేవ తీర్థ సంసేవలేల"

పై పద్యము నందు రెండు, నాలుగు పాదములు సమానము. కనుక ఇది సందష్ట యమకము. ఇందు ఆచార్యసేవా ప్రాశస్త్యము అన్వయ వ్యతిరేకముతో నిర్ధారింపబడినది. ఇటువంటిదానినే సరస్వతీ కంఠాభరణ కర్తకూడ చెప్పినాడు.

"కౌముదీ యది కంఠస్థా
వృథా భాష్యే పరిశ్రమః
కౌముదీ యద్యకంఠస్థా
వృథా భాష్యే పరిశ్రమః"

ఇందు రెండు విధములుగా భాష్యపరిశ్రమ పై యర్థమును కవి సాధించు చున్నాడు. మొదటిది. ప్రత్యక్ష ముఖము. రెండవది వ్యతిరేక ముఖము. అన్వయ వ్యతిరేక ముఖముల సమన్వయము కుదిరినగాని న్యాయసిద్ధాంతము కాదనుటకు వీలులేదు కదా: కావుననే పై పద్యమునందు తమ్మయ్య అట్లు చెప్పినాడు.

ఇంకనూ కొన్ని పద్యములలో నక్కడక్కడ మధ్యభాగములలోను కొన్ని పాదములలోను (1-17), యమకము రచింపబడినది. "భూసురపుర మొకట వెలయు భూసురపురమై" (1-52) అను దానిలో పదము విరుపులో యమకము కన్పించును. ఇదే విధముగా యమకమును పోతన 'కొమ్మ' శబ్దముచే సాధించినట్లు తమ్మయ్య కూడ సాధించినాడు (2-87).

వృత్త్యనుప్రాస :

ఒకే హల్లు పలుమార్లావృత్తి యైన వృత్త్యనుప్రాసాలంకార మగును.

"అక్షీణ కరుణా కటాక్ష వీక్షణ రమారక్షితాపాంగ ...." (3-133)

ఇందు 'క్ష' కారము పలుమార్లావృత్తియై వీనులవిందు గొల్పినది.

శబ్దాలంకారములు కూడ రసస్ఫోరకముగానే పోషించబడి హృదయాహ్లాద మొనర్చినవి.

## సంసృష్టి :

[1] లోకమున భిన్న భిన్నములయిన భూషణముల సంయోగమున నూతన సౌందర్యము ప్రభవించు విధమునఁ గావ్యములందు పృథక్సౌందర్య హేతువులగు రూపకాద్యలంకారములు పరస్పరమును సంయుక్తములై సౌందర్యాతిశయమును కలిగించును. ఇట్టి కలయికయే సంసృష్టి అనబడును. ఈ సంసృష్టి కేవల శబ్దాలంకార సంసృష్టి, కేవల అర్థాలంకార సంసృష్టి, ఉభయాలంకార సంసృష్టి అని మూడు విధములు.

తిమ్మయ్య తన కావ్యమునందు అర్థాలంకార సంసృష్టియు, ఉభయాలంకార సంసృష్టియు పోషించినారు.

చ. అనిమిషమండలీ విరచితాభ్రధునీ సలిలాభిషేచనం
బున విమలాంగుఁడౌ నృహరి పోల్కి సుధాకిరణుం డనంతరం
బునఁ దెలుపొందె తత్పలిల పూరము రోదసిఁ బిక్కటిల్లెనో
యన బలితంపు వెన్నెలలఖాండ విభాగము నిండె నత్తరిన్ (2-44)

ఇందు పూర్వార్థమునందు ఉపమాలంకారము కలదు. ఉత్తరార్థమునందు ఉత్ప్రేక్ష కలదు. ఈ విధముగా నిది అర్థాలంకార సంసృష్టి యయినది. ఈ రెండు అలంకారములును ఒకే విషయమును వివరించుట కొరకే పోషింపబడినవి. చోళరాజాస్థానములో నాట్యము చేయుచున్న దేవదేవిని వర్ణించునపుడు ఒకే పద్యమునందు స్వభావోక్తి యను నర్థాలంకారమును, యమకమను శబ్దాలంకారమును కలవు. కనుక ఇది ఉభయాలంకార సంసృష్టి.

## 7. ఛందస్సౌందర్యము :

"సృష్టిలోని సర్వభాషా కవిత్వములును ఛందస్సునందే యున్నవి. ఛందస్సును వదలి కవిత్వము లేదు. ఛందస్సు యొక్క రూపము వర్తనము. స్థూలరూపము పద్యము"[2]. అట్టి పద్యము లన్నియును వృత్తాది ఛందస్సులలో నుండును. ఈ

---

1. "కావ్యాలంకార సంగ్రహము" వ్యాఖ్య సన్నిధానము సూర్యనారాయణ పుటలు 700, 701.
2. "తిక్కన కావ్యశిల్పము" కేతవరపు వేంకట రామకోటిశాస్త్రి, పుట 605.

వృత్తములను తగుసమయములలో తగువిధముగా వాడుటలోనే కవి ప్రతిభ బయల్పడును. ఇది వస్తువర్ణనలోను, విషయ వివరణలోను కన్పించును.

దేహళి సుగంధకలితము వైజయంతీమాల. ఆర్ద్ర కాంతిని శ్రీ మహావిష్ణువు ధరించును. ఆ మాలను ఉత్పలమాలలో వర్ణించుటలో ఎంతయో హృద్యముగా నున్నది (1-69).

ఏనుగు గంభీరత్వమునకు గుర్తు. చోళరాజును మత్తేభములోనే వర్ణించినాడు కవి (1-116). ఈ వృత్తములో నల్లు రాజును వర్ణించుటచే రాజుయొక్క గాంభీర్యము వ్యక్తమయినది. పద్యమంతయు నేక సమాసములో నిమిడినది. అతని పరిపాలనాదక్షత, ధైర్యస్థైర్యములు చక్కగ వివరించబడినవి. నిశితదృష్టి స్పష్టమయినది. ఈ వృత్తము నిచ్చట ఉపయోగించుట ద్వారా రాజఠీవి మనోజ్ఞముగా వ్యక్తమయినది.

నదులను స్త్రీగా భావించుట అనాదిగా వచ్చు సంప్రదాయము. మహిళలు మందయానలే కదా! అట్లే కావేరినది కూడ మందాకినియే. ఈ నది వర్ణనలో మత్తేభవృత్తము స్వీకరించుట కవి పాండిత్య ప్రకర్షను వెలువరించుచున్నది.

మ. వియదధ్వన్య సుత ప్రభూతమహిమన్ విఖ్యాతయై తత్పురో
దయ పార్శ్వాంబుల నప్రయత్న పరిఖా భావంబునం బొల్చు న
క్షయ పుణ్యాకరవారి వారి విధికిన్ గారాపు దేవేరి వా
గ్ధయితాద్రీంద్ర కుమారి కుంభభవ సాక్షాద్భూరి కావేరి నాన్ (1-61)

ఈ మత్తేభ వృత్తములో కావేరిని వర్ణించుటచే దానియొక్క గంభీరత్వము నిండుదనము స్పష్టమయినవి.

ఏ యే విషయములను ఏ యే వృత్తములలో వర్ణించినచో కావ్యమునకు శోభ కల్గునో ఆ యా విషయములలో ఆ యా వృత్తములను వాడిన ఘనత దక్కించుకున్నాడు. తిమ్మయ్య.

## 3. జాతివార్తా చమత్కృతులు :

మహాకవుల కావ్యములలో శబ్దమునకు తగిన అర్థము, అర్థమునకు తగిన శబ్దము కుదురుకొనుచుండును. తిమ్మయ్య కవి కావ్యపీఠికలో తనకు కవిత నొసంగుమని సూత్రవతీశుని ప్రార్థించినాడు (1-3). కవిత్వమునకు శబ్దార్థములు శరీరము. అనగా సుశబ్దార్థముల నొసగుమని సూత్రవతీశుని ప్రార్థించినాడు కవి. కాళిదాసు జగత్తునకు మాతాపితరులగు పార్వతీ పరమేశ్వరులను వాగర్థముల వంటి వారని స్తుతించెను.[1] అనగా కావ్య ప్రపంచమునకు శబ్దార్థములే మాతాపితరులని కాళిదాసు భావము.

రమణీయమగు శబ్దములచే రమణీయమగు నర్థము ఉపపన్నమగును. శబ్దము కావ్యశరీరము. కావ్యశరీరము రమణీయమగుచో దానిలో అంతర్నిహితమై తత్ప్రతిపాదిత కావ్యార్థము కూడ రమణీయము కాగలదు. సుశబ్దములను వాడి వినూత్నార్థమును రమణీయముగా సాధించుట శబ్దహృదయజ్ఞత్వ లక్షణము. సుశబ్దము లనగా వ్యాకరణ శుద్ధములైన మాటలేగాక చెవికింపైన మాటలుగూడ. ఈ శబ్దహృదయజ్ఞత్వము నన్నయ వాడిన 'అక్షరరమ్యత'ను స్ఫురించు మాట. అక్షరరమ్యత యనగా అక్షరములను అందముగా చెక్కుట అనికాదు. అక్షరములను పదములుగా కూర్చుటలోను, పదములను సమాసములుగా గ్రథించుటలోను రమణీయతను సాధించుట. కవి శబ్దములపైననే మనస్సు పెట్టిన అర్థము పక్కమార్గము పట్టుట కవకాశముకలదు. "కావ్యములలో రమణీయములును రమ్యములును అగు అర్థములు రమణీయార్థములును రమ్యార్థములునునై సహృదయుల నాదరించి యానందింప దగినవగును. ఇట్టి రమ్యార్థము అక్షరాశ్రితమగుచో అది 'అక్షరరమ్యత' యగును.[2]

తిమ్మయ్య కావ్యపీఠికలో సుకవులను పొగడుచూ ఇట్లు పలికినాడు.

"జాతుల వార్తల నుపమల
రీతుల బదబంధముల ధరిత్రీతల వి
ఖ్యాతిగ గృతులొనరించు సు
రాతన నూతన కవీశ్వరావళి గొలుతున్" (పీఠిక 12)

---

1. "రఘువంశము" కాళిదాసు, 1-1.
2. "నన్నయ కవిత్వము - అక్షరరమ్యత" వి.వి.యల్. నరసింహారావు, పుట 115

ఇందు చెప్పబడిన కవిత్వ లక్షణములు సుకవి స్తుతిగా చెప్పినప్పటికిని అ: తన కవిత్వమునందు కలవనియే తమ్మయ్య అభిప్రాయము.

'జాతి' అను పదమును గూర్చి పలువురు పలువిధములుగా వివరించిరి 'కావ్యాలంకార సంగ్రహము' నందు రామరాజ భూషణుడు 'జాతి'ని యీ విధముగ వివరించినాడు.

"సహృదయ హృదయంగమమై
మహిమున్నది యున్న యట మాటల చేటల్
బహుళంబులుగాఁ జెప్పిన
మహితోక్తి జాతియయ్యె మహినెల్లన్నన్"

ఇది స్వభావోక్తికి దగ్గఱగా నున్నది.

వేమకూర వేంకటకవి కవితాగుణములను గూర్చి చెప్పుచూ ఆరుద్ర "ఆనాటి జాతికి ఈనాటి 'జోక్' అని అర్థము చెప్పవచ్చు"[1] అనినాడు. వేదము వేంకటరాయ శాస్త్రి విజయవిలాసమునకు వ్యాఖ్య వ్రాయుచు "జాతి అనే మాటకు స్వభావము: అనియు, బులుసు వెంకటరమణయ్య ,ముకురటీక,లో జాతి అంటే స్వభావోక్తి అని వ్రాసినట్లును ఆరుద్ర పేర్కొనినాడు[2].

జాతి అను మాటకు హాస్యమను నర్థము గ్రహించుట సమంజసముగ నుండును. ఈ హాస్యము శబ్దసంయోజనము వలననే కలుగును.

'వార్త' అను పదము విషయమను నర్థము బోధించును. ఈ యర్థమునే శాపి ధర్మారావు తన మాటలలో ఇట్లు పలికినాడు. "వార్త అనగా వర్తిస్తున్న విషయంగాని, కథావస్తువుగాని కంటికి కట్టినట్టు – హృదయానికి హత్తినట్టు –

1. "సమగ్ర ఆంధ్రసాహిత్యం" (10 వ భాగము), ఆరుద్ర, పుట 100.

2. పైది. పుటలు 99, 100.

అనుకరణమయిన దేశకాలాది వాతావరణంతో — వాస్తవమా అనిపించేలాగ రచించడం అవసరము. సూక్ష్మంగా చెప్పాలంటే కథా కథన నైపుణ్య మనవచ్చును"[1] ఆరుద్ర "వార్త అంటే సామెత" అని పల్కినాడు[2].

పైన వివరించిన రెండు గుణములలో 'జాతి' అనునది శబ్దసౌందర్యము వలన యేర్పడినదే. వార్త కవి ప్రతిభకు సంబంధించినది. పై శ్లోకమునందు పేర్కొనిన "పదబంధము" అనగా పదముల కూర్పు అని యర్థము చెప్పవచ్చును. చక్కని పదముల కూర్పు హృదయాహ్లాదము నిచ్చును. ఏ శబ్దమును కూర్చిన రమణీయముగా నుండునో ఆలోచించి కూర్చుటయే పదబంధమగును. దీనివలన శ్రోత హృదయానందమును పొందును.

ఈ కావ్యమునందు విరుపులలో మెఱుపు మెరపినట్లుగా శబ్దగత చమత్కారము తొంగిచూచినది. నవనవోన్మేషశాలిని యైన ప్రజ్ఞను ప్రకటింప జేయునది చమత్కారమే. రసజ్ఞులచే 'ఓహో' అని మెప్పును బడయగలిగినది చమత్కారమే. 'జాతి' అను కవితాలక్షణము దీనికి దగ్గరగానుండును. ఇట్టి చమత్కారము దేవదేవీ మధురవాణుల సంభాషణలలో కన్పించును.

తాను నమస్కరించినను దీవించక మిన్నకుండగా పోయిన విప్రనారాయణుని దేవదేవి "కూలి కెవ్వరిటు సేయంబంచిరో యీ యపస్మార భ్రాంతి మదాత్ము శీలమనుచున్ సమ్యగ్వచో వైఖరిన్" (2-22) అని నిందించినది. దీనిలోని 'అపస్మార' పదమును విరిచినచో చమత్కారము కలదు. ఇచ్చట దేవదేవి అభిప్రాయము 'అపస్మారుడు' అనగా స్పృహలేనివాడని అర్థము.

దానికి మధురవాణి ప్రత్యుత్తర మిట్లు పలికినది.

"స్మారభ్రాంతి మదంబు లేదితని కెంచన్ ధాత్రిఁ గాఁగా నప
స్మార భ్రాంతి మదాత్ముఁ డంచుఁ బలికె న్సమ్యగ్వచో వైఖరిన్" (2-24)

---

1. "విజయవిలాసము" (హృదయోల్లాస వ్యాఖ్య) తాపీ ధర్మారావు, పుట 60.
2. "సమగ్ర ఆంధ్రసాహిత్యం" (10 వ భాగం) పుట 100.

ఇందు గల అర్థము ఇట్లు చెప్పుకొనవచ్చును.

అప = మరొక

స్మారభ్రాంతిమత్ = మన్మథునను భ్రాంతికలిగించు నటువంటి

ఆత్ముడు = శరీరము కలవాడు

దేవదేవి మాటలలో "అపస్మార భ్రాంతిమదాత్ముడు" అను శబ్దమునకు "మతిలేని వాడను భ్రాంతిని కలిగించుచున్నాడు" అను భావము వెల్లడియగును. దానినే మధుర వాణి "మరొక మన్మథుడను భ్రాంతిని కలిగించుచున్న వాడ"ను నర్థము వచ్చునట్లుగా చమత్కరించినది. ఇదియేగాక అచ్చటచ్చట చమత్కార పదప్రయోగములు చక్కని హాస్యరసము నుద్దీపింప జేసినవి.

శ్రవణ సుభగములైన శబ్దముల ప్రయోగమును కూడ పదబంధ మనవచ్చును. భావానుకూలమగు పదములను ప్రయోగించుట ద్వారా వీనులవిందు గొల్పినాడు తమ్మయ్య.

ఉ. కిఱ్ఱున నొండొకళ్ళు తమకే తమకే పిలుపంచుఁ బైపయిన్
గొఱ్ఱెలు పాడిపైరములు కోకలు రూకలు ముందు ముందుగా
వఱ్ఱుగ విచ్చి వచ్చి తలవాకిటఁ గాతురు రేతిరిం బగల్
గుఱ్ఱవయస్సు మల్లరపుఁ గోడెలు సైరిక రాట్కుమారకుల్ (2-72)

దేవదేవి తన పొందు కొరకు విటులు ఏ విధముగా పోటీపడుదురో స్వయముగా విప్రనారాయణునికి వివరించినది. ఇందు 'కిఱ్ఱున' అను శబ్దము వారి పాదరక్షల ధ్వనికి అనుకరణ. విటులు దేవదేవి సౌందర్యమునకు ముగ్ధులై ఆమె అనుగ్రహమును పొందుటయే మహాభాగ్యముగా భావించుచుండిరి. రాత్రింబవళ్ళు దానికొరకు పడిగాపులు కాచుకొని యుండిరట. ఆమె పిలుపే మహాప్రసాదముగా భావించి తమకు గల గొఱ్ఱెలు, పాడిపైరములు మొదలగు సమస్తమును ఆమెకు సమర్పించుటకై ధనములు దాచికొనుచు, అహమహమికతో తీసికొని పోవుచుండిరి. దీనివలన పఠితృ శ్రోతృ హృదయములందు ఆసక్తి పెంపొందును. దీనికి కారణము ప్రయోగించిన పదములే. మరియు పఠితల హృదయములలో నొక శృంగార మూర్తిని సాక్షాత్కరింప జేసినాడు తమ్మయ్య.

విషయమును తెలియజేయుటలో సరళమైన పదములను ఎల్లరకు అర్థమగు నట్లుగా శ్రవణసుభగత్వముగా నుండునట్లు రచన చేసినాడు కవి.

ఉ. ఒక్కని విల్వనంపి మఱియొక్కని చేతఁ బసిండిఁబట్టి వే
ఱొక్కని యింటికేఁగుచు మఱొక్కని నావకుఁజిక్కి నొక్కచోఁ
బొక్కిలి దార్చి కూడు శ్రమఁబొంది విటుల్దెలియంగ లేరుగా
కెక్కడి సత్య మేరవం బెక్కడి నేమము వారకాంతకున్ (2-77)

ఇందు దేవదేవి విప్రనారాయణునికి వేశ్యావర్తనమును గూర్చి తెలియ జేసినది. ఇందలి పదములన్నియు సరళమైనవి. నిత్యవ్యవహారములో వాడుకలో నున్న పదములే. సామాన్యునికి కూడ ఒక్కసారి విన్నంతనే భావము బోధ పడును. శ్రోతకు అర్థమగు శబ్దమును ప్రయోగించినప్పుడే కవిభావమును శ్రోత గ్రహించుట కవకాశము గలదు. కనుకనే వి. వి. యల్. నరసింహారావు "శబ్దము శ్రుతిగోచర మయినప్పుడు శ్రోతృ సంస్కారము ననుసరించి అర్థవ్యక్తి భాసించును. అర్థవ్యక్తికి పట్టుకాలము యొక్క పరిమితియు శ్రోతృ సంస్కారము ననుస రించి యుండును"[1] అని పలికినాడు.

తిమ్మయ్య పద్యములలో ఏ పాదమునకు ఆ పాదము తెగిపోవు చుండును. పాదములే గాక ఆయా పాదములలోని భావము కూడ తరువాత పాదము యొక్క భావము నాశ్రయింపక సంపూర్ణ మగుచుండును. వృత్తములలో నాలుగు పాదములు నాలుగు వాక్యములుగా మారును. కొన్ని వృత్తములలో ప్రతి పాదమున రెండు వాక్యము లుండును. కొన్నిచోట్ల కొన్ని పదములు కుప్పలు పోసినట్లున్నను రమణీయమైన పద్య నిర్మాణము లగుచుండును. ఇట్టి వింతలన్నియును ఈ కవికి గల శబ్దాధికారమును వెల్లడించును.

ఉ. మేఁకలు మాంసముం జనుదు మెత్తని యన్నము గట్టి పెర్వులున్
బూరెలు గిన్నము ల్కపురము న్మృగనాభియుఁ గాక వేశ్యకున్
మేకలు పూతలన్నవి గణింపగ నందులె తారుమందులై
చేతలు కూచిమారములు చేయుదు రింతియ కాక దుర్విటుల్ (2-78)

1. "నన్నయ్య కవిత్వము - అక్షరరమ్యత" పుట 122.

ఇందు వేశ్యలు ఏ యే వస్తువుల ప్రతీకరములో వేశ్యయగు దేవదేవి నోటనే పలికించినాడు కవి. ఇందు పదములు కుప్పలుగా మున్నట్లు కన్పించినను చెవికింపును కలిగించుచున్నవి.

ఇదే సన్నివేశములో వేశ్యమాత స్వభావమును వర్ణించు మరొక పద్యము పరిశీలింపదగినది కలదు.

ఉ. ఈవిట రమ్ము పొమ్మనుటయే గుణతింతియ కాక మాకు నీ
యీవు లదేమిగుర్తు విడెమె వదిలచ్చలు వద్దటంటి మా
దేవర చిత్తవృత్తి యొకతీరయి యుండ దదేమటంచు మి
థ్యా వినయోక్తుల న్విటుల యర్థము లొల్తురు వారకామినుల్ (2-88)

ఇందు ఏ పాదమునకు ఆ పాదమే సంపూర్ణవాక్యముగా భాసించినవి. వృత్తములలో కన్నను సీసపద్యము నందు నాలుగు పాదములును నాలుగు సంపూర్ణ వాక్యములుగా భాసించుట కవి యొక్క ప్రతిభగా కన్పించును.

వేశ్యమాత స్వభావమును వర్ణించు మరొక సీసములో ఏ పాదమునకు ఆ పాదమే సంపూర్ణవాక్యముగా నుండును (2-75).

“మాఁపుపైఁ గురులు క్రొమ్ముడి వేయు నొకవేళ
నొకవేళఁ జెంపకొప్పొరగదిద్దు” (2-184)

“అకాంక్ష చెప్పవేయక చూచునవిశంబుఁ
దలఁపు చేతనె తృప్తిఁగొలుపు మదికి” (2-188)

అను పద్యములలో నొక్కొక్క పాదమునందు రెండేసి వాక్యములు కలవు. ఈ విధమగు పదముల కూర్పు కవి యొక్క కవిత్వ పటుత్వమును, వ్యాకరణ నిర్మాణదక్షతను వెల్లడించును.

ఈ కవి కొన్ని సమయములలో పదములను తూచితూచి ప్రయోగించు చుండును. దాదాపుగా ఆ పద్యములో వర్ణించిన భావమంతయు ఆ ఒక్క పదము లోనే ఇమిడియుండును. ఆ పదము లేనిచో పద్య భావమంతయు చిందరవందర

యగును ఆ పదము యొక్క స్థానమునందు మరొక పదమును ప్రయోగించినను అదేగతి పద్యమునకు పట్టును. బహుశ దానినే పదబంధ మనవచ్చును.

దేవదేవి విప్రునకు వేశ్యావర్తనములను వివరించుచూ "ఇనుప పాతర యూబోలియేల" (2-67) అని పల్కినది. దీనివలన వారి ప్రవర్తనము అనంతములని వివరించబడినది. విప్రనారాయణుని వశపర్చుకొనుటకై దేవదేవి ఏ విధముగా అతనిని అనుసరించినదో ఒక్క మాటలో వ్యక్తముచేసినాడు కవి. "పూవిలుకాని ప్రయోగ భూతమై" (2-188) అను దానివలన కేవలమాతని చెడగొట్టుటయే ఆమె ధ్యేయమని విశదమగుచున్నది.

వశమయిన విప్రనారాయణుని తన గృహమునకు చేర్చవలెనను దేవదేవిలోని ఆత్రుత చక్కని పదములో స్పష్టపరుప బడినది.

"నా పరిచర్యఁ జేసెదు దినంబును దాసరి దాసరీతి నే
నీ పరిపాటిఁ దార్చునగు నింటికి పిడిఁ దటాల్న .... " (3-58)

ఇచ్చట 'తటాల్న' అను పదము ద్వారా దేవదేవి మనస్సు ఎంత తొందర పడుచున్నదో వ్యక్తమగుచున్నది. ఈ 'తటాల్న' శబ్దము యొక్క ప్రథమ రూపము 'తటాలున' అయియుండవచ్చును. అందువలననే ముందుగా 'తటాలున' (2-91) అని ప్రయోగించబడినది. ఈ శబ్దమునకు సమానార్థకముగనే 'తటుకున' (3-78) అను శబ్దము ప్రయోగింపబడినది.

తృతీయాశ్వాసమునందు నిర్ధనులైన విటులను వేశ్యమాత "చో చ్చో" అని తోలునట (3-99). వేశ్యమాతకు ధనవంతుడే గుణవంతుడు, ధనరహితుడు గుణరహితుడు. అతడామెకు ధనము నిచ్చినంతకాలము కూతుతో పొందు కూడనిచ్చును. లేనియెడల పశువును తోలినట్లు బయటకు తోలును. ఈ భావమంతయు "చొచ్చో" అను పదము ద్వారా స్పష్టమగును. ఈ పదమును తొలగించి అదే అర్థమునిచ్చు వేరొక పదము నుంచినను ఆ భావము రాదు.

అనంత విధముల ఆలోచించుటకు వీలగు మహార్థస్ఫురణమును కలిగించి రసానుకూలమైన శబ్దములను ప్రయోగించుట, శబ్దముల కూర్పులో సాధింపదగు

రహస్యము. పై ఉదాహరణములందు తమ్మయ్య కవి శబ్దప్రయోగము పరిశీలింప బడినది. ఎంతటి విషయమునైనను లలితపదములతో భాసింపచేయుట, ఆ పదముల కూర్పు వలన కలుగు శ్రావ్యతాగుణముచే సహృదయులకు వినోదమును కలిగించుట, పద్యము చదివినపుడు శ్రవణ మాధుర్యమును కలిగించుట అనునవి తమ్మయ్య శబ్దసౌందర్యము వలన సాధించిన గుణములు.

## 9. శాస్త్రపాండిత్యము :

కవికి భాషాపాండిత్యమే కాక శాస్త్రపాండిత్యము కూడ అవసరము. బహు శాస్త్రములు సమన్వయించబడిన కవితకు అధిక గౌరవము కలుగును. కావ్యము ఉపదేశప్రధానము. ఇట్టి ఉపదేశప్రధానమయిన కావ్యమునందు కవి తన అనుభవము లోనున్న విషయములను కూడ గ్రథించవచ్చును. ఇట్టివే ఈ కవి వర్ణించిన సంగీత నాట్యశాస్త్ర విషయములు. వీనితోపాటు కామశాస్త్ర, న్యాయశాస్త్ర విషయములను కూడ కావ్యమునందు కూర్చినాడు తమ్మయ్య.

### నాట్యశాస్త్రము :

చోళభూపుని ఆస్థానములో దేవదేవి యొనర్చిన నాట్యవర్ణన తమ్మయ్యకు గల నాట్యశాస్త్ర పాండిత్యము ప్రకటించుచున్నది. ఇందు రెండు సీసపద్యములలో వివిధ నాట్యభంగిమలను, అభినయ విధములను చక్కగా వివరించినాడు కవి. ఒక పద్యమునందు నాగస్వరాదులను అభినయించు నపుడు చేసిన హస్తవిన్యాసములను వర్ణించినాడు కవి (1-128). మరొక పద్యములో భావాభినయమును నిర్వహించిన విధము వర్ణించబడినది.

సీ. "సవ్య హస్తాంబర్ధ చంద్రాభినయముతోఁ
గౌసంటి కటితటిఁ గదియఁ జేర్చి
కొనగోళ్ళ నుదుటఁ గ్రిమ్మిన చెంతమట మాటి
మాటికిఁ దిగిచి వో మిటకొనుచుఁ

ఱవికట్టు విప్పఁ జుట్టను మన స్తన కాంతి
చల్లించి యురముపై వెల్లివిరియఁ
గోపమూర్తితమైన కొదమనాగము వోలె
వంత నిట్టూర్పు వందంద నిగుడ

తే. వలం వళితంబులైన కటాక్ష వీక్ష
ణాంచలంబులు యువధైర్య కంచుకములు
చించి చీకాకుపఱచి వినంచుఁ జేసె
రామ నర్తన కేళి విరామవేళ" (1-181)

ఇందు విరామవేళ కూడ వర్ణించబడినది. ఇందు నాట్యమొనర్చెడి స్త్రీ మూర్తిని మన కన్నులముందు సాక్షాత్కరింప జేసినాడు తమ్మయ్య. ఈ విధముగా వర్ణించి తన నాట్యశాస్త్ర వైదుష్యమును పాఠకుల కందించినాడు.

కామశాస్త్రము :

ఈ కావ్యమునందు కామశాస్త్ర సంబంధితమైన విషయములను వేశ్యయగు దేవదేవి చేత చెప్పించుట సమయోచితముగా నున్నది.

"దీపము లేని రతులెల్లఁ
లోపములవి చీకటింటిలో వెకిరింతల్" (3-18)

అంతేగాక దీపము రాగోద్దీపనమగునట. ఇంకనూ కామోద్దీపనమునకు తోడ్పడు వానిని చక్కగా వర్ణించినాడు.

"అదెదు కొమ్మ పదంబులఁ
బాడెదు కలకంఠ మోము భానజు కేళిం
గూడెదు సకియల చోటుల్
చూడక రహి పుష్పదంద్రు సుగుణుల మదికిన్" (3-28)

ఇందు నాట్య, కామశాస్త్ర విషయములను మేళవించి పలికినాడు కవి. ఇది సామాన్య మానవునకు కూడ సులభగ్రాహ్య మగునట్లుగా వివరించినాడు రచయిత.

తేలిక పదములతో శాస్త్రవిషయములను పామరులకు సైతము సుస్పష్టమగునటుల వివరించుటయే తమ్మయ్య ప్రత్యేకత.

లోకవ్యవహారము నందు గల విషయములను కూడ కావ్యమునందుఁ జొప్పించి పాఠకునకు లోకజ్ఞానము నందించుట తమ్మయ్య ధ్యేయముగా కన్పించు చున్నది. కొన్ని అసహ్యములను సహ్యములుగా గ్రహించుట లోకాచారము.

క. "మృగయా విహారవేళం
మృగదంశక వక్త్రములను మీనాంకాజిన్
మగువల వదనంబులు కుచ
లగు నుచ్ఛిష్టత్వ మంటదప్పనిపట్లన్" (౩-42)

ఇది లోకవ్యవహార సిద్ధము. వేటాడు సమయములో లేళ్ళు మొదలగు జంతువులను పట్టుకొనుటకు వేటకుక్కలను ప్రయోగింతురు. అవి వానిని నోట కరచుకొని తెచ్చి యజమాని కిచ్చును. దానిని ఆ యజమాని ఇంటికి తీసికొనివెళ్ళి భుజించును. కాని దానిని ఎంగిలిపడినదిగా భావింపడు. అదేవిధముగా ఆ న్యాయ మునే కావ్యమునకు సమన్వయించి చూపినాడు లోకజ్ఞుడైన తమ్మయ్య.

భార్యాభర్త లిరువురును సమభావముతో అన్యోన్యానురాగము కలిగి జీవించినచో ఆ జీవితము స్వర్గతుల్యము. అట్లుకానిచో నది నరకప్రాయము (౩-114). ఈ విషయమును కావ్యమునందు పొందుపరచి నీత్యుపదేశ మొనర్చి నాడు కవి.

**న్యాయశాస్త్రము :**

స్వర్ణాపహరణ నేరపు విచారణను ధర్మవిదుల సభకు నప్పగించుటలో తమ్మయ్య సమయస్ఫూర్తి ప్రకాశించినది (4-88). విప్రనారాయణుడు దోషియని ధర్మసభవారు నిర్ణయించిరి. వారు విప్రునకు విధింపవలసిన శిక్షనుగూర్చి ఇట్లు వివరించిరి.

ఆ. "ధనము గొనుట యొండెఁ దలగొఱుగుట యొండె
పాలయింబు వెడల నడుచుటొండెఁ
గాని చంపఁదగిన కార్యంబుఁ జేసినఁ
జంపఁదగదు విప్రజాతిఁ బతికి"

"విజ్ఞానేశ్వరుని వచనమున్నది" (4-112) అని పలికించుటలో కవికి గల న్యాయశాస్త్ర పాండిత్యము వెల్లడియగుచున్నది.

## 10. జాతీయములు – నానుడులు :

ఒక జాతి వారిచే ప్రయోగింపబడి ఆ వాడిన పదముల భావము ఆ జాతికే పరిమితమగుచో నది జాతీయమగును. లోకమునందు ప్రజల వాడుకలో నుండినవి నానుడులు.

| | |
|---|---|
| పోటక బ్రహ్మచర్యంబు | (2-19) |
| పింగళాజపంబు | (2-19) |
| పిల్లిశీలము | (2-19) |
| వరుల దేహములు లోపములే | (2-21) |
| వాగ్ధురాలు నేర్చిన కళాన | (2-95) |
| సహించునె కక్కిన కూడు క్రిష్టియన్ | (2-100) |
| చేదోడు వాదోడు | (2-108) |
| ఒడల్ దాచుకొనదు | (2-128) |
| పాదుచేసి | (2-136) |
| పిళ్ళకుండల్పునై | (2-139) |
| రిక్కరా దానవిబోడి | (3-9) |
| దేవుడావ | (4-38) |
| నరసింహమెత్తిన రీతిన్ | (4-58) |
| అలవకువా? | (4-95) |

ఇత్యాదులు

## 1. లోకోక్తులు - సామెతలు :

లోకులచే పలుకబడుచూ లోకమునందు ప్రసిద్ధమైనవి లోకోక్తులు. అనుభవజ్ఞులచే సిద్ధాంతీకరించబడినవి సామెతలు.

విద్దురవోయిన వాని కాళ్ళకున్ (2-10)
గంతలకు దగిన బొంతలు లేవె (2-101)
పాలు విఱిగితే పెరుగగునె (2-102)
తన మనసు పదిలమైన లంజె మందిరము వైనను
గోపురమండవగు (2-103)
సదాచారి యటంచె అప్పివదాకయునను మోవిజన
విశంబువములు (2-17)
చల్లకు వచ్చి ముంత దాచనేల (3-7)
మూత్రద్వారంబు పేరి ఘోరనరకంబు గాంక్షింతురే (3-13)
నొసలు బత్తుడును నోరు తోడేలు (3-18)
కాముకస్య కుతో లజ్జా (3-33)
పువ్వులమ్ము నంగడినె కట్టెలమ్మ జేసెను (3-72)
బ్రాహ్మణో న హంతవ్యః (3-88)
గోత్రాలు బిడ్డకుద్దేమెఱుగున్ (3-123)
వ్రతము చెడ్డ సుఖము దక్కదు (3-127)
పట్టె కంకటి నల్లి పట్టినట్లు (3-125)

ఇత్యాదులు

జాతీయములు, లోకోక్తులు సమకాలిక సహజ వ్యావహారిక భాషామర్యాదను, ప్రజాసామాన్య మానసాంతర్గత కాకువును తెలుపునట్టివి. లోకులు వాడు వ్యావహారిక పదములు కావ్యమున ఇమిడినపుడు కవిత్వమునకు గౌరవము కలుగును. కవి మాటలు లోకవ్యవహారము లోనికి వెళ్ళిన జనులు మాట్లాడు భాషకు విలువ హెచ్చును. కావున లోకుల మాటలను కవి, కవి మాటలను లోకులు గ్రహించుచునే యుండవలయును. అప్పుడే భాషకు జీవత్వమబ్బును. ఈ దృష్టితో కవులు తమ కావ్యములందు సమకాలీనమైన మాటలను, వాక్యములను వాడుచుందురు.

సురుచిర నామముకల్గి, ఆఖ్యానశైలీ విన్యాసము గల వస్త్వైక్యము కల్గి, కథోపస్కారములగు వర్ణనాదుల విడుచుకొని, రమ్యమగు శబ్ద సంస్కారమును పొంది అమిత శాస్త్రపాండిత్యము కల్గి, వీనుల విందుగొల్పు జాతీయములు, నానుడులతోను, కథోపయోగమగు లోకోక్తులు. సామెతలు సమయానుకూల సమన్వితాలంకార భూషితమై తమ్మయ్య రచనాశిల్ప మలరారినది.

# 5. రసదర్శనము

ప్రాచీనాలంకారికుల మతమున రసము కావ్యమునకు ఆత్మ యంటిరి కావున కావ్యము రసప్రధానమైనది. కావ్యపఠనము వలన సహృదయుడు పొందునది రసానందము. ఈ సద్యః పర నిర్వృతియే కావ్యమునకు పరమ ప్రయోజనము. పఠిత హృదయము నందున్న రత్యాది వాసనలను కవి మాటలు, వర్ణనలు, భావనలు ఉద్దీపింపజేసి రసోన్ముఖుని చేయును. తమ రచనలు రసికజన హృదయాస్వాదములు కావలెనను కవులు వివిధ రస భావములను కావ్యమున ప్రతిభానుసారము సంతరింపవలసి యుండును. కవి భావనలన్నియు ఏకరసాశ్రయములు కాకున్న కావ్యమున లాలిత్యముండదు. అందువలన కవి కావ్యమున ఒకరసమును ప్రధానముగను, తదితరములను దానికి పోషకములుగను అనుబంధించును. ప్రధాన రసము అంగి. తదితరములు అంగములు. ఈ అంగాంగి రసముల సంబంధమును నిర్ధారించిన రసౌచిత్యము నిరూపితమగును.

కొందరు కవులు ప్రధానరసమును తామే సూచింతురు. కొందఱు ధ్వనితము చేయుదురు. ఈ రెండునూ లేని కావ్యమున కావ్యము ఆలోచనామృతమగుటచేత కవి రసనిర్ణయమును పాఠకుని ఊహకే వదలివేయుట చేయదగిన పని.

తిమ్మయ్య కావ్యము నందెచ్చటను ప్రధాన రసమును గూర్చి చర్చించలేదు. ధ్వనితము చేయలేదని అనలేము. కావ్యము మూడింట రెండువంతులు శృంగార రస సంబంధిగనే నడచినది. కనుక ఇందు శృంగారమే అంగిరసమని చెప్పుట సమంజసము. మిగిలిన వానిలో హాస్య మెక్కువగా కన్పించును. ముందు ప్రధాన రసమగు శృంగారమును గూర్చి చర్చింతును.

## 1. శృంగారము :

శృంగార మతిలలితమైన రసము. ఇది సర్వజీవకోటికి అనుభవ సిద్ధమైనది. జన్మ మృత్యు ప్రవాహాత్మకమైన సంసారమున సుఖమభిలషణీయము. సుఖము

గృహస్థాశ్రమ సంబంధి యగుటచేత శృంగారము మిధున గతమగుచున్నది. ఈ శృంగారము ప్రాకృతికముగా భావించినపుడు బంధహేతువగును. అప్రాకృతికముగా ఆలోచించినపుడు బంధ విముక్తి హేతువగును. అందువలన "శృంగారమెంత సులభగ్రాహ్యమో లోకమునకు నిర్వహించుట కవికంత కష్టము. లోకము కచ కుచాది వర్ణనలే శృంగారమని భ్రమించుచుండును. ఇందుచే శృంగార రస స్వరూపము మనస్సుగతము కాని కవులనేకులు తత్పావిత్ర్యమును మలినముగావించుట తెలియనిది కాదు"[1]. లోకమునందలి శృంగారము (కామము) కావ్యమునందలి శృంగారము నొకటి కావు. ఇందు శరీరగత వాంఛ మిక్కుటము. తదీహపరి సమాప్తితో అది అంతమగును. ఇది లౌకిక శృంగారము. కావ్యములందు మహాకవులచే నభివర్ణితమగునట్టిది అలౌకికము. ఇచ్చట కేవల శరీరవాంఛావధి యుండదు. ఇది అమలిన శృంగారము. ఇట్టిదియే దివ్య శృంగారము. ఇది ధర్మగతిమైనది. శృంగార క్షేత్రము నుండియే తమ్మయ్య శాంతరస బీజము నావిర్భవింపజేసినాడు.

శృంగారము రెండు విధములు. 1. సంయోగ శృంగారము. 2. వియోగ శృంగారము (లేక) విప్రలంభ శృంగారము.

1. సంయోగ శృంగారము :

స్త్రీ పురుషులు పరస్పరానురక్తులై దర్శన, స్పర్శన, ఆలింగనాదులచే దీపించునది సంయోగ శృంగారము.

విభావములు :

విభావములు రెండు విధములు- 1) ఆలంబన 2) ఉద్దీపన విభావములు.

నాయికానాయకులు ఆలంబన విభావములు. ఇందు నాయకుడు విప్రనారాయణుడు. ఇతడు భాగవతుడు. నాయిక దేవదేవి. ఈమె సామాన్య. "సామాన్య నాయిక ధీరయు కళానిపుణయు నగును".[2]

---

1. "అముక్తమాల్యదా సౌందర్యము" టి. కోటేశ్వరరావు పుట 39
2. "ఆంధ్రసాహిత్య దర్పణము" వేదం వేంకటరాయశాస్త్రి పుట 63. (ప్రథమ భాగము)

మొదటి ఆశ్వాసము సందంతయు విప్రనారాయణుని పరమభక్తునిగా కల్పించుట సాత్త్వికత్వము పురుషత వహించినవాడు. కరుణ మనుష్య విగ్రహము దాల్చినవాడు సకల కల్యాణగుణుడు (1-78)

ద్వితీయాశ్వాసమునందు దేవదేవి విప్రుని వద్ద దాసిగా నుండుట కంగీకారము పొందినది. ఆమె మొదట అతనితోనే కలసి తోటపనులను నిర్వహించుచుండెను. అవిధముగా పనులను నిర్వహించుచునే తన కార్యమును పూర్తి చేసికొనినది విప్రనారాయణుని మెప్పించి అతని వీపుపై క్రొమ్ముడిపేయుట, చెంపకు కొప్పును విసురుట, ముద్దుమాటలాడుట. నీవి సడల్చుట పయ్యెద తొలగించు టాదిగా గల దేవదేవిచే ప్రదర్శింపబడిన శృంగార చేష్టలు ఉద్దీపనములు (2-104). ఆమె స్పర్శచే పులకరించుట, కోరికతో ఆమె వంక చూచుట. "అర్థినాయ్యన కోర్కి- వడుగ నుద్యోగించుట" (2-138) మొదలగునవి అనుభావములు.

వాన నెపముతో ఆశ్రమములోనికి రప్పించి బలాత్కారము చేయఁదలచుట (3-5) "నిన్ను నొరసి చూడమన్నదే పదియాఱు వన్నెపసిఁడి కాదన లెన్న గలదె మా యభీష్టమైన మాట" (3-7) అని వ్యాసాదుల ప్రవర్తన గుర్తుచేయుట (3-18) మొదలగు సంభాషణమంతయు తృతీయాశ్వాసమున జరిగినది. ఇవి సంచారిభావములు.

తుదకామె విప్రనారాయణుని పంచాయుధ కైంకర్యమున కాహ్వానించి నిజ శిష్యునిగా వరించినది. ఇంతకు పూర్వమే చేసిన శృంగారక్షేత్ర వర్ణన వలన శృంగార రసోద్దీపనమునకు మరికొంత పటుత్వమును కలిగించినాడు తమ్మయ్య.

వీరి కలయికలో కూడ విశిష్టాద్వైత పరమగు పంచ సంస్కారములను దేవదేవిచే విప్రనారాయణునకు మన్మథ పరముగా నిర్వహింపజేసినాడు కవి.

ఈ వర్ణన ద్వారా వారి సంభోగమును ధ్వనితము చేసినాడు కవి (3-48). శృంగారము కేవలము ఉద్దీపనాదులకే పరిమితము కాకుండగ శారీరక సుఖాపేక్ష కోరును. ప్రేమను గూర్చి నాగయ్యగారు చెప్పిన అభిప్రాయములో నిది స్పష్ట మగును.

'Love as it is commonly understood is sensual and can hardly be distinguished from passion, it craves for physical Satisfaction' [1]

ఈ విధముగా విభావానుభావాదులచే శృంగారరసము పోషింపబడినది. తృతీయాశ్వాసమునందలి విటవిటీ వరవ సల్లాపములు (3-88) ద్వితీయాశ్వాసమునందలి విటుల ప్రవర్తన (2-45) మొదలగు వర్ణన లన్నియును శృంగార రసోద్దీపకములే. కొన్నిచోట్ల చేయబడిన సూర్యాస్తమయ వర్ణన (2 33) కూడ శృంగారరసోద్దీపకముగానే యున్నది. ఇట్లు కావ్యమునందు సంయోగ శృంగార మలరారినది.

## విప్రలంభ శృంగారము :

ఏ జీవితమునందు ప్రతిమానవుడును సుఖాభిలాషియే. దుఃఖమెవడును కోరుకొనడు. కాని సుఖదుఃఖములు పగలు రాత్రి వంటివి. పగటి విలువ రాత్రి యున్నపుడే తెలియును. కనుకనే కాళిదాసు రచనలలో సంభోగము తరువాత స్వల్పకాలములోనే నాయికానాయకులకు వియోగము కల్పింపబడుచుండును. సంభోగము యొక్క విలువ విప్రలంభమున్నప్పుడే పెరుగును. విప్రలంభము వలననే శృంగారము పుష్టినొందును. ఈ వియోగము నాయిక పరముగా వర్ణించుట మన సాహిత్యములో సాధారణముగా కన్పించును. కాని ఈ కావ్యమునందు నాయకుని యందు విప్రలంభము వర్ణింపబడినది.

వేశ్యమాతచే విల్లు వెడలగొట్టబడిన విప్రనారాయణుడు తిరిగి తొంటి తోటకు చేరినాడు. అతడచ్చట విరహముతో బాధనొందినాడు. ఇదే విప్రలంభ శృంగారము చోటుచేసికొనిన సన్నివేశము. అతనిచే వర్ణింపబడిన ఆమె సౌందర్య వర్ణన విప్రలంభ శృంగారమునకు ఉద్దీపనమయినది. ఆమె సౌందర్యమునే తన మనస్సునందు స్థిరపరచుకొనినాడు విప్రనారాయణుడు.

1. 'Kalidasa' S. Nagaiah P-15. (Tirupati 1978.)

“నూర్లేబదు లెప్పుడు స్థనము చేరం గల్గి వర్తించు పుణ్యతపస్కాలికిఁ గాక విర్ధమనకు న్నాకేల సిద్ధించు నా సతి సంపర్కము (3-119) అని చింతించి నాడు విప్రుడు. వేశ్యం బొందున కాటంకము కల్గించు వేశ్యమాతలను సృజించి నందుకు బ్రహ్మను కడు నిందించినాడు విప్రుడు. మరియు బ్రహ్మసృష్టిని కూడ దూషించినాడు.

ఆ. “తమకు నేమి త్రవ్వి తలకెత్తి రమణు లీ
యుర్వి మనుజు లేమి యొనగరైరి
వింగి వారసతుల నిర్మాతృకలఁ జేసి
పుడమి మాతృభూతముల సృజించె” (3-122)

అని బ్రహ్మ కృత్యమును దూరినాడు విప్రుడు మరియు “రతి సౌఖ్యమెఱుఁగునే పేదజడుఁడు” (3-126) అని నాడు. అతని కోపము కొంచె మధికమయినది. బ్రహ్మ ఎప్పుడైన విటుడై యుండినచో వేశ్యమాతలను సృజించడనుచూ “గొడ్రాలు బిడ్డ కుట్టేమెఱుగున్” (3-128) అని నిందించినాడు.

తనయొక్క బ్రహ్మచర్యము చెడినను వేశ్యపొత్తు తనకు దూరమైనందుకు వ్యధనొందినాడు విప్రనారాయణుడు.

తే. “బ్రహ్మచర్యంబునకు నంతరాయమొదవె
జలజముఖి మైత్రియును గొనసాగదయ్యె
నమథఁ బరికింప నిది సుమీ “వ్రతముచెడ్డ
ఫలము దక్కదటన్న వచోవిరూఢి” (3-127)

విరహమునందు చంద్రుని పలువురు పెక్కువిధములుగా దూషించెదరు. కాని తమ్మయ్య మాత్రము ధ్వనితముగా చంద్రుని దూషింపజేసినాడు.

ఆ. “శశివిషగ్వరుండు సకలౌషధీనాథుఁ
డమృతధాముఁ డిందిరానుజన్ముఁ
డట్టి రాజు రాజయక్ష్మచేఁ గృశియించుఁ
గర్మమనుభవమునఁ గాక తొలఁగునె” (3-129)

చంద్రుడు సకల ఔషధీశుడును, అమృతధాముడును అయినప్పటికిని కృష్ణ పక్షమునందు క్షీణించుచున్నాడు. ఇది కర్మఫలము. కనుక ఎంతవారైనను కర్మ ననుభవించక తప్పదు. ఇది ప్రతి యొక్కరికి అనుభవసిద్ధము.

విప్రలంభమునందు తటస్థభావములు కూడ యుండును. వానిని కవియే మొదటనే వర్ణించినాడు. దేవదేవి సాన్నిహిత్యము దూరమైనందున విప్రనారాయణునిలో కలిగిన భావములే తటస్థభావములు. అతనికి కంటికి నిద్ర రాకుండుట, చలి తాల్చుట, విరిచిన గుండె జల్లనుట, మనః పరితాపవేదన, నిలిచినచోట నిల్వ ధృతి లేక పోవు టాదిగా గల భావములు కలిగినవి (3-118) ఇవియే తటస్థ భావములు.

ఈ విధముగా శృంగార మంగి రసమై కావ్యమునకు సొగసు నిచ్చినది. అనాటి కాలప్రభావమేమో గాని కావ్యమునందు శృంగారము కొంచెమధికమనిపించినది. కాని అది పాఠకున కేవిధమైన అసహ్యత కలిగింపక సహృదాః అభిరుచినే కలిగించును.

## అంగరసములు

నవరసములను మాట పండిత పిండీకృతాభిప్రాయము. అవి వరుసగా - 1. శృంగారము 2. హాస్యము 3. కరుణ 4. వీర 5. రౌద్ర 6. భయానక 7. భీభత్స 8. అద్భుత 9. శాంత

వీనిలో కావ్యమునందు శృంగార మంగి రసమగుటచే ముందే వివరించితిని. ఇక మిగిలిన వానిని వివరించుచున్నాము.

హాస్యము :

వికృతములైన ఆకారములు, వాక్కు, వేషము, చేష్టల యొక్క వేడుక వలన హాస్యము కలుగును. దానికి హాసము స్థాయీభావము.

ఈ కావ్యమునందు హాస్యము ద్వితీయముగా పోషింపబడినది. నాయకుని స్వరూపవర్ణనము గాంచినవారికి హాస్యము కలుగుననుటలో అతిశయోక్తి లేదు.

ప్రతిమాస వసన సుందరమైన వస్త్రము, పెదతల తూలాడు పిల్లసిగ, విపుల రంధ్రములై ప్రేలు చెవులు (2-5) చూచినచో తప్పక నవ్వు కలుగును. చెలువ గట్టిన చీర మొలకు కొంత చుట్టుకొని మిగిలిన సగము వల్లెవాటుగ సమర్చికొని. చుట్టు పువ్వుల సిగలు కలిగిన విటులను (2-45) కాంచినచో స్మేరమావిర్భవించని వారుండరు.

తిక్కయ్య నన్నయ్య వలెనే సుస్మితమైన హాస్యమును పోషించినాడు.

క. "దండము దండ మి చెప్పరు
తొండరవిప్రాదులు గిన్నె దొంగైనారో
రండిట వేంచేయుఁడిదె
దండమిడన్ వచ్చినాడు తలవరి మీకున్" (4-88)

దండింప వచ్చిన తలవరి దండమిడన్ వచ్చినాడనుటలో నెంతయో సుస్మితమైన హాస్యముకలదు. అనగా ఉత్తముడుగా నుండు నీవు ఇంతటి దొంగబుద్ధి కలిగి యున్నావా? అను నభిప్రాయమందు వ్యక్తమగుచున్నది. ఇది ద్రుపదుని అర్జునుడు రథమునందు బందీని చేసికొని వచ్చి ద్రోణుని పాదములపై పడవేసి నప్పుడు ద్రోణుడు పలికిన "వీరెవరయ్య ద్రుపదమహారాజులె" అను హాస్యపు పలుకులను జ్ఞప్తికి తెచ్చుచున్నది. ఈ విధమైన హాస్యము ఎదుటి హృదయములో బాకుతో పొడిచిన దాని కన్నను అధికమైన బాధను కలిగించును.

ఈ విధముగా హాస్యమను స్థాయీ భావము పరిపుష్టినొంది హాస్యరసముగా మారినది. కావ్యమునందు ద్వితీయ రసముగానే పోషింపబడినది హాస్యము.

కరుణ :

ఇష్టనాశము వలనను, అనిష్టప్రాప్తి వలనను కరుణమనెడి రసము కలుగును దీని స్థాయీభావము శోకము. శోచనీయమేదో అది ఆలంబనము. దాహాదికావస్థ ఆలంబనము. దైవనింద, భూపతనము, రోదనము, ఇత్యాదు లనుభావములు. వైవర్ణ్యము, ఉచ్ఛ్వాస, నిశ్వాసములు, స్తంభ ప్రలయాదులు వ్యభిచారులు.

లక్ష్మి యతికి భిక్షమిడఁబోయెను. అతఁడది గ్రహింపక "యెందు ననవద్య భిక్ష వేసందనమదు నొల్లక" (1-81) చెప్పెను. అప్పుడామెలో కలిగిన మనో వ్యధ అనంతము. యతివాక్యము కరుణకు ఆలంబనము. తన్మనోవైకల్య మద్దీపనము. "గొబ్రాలైన పఢాటి యన్మమది పేర్కొ విష్ఫలించిమ్మహిన్" (1-83) అని విరాళ చెంది, విడ్డూప్పుట వ్యభిచారీభావము. "వందనానంద మిడదామె యిందిరాధిపతికి నపచారమేమి చేసితిమో" (1-85) అని యొవర్చిన దైన్యమింద అనుభావమగును.

ఈ విధముగా విభావానుభావాదులచే శోకమను స్థాయీభావమే కరుణరసముగా మారినది.

వీరము :

ఇందు నాయకుడు ఉత్తముడు. స్థాయీభావము ఉత్సాహము. ప్రతినాయకు డాలంబనము. క్రోధము, అభిమానము, హాసము మొదలగునవి వ్యభిచారులు. ఈ వీరమున రౌద్ర రస స్థాయియగు క్రోధమును, హాస్యరస స్థాయి యగు హాసమును సంచారిభావములు.

సాధారణముగా కావ్యములందు వీరరసము నాయకునియందు పోషింపబడు చుండును కాని తిమ్మయ్య నాయికయందు పోషించినాడు. దేవదేవి మ్రొక్కినను దీవించని విప్రనారాయణుడు ఆమెలోని వీరమునకు ఆలంబనము. ఆమె యొక్క అభిమానము వ్యభిచారీభావము. అతడు దీవించలేదని "మనకేటికి మ్రొక్కుటి మమ్మ యక్కటా వెక్కొని పెట్టబుద్ధిమెయి విద్దరపోయిన వాని కాళ్ళకున్" (2-10) అని కోపమునొందుట సంచారీభావము. ఇక వీరము యొక్క స్థాయీభావమగు ఉత్సాహము నాయిక తన ప్రతిజ్ఞ నెరవేర్చుటలో కనబడును అనగా నాయిక యందే ఉత్సాహము వర్ణించబడినది.

ఈ విధమగు ప్రతిజ్ఞయే కథకు ఆయువుపట్టు. ఇది వీరరసమునకు స్థానమగుటచే కావ్యమునందు అంగిరసమగు శృంగారరసమున కాధారమైనది వీరమే నని స్పష్టపడుచున్నది. అనగా తిమ్మయ్య కావ్యమునందు శృంగార రసపోషణకు వీరము నాధారము గొని నారని చెప్పుట సమంజసమే యగును.

రౌద్రము :

దీని స్థాయీభావము క్రోధము. వర్ణము రక్తము, అధిదేవత రుద్రుడు. శత్రువు ఆలంబనము.

గుడిలోని స్వర్ణపాత్ర పోయినదని తెలియగనే జియ్యరునకు క్రోధము కలిగినది. ఇది రౌద్రమునకు స్థాయీభావము. అతడు ఆలయపు సిబ్బందిని హింసించినాడు.

క. "బడిపనుల వారి గొల్లల
గుడి వంటల బంగ వరుసఁ గొని చేకొండిన్
బడిమారుఁ ద్రిదండంబున
నెరపఁ గుడి న్నారసింహమెత్తిన రీతిన్" (4-85)

ఇవి యన్నియు అనుభావములు. ఈ విధముగా జియ్యరునందు రౌద్రమునకు స్థాయీభావమగు క్రోధము పోషింపబడినది.

భయానకము :

దీని స్థాయీభావము భయము. అధిదైవతము కాలుడు. దేని వలన భయము కలుగునో అది ఆలంబనము.

నేరస్థులను పట్టుకొనుట కేగు తలవరియందు భయానకము పోషింపబడినది. అయఃపత్త్రికోజ్జ్వల దండకాండములు, తళతళలాడే విచ్చుకత్తులు, కంచుటరిగలు మొదలగునవి (4-78) ధరించిన అతని రూపమే భయమును కలిగించును. ఇది ఆలంబనము. అతడు దేవదేవి ఇల్లు శోధింపచేయుట అనుభావము. ఆమె ఇంటిలో స్వర్ణపాత్ర లభించుట ఉద్దీపనమగును. అతడు దానిని దోపంతోపాటు జియ్యరునకు అప్పగించుట వ్యభిచారీభావము. ఈ విధముగా తమ్మయ్య కావ్యమునందు భయానకరసము పోషింపబడినది.

## బీభత్సము :

దీనికి స్థాయిభావము జుగుప్స. జుగుప్స అను పదమునకు ఏవగింపు అను అర్థమును గ్రహించినచో తమ్మయ్య కావ్యమునందు బీభత్సము ధ్వనితముగా కల్పించును. విప్రనారాయణుడు తనను మన్మథబారి నుండి తప్పించి. కోర్కె తీర్పుమని దేవదేవిని అడిగినాడు. ఆ సమయములో దేవదేవి పలికిన పలుకులు ఆలోచించిన వారి కెవరికైనను తప్పక జుగుప్స కలుగును. కావ్యమాలోచనామృతము కదా!

శా. "క్షేత్రజ్ఞ ప్రకృతి స్వరూపవిదు లక్షి ఘ్రాణ జిహ్వా తను
శ్రోత్రోద్భూత సుఖ వ్యపేతు లురు విష్ణుధ్యాన పారాయణుల్
మిత్రామిత్ర సము లృవాదృశులు స్వామీ! ప్రాకృతుల్వోలె వి
మ్మూత్ర ద్వారము పేరి ఘోరనరకంబుం జేరఁ గాంక్షింతురే" (3-13)

ప్రకృతి స్వరూపమును తెలిసినవాడును, పంచేంద్రియ సుఖములను విడనాడి విష్ణుధ్యాన పారాయణుడైన వాడునగు విప్రనారాయణుడు క్షణికమైన శారీరక సుఖమును కోరకూడదని దేవదేవి యభిప్రాయము. అనగా శరీరము పంచేంద్రియములతో కూడి యున్నది క్షేత్రము మూత్రద్వారము. అట్టి మూత్రద్వారముతో సంబంధించుట నరకమును కోరి పొందుట యగును. దీనిని గూర్చి ఆలోచించిన వారికి తప్పక జుగుప్స కలుగును.

## అద్భుతము :

దీనికి స్థాయీభావము విస్మయము. లోకాతీతమగు వస్తువు ఆలంబనము, గుణముల మహత్త్వము ఉద్దీపనము

అయాచితముగా జరిగే దైవదర్శనాదుల వలన మానవులలో విస్మయము కలుగును. ధర్మవిదుల సభలో శ్రీరంగనాథుని సాక్షాత్కారము సభాసదులకు విస్మయము కలిగించినది. ఇచ్చట ఆలంబనము శ్రీరంగనాథుడు. అతడు శ్రీవిప్రనారాయణుడు నిర్దోషి యనియు, స్వర్ణపాత్రాపహరణ స్వయంకృతమని చెప్పట (4-128)

ఉద్దీపనమగును. భగవంతుడు విప్రనారాయణుని శరీరములో ప్రవేశించుట అనుభావమగును(4-121). ఈ విధముగా ఈ సన్నివేశము అద్భుతరసమునకు నిలయమయినది.

**శాంతము :**

దీని స్థాయీభావము శమము. నాయకుడు ఉత్తముడు. నారాయణు డధిదేవత.

విష్ణువు దర్శనమే సభలో శాంతిని నెలకొల్పినది. ఇది శాంతరసమునకు ఆలంబనమయినది. ఇచ్చట నాయకుడు విప్రనారాయణుడు. అతడు "స్వైరవృత్తిన్గడు నేనొనర్చిన యనాచారంబు లోగొంటి నీ కారుణ్యంబున కేది మేర" (4-180) అని శ్రీరంగని స్తుతించినాడు. "మన్మనోగారాప్తి స్వపియించి సంసరణదుఃఖంబు న్నివారింపుమో శ్రీరంగేశ్వర" (4-181) అనునది అనుభావమగును. "నీ పుష్పమాలికా కైంకర్యంబున నీకు గల్గు సంతసమును మత్సామీప్య పదవి ముల్లోకములన్" (4-183) అని శ్రీరంగనాథుడు పలుకుట శాంతరసమునకు ఉద్దీపనము కలిగినది. ఇట్లు తమ్మయ్య తన కావ్యమునందు శాంత రస పోషణ చేసినాడు.

ఈ విధముగా శృంగారమంగియై మిగిలినవి అంగములుగా నుండి నవరసోపేతమై "వైజయంతీవిలాసము" సహృదయానంద జనకమై యొప్పినది.

# 6. మతసంప్రదాయము

మతమనగా జ్ఞానము. సంప్రదాయమనగా పెద్దలచే నిర్ధారింపబడి పూర్వ లేకుండగ వచ్చెడి కట్టుబాటు. ఇది నీతితో ముడివేయబడి యుండును. ఈ సంప్రదాయమునే నారాయణరెడ్డిగారు తన మాటలలో నిట్లు పలికిరి.

"అంత కడివెడు పాలపై ఒ
క్కింత మీగడ పేరినట్లుగ
మనకు మిగులును గతము లోపలి
మంచి అదియే సంప్రదాయము" (సమదర్శనము)

ఇట్టి సంప్రదాయము మతపరముగా నున్నచో దానిని మతసంప్రదాయమని చెప్పుదురు. వేషధారణ, భాష మొదలగు నవన్నియు సంప్రదాయములందు ఇమిడి యుండును.

ఈ కావ్యము వైష్ణవ భక్తుని చరిత్ర కనుక ఇందు వర్ణింపబడిన సంప్రదాయము లన్నియు వైష్ణవ మత సంప్రదాయములే. అందునూ విశిష్టాద్వైత సంబంధమైనవి.

## శ్రీవైష్ణవ లక్షణము :

విశిష్టాద్వైతులనే శ్రీవైష్ణవు లందురు. వీరి మతము శ్రీవైష్ణవమనియు పిలువబడును. శ్రీవైష్ణవుల లక్షణములు రెండువిధములు 1. బాహ్యము 2. అంతరంగికము

"ద్వివిధం వైష్ణవం ప్రోక్తం బాహ్య మాభ్యంతరం తథా
శంఖ చక్రాదికం బాహ్య మాంతరం వీతరాగతా"[1]

---

1. "శ్రీరామానుజ కీర్తి కౌముది" (శివభాగము) సం॥ ధనకుధరం వరదాచార్యులు పుట 61 (ఉద్ధృతము)

శంఖ చక్రాది ధారణము బాహ్యము. రాగ ద్వేషాది రాహిత్యము అంతరంగికము. వీతరాగత్వమనగా శ్రీకాంఘ్రి సంబంధ జ్ఞానమరాగ పూర్వకముగా ఇతర దేహసంబంధుల యందు ప్రతికూలతా రూపమగు వైరాగ్యమే యని తెలియదగును. మొదటిది స్వరూపము రెండవది స్వభావము.

బాహ్య లక్షణములను విపరముగా నిట్లు చెప్పుదురు.

"యే కంఠలగ్న తులసీ నలినాక్షమాలా
యే బాహుమూల పరిచిహ్నిత శంఖచక్రాః
యేవా లలాటఫలకే లసదూర్ధ్వ పుండ్రాః
తే వైష్ణవా భువనమాశు పవిత్రయంతి" 1

అను దాని ప్రకారము కంఠమునందు తులసీ తామర పూసల పేరులు, బాహుమూలములందు లలాటమునందును ఊర్ధ్వపుండ్రములు ధరించుట వైష్ణవుల బాహ్యలక్షణము. శిఖా, యజ్ఞోపవీతము, త్రిదండములను కూడ ధరింతురు. వైష్ణవులు శ్రీపాద భక్తిని అవిరతముగా ఆచరించెదరు. తిరుమంత్ర "జపము ఓంనమో నారాయణాయ" అను శరణాగతి వైష్ణవములోని ప్రముఖాంశములు.

శ్రీరంగమునందలి భాగవతులు విష్ణుభక్తులు వైష్ణవాగ్రేసరులు.

"అలికాదికాంగంబు లమగత శ్రీచూర్ణ
ధవళోర్ధ్వ పుండ్ర బాంధవము నెరప
వదనాంబుజములు దివ్య ప్రబంధామృతం
దానవాసన తోడ నంటుపేయఁ
గంఠదేశంబులు కమలాక్ష తులసికా
మాలికా సౌహార్ద్రి లీల వడప
బాహుమూలములు శుంభత్సుదర్శన పాంచ
జన్య లాంఛనమైత్రి నంఘటింప"

పైన వివరించిన వైష్ణవబాహ్యలక్షణములు వీరియందు సంపూర్ణముగా వర్ణించబడినవి. శిరోముండనము కూడ వైష్ణవ బాహ్యలక్షణముగా వర్ణించినారు

1. ఆదే పుట 49. (ఉద్ధృతము)

కవి (2-8). వేశ్యావాటిలోని విటులయందును (2-45) దేవదేవి వైష్ణవ దాసరిసాః వేషవర్ణనలోను (2-64) వైష్ణవ సంప్రదాయమగు లక్షణములే ప్రతిబింబించినవి

## ఆచార్యసేవ :

వైష్ణవమత ప్రవక్తలు ఆచార్యులు. ఆళ్వారులును ఆచార్యులే. వీరు ప్రపన్నులు అనగా వైష్ణవ మత రహస్యములను సంపూర్ణముగా తెలిసికొన్నవారు వీరిని సేవించుట ద్వారా విష్ణువునకు చేరువగుట సులభమని వైష్ణవులు తలతురు. వీరి ద్వారా పరమపదమును పొందుట సులభముగా భావించెదరు వైష్ణవులు "పితాసి లోకస్య చరాచరస్య త్వమస్య పూజ్యశ్చ గురు ర్గరీయాన్" [1] అని రామానుజాచార్యులు విష్ణువు కన్న గురువునే గొప్పవాడుగా వర్ణించిరి. ఆచార్యసేవ లేనివారు విష్ణుపద సేవ కలిగినను పరమపదము పొందలేరు.

"తన్ గురువిన్ తాళిణై గళ్ దన్నిం న్బొన్దిల్లా దార్
అన్బు తన్బాల్ శెయ్ దాలు మమ్బుయై కోన్ ఇన్బ మిగు
విణ్ణాడుతా నళిక్క వేణ్డియిరాన్
అదలాల్ నణ్ణారవర్ గళ్ తిరునాడు". [2]

ఈ ఆచార్యసేవయే మోక్షకారణము. గురువే సర్వము. అతడే మానవుని లోని అవిద్యను పోగొట్టి జ్ఞాననేత్రమును తెరిపించును.

పై ఆచార్య సేవావిశిష్టతను వేశ్యనోటివెంట స్పష్టముగా వివరించినాడు తమ్మయ్య.

సీ. "నిర్వాణరాజధానికి నేగు వారికిఁ
చక్కని త్రోవ యాచార్యసేవ
విరజానదీ సముత్తరణంబునకు మనో
జవమైన నావ యాచార్యసేవ

---

1. శరణాగతిగద్య
2. ఉపదేశరత్నమాలై పా. 80.

త్రిజగజ్జనులకు పతిపతి న్యాయమై
వాగిన ప్రావ యాచార్యసేవ
అజ్ఞాన హతులను విజ్ఞానులను జేయు
సంజీవి శివ యాచార్యసేవ

తే. యాశ్రయించిన వారల కర్థినిచ్చు
విష్ణు సాలోక్య సారూప్య వివిధ దివ్య
భోగ సామ్రాజ్య వైభవా భోగ మహిప
శాశ్వతంబైన దేవ యాచార్యసేవ" (2-112)

అచార్యసేవ చేయని వానికి తీర్థసంసేవలు
వ్యర్థములనినది దేవదేవి (2-113)

## పంచసంస్కారములు :

ఇవి కలిగిన వానిని వైష్ణవునిగా గుర్తించెదరు. అందువలన వైష్ణవత్వమును గ్రహించిన ప్రతియొక్కరు వీని చేత సంస్కరింపబడెదరు. ఇవి ఐదు విధములు.

శ్లో. "తాపః పుండ్రః తథా నామా మంత్రో యాగశ్చ పంచమః" [1]

ఈ పంచ సంస్కారములు ఆచార్యునిచేతనే నిర్వహింపబడును.

.. తాపః :

శంఖచక్రములను అగ్నిలో తప్తము చేసి, వానిని శరీరముపై గుర్తులు చేయుట.

. పుండ్రః :

ద్వాదశోర్ధ్వపుండ్రములను ధరించుట. దీనిని స్వరూపమని పొందుదురు.

---

[1] "భారద్వాజ సంహిత"

3. నామః :

భగవంతుని యొక్క భగవద్దాసుల యొక్క నామములను ఆచార్యుల ద్వారా తాను ధరించుట.

4. మంత్రః :

అష్టాక్షరి - ద్వయము - చరమశ్లోకము అనబడు రహస్య మంత్ర త్రయమును గురుపరంపరా పూర్వకముగా నుపదేశింతురు. భగవంతుని సన్నిధిలో వీరి చేత శరణాగతి చేయించి, శరణాగతిని స్వీకరింపుమని ఆచార్యుడు భగవంతుని ప్రార్థించును.

వీరు పాటించు అష్టాక్షరి "ఓంనమోనారాయణాయ" అనునది.

ద్వయము : "శ్రీమన్నారాయణ చరణౌ శరణం ప్రపద్యే
శ్రీమతే నారాయణాయ నమః" ఈ మంత్రములో నున్న దివ్యశక్తి అపారము.

చరమశ్లోకము : "సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ
అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి మాశుచ"

అను గీతలోని శ్లోకము. ఇది సర్వ దుఃఖములను పోగొట్టును. మనమూహింపజాలని ప్రశాంతతను ప్రసాదించును. భక్తుడు భగవంతుని సన్నిధికి చేరుటకు తగిన ఉపాయము ఇదియే.

5. యాగః :

ఆచార్యుల ద్వారా భగవత్తిరువారాధన క్రమమును యథావిధిగా తెలిసికొని ఆచరించుట.

పంచసంస్కారములను మన్మథక్రీడా సమయమునందు దేవదేవి విప్రనారాయణునికి జరిపినది. అంత వరకు స్త్రీ సాంగత్యమెఱుగని విప్రనారాయణునికి

ఁమెయే ఆ విషయమునందు ప్రథమాచార్యురాలయినది. కనుకనే అతనిని సంస్క-
ంచి శిష్యునిగా స్వీకరించినది. శిష్యునిగా స్వీకరించుటకు ముందు పంచసంస్కార
ములు జరిపించుట వైష్ణవాచారము. దీనిని మన్మథ క్రీడాపరముగా వర్ణించి చమత్క-
ంచినాడు తిమ్మయ్య.

సీ. "ఆత్మహస్తమునఁ బంచాయుధ చిహ్నము
లాప్రమూలంబులఁ బాదుకొల్పి
దల పైన చెమట బొట్టెలమితోఁ జెన్నొంద
నలికభాగంబునఁ గలుగఁ జేసి
జమిలిరేఫలకు దీర్ఘము లిచ్చి నైచ్యభా
వంబుగా దాసనామంబుఁ జేసి
మౌని దుర్లభమైన మదీశమంత్ర రవంబు
శ్రవణ గతి రహస్యముగఁ బలికి

తే. "నెమ్మి రతిదేవ పూజాక్రమమ్ము దెలిపి
యఖిల సంస్కారములు నిటు లాశ్రయించి
మన్మథ ప్రాద్యుఁడైన యమ్మాణవకుని
మృగవిలోచన నిజ శిష్యునిగ వరించె" (8-48)

వైష్ణవాచార్యులచే విప్రనారాయణునకు చేయించవలసిన పంచసంస్కార
ములు మన్మథ క్రీడలో నాచార్యయై దేవదేవియే మన్మథ పూజతో చేసినది. ఇది
యొక చమత్కారజనిత సన్నివేశము.

## ఏకాదశీ విశిష్టత :

ఈ ఏకాదశి దినము వైష్ణవుల కత్యంత పవిత్రము. ఈ దినమున వారు
శ్రాద్ధ కామ్య కర్మలను నిషేధింతురు. "పక్షే పక్షే ఏకాదశ్యాం న యాజయేత్
తర్పయేత్ న శ్రాద్ధ కర్మ కుర్వీత - యది మోహేన కుర్యాత్ - పోగ్నిహోన
తృహన మాతృహా చేత"[1] అని యాజ్ఞవల్క్యుడు పలికిన విధముగా ఏకాదశి

---

1. శతపథ బ్రాహ్మణము శుక్ల యజుస్సు.

యందు యాచన, తర్పణ, శ్రాద్ధ కర్మల నిషేధము. ఇది వైష్ణవుల కుపవాస దినము. ఈ రోజు స్త్రీ సాంగత్యము త్యాజ్యము. ఈనాడు భాగవతాది విష్ణు కథా శ్రవణముతోను విష్ణ్వాలయమునందు విష్ణుదర్శనము చేసికొనియు జాగరణము చేయుదురు. నారాయణుడు ఈ ఏకాదశీ వ్రతమును శాస్త్రోక్తముగా నిర్వహించినాడు. విప్రనారాయణుని నమ్మించుటకు దేవదేవి ఈ ఏకాదశి నాటి రేయి "సమున్నతై యున్నట్టి రోపెట్టు వేడుకకాండ్రెవ్వరు రాని" (2-89) విటాన్వేషణమునకై వీధియంతయు గాలించి, నిష్ఫలమై విష్ణ్వాలయ ప్రాంగణములో ప్రవేశించినట్లు చెప్పినది. అచ్చట భాగవతమునందలి పింగళాఖ్యానము వినినంత దాని ప్రభావముచే వేశ్యావృత్తి వదలి తీర్థయాత్ర చేయుచూ విప్రుని ఆశ్రమము చేరినట్లు విప్రనారాయణునితో పలికినది దేవదేవి. అనగా ఏకాదశి నాటిరేయి విటులు కూడ వేశ్యల వద్దకు వెళ్ళరని తెలియు చున్నది. దీని ద్వారా విశిష్టాద్వైతులు తమ మతాచారములను ఎంతనిష్ఠతో నాచరించెదరో స్పష్టమగుచున్నది.

## త్రిదండము :

ఇది వైష్ణవ భక్తుల చేతిలో నుండును. దీనిని భగవత్స్వరూపముగా వైష్ణవులు తలతురు. విశిష్టాద్వైతులు దీని నిర్మాణము నిట్లు తెల్పుదురు. ఇది మొదట మూడు భాగములుగా నుండును. తరువాత ఒకే కఱ్ఱగా నుండును. పై మూడు భాగములను చిత్తు, ఈశ్వరులుగా వ్యాఖ్యానింతురు. ఈ మూడింటిలో ప్రధానమైనవాడు ఈశ్వరుడు కనుక పొడవైన కఱ్ఱ ఈశ్వరుడు. మరి కొంతమంది బ్రహ్మ విష్ణు మహేశ్వరుల స్వరూపముగా మొదటి భాగమును పఠింతురు. వీరిలో బ్రహ్మ మహేశ్వరులలో శరీరము విష్ణువు. కనుక తరువాత కఱ్ఱను విష్ణువుగా భావింతురు. కనుకనే దీనిని త్రిదండమని పిలిచెదరు. దీనిచే దండింపబడువారు విష్ణువుచే దండింపబడినట్లు విశిష్టాద్వైతులు భావించెదరు. అందువలననే జియ్యరు శ్రీరంగనాథ ఆలయమందలి సిబ్బందిని త్రిదండముతో దండించెను (4-85)

## భాష :

కవి వైష్ణవ మతసంప్రదాయములతో పాటు భాషను కూడ సమయోచితముగా ప్రయోగించి రచనకు శోభను కూర్చినాడు.

| | |
|---|---|
| తిరునామము = ఊర్ధ్వపుండ్రమాల | 1_89 |
| వేష్టువు = ధోవతి | 2_6 |
| తిరుమట్టె = చీపురు | 2_115 |
| తిరుకట్టెసేవ = ఇల్లూడ్చుట | 2_115 |
| తిరుమాళిగ (గ) = ఇల్లు | 2_116 |
| తిరుమంజనము = స్నానము | 2_115 |
| తిరుప్పట్టము (తిరుపరిటము) = వస్త్రము | 2_116 |
| సాపాటు = భోజనము | 2_122 |
| తిరువళకు (తిరువిళకు) = దీపము | 2_121 |
| శేషిప్రసాదము (శేషిగ్రప్రసాదము) = వక్కెరపు ప్రసాదము | 2_128 |
| తిరువణ్ణారము = శత్యము | 2_131 |
| తిరుక్కణామదు = పాయసము | 2_131 |
| తొడుకు (తొడప) = చీపురుకట్ట | 3_93 |
| తిరువరంగము = శ్రీరంగము | 2_131 |
| తిరుమణి = నామము | 3_108 |
| తిరిపపుగూడ = జోలె | 3_109 |

తిరువాయిముడి (తిరువాయిమొళి) = దివ్యప్రబంధము (4_129) ఇత్యాదులు

విశిష్టాద్వైత సంప్రదాయములలో "వైజయంతీవిలాసము" వికసించినది.

## కావ్యపరమార్థము :

"విశ్వశ్రేయః కావ్యమ్" [1] అనిన ఆంధ్రశబ్ద చింతామణికారుని మాటలో నెంతో సత్యము కలదు. ప్రపంచశ్రేయస్సు అనగా ప్రజాశ్రేయస్సే కదా! ప్రజాక్షేమము కోరని ఏ కార్యమైనను వ్యర్థము. ప్రజోపయోగమైనది కావ్యరచన.

---

1 ఆంధ్రశబ్దచింతామణి సంజ్ఞాపరిచ్ఛేదము. సూ. 1

కావ్యము ద్వారా చేయు ఉపదేశము ఏ మానవునకైనను సులభముగా చెవికెక్కును. కారణము కావ్యము కాంతాసమ్మితమగుటయే. కవి తన కాలము నాటి సాంఘికాది సమస్యలను కావ్యమునందు పొందుపరచి రసోదంచితముగా లోకమునకు తెలియ జేయును. కవి కావ్యము ద్వారా ప్రజలకు మహత్తర సందేశమిచ్చును.

"ఈ విప్రనారాయణ చరిత్రమునకు ఒక మహోన్నతమైన ఆధ్యాత్మిక ప్రయోజనము సమున్నతమైన సామాజిక ప్రయోజనము కలవు"[1] భక్తుడు పొరపాటున సన్మార్గమును తప్పినను తిరిగి భగవంతుని ప్రార్థించినచో అతడు భక్తుని రక్షించు నన్నదే ఆధ్యాత్మిక ప్రయోజనము. ఈ కావ్యమునందు ఆధ్యాత్మిక ప్రయోజనము కన్నను సామాజిక ప్రయోజన మధికముగా నున్నది.

ఇందలి నాయకుడు విప్రనారాయణుడు. మొదట పరమ విష్ణుభక్తుడు. విష్ణువగు శ్రీరంగని సేవించుట తప్ప అన్యమెరుగని వాడు. భగవత్సేవయే పరమావధి గావించుకొని సంఘమునకు దూరముగా నుండెను. అయినప్పటికి ఆపద తప్పలేదు. ఎంతటి ఇంద్రియలౌల్యము లేనివాడైనను స్త్రీ సాంగత్యమునకు లొంగును. ఇదియే కావ్యమునందు ప్రతిబింబించినది. దానికి ఉదాహరణము.

శా. "ఆ విప్రోత్తము వజ్రపంజర నిభంబై నిశ్చలంబైన స
ద్భావం బంగన సాహచర్య గుణ సంపర్కంబునన్ లోహమై
గ్రావంబై దృఢదారువై తరుణవృక్షంబై ఫలప్రాయమై
పూవై తన్మకరందమై కరఁగెఁ బోఁ బో నీళ్ళకుం బల్చనై" (2-189)

వజ్రము వజ్రముతోనే కోయదగినది అని పెద్దలు వక్కాణింతురు. ఆ విధమైన మొక్కవోని సద్భావమతనిది. దేవదేవి దాసిగా నుండుట కనుమతిని కోరినది విప్రనారాయణుని. ఆమె వేశ్య కనుక దరిచేర నిచ్చుట ప్రమాదమని గ్రహించినాడు విప్రనారాయణుడు. ఆమె చెప్పిన కల్పితగాథ విని యథార్థముగా భావించి

1. "వైజయంతీ విలాసము" గోమఠం రంగాచార్యులు
("సమాలోచన" 1-8-1984 సం॥ బులుసు సీతారామశాస్త్రి) పుట. 5

రణార్థిహృదయుడగుటచే ఆమె దీనస్థితికి జాలినొంది ఆశ్రయమిచ్చినాడు. అవకాశమె తన పంతము నెరవేర్చుకొనుటకై అతని వస్త్రపంజర విలువైన సద్భావమును క్రమక్రమముగా నీటగలిపి పల్చనగునట్లు చేసినది. కనుక దుష్టుల యెడ కరుణ కలిగి యుండుట ప్రమాదభరితము.

ఈవిధముగా దుష్టులకు దూరముగా నుండి ఏవిధమగు చాంచల్యము లేక భగవత్సేవలో జీవితము గడుపుచున్నవానికి హఠాత్సంభవముగా స్త్రీ సామీప్యము కలిగినది. అందునా వేశ్యా స్త్రీ సామీప్యము. అదియును నాశ కేవల మాతనిని వెలుపటకే పట్టువట్టి వచ్చిన స్త్రీ సాహచర్యము. ఆ స్త్రీయే దేవదేవి. ఈ దేవదేవి తన సౌందర్యవిలాసాదులను ప్రదర్శించి విప్రునిలో కామవాంఛ రేకెత్తించినది. తుదకాతనికి శరీరమును ఎరగా పెట్టి పంతమును నెగ్గించుకొనినది.

తెలిసిగాని తెలియకగాని చేసిన కర్మ అనుభవింపక తప్పదు. కావుననే బ్రహ్మచారి వేశ్యాలోలుడై వేశ్యవాటికకు వెళ్ళినాడు. తుదకు నిర్ధనుడుగా గుర్తింపబడి వేశ్యమాతచే నిల్లు వెడలగొట్టబడినాడు. తాను చేసిన పొరపాటుకు పరిభవమును అనుభవించినాడు. శ్రీరంగనాథుని ప్రార్థించినాడు. ఆ స్వామియే స్వయముగా స్వర్ణపాత్రాపహారియై దానిని వేశ్యమాత కిచ్చినాడు అందువలననే తమ్మయ్య విష్ణుమాయకు "వేశ్యమాత వెతమాయల జేయలని" నాడు (4-5). ఆ పాత్రను స్వీకరించి, వేశ్యమాత కావేరిచే విప్రనారాయణుని రావించినది. అతనితో మరల దేవదేవి పొందును కూర్చినది.

వేశ్యమాత సాక్షీభూతముగా స్వర్ణపాత్ర నపహరించిన దోషిగా పట్టుబడినది. ఆమె విప్రనారాయణుడే తన కిప్పించినట్లును, అతడే దోషియైనట్లును తలవరికి వివరించినది. ధర్మసభలో కూడ విప్రనారాయణునినే దోషిగా నిరూపించినది. తుదకాతడు వ్యధనొంది శ్రీరంగని ప్రార్థించినాడు భగవంతుడే స్వయముగా ప్రత్యక్షమయి యదార్థమును వివరించినాడు. విప్రుని నిర్దోషిగా ఋజువు చేసినాడు. విప్రనారాయణుని తొండరడిప్పొడి ఆళ్వారును చేసినాడు.

"సాధకుడుగాని, భక్తుడుగాని జీవితములో మలుపు తిరగని పక్షమున మరింత భ్రష్టుడగును. అట్టియెడ ఏదో ప్రౌఢ్యము-ప్రధానముగా దైవికమైనది-

వాని యుద్ధరణమునకై ఉద్యుక్తమగును. పారమేశ్వరికమగు ప్రభావము దైవ మాంద్యమును భిన్నాభిన్నము గావించి వ్యక్తి నుద్ధరించును" [1]

ఉద్ధరించుటకు పూర్వము జీవికి ఆవేదన, ఆక్రోశము భగవంతుని గుణములను ధ్యానించుట మొదలగు క్రియావిశేషములు రేకెత్తును. అనంతరము తనను తాను ఉద్ధరించుకొనుట జరుగును. ఈ సత్యమును వివరించుటకే ఈ కావ్యము రచింపబడినది.

అంతేగాక మరొక విషయము కూడ యిందు స్పష్టమగుచున్నది. విప్రనారాయణుడు వేశ్యాసంగమమునకు దూరమయిన తరువాత భగవంతుని ప్రత్యక్ష మొనర్చుకొని ఆళ్వారు అయినాడు. కనుక అతడు తన తప్పిదమును తెలిసికొని విస్మలుడయినాడు. కనుకనే "జీవితములో పెద్దగండము తప్పిన పిదప మానవంతులగు వారు సామాన్యవిషయములను విడనాడి ఉదాత్తచరిత్రలకై ఉద్యమింతురు. విప్రనారాయణుడిందులకు తార్కాణము" [2] అని శివశంకరస్వామి పలికినాడు.

ఈ కావ్యపరమార్థము యొక్క పిండీకృత సారాంశము నిట్లు చెప్పవచ్చును. సంఘమునకు దూరముగా నుండి లౌకిక జ్ఞానములేనిచో మానవులు ప్రమాదములకు గురియగుదురు. అందుచే లోకవృత్తమును గ్రహించుటమేలు. ఎన్నితీయని మాటలు చెప్పినను దుష్టులను దరిచేర నివ్వక దూరముగా నుంచుట మేలు. అట్లు చేయుట వలన దోషారోపనమునకు తావుండదు. బ్రహ్మచర్య, గృహస్థ, వాన ప్రస్థములను చక్కగా నడుపుచో మానవునకు జీవితములో ఒడుదుడుకులు, తారుపాటులు సంభవించవు. ఇట్టి నీత్యుపదేశము కలిగిన కావ్యమగుట వలననే "జనసామాన్యమున కత్యంతావసరమగు గొప్పనీతి ప్రధానముగా బోధించుటకే కవి ఈ కావ్యమును రచించెను" [3] అని పొగడబడినది.

1. "ప్రకాశిక" (వైజయంతీ విలాసము - ఎమెస్కో ప్రతి) స్వామీ శివశంకర స్వామి. పుట 41
2. అదే. పుట 38.
3. "మల్లన తమ్మయ్య కవుల విప్రనారాయణ చరిత్రలు" వల్లా దుర్గయ్య (సాహితీవాల్లభ్యము, 1961 పుట 564)

# 7. ప్రభావ ముద్రలు

మానవుడు సంఘజీవి. సంఘము మానవుల సమూహము. భిన్న భిన్న రుచులు కలిగిన మానవులు సంఘమునందున్నారు. మానవుడు వేరొక మానవుని సుగుణములను అనుకరించుట తప్పుకాదు. సామాన్యముగా పూర్వులగు పెద్దల అభిరుచులను పిన్నలు అనుసరించుట సంఘమునందు జరుగుచున్నది. కవులు కూడ మానవులే. కనుక కవులు కావ్యము వ్రాయునపుడు పూర్వకవుల కవితాచ్ఛాయలు కొన్ని చోటు చేసికొనును. పూర్వకవుల రచనలను ఉత్తరోత్తర కవులు పఠించుట సామాన్యము. వారి రచనా ధోరణులు అనంతర కవుల కావ్యములందు కనిపించుట కూడా సాధారణమే. ఒకే అంశమును ఇరువురు కవులు వర్ణించునప్పుడు ఇరువురును ఒకే విధముగా భావించుటకు వీలున్నది. సాదృశ్యములు అప్రయత్నముగా దొరలుచుండుననినను వింత కాదు. ఎట్లయినను పూర్వకవుల ప్రభావ ముద్రలు అనంతర కవులపై పడుచుండుట సహజము. పూర్వకవుల భావములను మార్పు చేసియో, చేయకయో అనంతర కవులు గ్రహించుట వారికిచ్చు గౌరవమే యగును కాని వేరొండు కాదు.

అనుకరణలు మూడువిధములు.[1] అవి- 1. ప్రతిబింబాకారసంవాదము. 2. ఆలేఖ్యాకారసంవాదము 3 దేహాంతరతుల్యసంవాదము. బింబము వలె ప్రతిబింబము తయారుచేయుట ప్రతిబింబాకారసంవాదము. ఇది ప్రతిబింబము. దీనికి శరీరము భిన్నముగా నుండదు. ఇది మూలమునకు నకలు కావున గ్రంథచౌర్యమగును. ఒక చిత్తరువును వేరొక చిత్తరువు పోలియున్న విధమున ఇతరుల కావ్యవస్తువును పోలియుండుట ఆలేఖ్యాకారసంవాదము. ఇందు మొదటి రూపమునకు కొంత వన్నె తెచ్చినట్లు గ్రహింపబడును. పోలిక కన్పించినను కావ్యాత్మ వేరుగా నుండుట చేత కొంతవరకు పరిగ్రాహ్యము. దేహము దేహాంతర

1. "కావ్యాలంకార సంగ్రహము" (సన్నిధానము సూర్యనారాయణ వ్యాఖ్య) పుట. 122

ముమ పోలియున్న విధమున భావమునందుగాని, ప్రకరణమునందుగాని, విషయమునందు గాని పోలిక కనబడినను స్వాతంత్ర్యము కోల్పోక సహజ సుందరమగు జీవముతో నాస్వాదనార్హమై యున్న కావ్యవస్తువు దేహాంతరతుల్య సంవాదమగును. ఇది ఉపాదేయమైన పద్ధతి. ప్రతిభావంతుడగు కవి పూర్వకావ్యచ్ఛాయలను గ్రహించడు. గ్రహించినను వానికి మెరుగుపెట్టి మూలకర్తకు గౌరవము నాపాదించును.

తమ్మయ్యపై పూర్వకవుల ప్రభావము అల్పమనిపించును. అనంతర కవులపై తమ్మయ్య ప్రభావ మధిక మనిపించును ఇతడు పూర్వకవుల భావము కొలది మాత్రమే గ్రహించి అనుసరించెను. తరువాత కవులు తమ్మయ్య భావముతో పాటు పదములను కూడ గ్రహించినట్లు కనపడును.

## తమ్మయ్యపై పూర్వకవుల ప్రభావము :

### 1. ప్రపన్నామృతమ్ :

ఇది సంస్కృతగ్రంథము. దీనిని గరుడవాహన పండితుడు రచించెను. ఇందు పన్నిద్దరాళ్వారుల యొక్కయు, తదితర వైష్ణవ మతాచార్యుల యొక్కయు జీవితచరిత్రలు వర్ణించబడినవి. విప్రనారాయణుడు కూడ పన్నిద్దరాళ్వారులలో నొకడు. ఇతని చరిత్రనే తమ్మయ్య "వైజయంతీవిలాసము"ను ప్రబంధముగా రచించినాడు. కనుకనే ఈ గ్రంథప్రభావము తమ్మయ్యపై పడుట కవకాశముకలదు.

విప్రనారాయణుడు పతనమయిన విధమును ఒక శ్లోకములో చెప్పినాడు పండితుడు.

> "అఙ్గారసదృశా నారీ ఘృతకుమ్భ సమః పుమాన్
> తస్మాన్నారీషు సంసర్గం దూరతః పరివర్జయేత్" (1-23-22)

ఇందు స్త్రీలను నిప్పుగాను, పురుషు నాజ్యఘటముగాను వర్ణించబడినది. నిప్పును సమీపించిన ఆజ్యఘటము క్రమముగా కరిగిపోవును. అదే విధముగా దేవదేవి సాంగత్యములో విప్రనారాయణుడు హృదయ చాంచల్యము కలిగి పతన మయినాడు. ఈ శ్లోకము నందలి భావమును గ్రహించి వివరించినాడు తమ్మయ్య.

శా. "ఆ విప్రోత్తము వజ్రపంజరనిభంబై నిశ్చలంబైన స
ద్భావం బంగన సాహచర్య గుణ సంపర్కంబునన్ లోహమై
గ్రావంబై దృఢదారువై కరుణ వృక్షంబై ఫలప్రాయమై
పూవై కిన్కకరందమై కరగెఁ బోఁబో నీళ్ళకుం బల్చనై" (2-138)

దావ దగ్గఱయిన ఆజ్యఘటమువంటిది ఆజ్యము ఒక్కసారిగా కరుగదు. క్రమముగా కరుగును. అట్లే దేవదేవి అను స్త్రీ సాహచర్యముతో విప్రుని ఘనన్ను క్రమముగా చలించి, కరిగినది. తుదకు నీటి కంటె పల్చనైనది. ఇది మూల భావమునకు విపులమైన వివరణ నిచ్చినది.

## 2. పెద్దన అడుగుజాడలలో తమ్మయ్య :

కథాకథన చిత్రీకరణలో తమ్మయ్య పెద్దననే అనుసరించినాడనుట సము చితముగా నుండును. పాత్ర గుణములను పాఠకులకు పరిచయము చేయు సమయ ములోనే సంక్షిప్తముగా తెల్పుట పెద్దనలోని విశేషము. ఆ గుణములే తైలబిందు వ్యాప్తివలె కథయంతయు అవరించి యుండును. పెద్దన 'మనుచరిత్ర'లో ప్రధాన మైన పాత్రలు రెండు. ఒకటి ప్రవరుడు. రెండు వరూధిని.

పాఠకులకు ప్రవరుని పరిచయము చేయుటలోనే గుణముల నిట్లు వర్ణించి నాడు కవి. ఒక్క పద్యములోనే ప్రవరుని గుణముల నన్నింటిని వివరించినాడు.

ఉ. "ఆ పురిఁ బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి భా
షాపరశేషభోగి వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీ
క్షాపరతంత్రు డంబురుహ గర్భకులాభరణం బనారతా
ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుడ లేఖ్య తనూ విలాసుడై" (మను 1-51)

ప్రవరుడు బ్రాహ్మణుడు. ఎన్నడునూ ఊరు విడిచి వెళ్ళలేదు. కనుకనే హిమాద్రి మీద పాదలేపనము కరగి పోగా స్వగ్రామమునకు తిరిగి వచ్చు మార్గము తెలియక బాధపడినాడు. వరూధిని సహాయ మర్థించినాడు. శశాంక మనోజ్ఞ

మూర్తి కనుకనే తొలిచూపులోనే వరూధిని ఆతనిపై మరులు గొన్నది. నిర్మల ధర్మకర్ముడు కనుకనే ప్రొద్దుగ్రుంకువరికే గృహమునకేగి నిత్య నైమిత్తిక కార్య క్రమములు నిర్వహించవలెనని తాపత్రయ పడినాడు. దీక్షాపరతంత్రుడు కనుకనే వయ్యారియగు వరూధిని పొందును తిరస్కరించినాడు. అగ్నిదేవుని ప్రార్థించి తత్ప్రభావముచే గృహమునకు చేరినాడు.

అదేవిధముగా తమ్మయ్యయు విప్రనారాయణుని పాత్ర పరిచయములోనే గుణములను తెల్పి కావ్యమునందు వివరించినాడు.

సీ. "సాత్త్వికత్వము పురుషత వహించిన రీతి
వినయంబు మూర్తిభవించినట్లు
కరుణ మనుష్యవిగ్రహము దాల్చిన పోల్కి
జ్ఞానంబు సాకారమైన పగిది
సత్యంబు పురుషవేషము ధరించిన లీల
ఓర్మి శరీరవంతమగు భాతి
శాంతంబు మానవ జన్మమెత్తిన జాడ
హరిభక్తి తనువొందినట్టి వరణి" (1-78)

ఇవి విప్రనారాయణుని గుణములు.

వేశ్యలగు దేవదేవీ మధురవాణుల యెడ సమభావము చూపుటయే సాత్త్వికత, దేవదేవి దీన స్థితిని విని ఆశ్రయమిచ్చుటలో కరుణ స్ఫురించును. జ్ఞానసంపన్నుడగుట చేతనే సంసారమును దరి దాపునకు చేరనివ్వలేదు. ధర్మసభలో పలువురి ముందు భగవంతుని సాక్షాత్కరింపచేసికొనుటలో సత్యము, హరిభక్తి స్పష్టమగును. శాంతమూర్తి కనుకనే వేశ్యమాత దూషించినను మారుమాటాడలేదు. భటులు కొల్లుంతనము లాడినను కించిత్తు కూడ కోపగించుకొనలేదు. ఆదిలో చెప్పిన ఈ విప్రనారాయణుని గుణములు కావ్యమునందు చివరవరకు పోషించబడినవి.

సన్నివేశకల్పనలో ఇరువురికి సామ్యము కలదు. 'మనుచరిత్ర'లో ద్వితీయాశ్వాసములోని వరూధిని, ప్రవరుల సంభాషణను అనుకరించియే తమ్మయ్య

తన కావ్యమునందు తృతీయాశ్వాసమునందు దేవదేవి విప్రనారాయణుల సంభాషణము తీర్చిదిద్దినాడు. అక్కడ వరూధిని వాగ్ధోరణి విప్రనారాయణునియందును, ప్రవరుని వాగ్ధోరణి దేవదేవి యందును గోచరించును. అందు ప్రవరుని మాటలు సహజమైనవి. ఇక్కడ దేవదేవి మాటలు కృతకములు కపటము, తాత్కాలిక మైనవి. వరూధినిలోని మనశ్చాంచల్యము విప్రనారాయణునిలో స్పష్టముగా కన్పించును.

మోహపరవశయైన వరూధిని లజ్జను వీడి ప్రవరునితో మనోవాంఛ నిట్లు తెల్పినది.

ఉ. "ఇక్కము దాఁప నేల ధరణీసురనందన యింక నీవయిన్
జొక్కి భవంబు వాసి, నను చిత్తజబారికి నప్పగించెదో
చొక్కి మరంద మద్యముల చూటల తేటలు వాఱు తేంట్లసొం
పెక్కిన యట్టి పూవుఁ బొదరిండ్లను గౌఁగిట గారవించెదో" (మను 2-15)

వరూధిని స్త్రీ కనుక మనోవాంఛను ఉత్పలమాలలో పొదివి ప్రవరుని ముందుంచినది. కాని విప్రనారాయణుడు పురుషుడు గాన మనోవాంఛను ఆటవెలది ద్వారా ఆ వెలదికి తెలియజేసినాడు. మరొక కందపద్యములో అద్భుతముగా కోర్కెను తీర్చుమని ఆదేశించినాడు.

ఆ. "నిన్ను నొరసి చూడనున్నదే పదియాఱు
వన్నె పసిడి కొదుపలెన్న గంటె
మా యభీష్టమైన మాట చల్లకు వచ్చి
ముంత దాపనేల యింతి వినుము (3-7)

క. "వరపికముఖి పంచాయుధ
గురు కైంకర్యంబు మనసు గురుపై చెప్పన్
వరి యింకొక పంచాయుధ
గురుకైంకర్యమున నీవు గురువగు మనుదున్" (3-8)

వరూధిని వనిత యగుటచే అంతర్మథనమును తెల్పి అర్థించినది. విప్రనారాయణుడు శాంతము తెలిపి పురుషార్థ్యతచే వాక్రాపించినాడు. విప్రనారాయణుని యందు పురుషార్థ్యత లోపము లేకుండగా పోషించి, పెద్దన రచించిన సంభాషణా ధోరణిని అనుకరించి మెఱుగుపెట్టినాడు తమ్మయ్య.

"వెతలం బెట్టకు మింక నన్నకట (మను 2-67)" అని పలికిన వరూధిని వలె విప్రనారాయణుడు "సమ్యక్కృపచేఁ గైకొని శంకరింపవేఁ జాకుండ మద్దరింపుము నన్నున్ (8-22)" అని కోరినాడు. వరూధినీ ప్రవరులతో విప్రలంభ శృంగారమే వర్ణితమగుటచే సంయోగశృంగారమునకు స్థానము లేకపోయినది. దేవదేవి విప్రనారాయణులలో ఇరువురియెడను పరస్పరానురాగము లేదు. అందునా దేవదేవి కేవలము విప్రనారాయణుని చెరచుటకే వచ్చిన వేశ్య. విప్రనారాయణు డామె శృంగార చేష్టలకు వశమయినాడు. కాముకుడు డయినాడు. కనుకనే ఇరువురకు సంభోగము సిద్ధించినది.

నాయికా నాయకుల కలయిక లోపించుటచే పెద్దన కావ్యమునందు రసము అభావమయినది. కాని తమ్మయ్య కావ్యములో నట్టి లోపము లేదు. కనుకనే రామమోహన్‌రాయ్ "సారంగు తమ్మయ్య కావ్యరచనలో ముందువారి కంటె ముందడుగు వేసినట్లు కాన్పిస్తుంది" [1] అని పలికినాడు.

పెద్దన శైలిని, భావమును కూడ తమ్మయ్య గ్రహించినాడు. పెద్దన మనోరమ బాల్యమును ఇట్లు వర్ణించినాడు.

శా. "రారాపిల్ల సుఖాంగదమ్ముల మహాల్ రాలంగ విద్యాధరుల్
గారామొప్పగ నెత్తికొంద్రు తను సంకస్థాయినిం జేయగా
వారిన్ వీడ్కొని సింహపీఠిఁ జెలువొందన్ మా తండ్రి సం
తీరంభించుట ఫుల్లమన్న నని దాఁ జెప్పంగ నింకేటికిన్" (మను 4-76)

1. "వైజయంతీ విలాసము" (సమీక్ష) రామమోహనరాయ్
భారతి, డిసెంబరు 1971 పుట 79

పై పద్యము శైలిలోనే తిమ్మయ్య పద్యరచన చేసినాడు. దేవదేవి కొరకు విటులు కాచుకయుండు విధమును "క్షితిప నాందోళికల్ తనకే నిలువంచు దైవముమ్" (2-72) అని వర్ణించినాడు తిమ్మయ్య. పెద్దన వర్ణించినది రాజాంతగమున శార్దూలవృత్తము గైకొనినాడు; తిమ్మయ్య విటుల విలాసచేష్టలు ఉత్పలమాలలో వర్ణించినాడు. అచ్చట పొందునది పార్వతీముని మెప్పు. ఇక్కడ వేశ్య మెప్పు. వారికి మానసికానందము కలుగును. వీరికి శారీరకానందము కలుగును. అది శాశ్వతము. ఇది క్షణికము. వారికి రాచమర్యాద ప్రధానము. వీరికి వేశ్య వాలుగంటి చూపు ప్రధానము. వేశ్యకు మణులు, రూకలు మొదలగు విత్తము ముఖ్యము. కనుకనే తిమ్మయ్య విటులచే వానిని ఉత్పలమాలలో విసిరి విసరి వేయించినాడు.

ఈవిధముగా పరిశీలించినచో పెద్దనను తిమ్మయ్య అనుసరించి అడుగు వేసి ముందడుగు వేసినట్లు కల్పించును.

### 3. ఆముక్తమాల్యద - వైజయంతీ విలాసము :

శ్రీకృష్ణదేవరాయలచే రచింపబడిన వైష్ణవ మత ప్రబంధము ఆముక్త మాల్యద. ఇది ప్రౌఢరచన. ఈ శైలినే తిమ్మయ్య అనుసరించి పద్యరచన చేసినాడు

మాలదాసరి కొంచిన పల్లెపట్టును రాయలు ఈవిధముగా వర్ణించినాడు.

శా. "కాంచెన్ వైష్ణవు డర్ధయోజన జటాఘాటోత్థ శాఖోపశా
ఖాంచద్దాల చరన్మరుద్రయ ధవీయః ప్రేషితోద్యచ్ఛదో
దంచత్కుక్కుటకృత ప్రతిచ్ఛంద లిపాం పాదివాద్యవ్య వి
వృందారాత్త మహావలోకన పంపాయ ద్వటక్ష్మాజమున్" (ఆముక్త 6-16)

ఇందు పద్యమంతయు ఏక సమాసములో నడచినది. అదేవిధముగా తిమ్మయ్య కూడ చోళరాజు వర్ణనను ఏకసమాసములో వర్ణించినాడు.

మ. "పదునింబాస్యలు కొంచిరువ్వుత చలద్వీచీ సముద్యద్విలా
స ధురాంచల్లవజేత సార మదిరా సర్పిర్దధిక్షీర నీ
ర ధుసీకావ చిరత్న రత్న రచనా రాజత్కటిస్ఫార వి
శ్వ ధరా రక్షణ దక్ష దక్షిణ భుజవ్యాళేంద్ర చోళేంద్రుడున్" (1-115)

ఇందు చోళరాజు గాంభీర్యము, కీర్తి వర్ణించబడినవి. రాయలం వలె ఇతర వర్ణ్య వస్తువుల నేకవచన మాత్ర విష్టముగా చేసి రచన సాగించినాడు.

## 4. కవికర్ణరసాయనము-వైజయంతీ విలాసము :

శృంగార వైరాగ్యములకు నిలయమైన కావ్యము 'కవికర్ణరసాయనము' దీని కర్త సంకుసాల నృసింహకవి. ఇతడు రాయలకాలము నాటివాడేనని గల్లా చలపతి సిద్ధాంతీకరించినాడు.[1]

నృసింహకవి చేసిన వారవనితా స్వభావ వర్ణన మిట్లున్నది.

చ. "ఒకనిని విన్నదాక మఱియొక్కరుపైఁ దలఁపైన దాఁక వే
రొక్కనిఁ గన్నదాకఁ దమనొక్కఁడు పైకొని సోకుదాక నొం
డొక్కని దక్కఁ జూపి తగులార్చెడు నంతటి దాక మించచే
రొక్కము చెల్లుదాఁనె సరోరుహలోచనలందుఁ గూరుముల్"(కవిక 4-116

పై పద్యమునందలి భావమునే కొద్ది మార్పుచేసి తన కావ్యమునం: పొందించినాడు తమ్మయ్య.

చ. "ఒకనిఁ బిల్వనంపి మఱియొక్కని చేతఁ బసిండిఁ బట్టి వే
రొక్కని యింటి కేఁగుచు మఱొక్కని నానకుచక్కి నొక్కచోఁ
జొక్కలి దార్చి కూడు శ్రమఁ బొంది నిటు ల్దెలియంగ లేరు గా
కెక్కడి సత్య మేదనం బెక్కడి నేమము వారకాంతకున్" (2-77)

1. "విశిష్టాద్వైతము-కవికర్ణరసాయనము" పుట 8

నృసింహకవి గ్రహించిన ఛందస్సునే గ్రహించి ఆ భావమునే తిమ్మయ్య విపులీకరించినాడు. ఇది మూలమునకు మెఱుగయినది.

వేశ్యామాత స్వభావ వర్ణనలో ఇరువురికి ఎంతేని పోలిక కలదు. నృసింహ కవి ప్రభావము అధికముగా తిమ్మయ్య పైనున్న దనుటకు ఈ పద్యమే తార్కాణ మగుచున్నది.

సీ. "భావింపఁ దీర్ఘపు రేవు కాలుమొసళ్లు
చెలువుపై క్రొవ్వారి కొండెఁదేళ్లు
గొంటరి తేనియ జుంటిపై యీగలు
పూచిన మొగలిపైఁ బొరలు ముండ్లు
పంటచేలకు నాఁగటిదిన యోదంబులు
గంధంపుఁ దీవెల కాలఫణులు
కదలక పెన్నిధి గాచు దయ్యంబులు
రచ్చరావుల బొమ్మరక్కసులు

ఆ. లంజతల్లులనగ లక్షింపగా విట్ల
కట్టిడులకు వలువ కరుణ లేక
బాతిమాలిపట్టి బ్రతుకులు పిదుకఁగా
జేసి విటుల గోడు వోసికొనియె" (కపిక 4-101)

పై పద్యమునందలి భావమునే తిమ్మయ్య యథావిధిగా గ్రహించి కొన్ని ఉపమానములను అధికముగా చేర్చి మూలభావమునకు వన్నె తెచ్చినాడు.

సీ. "ధనము కొప్పెరదండఁ బెనుభూతమున్నట్లు
గంగదరి మొసలి గాచినట్లు
రసకూపమున వంటి రాకట్టు గల యట్లు
మొగలి పువ్వున ముండ్లు మొలచినట్లు
అమృతకుంభము నగ్ని యావరించిన యట్లు
శ్రీగంధమునఁ బాము చేరినట్లు
తేనెతెట్టెకుఁ జుట్టు రాపీగ లున్నట్లు
పట్టెకంకటి వల్లి పట్టినట్లు

తే. అవని వేశ్యం జేసి శ్రేయస్సుఁ గను
దల్లుఁడితఁడు విష్ణ్వాదిదైవతముల
విధి విచారము లేక యెవ్విధి సృజించె
వేశ్య రతిహేళ్య మెఱుఁగునే వేదజడుఁడు" (3-125)

నృసింహకవి కన్నను తమ్మయ్యయే బ్రహ్మను అధికముగా నిందించినాడు

## అనంతరకవులపై తమ్మయ్య ప్రభావము :

తమ్మయ్య తరువాత పదునెనిమిదవ శతాబ్దము వాఁడగు కూచిమంచి తిమ్మకవి, జగ్గకవుల పైనను ఇరువదవ శతాబ్ది వాఁడగు కృష్ణమాచార్యుల పైనను ఈ కవి ప్రభావమున్నట్లు కన్పించుచున్నది. వీనిలో కూచిమంచి తిమ్మకవి కావ్యములలో నధిక భాగము తమ్మయ్య ప్రభావమునకు లోనయినవి. శరీర మాత్ర భేదము లేకుండగనే తమ్మయ్య పద్యములను తిమ్మకవి స్వీకరించినట్లు కన్పించుచున్నది.

### 1. "నీలాసుందరి పరిణయము" :

దీని కర్త కూచిమంచి తిమ్మకవి. ఇతడు పదునెనిమిదవ శతాబ్దమువాఁడు. మిధిలాపురము నందలి కుంభకుడను యాదవ వంశీయుని కూతురు నీల. ఈ నీలతో శ్రీకృష్ణునకు జరిగిన వివాహ సంబంధమును వర్ణించు కావ్యము "నీలాసుందరి పరిణయము". వైజయంతీ విలాస ప్రభావముచే ఈ కావ్యమునకు కీర్తి చేకూరినది.

ధనహీనుడగుటచే విప్రనారాయణుని వేశ్యమాత ఇల్లు వెడలగొట్టినది. తిరిగి తోఁటకోటకు వచ్చినాడు విప్రనారాయణుడు. దేవదేవి పొందుకు దూరమయినాడు. ఆ విరహవేదనలో వేశ్యమాతను సృష్టించినందుకు బ్రహ్మను యిట్లు దూషించినాడు విప్రుడు.

సీ. "మునిఁడిమ్మాకున శైత్యమును బండ్లు గల్పించి
చెఱకున కేల సృజింపఁడాయె
బూతిగర్దకు శైత్యము గంధమొనరించి
కుందనంబున కేల కూర్పఁడాయెఁ" (3-121)

నీల కృష్ణుని గుణములను విని ప్రేమించినది. అతనియందు మనస్సు లగ్నము చేసినది. అతని ముఖారవిందమును దర్శించి తరించవలెనని తహ తహ పడుచున్నది. అతని పొందు తనకు కూర్చని బ్రహ్మను దూరు సమయములో నిట్లు పలికినది నీల.

"మునీంద్రమూతునఁ బండ్లు పసమీఁగ గల్గించి
యుంచనకేల పుట్టించవయ్యె
బిల్లగద్దకుఁ దావి పెల్లుగా నొవ గూర్చి
కుంచనందునకేల గూర్పవయ్యె (నీలా 1-111)

'పసమీఁ' అను పదము చేర్చి తిమ్మయ్య భావమునకు వన్నె తెచ్చినాడు తిమ్మకవి.

2. రాజశేఖర విలాసము :

దీని కర్త కూచిమంచి తిమ్మకవి. ఇది భల్లాణుడను శివభక్తుడగు రాజు చరిత్ర. అడిగిన వస్తువులేదనకుండగ దానము చేయువారు భల్లాణుడు. ఇది మూడాశ్వాసముల ప్రబంధము.

దేవదేవి విప్రనారాయణునితో ఆ చార్యసేవ నిట్లు వివరించినది.

సీ. "నిర్వాణరాజధానికి నేగువారికిఁ
జక్కని త్రోవ యాచార్యసేవ
విరజానదీ సముత్తరణంబునకు మహో
త్సవమైన నావ యాచార్యసేవ

అజ్ఞాన హరణంబు విజ్ఞానులను జేయు
పంటని శివ యాచార్యసేవ" (2-121)

వైష్ణవమత ప్రబోధకులు ఆచార్యులనబడుదురు. శైవమత ప్రవర్తకులను గురువు లందురు. భల్లాణుడు గురువు నాశ్రయింపవలెనని నిశ్చయించుకొనెను. ఆ సమయములో తిమ్మకవి సద్గురుసేవా మహిమను తిమ్మయ్య వివరించిన ఆచార్యసేవను దృష్టిలో నిడికొనియే వర్ణించినాడు

సీ. "బహు జన్మ జనితమౌ పాపాద్రికిని వావ
దర్శింప సద్గురు చరణసేవ
కమనీయ పుణ్యలోక ప్రాప్తికిని త్రోవ
దర్శింప సద్గురు చరణ సేవ

దుష్కర్మ దుస్సంహితులకు నౌషధసేవ
దర్శింప సద్గురు చరణసేవ (రా 1-04)

తిమ్మయ్య కవి భావమును తిమ్మకవి రమణీయముగా వివరించినాడు. దీని వలన విషయ వివరణలో మరింత స్పష్టత యేర్పడినది. తిమ్మయ్య వర్ణించిన వేశ్యల స్వరూపము (2-47) నకును తిమ్మకవి వర్ణించిన వేశ్యా స్వరూపమునకును (రా 2-184) పోలికలు మెండుగా కన్పించుచున్నవి. అదే విధముగా కొన్ని పట్టులలో తిమ్మకవి తిమ్మయ్యను అనుకరించినాడు.

విప్రనారాయణుడు మరల దేవదేవి గృహమునకు తేబడినపుడు వేశ్యమాత బహు విధముల ప్రియోక్తులాడినది. అతడు ఆమె అట్లు పలుకుటకు దేవదేవి తన యందనురాగము కలిగి యుండుటచే బిడ్డమాట కెదురాడలేక అట్లు పలుకుచున్నట్లు భావించుకొనెను. ఆ సమయములో తిమ్మయ్య స్త్రీలోలుడగువాని స్వభావము నిట్లు వర్ణించినాడు.

"తా వలచి నట్టి వానికి
స్త్రీ వలచిన యట్టులుండు చిత్తములోనన్" (4-67)

భల్లాణుని భటులు వేశ్య కొరకు గాలించి దొరకక తిరిగి తిరిగి సేనాని ప్రభువు వద్దకు వెళ్ళిరి. వారు వేశ్యావర్తనములను వివరించుచూ ఇట్లు పలికిరి.

క. "వంచిన వారికిఁ బరతియు
పంచిన చందమునఁ దోచి పదలదు గాకెం
దులనైన నెల పొలంతికి
పంచేషు గనకంబునకును వావనగండే" (కాళ 3-88)

పై తమ్మయ్య పద్యమునందలి భావమునే తిమ్మకవి గ్రహించి విపులీక రించినాడు.

3. "రసికజన మనోభిరామము" :

ఇది కూడా తిమ్మకవి కృతమే. ఇది ఆఱాశ్వాసముల శృంగార ప్రబంధము. ఇందలి కథ ఋతుధ్వజుడను రాజు చరిత్ర.

విప్రనారాయణుడు విరహ వేదనలో బ్రహ్మను దూరిన విధమును వివరించు పద్యము (3-121) లోని భావమునే తిమ్మకవి తన కావ్యమునందు పొందు పరచినాడు.

ఋతుధ్వజుడు వేటకు వెళ్ళి అద్రిపైమన్న మహేశుని పూజించినాడు. అచ్చటనొక గానమును వినినాడు. ఆ గానము చేయు వ్యక్తి సుందరిగా తెలిసి కొనెను. అప్పుడామె వద్దకు తన నర్మసచివుని పంపినాడు రాజు. అతడే మతి మంతుడు. మతిమంతు డామెకు రాజు యొక్క సౌందర్యమును వర్ణించి చెప్పుచూ, ఇరువురికి పొత్తు కుదర్చనందుకు బ్రహ్మను నిందించినాడు.

సీ. "కనకంబునకుఁ దావిఁ గలుగంగ జేయక
పిల్లిగడ్డలకు కల్పించినట్లు
పనస పంటికి ముంచి పస యొదగూర్చక
ముసిడిపండ్లకుఁ దద్ద యొసగి నట్లు
బుధ పుంగవులకు దండుగఁ గల్మి యొసగక
కూళల కిరవారఁ గూర్చినట్లు" (రసిక 3-40)

పై తమ్మయ్య పద్యమునే తిమ్మకవి గ్రహించినాడు. దీనిని "నీలా సుందరి పరిణయము" నందున వివరించి నట్లు ముందే వ్రాసితిని.

విప్రనారాయణుడు వేశ్యాగృహమునందు చూచిన స్థితిగతులను తమ్మయ్య హృద్యముగా ఇట్లు వర్ణించినాడు.

సీ. "పడినెల పట్టెమంచముఁ బట్టు తలగడ
బటువులిక్కుల సూర్యపుటపుఁ బరుపుఁ
జేదివ్వె ప్రతిమ చాళిక బంధముల మే
ల్కట్టు గొజ్జగినీటి గాజుకొప్పె
పటిపేశ్య సురటి జవ్వాది పక్కెవత్తు
పునుఁగుఁ బింగాణి కప్పురపుఁ గ్రోవి
గొరుగుఁజావలు గంధపొడి పెట్టె మసపాన
గడియార పంచముక్కాలిపీట" (8-74)

ఈ భావమును గ్రహించియే తిమ్మకవి ఋతుధ్వజుడు ప్రవేశించిన పర్ణకుటీరము వంచలస్థితిని వర్ణించినాడు.

సీ. "పడినెల పట్టెమంచము దోమతెర జర
తారు జాలీను గ్రొందగటు పరుపు
కుతినీతలాద తళ్కుఁబసిండి చందువా
బిలువుటద్దములు పన్నీటిగిండ్లు
జాలవల్లికలు ముత్యాల జాలీలు పెన్
బింజామరలు పట్టివేశ్య సురటి
కపురంపు బరిణెలు కస్తూరి పీఠ జ
వ్వాది క్రోవులు పటువాసి పెట్టె" (రసికజ 5-148)

4 "సుభద్రా పరిణయము" :

దీని కర్త కూచిమంచి జగ్గకవి. తిమ్మకవికి సోదరుడు. పాండవమధ్యముడు కృష్ణుని చెలియలగు సుభద్రను వివాహమాడుట యిందలి కథ. ఇతడు కూడ తన సోదరుని వలెనే తాను రచించిన గ్రంథమునందు తమ్మయ్య భావములచే ప్రభావితుడై రచించినట్లు కానవచ్చుచున్నది.

విప్రుడే కాదు ఎవరైనను స్త్రీ సౌందర్యవిలాసాదులకు తన్మయ వశులగు దురను సందర్భములో దేవదేవి తన యక్కతో నిట్లు పలికినది.

సీ. "ముగ్ధేందువదనల ముఖవిలాసములకుఁ
చిగురుబోడుల కుచాశ్లేషములకు
మహిళాజనంబుల మధుర భాషణలకును
వనితల నిశ్వాస వాసనలకుఁ
గలకంఠకంఠుల కలికి చూపులకును
బాలగంధుల పాటలకును
మత్తేభయానలమందహాసములకు
మగువల వాతెఱమధువులకును

తే. అంగనల పాద హస్త విన్యాసములకు
వెంటఁ బడుచెత్తు ముని వృత్తి యతులు
విషయసౌఖ్య స్వరూప వివేకి యైన
వరుడు వలదంట యేమి యచ్చెరువు జగతి" (2-20)

అర్జునుడు సుభద్రను వివాహమాడుటకై కృష్ణుని కోరిక ననుసరించి ముని వేషము ధరించినాడు. ద్వారకానగరిలో ఉద్యానవనమునందు విడిది చేసినాడు. మనస్సంతయు సుభద్రనే పలవరించుచుండెను. ఈ సందర్భములో తిమ్మకవి పై తిమ్మయ్య భావమును గ్రహించి ఇతరాంశములను జోడించి ఇట్లు పలికినాడు.

సీ. "కర్పూరగంధుల కచవిలాసములకుఁ
చిగురుబోడుల ముద్దు మొగములకును
జలజాతముఖుల వాత్తకుఁ జూపులకును
రమణుల బింబాధరంబులకును
గొమ్మల పిఱ్ఱెంపుగుబ్బ గుబ్బలకు
లలనల జిలిబిలి పలుకులకును
తెలువల నిద్దంపుఁ జెక్కుటద్దములకును
వెందుల శృంగార వేషములకు

తే. ఫలం బలం దగావిలాహారమునకు నవయు
బలువి భాళాళి పెద్దలు బలసి వెంటఁ
దిరుగు చుండుదు రహహా! యిద్ధరణి నొక్క-
నరుడు తరుణిని గోరి పేసరుట యరుదె" (సుభద్రా 4-22)

అందు విప్రనారాయణుడు వశుడగునని సామాన్యయగు దేవదేవి భావించినది. ఇచ్చట అర్జునుడు సుభద్రకొరకు వెదకివచ్చుట సామాన్యమని జగ్గకవి భావించినాడు.

6 చంద్రరేఖావిలాపము :

ఇదియు జగ్గకవి కృతియే. ఒకప్పుడు విజయనగరమునకు వెళ్ళి ఆ నగర సంస్థానాధిపతులగు శ్రీపూసపాటి విజయరామరాజు చెల్లెలి పెనిమిటి యగు చింతలపాటి నీలాద్రిరాజు నాశ్రయించినాడు జగ్గకవి. అతడు తాముంచుకొనిన వేశ్యను నాయికగా చేసి తనమీద ప్రబంధమును రచింపుమని కోరినాడు. జగ్గకవి అందుల కంగీకరించినాడు ఈతడు 'చంద్రరేఖావిలాసము'ను శృంగార కావ్యమును రచించుటయు, అంతలో నాదిమళ్ళ వెంకటశాస్త్రి సంస్కృత కావ్యమొకటి రచించి ఇచ్చెదనని చెప్పి జగ్గకవి కావ్యమును విరమించునటుల చేసినాడు. ఆ నీలాద్రిరాజు జగ్గకవికి తగిన బహుమాన మిచ్చి సత్కరింపక తిరస్కరించినాడు. అందువలన జగ్గకవి తాను రచించిన చంద్రారేఖావిలాసమును చించివైచి చంద్రరేఖావిలాపమను నీ హాస్య రస ప్రబంధమును రచించుట తటస్థించినది.

చంద్రరేఖతో నీలాద్రిరాజు శృంగార సంబంధము నేర్పరచుకొని భోగించుట ఇందలి కథ. దీనికి "వైజయంతీవిలాసము" యొక్క ప్రభావము మిక్కిలి కోత కలుగ జేసినది.

దేవదేవి విప్రనారాయణుని వెంటనిడికొని స్వగృహమునకేగినది. అక్కడ కొంతకాలమాతనికి ఆనందము నిచ్చినది. ఆ వేశ్యవాటిలో విటులు గొప్ప గొప్ప బహుమతులను తెచ్చి తమ తమ వేశ్యల కిచ్చు చుండిరి. విప్రనారాయణు డట్టి వేమియు తేలేదు. అప్పుడు వేశ్యమాత దేవదేవితో నిట్లు పలికినది.

క. తమ్ము వలపంటకుండఁ గఁ
గ్రమ్మి విటులఁ గలయు నేర్పుఁ గఱపెడు పనటన్
గొమ్మలొ! కామరసాతుర
గుమ్మరి పురువులను బరమ గురువులు సుమ్మీ" (౩-౪౪)

పై తమ్మయ్య భావమును జగ్గని వేంకటపతి చేత చంద్రరేఖకు చెప్పించినాడు. ఇది పై పద్యమునకు వివరణాత్మకముగా నున్నదని చెప్పవచ్చును.

క. వలపెంత నీకు గలిగిన
కులధర్మము తప్పరాదు-కుమ్మరిపురువుం
బలెఁ దిరిగి పొట్టఁ బెంపగ
వలెఁ జుమ్మీ ముద్దుగుమ్మ వగనాయమ్మా" (చంద్ర ౨-౪)

ఇద్దరి యొక్క భావవ్యక్తీకరణ విధమొక్కటియే. దేవదేవి వేశ్యావృత్తిని విరసించుచు వేశ్యమాత వ్యాఖ్యానము నిట్లు వివరించినది.

సీ. అర్థప్రమోషణాయత్తంబు చిత్తంబు
బహుమృషా భాషణాశ్యపన రసన
యా జన్మ వశ్యలోపారములు శిగములు
ప్రచుర హేయాశన తత్కుక్షి
సంతతాన్యాయ ప్రచారమాచారంబు
మతకంపు మాయల మనవు తనువు
సకల వర్ణోచ్ఛిష్ట వదనంబు వదనంబు
వితత కుతర్కాభివృద్ధి బుద్ధి

తే. అంగన వ్యాధిఁ గడుపుచ్చివట్టి విటుల
యాత్మజం హరముం బెట్టు వల్లపట్టు
హేయ కాజన మెచ్చిన వెన్నిచూచ
వేశ్య జన్మంబు జన్మమే విప్రవర్య! (౩-౭౫)

చంద్రరేఖ తల్లితో కూడిన వేశ్య విటులను సౌఖ్యమివ్వ కాంచని వల్కుచూ, వేశ్యమాత స్వభావము నిట్లు పలికినది. తమ్మయ్య భావమును, కొంత పదజాలమును యథాతథముగా గ్రహించినాడు జగ్గకవి.

సీ. పరధనాకర్షణ ప్రాంతంబు స్వాంతంబు
వ్యర్థమాయా వచోవ్యసన రసన
శఠవిటోచ్ఛిష్టాది వదనంబు వదనంబు
వలుదొంజంగుల చొంగ బావి మోవి.
పల్లవ భయద కృపాణులు పాణులు
కుటిలాఘ వితతులం కోపుచూపు
కృత్రిమ గుణ గణ గేహంబు దేహంబు
సిద్ధసంఘంబుల సెజ్జ బొజ్జ

గీ. పంచసాయక రోగ ప్రపంచ ఘోర
యాతనా దూయమాన ప్రయాత విటవ
మదన సలిల యుక్తమగు దోవి మలపు యోవి
తమగొవంగ వేశ్య హేయభాజనము గాదె" (చంద్ర 2-85)

దేవదేవికి కలిగినది కృత్రిమ వైరాగ్యము. చంద్రరేఖ నీలాద్రిరాజుపై మమకారముచే వేశ్యావృత్తిని నిరసించినది. దీనివలన చంద్రరేఖ శాశ్వతముగా వేశ్యావృత్తిని విడువవచ్చును. కాని దేవదేవి పూర్తిగా ఆ వృత్తిని విడవాడ లేదు. కనుక చంద్రరేఖ వర్ణించిన వేశ్యమాతా స్వరూపము కడు నీచముగా తమ్మయ్య దేవదేవిచే చెప్పించిన దానికి జగ్గకవి వివరణనిచ్చినాడు.

### 6 వైజయంతీ వైభవము :

ఈ గ్రంథకర్త శ్రీమాన్ కోమాండూరు కృష్ణమాచార్యులు. ఇతడు 20 వ శతాబ్దివాడే. ఇందలి కథ విప్రనారాయణ చరిత్రయే. ఇందలి విప్రనారాయణ కథ పెక్కుమార్పులను కలిగి యున్నది.

తిమ్మయ్య ప్రబంధమునందలి కథయును, ఈ ప్రబంధమునందలి కథయు ఒక్కటే కనుక తిమ్మయ్య ప్రబంధమును అతడు చదివియే యుండును. తిమ్మయ్య ప్రభావము ఆచార్యులపై కన్పించుచున్నది.

విప్రనారాయణుని వైష్ణవదాసరిసాని వేషములో వచ్చిందిన దేవదేవి అతని వద్ద దాస్యము చేయుదునని పల్కిన వృత్తాంతమును వివరించినది. అప్పుడాతడు తన మనోగతాభిప్రాయము నిట్లు పలికినాడు.

ఉ. "కాకులు రావిపండ్లఁ దిని క్రక్క శిలామయ దేవమందిరా
నీకములందు రావులు జనించును పట్టిన చిత్తవృత్తి యె
వ్వారికుం లేం జాతి గుడివంటిది లోకములోన వేశ్యలుం
గాకులవంటి వారంటుగానఁ బ్రమాదము చేర నిచ్చినన్" (2-98)

అదే సన్నివేశమునందు తిమ్మయ్య భావమునే యథాతథముగా గ్రహించి, విప్రనారాయణుని శిష్యుని ద్వారా పలికించినారు ఆచార్యులు.

"బలిభుగ్భుక్త విస్పష్ట బీజములు దేవస్థాన వైమానిక
స్థలమందంకురముల్ ఘటింపగఁ ధృఢాశ్మ ప్విగ్ధముల్ దేవతా
కులముల్ కూలున కాదె వేశ్యలకు మూకున్ బొత్తు చేకూరునే"(వై వై1-122)

తిమ్మయ్య తెలుగు పదములలో తెలిపిన భావమునే ఆచార్యులు సంస్కృత పదభూయిష్ఠముగా వ్యక్తపరచినారు. ఒకరు లోకమునందలి విషయమును వివరించగా, మరొకరు అప్పటి సన్నివేశమున కనుకూలముగా తీర్చిదిద్దినారు.

తన సాహితీ వ్యాసంగమునకు ప్రాచీన ప్రబంధకవుల రచనలను బాసటగా గొనిన తిమ్మయ్య అనంతరకాలమున సుదీర్ఘము, వైవిధ్య సమన్వితము లైన వ్యక్తీయ రచనాప్రాభవమును ఎందరో కవులపై నెఱపినట్లు సోదాహరణముగా నిరూపితమైనది. కాగా ఆంధ్రప్రబంధముల అవతరణవికాసముల అనంతరము జరిగిన పరిణామదశలో తిమ్మయ్య కృతికి ఒక విశిష్ట స్థానము కలదని భావింపవచ్చును.

# సంక్షిప్త ఆధార గ్రంథసూచిక


1. ఆరుద్ర : సమగ్ర ఆంధ్రసాహిత్యం, (8వ సంపుటము) యం. శేషాచలం అండ్ కం., మద్రాసు.

2. కేశవాచార్యులు, పండూరి : ఆచార్య సూక్తిముక్తావళి, ఆర్. వెంకటేశ్వర్ అండ్ కంపెనీ, మద్రాసు, 1922.

3. చలపతి, గల్లా : కవికర్ణ రసాయనము – విశిష్టాద్వైత సమన్వయము, వాసు పబ్లికేషన్స్, తిరుపతి, జూలై, 1984.

4. జగ్గకవి, కూచిమంచి : చంద్రరేఖా విలాపము, కామగ్రంథ మాల, పుదుచ్చేరి, 1922.

5. జగ్గకవి, కూచిమంచి : సుభద్రా పరిణయము, శ్రీపతి ముద్రాక్షరశాల, కాకినాడ, 1935

6. తమ్మయ్య, సారంగు : వైజయంతీ విలాసము, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు, 1971.

7. తిమ్మకవి, కూచిమంచి : రాజశేఖర విలాసము, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి, 1912.

8. తిమ్మకవి, కూచిమంచి : రసికజన మనోభిరామము, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు, 1927.

9. తిమ్మకవి, కూచిమంచి : నీలాసుందరీ పరిణయము, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి, 1944.

10. తిరువేంగళనాథుడు, తాళ్ళపాక : పరమయోగి విలాసము, ఎ. రంగనాథ మొదలియార్, కమీషనర్, తిరుమల తిరుపతి దేవస్థానము కమిటీ, తిరుపతి.

11. నరసింహం, అంతటి : ప్రబంధములలో ప్రకృతివర్ణనలు, రచయిత, హైదరాబాద్, 1979.

12. నరసింహాచార్యులు, కె.టి.ఎల్. : ద్వారకసూరి చరిత్ర, గోదాగ్రంథమాల, ముసునూరు, కృష్ణా జిల్లా, ప్రథమ ముద్రణ, 1973.

13. నృసింహకవి, సంకుసాల : కవికర్ణ రసాయనము, వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి, 1916.

14. పెద్దన, అల్లసాని : మనుచరిత్ర, ఎం. శేషాచలం & కో. మొదటి ముద్రణ, మార్చి, 1970.

15. మల్లన, చదలువాడ : విప్రనారాయణ చరిత్రము, ఆంధ్ర సాహిత్య పరిషత్తు, కాకినాడ, 1936.

16. యశోదారెడ్డి, పి. : ఆంధ్రప్రబంధ వాఙ్మయము, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాద్, 1975.

17. రామరాజ భూషణుడు : కావ్యాలంకార సంగ్రహము, (పన్నిదాసము సూర్యనారాయణ వ్యాఖ్య) యం. శేషాచలం అండ్ కంపెనీ, మచిలీపట్టణము, ఫిబ్రవరి, 1959.

18. రామానుజస్వామి, తి. వ. : శ్రీవైష్ణవ ఆచార నిర్ణయము, శ్రీవైష్ణవ గ్రంథ విక్రయశాల, పడిగడ్డపాలెం, 1974.

19. రామరాజు, బిరుదురాజు : కుతుబ్షాహీ సుల్తానులు-ఆంధ్రసంస్కృతి ఇదార-అద్బియాతె-ఉర్దూ, పంజగుట్ట రోడ్డు, హైదరాబాద్, 1962.

20. లక్ష్మీనరసింహం, పానుగంటి : విప్రనారాయణ, కురుకూరి సుబ్బారావు అండ్ సన్, సరస్వతీ బుక్ డిపో, విజయవాడ-1, 1958.

21. లక్ష్మీకాంతం, పింగళి : ఆంధ్ర సాహిత్య చరిత్ర, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, హైదరాబాదు, ప్రథమ ముద్రణ, 1974.

22. విజయరాఘవనాయకుడు : విప్రనారాయణ చరిత్ర, యస్. గోపాంచ్, 1930.

23. వీరేశలింగం, కందుకూరి : ఆంధ్రకవుల చరిత్రము, (ద్వితీయ భాగము) అవంతీ ప్రెస్, రాజమహేంద్ర వరము, అక్టోబరు, 1949.

24. శ్రీకృష్ణదేవరాయలు : ఆముక్తమాల్యద, యం. శేషాచలం అండ్ కంపెనీ, మద్రాసు, మే, 1970.

25. శేషయ్య, చాగంటి : ఆంధ్ర కవితరంగిణి, (8వ సం పుటము) హిందూధర్మశాస్త్ర గ్రంథ నిలయము, కపిలేశ్వరపురము, తూ॥ గోదావరి జిల్లా.

26. సత్యనారాయణ, కంకంపాటి : ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి, హైదరాబాదు, బుక్ ట్రస్ట్, ప్రథమ ముద్రణ, 1982.

27. పంకజమ్మ, కె. : "విశ్వామనసందాపము" గ్రహింపబడినది. ఉపదేశ రత్నమాలై, మణవాళముని కృతము, జె. వి. కృష్ణా ముద్రాక్షరశాలం, చెన్నపురి, 1929. (తమిళము)

28. పిన్నళకియ పెరుమాళ్ : గురుపరంపరాప్రభావామ్, శ్రీగీతాచార్య ముద్రాక్షర శాలైయిల్, కాంచీపురము. (తమిళము)

28. గరుడవాహన పండితుడు : ప్రపన్నామృతమ్, (అను) టి వి. చూడామణి గోపాలాచార్య 1984. (తమిళము)

30. Radha krishna, S. : Indian Philosophy (Vol - II) New York, Macmillan CompanY

## పత్రికలు - వ్యాసములు

31. చలపతిరావు, నందిరాజు : విజ్ఞాపనము, వైజయంతీ విలాసము, మంజువాణీ ముద్రాక్షరశాలం, ఏలూరు, 1988.

32. దుర్గయ్య, పల్లా వ్యాసం, మల్లన తమ్మయ్య శివుం విప్రనారాయణ చరిత్రలు, సాహితీవాల్లభ్యము, 1988.

33. ప్రతాపరెడ్డి, సురవరము వ్యాసము, కుతుబ్షాహిం ఆంధ్ర భాషా పోషణము, అయ్యంకి వెంకట రమణయ్య సన్మానసంచిక, 18-12-1942

34. రంగాచార్యులు, గోమఠం వ్యాసము, వైజయంతీ విలాసము సమాలోచన, సంపుటము 7, సంచికలు 9, 10, (సం.) విద్వాన్ బులుసు సీతారామశాస్త్రి, రాజమహేంద్రవరం.


35. రామమోహనరాయ్ : వ్యాసము, వైజయంతీ విలాసము (సమీక్ష) భారతి సం. 48(12)79, 1971.

36. రామరాజు, బిరుదురాజు : వ్యాసము, సారంగు తమ్మయ్య-గీర్వా భాషాసేవ, శాంతి, 1961 (సం) భార్గవ విద్యాదేవకులపతి.

37. వేంకట నరసయ్య, సూరి : వ్యాసము, దశవిధ వైష్ణవులు, శ్రీ రామానుజ కీర్తి కౌముది (శివ భాగ శ్రీ రామానుజ కీర్తి కౌముది గ్రంథమా లక్ష్మీనారాయణపురము, గుంటూరు. జూలై, 1982.



(శ్రీ కోటేశ్వర ప్రింటింగ్ ప్రెస్, నరసరావుపేట)



# గ్రంథకర్త జీవితరేఖలు

రచయిత : దండా హనుమంతరావు, యం. ఏ., యం. ఫిల్.

జననము : 1-6-1955

జన్మస్థలము : కాకాని, నరసరావుపేట మండలం

తల్లి దండ్రులు : లింగమ్మ, పున్నయ్య

విద్యాభ్యాసము : స్వగ్రామమునందు ప్రాథమిక విద్య నభ్యసించి. సంతమాగులూరులో జిల్లా పరిషత్ హైస్కూలునందు ఉన్నతవిద్యను పొంది,నరసరావుపేటలో S. S. & N. కళాశాలలో కళాశాల విద్యగడించి భీమవరమునందలి డి. యన్. ఆర్. కళాశాలలో M.A. (తెలుగు) పూర్తిచేసి, నాగార్జున విశ్వవిద్యాలయము నందు M. Phil డిగ్రీని పొందుట జరిగెను.

వృత్తి : కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్.

అభిరుచి : సాహిత్యాసంగము పద్యరచన, వ్యాసరచన మొ॥